మంచి పోషణ కావాలంటే చెల్లించాలి కొంత ఎక్కువే

చౌకరకం గ్లూకోజ్ బిస్కెట్లు కొంటే డబ్బు నష్టమే!

మీరు 1 రూ. వెల చేసే చౌకరకం బిస్కెట్లను కొని, డబ్బును ఆదా చేస్తున్నారని భ్రమ పడకండి, వాటి నాణ్యత ఎంత తక్కువంటే, మీరు నిజంగా డబ్బు దండుగ చేస్తున్నట్లు లెక్క. అలాంటి వాటితో సరిపుచ్చుకోకండి. ఆంప్రో గ్లూకోజ్ బిస్కెట్లు మాత్రమే కావాలని అడిగి మరీ కొనండి. వీటి నాణ్యత మీకు ఎన్నో సంవత్సరాలుగా మంచి పోషణను అందించింది. ఈ నాణ్యత తోటేగా పెరిగింది మనం!





ఆంప్రో ® గ్లూకోజ్

గ్లూకోజ్ బిస్కెట్లలో షహన్‌షాను కొనండి

Sista's-EIL-253/89 TEL-A

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

విడిప్రతి వెల నాలుగు రూపాయలు!

సంపుటం-82 | స్థాపితం 1908 బొంబాయి : 1914 మద్రాసు | సంచిక 26

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

(1938-1972 సంపాదకులు : శివలెంక శంభుప్రసాద్)

ఆంధ్రపత్రిక ప్రెస్, గాంధీనగరం, విజయవాడ-3, ఫోన్లు : 75667, 61247, 61248

వీక్లీ పోస్ట్

కలియుగా.....?

"పూవుతో కూడిన నారకు వాసన కలిగినట్లు సజ్జనులతోడ సాహసించు మూర్ఖునకు మంచిగుణములు కలుగుట సహజం" అని నీతిచంద్రిక సూక్తి! నేనెన్నో దిన - వార పత్రికలు చదువుతున్నా - ప్రస్తుత రాజకీయ పరిస్థితి యేమియూ అవగాహన కాలేదు! కాని మా (మీ) 26-1-90, 2-2-90, మరియూ అంతక్రితం తేదీ "ఆంధ్ర సచిత్ర వారపత్రిక"ల లోని "సంపాదకీయం - తాజాకాలమ్"లు చదవగానే - అరటి పండొలిచినట్లు - అవగతమయిందంటే నమ్మండి వీరాజీ మహాశయా! ప్రతి పేజీ నిర్దుష్టంగా వుండి, కథలు, సీరియల్సూ అమిత ఉత్సుకత (అఫ్‌కోర్స్! నేటి సినిమాలకి మల్లేనే!?) రేకెత్తిస్తున్నా యనుటలో అతిశయోక్తి లేదు! "క్రీడారంగం క్విజ్", సాహితీ పజిల్, యువతా! కవితా! శీర్షికలు ప్రతివారం పునరుద్ధరించండి! "కలియుగాంతం" వరకూ - మీ (మా) ఆం. స. వా. పత్రిక నిరాఘాటంగా - కొనసాగుగాక!

-గొడవర్తి సూర్యమోహనరావు, ముంగండ.

సీరియల్సు

మీ "ఆంధ్ర సచిత్ర వారపత్రిక"లో ప్రచురితమౌతున్న చల్లాగారి సీరియల్ లవ్‌గేమ్ చాలా బాగుంది. ఎప్పుడు శుక్రవారము వస్తుందోనని చాలా ఆసక్తి కరంగా ఎదురు చూస్తున్నాను. చాలా థ్రిల్‌గా కూడ వుంది. సూపర్ హీరో కూడ బాగుగావుంది.

-సరిత. ఏ. మహబుబాబాద్.

* * * * * * * * *

'26-1-90' పత్రిక ఆకర్షనీయంగా ఉంది. మా విరహాన్ని తీర్చడానికన్నట్లు ఆంధ్రపత్రిక తొందరగా రావడం సంతసించ దగ్గ విషయం. దయచేసి కథల సంఖ్య పెంచండి. మన్నెం శారద గారి సూపర్‌హీరో సీరియల్ ఏ హీరోను ఉద్దేశించి వ్రాస్తున్నారో మాకు అర్థమైంది. "లవ్‌గేమ్" సీరియల్ బాగానే ఉంది. మీరు 26-1-90 సంచిక 17వ పేజీలో 'అమిత ధనవంతుడైన మైక్ శీర్షికలో మైకేల్ జాక్సన్ ఫొటో బదులు మైక్ టైసన్ ఫొటో వేసారు. ఈ పొరపాటు గమనించగలరు.

-వి. శ్రీకాంత్‌రావు,నల్గొండ.

○

పదండి లోపలికి!



ముఖ చిత్రం:

'పుష్పక విమానం'లో తారాపథానికి ఎగిరిన అమల

(ఫొటో : కె. ఆర్.వి. భక్త)

పై వారం :

మూత్రపిండాల మార్పిడి గురించి మీకు తెలుసా?

ఈ వారం ప్రత్యేకం:

కథలు:

సీరియల్ నవలలు:

వ్యాసాలు, శీర్షికలు:

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్!

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

ఎడిటోరియల్ అడ్వయిజర్: శివలెంక రాధాకృష్ణ ఎడిటర్: వీరాజీ ముద్రాపకుడు: ప్రచురణకర్త: శివలెంక నాగేశ్వరరావు

విజయవాడ 16-2-1990 శక సం. 1911 మాఘమాసం 27వ తేదీ

'నల్ల సూర్యోదయాని'కి నాంది!

అక్కడ అయినవాడికి ఆకుల్లో కూడా వడ్డన లేదు. ఆక్రమించుకున్నవాడికి నిత్య మృష్టాన్న భోజనం. భూమి పుత్రులు అంటరానివారు. అక్కడి నీరు, గాలి వెల్తురు మాత్రమేగాక 'నల్లజాతి' వారి మనుగడ సైతం కొంచెం మంది 'తెల్లవారు' ఎలా శాసిస్తే అలా నడిచే దుస్థితి. వెతికితే దొరికే వజ్రాలు, త్రవ్వితే చాలు అంతా బంగారం. కానీ వాటిని కాయకష్టంతో వెలికితీసే వాడొకడు, అమ్మి సొమ్ము చేసుకొనే వాడు, అనుభవించేవాడు మరొకడు. రంగు బేధం పాటించి అల్పసంఖ్యాకులు, అధిక సంఖ్యాకుల మీద దుష్ట, నికృష్ట దమననీతిని పాటిస్తున్న ఒకే ఒక్క ప్రాంతం యీ భూమండలం మీద వున్నది. దానిని దక్షిణాఫ్రికా రిపబ్లిక్ అంటూ వ్యవహరిస్తారు!

'డచ్' వారయినా, పోర్చుగీసువారయినా- వారిని నయానా భయాన బయటకి పంపి సర్వం సహా పరిపాలనను సాగించే వలస రాజ్య విధాతలయిన బ్రిటిష్ వారయినా- ఐరోపా శ్వేతజాతీయుల బుద్ధి అంతా ఒక్కటే.

'తాను సరుకుల వ్యాపారం చేయడం కోసం వచ్చి చూసినంత మేర తనదే'?, అనే వలసరాజ్య కుటిల నీతికి 17వ శతాబ్దం పాలుపోసి పెంచితే 20వ శతాబ్దం (మహాత్మాగాంధీకి జోహార్లు) వలసపాలన కళంకాన్ని ఒక్క దక్షిణాఫ్రికాలో తప్ప యించుమించు అంతటా అంతరింపజేసింది. కానీ దక్షిణాఫ్రికాలోమాత్రం వేషం మార్చుకొని ఈ వలస పాలన అక్కడకొచ్చి దోపిడి వ్యవస్థను స్థాపించి నల్లజాతులని కట్టుబానిసలుగా పీడించుకు తినే శ్వేతజాతి సంతతి పరిపాలనగా,- తిష్ట వేసుకు వుండిపోయింది.

1909లో యేర్పడ్డ దక్షిణాఫ్రికా 1926 నాటికి నల్లజాతి వారి పట్ల తిరుగులేని హక్కులు చలాయించే శ్వేత నిరంకుశ రాజ్యంగా పెరిగింది. కామన్వెల్త్‌లో పీట కూడా సంపాదించుకొంది. 1961 మే 31వ తారీఖునాడు వర్ణ విచక్షణా విధానాన్ని చట్టం చేసిన ఈ దుష్ట రాజ్యం కామన్వెల్తును వదిలిపెడితే తప్ప తతిమ్మా రాజ్యాలు అంగీకరించకపోవడంతో దక్షిణాఫ్రికా కేవలం తెల్లవారికి మాత్రమే ఓటు హక్కు, పాలించే హక్కు గల ఒక 'సోకాల్డ్' రిపబ్లిక్‌గా వుండిపోయింది. ఈ రిపబ్లిక్‌లో 1918 జూలై 18వ 'నెల్సన్ మండేలా' అనే 'నల్ల సూర్యుడు' ఉదయించాడు! అతని తండ్రి తెలిసో తెలియకో యితనికవారి భాషలో 'అలజడి' అని అర్థం వచ్చే పేరు పెట్టాడు! సార్థక నామధేయుడై ఈ 'మండేలా' 18 సంవత్సరాల వయస్సు వచ్చే సరికే భగభగ మండే సూర్యబింబమై, ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్‌లో ఒక ప్రచండ జ్వాలగా చేరాడు. 'నెల్సన్ మండేలా' నల్లజాతి యువతీయువకుల గుండెల్లో స్వేచ్ఛా స్వతంత్ర ప్రజాస్వామ్య కాంక్ష మండేలాగ చేసి 1951 నాటికి శ్వేతజాతి పాలకుల గుండెల్లో మంటలు రగిలించాడు! 'ఫ్రీడమ్ ఛార్టర్'గా నల్లజాతి (జనాభాలో 80 శాతం) ఏకమై అల్పసంఖ్యాక పాలనను మహోద్రేకంగా ఎదుర్కొంటున్న దశలో 'నెల్సన్ మండేలా'ని 'సౌత్ఆఫ్రికా గవర్నమెంట్' బంధించి టెర్రరిస్ట్ అనే పేరు పెట్టి కటకటాల చీకట్లో అణచిపెట్టడం ప్రారంభించింది. కానీ మండేలా 'వ్యక్తి'గా జైల్లో వున్నా, 'శక్తి'గా మూడున్నర కోట్ల నల్లజాతివారి నడకలో, నడవడికలో వ్యాపించి పోయాడు!

అయితే మొన్న మొన్నటి వరకు ప్రపంచ దేశాలన్నీ చివరికి బ్రిటన్‌తో సహా ఎంత గగ్గోలు పెట్టినా 'సౌతాఫ్రికా'-వాడిలో నిప్పులు పెట్టుకున్నట్లు ఉద్యమాన్ని భరిస్తూ ప్రపంచ అభిప్రాయాన్ని ధిక్కరిస్తూ వర్ణ విచక్షణా విధానాన్ని ప్రతిష్ఠతో ముడి పెట్టుకొని మొండిగా 'నెల్సన్ మండేలా' కారాగార శిక్షను కొనసాగిస్తూ వచ్చింది. 'ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్'తో పాటు దేశంలోని నల్లజాతి పార్టీలన్నింటినీ నిషేధించిన 'దక్షిణాఫ్రికా' గవర్నమెంట్ నెల్సన్ మండేలాను 1962 ఆగస్టు 5 నుంచీ నిర్బంధంలోనే వుంచి ప్రపంచ వ్యాప్తంగా చెలరేగిన అభిశంసన పరంపరను ఎదుర్కొన్నదికానీ మొండిపట్టు విడవలేదు. అయితే 'బోతా' జాగాలో వచ్చిన దక్షిణాఫ్రికా అధినేత 'డిక్లార్క్' పరిస్థితులని అంచనా వేయడంలో వివేకం ప్రదర్శించడంతో దక్షిణాఫ్రికాలో 'నల్ల సూర్యోదయం' ఇంకెంతో కాలం ఆగదన్నది స్పష్టమయిపోయింది!

పోయినేడాది నెల్సన్ మండేలా 70వ జన్మదినోత్సవాన్ని ఆఫ్రికా దినోత్సవంగా ప్రపంచం యావత్తు జరిపినప్పుడు దక్షిణాఫ్రికా ప్రభుత్వం మీద వచ్చిన మానసిక ఒత్తిడి చాలా ఎక్కువ అని మనం అనుకున్నా తప్పులేదు. నెల్సన్ మండేలాను విడుదల చేయడానికి ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్‌తో సహా నిషేధింపబడిన పార్టీలన్నింటి మీద ఆంక్షలు ఎత్తివేయడానికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం నిర్ణయించుకున్నట్టు శ్రీ డిక్లార్కు చేసిన ప్రకటన 1990లో మానవ జాతి యావత్తు హర్షించిన ఒక గొప్ప 'శుభవార్త'!


అయితే శ్రీ నెల్సన్ మండేలా అన్నట్టు ఆయన్ని విడుదల చేయడం సమస్యకు పరిష్కారం కాదు. వర్ణ విచక్షణా విధానాన్ని వదిలిపెట్టి తెలుపు,నలుపు జాతులు రెండూ చెట్టపట్టాలు కట్టుకొని నడిచే 'స్వర్ణ' భూమిగా దక్షిణాఫ్రికా రిపబ్లిక్ ఒక క్రొత్త యుగాన్ని ఆవిష్కరించాలి! ఈ శతాబ్దాంతానికైనా దానికి నాంది ప్రస్తావన జరిగినట్లయితే ప్రపంచ మానవాళికి 21వ శతాబ్దం మహోజ్జ్వల, మహోన్నత కానుక అందిస్తూ మహదానందంగా అవతరిస్తుంది. అనేకానేక మార్పులతో ప్రపంచంలోని వ్యవస్థలు కుదిపివేయబడుతున్న ఈ దశలో నెల్సన్ మండేలా విడుదల నదుస్తున్న చరిత్రలో ఒక మంచి మలుపు కాగలదని ఆశిస్తున్నాము!

తాజాకాలమ్

వీరాజీ

వి.పి. సింగ్ గారి టోపీ!

టోపీలు రకరకాలు! తిరుపతి వెళ్ళొ చ్చేవాళ్ళు రకరకాల టోపీలు ధరిస్తుంటారు! గాంధీగారు పెట్టుకోకుండా కాంగ్రెస్‌వాళ్ళంతా పెట్టుకొనే ఖద్దరు టోపీ జవహర్‌లాల్ నెహ్రూ గారు ముక్కువగా ధరించినా దానిని 'గాంధీటోపీ' అనే వారు. అటు తరు వాత ఎం.జి.ఆర్. టోపీ, దానిని అన్నా డి.ఎం.కె. వారందరూ ధరించకపోయినా గొప్ప పాపులర్ అయిపోయింది. కానీ వి.పి.



వి.పి.ఎస్. టోపీ


సింగ్ గారి టోపీ సంగతి వేరు. ప్రధాన మంత్రి అయిన వెంటనే ఆయనకు ఎందు కనో ప్రజలకి బట్టతలతో దర్శనం యివ్వా లనిపించలేదు. అంచేత చాలా ఖరీదయిన, బరువైన 'బొచ్చుటోపీ' ఒక దానిని పెట్టు కొని ఆయన, అది చాలా బరువుగా వుంది అన్న 'ఫీలింగ్' దాచుకోకుండానే- మొట్ట మొదటి ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. కానీ వి.పి. సింగ్ గారి టోపీ గొప్పతనం మనెవ్వరికీ తెలియరాలేదు. పర్యావరణ పరిరక్షణశాఖ సహాయ మంత్రిణి శ్రీమతి 'మేనకాగాంధీ' గారు ఈ టోపీ మీద కూపీ తీసింది.

పంజరంలో పెట్టకనిపిస్తే చాలు, శ్రీమతి మేనకా గాంధీ 'డింగ్'మని తలుపుతీసి పిట్టని గాలిలోకి ఎగరేస్తూ వుంటుంది. అటువంటి ది 'కారాకూల్' గొర్రె పిల్లని చచ్చేదాకా చావచంపి చెవులు మూసి దాని 'ఉన్ని'తో తయారు చేసిన అతి ఖరీదయిన బొచ్చుటోపీని శ్రీ వి.పి. సింగ్ ధరిస్తున్నా రని తెలిస్తే వూరుకుంటుందా? శ్రీమతి మేనకాగాంధీ గట్టిగానే పట్టుకున్నారు.

జంతువుల హక్కుల గురించి మానవ హక్కుల కోసం కన్నా ఎక్కువగా పోరాడే కొన్ని సంస్థలు యిప్పటికే భారతదేశంలో వున్నాయి. శ్రీ వి.పి. సింగ్ టోపీ మీద వున్న క్రూరగాథను- 'ప్రధానమంత్రి టోపీ డౌన్ డౌన్' అనే ఉద్యమానికి దారితీయకముందే శ్రీమతి మేనకాగాంధీ, రాజా ప్రతాప్‌సింగ్ గారికి జంతువుల బొచ్చు లవలేశం కూడా లేని కృత్రిమ ఉన్ని టోపీలను కానుకగా పంపించింది. శ్రీ వి.పి. సింగ్‌కి యిష్టమైన రంగు సంద ర్భాన్ని బట్టి పెట్టుకునేటందుకు వీలుగా మూడు వేర్వేరు రంగు టోపీలు ముచ్చ టగా దొరికాయి. తన సహాయమంత్రి చేసిన యీ సహాయానికి 'థాంక్స్' చెపుతూ ఒక లేఖ రాసి మరీ శ్రీ వి.పి. సింగ్- టోపీ పేరాయించారు. శ్రీమతి మేనకా గాంధీ ఉద్యమాలలో 'మాంసా హారమును భుజిం చరాదు' శాకాహారమును మాత్రమే ఆరగిం చవలయును అన్నది కూడా వుంది.

వి.పి. సింగ్ గారికి యింకా ఏం కష్టాలు, రానున్నాయో వేచి చూడాలి. సెంటిమెంట్ అడ్డం వచ్చి, మహాత్మా గాంధీ గారి పేరే ఎత్తకుండా భారతదేశ ప్రధానమంత్రిగా కాలక్షేపం చేస్తూన్న వి.పి. సింగ్‌గారు అసలు టోపీలేకపోతేనే బాగా వుంటారని యిటీవల తమిళనాడు పర్యట నలో బహుశా 'నడిగరతిలకం' శివాజీగణేశన్ చెప్పి వుండాలి లేదా యిది ఎం.జి.ఆర్. టోపీ అని ఎవరైనా అనుకుంటారేమోనన్న అనుమానం శ్రీ వి. పి. సింగ్‌కే వచ్చుం డాలి. మొత్తం మీద తమిళనాడు పర్యట నలో బొచ్చుటోపీ పెట్టుకోకుండానే గంభీర ఉపన్యాసాలు చేశారు.!

నెల్సన్ మండేలా: దక్షిణాఫ్రికా నల్లసూర్యుడు



'తావ్రాజీ' జిందాబాద్ !


శ్రీ దేవీలాల్ చాలా విషయాలలో స్వర్గీయ రాజ్‌నారాయణ్‌ని, స్వర్గీయ టి.అం జయ్యగారిని తలపింపజేస్తూ వుంటాడు. 'తావ్రా' బిరుదాన్ని తనకు తానే తగిలించుకున్న 'పెద్దనాన్న' దక్షిణాదికి వచ్చినప్పుడు మాత్రం



కొత్త 'తగువులజీ'గా కనిపిస్తున్నారు. అసలు ఆయన ఉపప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకార మహోత్సవమే ఒక గొప్ప ప్రహ సనం. అయితే యీయన పైన పేర్కొన్న రాజ్‌నారాయణ్, అంజయ్యగారల మాదిరి 'అమాయకుడు' కాదు. రాజకీయ జిత్తుల విషయంలో స్వర్గీయ 'రాజగోపాలాచారి' కూడా వీరికి సాటిరారు. జవహర్‌లాల్ నెహ్రూ మనవడు, ఇందిరాగాంధీ కుమా రుడు అయిన కారణంగానే రాజీవ్ గాంధీ గద్దె దిగిపోవాలి అంటూ ఉద్యమం సాగిం చిన యీ "పెద్ద నాన్నగారు" హర్యా నాలో మాత్రం తన కుమారరత్నం శ్రీ "చౌతాలా"ని తనకు వారసునిగా ముఖ్య మంత్రిగా నిలబెట్టారు. నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్ ఎన్టీ రామారావుని నిన్నటిదాకా

'కింగ్ మేకర్'గా భావించిన శ్రీ దేవీలాల్ యిప్పుడు ఎన్టీఆర్ పార్టీ మీద గెడ్డలు వేయడం ప్రారంభించారు. నేషనల్ ఫ్రంట్ అసలు ఊపు అందుకున్నదే ప్రాంతీయ పార్టీల సహాయంతో. కానీ ప్రాంతీయ పార్టీ అయిన 'తెలుగుదేశం'కి భవిష్యత్తు లేదని పనిగట్టుకొని శ్రీ దేవీలాల్ అంటూ వుండటంలో ఏదో అంతర్యం వుండి వుండాలి. అక్కడ 'మద్రాస్'లో శ్రీ వి.పి. సింగ్ జనతాదళ్ ప్రైవేట్ మీటింగ్‌కి డి.ఎం.కె. నాయకుడు కరుణానిధిని ప్రత్యేక అతిథిగా పిలిచి బలవంతంగా తన కార్యకర్తల చేత ఆయనకి జేజేలు చెప్పించాలని ప్రయత్నం చేస్తూ వుంటే మరొక ప్రక్క తెలుగుదేశం పార్టీ సభ్యులు 'జనతాదళ్'లో చేరిపోవటానికి ఉవ్విళ్ళూరుతున్నారని శ్రీ "దేవీ" యిటు ప్రచారం చేయడం విడ్డూరంగా వుంది.

ఇరవై ఒక్క కోట్ల అరవై లక్షల మంది



కొత్త గవర్నర్ శ్రీ కృష్ణకాంత్

ఓటర్ల ముందుకి బ్యాలెట్ పెట్టెలు పట్టుకొని యీ నెలాఖరున వెళ్తూవున్న యీ నాయకులు పరస్పరావగాహనతో ముందే ఆలోచించుకొని మరీ ఆయా రాష్ట్రాల పర్యటన చేయడం మంచిది. కాశ్మీర్ సమస్య విషయంలో కూడా బి.జె.పి. ఒక ప్రక్క 'జగ్‌మోహన్' నియామకాన్ని సమర్థిస్తూ వున్నా వేరొక ప్రక్క వామపక్షాలు ఛీత్కరిస్తున్నాయి. ఫ్రంట్ రాజకీయాలని శ్రీ వి.పి. సింగ్ స్వయంగా చూసుకోవడం మంచిది. శ్రీ దేవీలాల్‌కి కేంద్రంలో యిప్పుడున్న జనతాదళ్ గవర్నమెంట్ 'మైనారిటీ' గవర్నమెంట్ అన్న సంగతి ఎందుకైనా మంచిది రోజుకోసారి జ్ఞాపకం చేయడం అవసరం.

డెడ్లీ హ్యాడ్లీ

హ్యాడ్లీ హిప్ హిప్ హుర్రే! న్యాయంగా



1990 పద్మభూషణ్ అవార్డును తిరస్కరించిన ప్రముఖ జర్నలిస్టు శ్రీ నిఖిల్ చక్రవర్తి. గతంలో యిటువంటి అవార్డులను వ్యతిరేకించిన వ్యక్తిగాను, ప్రస్తుత అవార్డు విధానాలకు వ్యతిరేకంగాను తానీ అవార్డును తిరస్కరిస్తున్నట్లు ఆయన రాష్ట్రపతికి లేఖ వ్రాసి గతంలో అవార్డులను తిరస్కరించిన వారి కోవలోకి చేరిపోయారు.

రిచర్డ్ హ్యాడ్లీకి 400 వికెట్లు దాటిన సందర్భంగా 'ఫోర్' ఛీర్స్ చెప్పాలి!

మన 'కమ్ వాట్ మే' టీమ్ 'అజారుద్దీన్' క్యాప్టెన్సీలో న్యూజిలాండ్ టీమ్‌తో మొదటి టెస్ట్ ఆడడానికి దిగినప్పుడు యింత సులువుగా రిచర్డ్‌కి యీ అద్భుతమైన రికార్డు లభిస్తుందనుకోలేదు. కానీ ఇండియా 'ఫాలో ఆన్' యిన్నింగ్స్‌లో 'సంజయ్ మంజ్రేకర్' వికెట్ తీసుకోవడంతో క్రికెట్ బౌలింగ్ ఒక క్రొత్త చరిత్ర రిచర్డ్ హ్యాడ్లీ సృష్టించాడు. ఇయాన్ బోథమ్ (ఇంగ్లాండు) నుంచి ప్రపంచ రికార్డు (374) లాక్కొన్నప్పుడు కూడా ఒక భారతీయ బ్యాట్స్‌మన్ (అరుణ్‌లాల్) హ్యాడ్లీ బంతికి చిత్తయిపోయాడు.

'సునీల్ మనోహర్ గవాస్కర్' పది

శ్రీ డిక్షార్క



వేల పరుగులు సాధించిన సందర్భంలో అన్న మాటలు యిప్పుడు జ్ఞాపకం వస్తున్నాయి. 'ఎవరెస్టు శిఖరాన్ని చాలా మంది ఎక్కవచ్చు, కానీ మొట్టమొదటిసారి అక్కడ జెండా పాతిన టెన్సింగ్ నార్కే, ఎడ్మండ్ హిల్లరీల పేర్లు చిరస్థాయిగా వుండిపోతాయి'- సునీల్ పది వేల పరుగులు రికార్డు లాంటిదే రిచర్డ్ హ్యాడ్లీ 400 .వికెట్ల రికార్డు కూడా. ఇయాన్ బోథమ్, కపిల్‌దేవ్, ఇమ్రాన్‌ఖాన్‌లకు మాత్రమే హ్యాడ్లీ ప్రక్కన ప్రస్తుతం రికార్డ్సులో చోటుంది. అయితే గియితే మన 'కపిల్‌దేవ్'కే అంతదూరం దాకా-అతనికి 'ఫిజికల్ ఫిట్‌నెస్' వుంటే- నిలబడే హ్యాడ్లీ రికార్డు సమం చేసే అవకాశం వుంటుంది! తతిమ్మా వాళ్ళకి లేదు. మొదటి టెస్ట్‌లో పేక మేడలు కూలిపోయినట్టు మన వికెట్లు పడిపోవడం, అజ్జూ



81 టెస్ట్ పోటీలు: 400+వికెట్లు

భాయ్ టెస్ట్ మ్యాచ్ ఆడుతున్న మాట మర్చిపోయి వన్‌డే మ్యాచ్ స్టయిల్లో 44 బంతులలో 48 పరుగులు- రైలుకి టైం అయిపోతున్నట్లుగా చేసి బ్యాటు దులుపుకుంటూ వచ్చేయటం, నవజ్యోత్ సింగ్ సిద్దూకి, దెబ్బతగలడం యివన్నీ చూస్తున్న క్రికెట్ కంట్రోల్‌బోర్డు 'కర్నల్' వెంగ్‌సర్కార్‌కి అర్జంటుగా వీసా తెప్పించింది. పాకిస్తాన్ టూర్ చేయకుండా 'రెస్ట్' తీసుకొని మానసిక ఒత్తిడిలు ఏమీ లేకుండా -'విజిల్' సబ్బు ఎడ్వర్టయిజ్‌మెంట్ వచ్చినప్పుడల్లా తన పాపులారిటీ చాలా గొప్పదని అనుకుంటూ బొంబాయిలో కూర్చున్న వెంగ్‌సర్కార్‌కి తన దేశభక్తిని, సత్తాని చూపించే బంగారు అవకాశం యిప్పుడు వచ్చింది. బెస్టాఫ్‌లక్ టు హిమ్.

(4-2-'90)

భూతల

బాబా కిటికీలో కూర్చుని బయటకు చూస్తున్నాడు.
దక్షిణం వైపు నుంచి ఒక చిన్న నల్లని మేఘం వేగంగా వస్తోంది.
శివుడి గుడిలో ఉన్న గబ్బిలాలు స్తంభాల మధ్య నుంచి నేర్పుగా తప్పుకుంటూ ప్రదక్షిణాలు చేస్తున్నాయి.

సారాయి కొట్టు ఊరు చివర ఉంది.
అది కూడా సగం మాత్రమే తెరిచి ఉంది.

నిద్రరాని జనం కొందరు సినిమా థియేటర్లలో "హారర్" సినిమాల్లో నిమగ్నమై ఉన్నారు. మరి కొందరు నిర్భాగ్యులు నక్షత్రాలు లెక్క పెడుతున్నారు.

చంద్రుడు లేని ఆకాశంలో నక్షత్రాలు విరివిగా మెరుస్తున్నాయి. అప్పు డొచ్చింది యీ మేఘం. కారు నల్లని మేఘం!

ఎవరో వస్తారు. ఎవరో వెడతారు. ఎవరికీ చెప్పకుండా వెళ్లి మళ్లీ ఎప్పుడొస్తారు? ప్రకృతి క్షణ క్షణానికీ మారుతుంది. నక్షత్రాల కాంతి కూడా భరించలేని వారెవరి కోసమో అన్నట్టు దట్టమైన మేఘం అలము కొంది. గాలి కూడా స్తంభించి పోయింది! ఆ మేఘానికి మరిన్ని మేఘాలు తోడైనాయి.... అప్పుడు మొదలైంది...

ఒకటి...

రెండు...

మూడు... అట్లా మొదలై వరుసగా పెద్ద పెద్ద చినుకులుగా వర్షం పడడం ప్రారంభించింది.

మేలుకొన్న పెద్ద మేఘం మరో మేఘంతో ఢీకొని భయంకరంగా గర్జించింది.

కిటికీ లోంచి చల్లగాలి లోపలకు దూసుకు వస్తోంది. చలి! చలి మొదలైంది. కిటికీ రెక్కలు అదిమి వేస్తూ బయటకు చూసాడు బాబా.

కిటికీ గోడకి ఆనుకుని పొడుగు అరుగుంది. అరుగుమీద ఉన్న చూరుక్రింద నిలబడ్డదామె. వర్షంలోకి చూస్తోంది, ఓ తెల్ల చీర కట్టుకున్న అమ్మాయి ఆ వాన వేపే చూస్తున్నది. నిల్చుని వున్నది.

"ఎవరూ?" అనడిగాడు అనుమానంగా చూస్తూ.

ఆమె ఉలికి పడి వెనక్కు తిరిగింది. కిటికీ లోంచి ఆమె మొహం యిప్పుడు స్పష్టంగా కనబడుతోంది!

"వర్షం... తడిసి పోతానని– వెలవగానే వెళ్ళి పోతాను." అంది.

అదేక్షణంలో ఎక్కడో పిడుగు పడింది. అంతకన్న ముందుగా మెరిసిన మెరుపులో ఆమె ముఖం పరిశీలనగా చూసాడు.

చాల చిన్న పిల్ల. పదహారు పదిహేడేళ్ళ కన్నా ఎక్కువ వయసుండదు.

ముఖం లేతగా అమాయకంగా ఉంది.

అతనికి జాలేసింది. నిజంగా ఆ క్షణంలో అతనికి జాలే వేసింది.

వెళ్ళి తలుపు తీసి "లోపలకు రా. చలిలో ఎందుకు నిలబడతావు." అని ఆహ్వానించాడు.

ఆ అమ్మాయి ఒక్క క్షణం తటపటాయించి, ఎడమ కాలు ముందుపెట్టి లోపలకు వచ్చింది.



-యర్రమిల్లి జై. శేఖరం

అప్పుడు చూసాడు, ఆమె చేతిలో ఉన్న ఎర్ర రంగు ట్రంకు పెట్టెని. బాగా పాతదిలా ఉంది. ఈ కాలంలో ఆ మాదిరి ట్రంకు పెట్టెలు ఎవరోగాని ఉపయోగించడం లేదు.

అతడింకో విషయం గమనించాడు. ఆమె ముఖం తెల్లగా పాలిపోయినట్టుంది. అతను తలుపు మూసి వచ్చి ఆమెను కూర్చోమన్నాడు. ఆమె చీర చెరగు తలమీదకు సర్దుకుంటూ కుర్చీమీద కూర్చుని పెట్టె ప్రక్కనే పెట్టుకుంది.

"నీ పేరేమిటి?" తను మరో కుర్చీ లాక్కుని కూర్చుంటూ అడిగాడు.

"విశూచి."

అతనికి అర్థం కాలేదు. అందుకనే "ఏమిటీ" అని రెట్టించాడు.



ఆ అమ్మాయి గొంతు పెంచి చెప్పింది.

"ఎవరమ్మాయివి?" అనడిగాడు.

"పుల్లావు పాపారావు– మా నాన్నగారు."

ఆ ఊళ్ళో అతను ముప్పై సంవత్సరాలుగా ఉంటున్నాడు. ఆ పేరు గల వాళ్ళెవరూ అతనికి తెలియదు. బహుశః ఈ ఊరయి ఉండదు అనుకున్నాడు.

"ఏ ఊరు?"

"ఈ ఊరే."

"మీ నాన్న గారి పేరు నేనెప్పుడూ వినలేదే. ఇల్లెక్కడ?"

"ఇదే స్థలంలో ఉండేది. ఆయన రెండో ప్రపంచ యుద్ధంలో మరణించారు. ఆ ఇల్లు ఇప్పుడు...." ఆమె గొంతు గాద్గదికమయింది.

అతనికి చటుక్కున ఒక అనుమానం వచ్చింది. ఈ అమ్మాయి ఏదీ నిజం చెప్పడం లేదు. రూపం చూస్తే పద్దెనిమిది ఏళ్ళ వయసులా ఉంది. మనిషి చూస్తే పిటపిట లాడి పోతోంది. నలభై అయిదు సంవత్సరాల క్రితం చనిపోయిన, పుల్లావు పాపారావుకి పదహారేళ్ళ కూతురేమిటి! ఏదో ఉంది కథ!! అనుకున్నాడు.

అతని చూపు ఆమెని తీక్షణంగా నఖశిఖ పర్యంతం గుచ్చి గుచ్చి చూస్తోంది, ఆమె పయ్యెద మడతల్ని, నడుందగ్గర ముడతల్ని, బొడ్డు క్రిందకు కట్టిన చీర కుచ్చిళ్ళని కఠినంగా, నిర్లజ్జగా.

ఆమె ఇబ్బందిగా కదిలింది.

అతను ఆమె ఇబ్బంది నేమి గమనించకుండా అడిగాడు, "ఇంత అందమయిన పిల్లవి, అర్ధరాత్రి ఒంటరిగా ఎవడి కోసం బయలుదేరావు?"

"అప్పుడూ, ఇలాగే జరిగింది. మోజెస్ కరక్టుగా మిడ్‌నైట్ ఎక్స్‌ప్రెస్ టైమ్‌కి వస్తానన్నాడు. పన్నెండు దాకా రాలేదు. అలా రోజూ ఎదురు చూస్తూనే ఉన్నాను. ఒకరోజు మోజెస్ వచ్చాడు. అయితే, అతను రిక్త, రక్త హస్తాలతో తిరిగి వెళ్ళిపోయాడు. నేను మాత్రం ఇక్కడే ఎదురు చూస్తున్నాను."

"బావుంది కథ. బాగా అల్లావు. రెండు పూలు కూడా తీసుకురావలసింది చెవులో పెట్టుకుని వినేవాడిని" అన్నాడు.

అతనిలో హఠాత్తుగా మార్పు వచ్చింది. విసురుగా లేచి ఆమెకి దగ్గరగా వచ్చాడు. ఆమె జబ్బ పట్టుకుని కుర్చీలోంచి పైకి లేపాడు.

ఆమె ముఖం మరింతగా పాలిపోయింది.

ఆమె ముఖంలో తెల్లదనం పెరుగుతున్న కొద్దీ అతనిలో కసి పెరిగింది.

ఆమెను బలంగా మీదకు లాక్కున్నాడు.

ఒక పెనుగాలి బలంగా కిటికీ తలుపులు తోసుకుని లోపలకు వచ్చింది.

ఒక క్రూరమైన నవ్వు ఆ గది గోడల మధ్య ప్రతిధ్వనించింది.

ఈ హటాత్ పరిణామానికి అతను హతాసుడయ్యాడు.

"ఎవరు నవ్వింది" అన్నాడు. అతని పట్టు సడలింది.

ఆమె అతని నుంచి సులభంగా విడిపించుకొని, విసురుగా అతన్ని వెనక్కు నెట్టింది.

అతను తూలి కుర్చీ కానుకుని నిలదొక్కుకున్నాడు.

"నా పేరు విశూచి తెలుసా నరాధమా?" ఆమె వికృతంగా నవ్వింది.

ఆమె పాలిపోయిన ముఖంలో కళ్ళు నిస్తేజంగా ఉన్నాయి. ఆమె కోరపళ్ళు అసహజంగా పొడుగ్గా కనబడు తున్నాయి.

పెద్ద చప్పుడుతో ఎన్నాళ్ళుగానో పెరుగుతున్న వేపచెట్టు విరిగి రోడ్డు మీద అడ్డంగా పడింది.

మళ్ళీ గదంతా ప్రతిధ్వనిస్తూ బొంగురు గొంతొకటి వికటంగా నవ్వింది. "నాకు చాల దాహంగా ఉంది, విశూచీ".

అతనికి స్పృహ తప్పుతున్నట్లుగా అయింది.

భూతం!

ఎక్కడ నుంచి ఆ బొంగురు గొంతుక వస్తోందో అంతు చిక్కడం లేదు.

ఏమో! దయ్యాలున్నాయేమో!

విశూచి నెమ్మదిగా అయినా స్పష్టంగా అంది "నాకూ దాహంగానే ఉంది. కాని సామాన్యుడి రక్తం నా దాహాన్ని తీర్చలేదు".

ఎవరితో మాట్లాడుతోందీ అమ్మాయి.

అతనికి, చలిగాలి శరీరానికి ఏమాత్రం చల్లదనం ఇవ్వడం లేదు. చెమటలు విపరీతంగా పడుతున్నాయి. ఎవరెవరో చెప్పిన దయ్యాల కథలు కళ్ళముందు సినిమా రీళ్లలా తిరుగుతున్నాయి.

గదంతా తప్పెట్లతో మ్రోగి పోతోంది. ఏదో ఆటవికత, పైశాచికత ఆ గదిలోకి ఉప్పెనలా వచ్చింది.

ఆమె రెండడుగులు అతని వైపు నడిచింది.

"వీరాంజనేయం. ప్రసన్నాంజనేయం...." అతనికి తరవాత గుర్తుకు రాలేదు. దవడలు లాక్కుపోయాయి. దండకం మధ్యలోనే ఆగిపోయింది.

ఆమె ముసుగు తొలగి చీర చెరగు గాలికి అలలు అలలుగా ఎగురుతోంది.

ఆమె పెదవులు నెమ్మదిగా విచ్చుకున్నాయి. "నీ రక్తం కావాలి బాబా! నాకు దాహంగా ఉంది. నీ రక్తం కావాలి. విశూచిని కామించిన వాడికింతకన్న గొప్ప అదృష్టం ఏముంటుంది చెప్పు. రా.... రా...."

అతను గట్టిగా అరిచాడు "నో.... వద్దు.... వ.... వద్దు"

అతన్ని పట్టించు కోకుండా ఆమె కళ్ళు అరమోడ్చి, కుడి చెయ్యి పైకెత్తి ఉచ్చస్వరంలో "ఓం. హ్రీం. క్రీం. మహాకాళీ, రక్తాక్షీ, రక్త వర్ణీ, రక్తాలయా, కాల రూపిణీ, కాలవర్ణి, త్రికాలయా, హ్రీం...." అంటోంది.

ఒక్కసారి వర్షం ఉధృతంగా పెరిగింది.

ఒక గుడ్లగూబ వికృతంగా అరిచింది.

శ్మశానంలో కాటికాపరి ఒక శవం కూడా రానందుకు తిట్టుకుంటున్నాడు.

ఉగ్రమూర్తి అయిన కలకత్తాకాళికి, విశూచి పిలుపు అందించాలన్నంత ఆతృతతో గాలి నూట నలభైకిలో మీటర్ల వేగంతో ఉత్తరదిశగా వీచింది.

గది తప్పెటల మ్రోతతోనూ, వికృతమైన శబ్దాలతోనూ ఆమె చదివే మంత్రాలతోనూ మ్రోగి పోతోంది.

బాబా శరీరం అతని స్వాధీనం తప్పింది. మనసులో కోరిక దేహంలో కామం ఎప్పుడో కరిగి

మత్తుకు మరొక క్రీడాకారుడు చిత్తు!

క్రీడాకారులలో మత్తు పదార్థాల సేవనం యిటీవల బాగా పెరిగిపోయిన విషయం పాఠకులకు తెలిసిన విషయమే. గత వారమే ఈవిధంగా మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకుంటున్న కొంతమంది క్రీడాకారులను గురించి తెలుసుకున్నాం.

అదే కోవలోకి చేరిపోయిన మన భారతీయ వెయిట్ లిఫ్టర్ ఒకరు క్రీడలనుంచి బహిష్కరింపబడి వెనక్కి పంపించబడిన విషయం వెలుగులోకి వచ్చింది.

ఆక్‌లాండ్‌లో జరిగిన కామన్వెల్త్ క్రీడలలో 26 సంవత్సరాల భారతీయ వెయిట్ లిఫ్టర్ సుబ్రతా



కుమార్ పాల్ స్టెరాయిడ్ వాడినట్లు నిర్ధారణ జరిగి క్రీడల నుంచి బహిష్కరింపబడి తిరుగుముఖం పట్టి యింటికి చేరాడు. 67.5 కిలోల క్యాటగిరీలో రెండు వెండి పతకాలను, ఒక కాంశ్య పతకాన్ని సంపాదించినప్పటికీ స్టెరాయిడ్ పుణ్యమా అని వాటిని కోల్పోయాడు.

తూర్పు రైల్వే ఉద్యోగిగా పని చేస్తున్న పాల్ ఈవిధంగా క్రీడలనుంచి బహిష్కరింపబడిన భారతీయులలో రెండవ వాడు. 1986 లో జరిగిన సియోల్ ఆసియా క్రీడల్లో భారతీయ వెయిట్ లిఫ్టర్ ఎ. ఎస్. నాయుడు మాదక ద్రవ్యాల పుణ్యమా అని యిదే విధంగా బహిష్కరింపబడినారు.

ఈవిధంగా మత్తు పదార్థాలకు అలవాటు పడి చిత్తవుతున్న క్రీడాకారుల విషయంలో మనదేశం అత్యంత జాగరూకత వహించవలసిన సమయమిదని క్రీడారంగ పెద్దలు వ్యాఖ్యానిస్తున్నారు.

పోయాయి.

భయం కామాన్ని హరించింది.

పదహారేళ్ళ అమ్మాయి నూటిరవై సంవత్సరాల వృద్ధురాలిలా కనిపిస్తోంది. ఆమె శరీరంలో ఎగసి పడే ఎడద, పలుచని ఉదరం, నడుం దగ్గర మడత ఇవేమీ అతన్నిప్పుడు కవ్వించడం లేదు.

ఆమె అరమోడ్చిన కళ్ళలోని ఎర్రదనం, ఆమె ఉచ్చరించే మంత్రాలకనుగుణంగా కదిలే పలుచని ఎర్రని పెదవులు ఇవే అతను చూస్తున్నవి. అతని శరీరంలో రక్తం ఎవరో తోడేస్తున్న భావన.

మనసు స్థైర్యం కోల్పోయింది. మెదడు మొద్దుబారిపోయింది. శరీరం స్వాధీనం తప్పింది.

అతను నేలమీదకు జారిపోయాడు. నెమ్మదిగానే అయినా నిశ్చయంగా స్పృహ తప్పింది!....

ఆమె అతను స్పృహ తప్పి పోయాడని నిశ్చయించుకున్న తరువాత వెళ్ళి కుర్చీలో కూర్చుని, ట్రంకు పెట్టి మీద చేత్తో తట్టింది!

అంతే! గదిలో మోతలు లేవు. నిశ్శబ్దం ఆవరించింది.

తప్పెటల మోతలు, వికటమైన నవ్వులు అన్నీ ఆగిపోయి నిశ్శబ్దం! అవతల గాలి తగ్గింది వానమాత్రం కురుస్తోంది. ఆమె వెళ్ళి తలుపుతీసి బయట వర్షంలోకి చూస్తూ నిలుచుంది.

ఓ వర్షపు చినుకా, భూమి మీద పడాలని ఎందుకే నీకింత ఆత్రత? నీ స్వచ్ఛత పోతుంది. నేలంతా - బురద మయమూ అవుతుంది.

వాన నీళ్ళు కాలవలా ప్రవహిస్తున్నాయి.

ఒక నీటి తుంపర ఆమె ముఖం మీద పడింది.

'అమ్మాయీ, నేల బురద చెయ్యడానికి కాదు నేను ఉరికేది. ఎదురు చూసే విత్తు మొలక లెత్తాలని' అన్నట్టు చినుకులు పడుతూనే ఉన్నాయి.

ప్యాంటు పైకెత్తి పట్టుకుని, ఒక మనిషి గొడుగు తీసుకుని వెడుతున్నాడు.

"మోజెస్! మోజెస్!" ఆత్రంగా పిలిచింది.

అతను తలతిప్పి ఆమె వంక చూసాడు. "అరె! నువ్వేనా? ఇక్కడేం చేస్తున్నావు?" అన్నాడు.

"చాల కాలంగా నీ కోసం ఎదురు చూస్తున్నాను!"

"తెలుగు తప్పులు తడకలు మాట్లాడకు. చాల కాలం నుంచి ఎదురు చూడ్డం ఏమిటి, చాల సేపటి నుంచి అను" అంటూ అతను గొడుగు మడిచి చూరు లోపలకు వచ్చాడు. లోపలికి రా అంటూ దారితీసిందామె.

లోపల బాబా నేలమీద వెల్లకిలా యింకా అలాగే పడి ఉన్నాడు.

"ఎవరతను? ఇక్కడ యిలా పడ్డాడు చచ్చాడా?"

"బయట బోర్డు చూడలేదుకదూ నువ్వు.... అవునులే చీకటి. ఇతని పేరు బాబా".

మళ్ళీ హోరు... అవతల ఫెటిల్లుమని ఆకాశం బ్రద్దలైనశబ్దం.పిడుగు జారి ఒక ,తాటి చెట్టుని నిలువునా కూల్చేసింది.

"ఎందుకు యిలా మూర్ఛ పోయినట్టు?"

"ఓం! హ్రీం! కరాళ కాలగాత్రి, మృదంగ తాళ కౌళిక కాళిక... హ్రీం" అంటు నవ్వింది.

మోజెస్ ఆమె వంక నిస్పృహగా చూసాడు, "మళ్ళీ ఆ పాడు డ్రామా వేస్తున్నారన్న మాట".

అంటూ గ్లాసుతో నీళ్ళు తెచ్చి బాబా ముఖం మీద చల్లాడు.

"బాబా! బాబా! లేవయ్యా నాయనా"

బాబా కళ్ళు తెరచి భయం భయంగా చూసి మళ్ళీ కేకేసి పడిపోయాడు.

"నాపేరు మోజెస్ బాబా! లేవయ్యా...."

బాబా కళ్ళు తెరిచి కెవ్వున అరిచి "దెయ్యం, దెయ్యం" అంటూ పడిపోయాడు.

ఆ పద్దెనిమిది ఏండ్ల అమ్మాయి,ట్రంకు పెట్టికి తుప్పపట్టి పడ్డ కన్నంలోంచి టేప్ రికార్డర్ ఆన్ చేసింది. అందులోంచి, వికృతమైన నవ్వులు, తప్పెట మోతలు గది నిండేట్టు పూర్తి వాల్యూమ్‌తో వెలువడుతున్నాయి. కేసెట్ నెమ్మదిగా తిరుగుతోంది!

"ఇది 'రేఫ' నాటకంలో ఒక సన్నివేశానికి నేపథ్య సంగీతం". ఔనా?" అన్నాడు మోజెస్.

"అంటే నువ్వు అతన్ని ఫూల్‌ని చేసావన్నమాట" అన్నాడు కోపంగా.

ఆమె చటుక్కున గంభీరంగా మారి పోయింది. "లేదు మోజెస్! నాకా అవసరం లేదు. హింసోన్మత్త, కుటిల కామ పీడితుల నుంచి, నన్ను నేను రక్షించుకోవడమే నాకు అత్యవసరం. అందుకే యిది ఈ బాబాకిది తగిన శాస్తి వెడదామా మోజెస్"

ఇద్దరూ కదిలారు బయటికి. వర్షం పడుతూనే ఉంది. మెరుపులు మెరుస్తూనే ఉన్నాయి. కాలం కరుగుతూనే ఉంది – బాబాకి తెల్లారే దాకా స్పృహరాలేదు.

ఆ తర్వాత బాబా మాత్రం చాలకాలం తను చూసిన ఆదెయ్యం గురించి అందరికీ భయం గొలిపేలాగ కథలు చెపుతూనే ఉండేవాడు!

[illegible] శాంతించుగాక.

○

ప్రశ్నావళి

-కె. రామలక్ష్మి

ఎస్.కె.మహబూబ్, కరీంనగర్.

మనిషి జీవితంలో ఓడిపోవడానికి కారణం?

*

చాలా మటుకు ప్రయత్న లోపం. కొంచెం-ఎదురు దెబ్బలు.

మనిషి పెండ్లి కాక ముందు ఒక రకంగా పెళ్లి అయ్యాక ఒక రకంగా వుంటాడు కారణం?

*

స్టేటస్ మార్పు.

చిన్న పిల్లలు దేవుడితో సమానమంటారు. మరి వృద్ధులు?

*

ఇద్దరూ ఒకటే-ఒకళ్లు ఏడ్చి సాధిస్తారు. రెండో వాళ్లు సాధించి సాధిస్తారు!

మహమ్మద్ రఫీ, కాశీబుగ్గ.

అత్తా ఒకింటి కోడలే కదా? అలాంటప్పుడు కట్నం విషయంలో చేతులుజాపుతుం దెందుకు?

*

జాపించే అధికారులు వేరేవుంటారు. అది మరిచి పోకండి. స్త్రీ ద్వారా తమ తమ అభీష్టాలని నెరవేర్చుకోవడం మగవారికి సహజం.

ప్రతివిషయానికీ స్త్రీ మగవాడిదే తప్పు అంటుంది. మరి ఆడవాళ్లు తప్పులు చెయ్యరా?

*

చేస్తారు. నిజంగా చేస్తే ఒప్పుకుంటారు కూడ. మగవాడి తప్పులకి దండన లేదు. అంచేత ఒప్పుకునే ప్రశ్న తలెత్తదు. అంచేతే-తప్పు పట్టూ వుండక తప్పదు కదా?!

వి.రాఘవరావు, వరంగల్.

తెలివికీ అదృష్టానికీ సంబంధంవుందా కె.రా.?

*

అదృష్టవంతుడైనవాడు తెలివైన వాడుగా చెలామణీ అయిపోవచ్చు సార్!

బి.పవన్ కుమార్, అనంతపురం.

ప్రతి మానవుడూ తలచేది జరగదు. తలవనిది జరక్క మానదు అంటూనే జ్యోతిషాలను, దైవాన్ని బాబాలను ఎందుకు నమ్ముతాడు?

*

ఏమో వాళ్లు చెప్పినది జరిగితే? అన్న అనుమానంతోనే... ఒక్కొరి నడిగి వూరుకోడు-ఏ పుట్టలో ఏ పాముందో నని....అన్ని రకాలూ ఆరా తీస్తాడు అదే-తనలో తన శక్తి సామర్ధ్యాలలో-నమ్మకం లేక పోవడం అంటే.

ప్రముఖ కవి నారాయణరెడ్డి గారికి జ్ఞానపీఠ పురస్కారంపై మీ అభిప్రాయం.

*


మంచి కవికి వచ్చినందుకు సంతోషంగా వుంది

కాజహసిత, ఏలూరు.

భర్త స్త్రీలోలుడైనా నా భర్త శ్రీ రామచంద్రుడని చెబుతుంది స్త్రీ. మరి స్త్రీ మరో మగవాడిని గురించి ఎక్కువ మాట్లాడితే విడాకుల వరకు పోతాడే మగవాడు?

*

అతని ఓర్పు అలాంటిది మరి!!



గొట్టాపు దుర్గారావు, గోపాలపురం.

మనస్సుకు విలువ నిచ్చి బ్రతికే మనుషులనాడు వెతికినా కనబడ్డం లేదు. ప్రతివారి స్నేహంలో ఏదో స్వార్థం?

*

మీ పరిధి కాస్త పెంచండి. మీ మనస్సు తెలిపి మీరు స్నేహిస్తున్నారా? ఎవరూ అలా 'ఫేరనడానికి, స్నేహం-ఒక రకపు భిన్నత్వంలో ఏకత్వాన్ని చూసే ప్రయత్నమే-మరిచిపోకూడదు-మీలాంటి వారే కావాలంటే అద్దంలో ముఖం తప్ప అవతలి వ్యక్తి దొరకరు!

పోలోజు వెంకటాచారి, బోదువ్పల్.

'మనుషులు రుషులవుతారు' అన్నాడొక కవి. అదెంతవరకు నిజం?

*

అది కవి మాట. కాస్త ఉత్ప్రేక్ష ఎక్కువ?

ఎ.శ్రీధర విరజ, అయిజ.

మేడమ్, జన్మనిచ్చిన కన్నతల్లి మాట అవుననాలా? కట్టుకొన్న పెళ్లాంమాటలు వినాలా?

*

ఇద్దరూ ఒకరు కాదే-ఇద్దరి మాటలూ వినడం నేర్చుకోవాలి!

టి.నాగేంద్ర సింగ్, కరీంనగర్.

సముద్రపు లోతైనా తెలుసుకోవచ్చుగాని స్త్రీ మనసులో ఏ ముందో తెలుసుకోలేము ఎందుకు?

*

మీరు గారడీ వారు కాదు కదా అందుకు. ఎవరి మనసునైనా తెలుసుకుందుకు చాలా సూటైన మార్గం సింపుల్ మార్గం వుంది-అదే 'అడగడం' అంటారు. అదెందుకు ట్రైయి చేయరు?!

కె.వి.కృష్ణారావు-తణుకు.

ఏకీభవించనంత మాత్రాన అపార్థం చేసుకుంటా రెందుకు చాలా మంది?

*


ఏకీభావం లేనంత మాత్రాన అలా అపార్థం చేసుకునేవి-చాలా సంకుచితమైన మనస్సులే.

విబేధిస్తూ స్నేహించడం-నిజమైన స్నేహానికి సహృదయానికి-గీటురాయి.

విజయానికి దారి ఏమిటి?

*

దగ్గిర దారిలేదు. పాకెట్లో చేతులు పెట్టుకుని విచ్చైన ఎక్కకలరా?!... విజయం-సాధించాలి. అందుకు శ్రమించక తప్పదు.

నాగార్జున ఫైనాన్స్ వారి 80,000 పెట్టుబడిదార్లలో మీరు ఒకరు ఎందుకు  కాకూడదు?

ఆంధ్రప్రదేశ్‌లోని పారిశ్రామిక రంగంలో అతి పెద్దదైన నాగార్జున గ్రూపులో నాగార్జున ఫైనాన్స్ ఒక భాగము.

డిపాజిటుదార్ల కొరకు నెలసరి ఆదాయ పథకము ద్వారా పోస్టు డేటెడ్ మెచ్యూరిటీ వారంట్లు ప్రారంభించిన మొట్టమొదటి ఫైనాన్స్ కంపెనీ.

మొట్టమొదటిసారిగా భారతదేశపు దిగుమతి లీజు అమలు చేయటమే కాక, ఫైనాన్షియల్ సూపర్ మార్కెట్ అనే నూతన ప్రక్రియకు అంకురార్పణ చేసిన కంపెనీ – నాగార్జున ఫైనాన్స్. ఈ ఆలోచన ఆర్థిక రంగంలోని అన్ని విభాగాలకు సమర్థవంతమైన, అనుకూలమైన వివిధ రకాల ఆర్థిక సంబంధ వుత్పత్తులు, సేవలు అందించడంలో నాగార్జున ఫైనాన్స్ యొక్క అభిరుచిని, ప్రజ్ఞా పాటవాలను బహుముఖంగా విస్తరింపచేసింది.

సురక్షితం, విశ్వసనీయం, దృఢనమ్మకం, లాభదాయకం అన్నిటికీ ఒకే మారుపేరు నాగార్జున ఫైనాన్స్. అందుకే 80,000 పెట్టుబడిదారులు తమ చెక్కు చెదరని నమ్మకముతో నాగార్జున ఫైనాన్స్ ఖచ్చితమైన ఆదాయం, సత్వర సేవలు అందించి అభివృద్ధి చెందటానికి దోహదపడుతున్నారనటంలో అతిశయోక్తి లేదు.

పథకము-I	కాలము	కనిష్ఠ డిపాజిట్	వడ్డీ రేటు
నెలసరి ఆదాయ పథకము	25 నెలలు	రూ. 5,000/-	14 శాతం
	36 నెలలు	రూ. 5,000/-	14 శాతం
	48 నెలలు	రూ. 5,000/-	14 శాతం
	60 నెలలు	రూ. 5,000/-	14 శాతం

● అదనపు మొత్తములు రూ. 1000/- గుణకములందు అంగీకరించబడును. ● 25 మాసములకు పైబడి 60 మాసములలోపు పూర్తి మాసముల కాలమునకు నెలసరి ప్రాతిపదికన కూడా డిపాజిట్లు అంగీకరించబడును. ● మొదటి సంవత్సరపు వడ్డీ ప్రమాణ పత్రములు డిపాజిట్ ప్రారంభ తేదీ నుండి మార్చి మాసము వరకు ఫిక్స్‌డ్ డిపాజిట్ రశీదుతోపాటుగా ఇవ్వబడును. ● తదుపరి ఆర్థిక సంవత్సరమునకు (ఏప్రియల్-మార్చి) పన్నెండు నెలసరి వడ్డీ ప్రమాణ పత్రములు ప్రతి ఆర్థిక సంవత్సర ప్రారంభమునందు పంపబడును.

త్రైమాసిక పథకము, రికరింగ్ డిపాజిట్ పథకములు కూడా కలవు.

పథకము-II	కాలము	కనిష్ఠ డిపాజిట్	కాలపూర్తి పిదప చెల్లించు మొత్తము	సంవత్సర ఆదాయం●
క్యుములేటివ్ డిపాజిట్ పథకము	25 నెలలు	రూ. 2,000/-	రూ. 2,672/-	16.13 శాతం
	36 నెలలు	రూ. 2,000/-	రూ. 3,036/-	17.27 శాతం
	48 నెలలు	రూ. 2,000/-	రూ. 3,490/-	18.62 శాతం
	60 నెలలు	రూ. 2,000/-	రూ. 4,008/-	20.11 శాతం

● అదనపు మొత్తములు రూ. 1,000/- గుణకములందు అంగీకరించబడును. ● 25 మాసములకు పైబడి 60 మాసములలోపు పూర్తి మాసముల కాలమునకు నెలసరి ప్రాతిపదికన కూడా డిపాజిట్లు అంగీకరించబడును. ● 14 శాతం వడ్డీతో నెలసరి వడ్డీలకు కూడా తిరిగి పెట్టుబడి పెట్టినట్లుగా భావించితే.

PARTICULARS AS PER THE NON-BANKING FINANCIAL COMPANIES AND MISCELLANEOUS NON-BANKING COMPANIES (ADVERTISEMENTS) RULES 1977 AS AMENDED.

a. Name of the Company : NAGARJUNA FINANCE LIMITED

b. Date of Incorporation : 24th March 1982

c. Business carried on by the Company and its subsidiaries with details of branches :

Hire-purchase Financing, Equipment leasing, Investments and Industrial financing.

The Company has no subsidiaries

The Company has its branches/offices at Bombay, Madras, Madurai, Trichy, Vizag, Vijayawada and Coimbatore.

d. Brief particulars of the Management :

The Company is managed by the Board of Directors, supported by a team of qualified and experienced professionals.

e. Names, addresses and occupations of the Directors:

Name & Address	Occupation
Shri R K Talwar Chairman. 'Thiruvinai', 2nd floor, 13 Perumal Covil Street, Pondicherry - 605 001	Banker
Shri Minoo R Shroff 75 Ashoka Apartments, Napean Sea Road, Bombay - 400 006	Financial Consultant
Shri Nimesh N Kampani 51, Persepolis Apts, 100 Cuffe Parade, Colaba, Bombay - 400 005.	Financial Consultant
Shri C D Menon 'Ayman' 8-2-334/1/1, Road No. 5, Banjara Hills, Hyderabad - 500 034	Consultant
Shri C Satyanarayana Plot No. 1142, Jubilee Hills, Hyderabad-500 084	Consultant
Shri K S Raju 6, Nagarjuna Hills, Panjagutta, Hyderabad-500 482.	Industrialist

f. Profits and Dividends :

Period	Profit before tax Rs. lacs	Profit after tax Rs. lacs	Equity Dividend Amount Rs. lacs	Rate
31st March 1989	234.39	197.64	85.31	35%
30th September 1987	159.42	134.27	56.06	23%
30th September 1986	143.07	133.72	56.06	23%

g. Summarised financial position of the Company as appearing in the last two audited Balance Sheets.

Liabilities	As at 31.3.89 (Rs. lacs)	As at 30.9.87 (Rs. lacs)
Share Capital	242.56	241.80
Reserves and Surplus	376.00	269.88
Secured Loans	2559.51	2322.71
Unsecured Loans	1319.08	956.27
Deferred Payment Credit from Suppliers		40.84
Current Liabilities & Provisions	1645.79	1820.97
TOTAL	6142.94	5652.47

Assets	As at 31.3.89 (Rs. lacs)	As at 30.9.87 (Rs. lacs)
Fixed Assets	1014.12	824.65
Investments	52.75	37.75
Current Assets, Loans & Advances	5043.48	4731.70
Miscellaneous Expenditure Preliminary and Share Issue Exps.	11.66	15.40
Fixed Deposit Expenses	4.59	18.32
Debenture Issue Expenses	16.35	24.65
TOTAL	6142.94	5652.47

Contingent Liabilities:	(Rs. in lakhs)	
i) Counter Guarantees in respect of Bank Guarantees	2.65	48.25
ii) Bills discounted	32.66	219.40
iii) Income tax matters	42.71	0.51

h. Amount which the Company can raise by way of deposits under the Non-Banking Financial Companies (Reserve Bank) Directions 1977 as amended to date : Rs. 5859.70 lakhs

Aggregate deposits actually held as at 31.3.1989 Rs. 1284.45 lakhs

As on the date of this advertisement, the Company has no overdue deposits other than unclaimed deposits.

j. The Company hereby declares :

i) that the Company has complied with the provisions of the directions applicable to it.

ii) that the compliance with the directions does not imply that the repayment of deposits is guaranteed by the Reserve Bank of India, and,

iii) that the deposits accepted by the Company are unsecured and rank pari passu with other unsecured liabilities.

This advertisement is issued on the authority and in the name of the Board of Directors and the same has been approved by the Directors at their meeting held on 1-07-89.

A copy of the advertisement has been filed with RBI, Bangalore.

Place: Hyderabad
Date : 3-08-1989.

For & on Behalf of
NAGARJUNA FINANCE LTD
V RAMACHANDRAN
VICE PRESIDENT &
COMPANY SECRETARY

NAGARJUNA FINANCE

నాగార్జున ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు: నాగార్జున హిల్స్, పంజాగుట్ట, హైదరాబాద్-500 482. ఫోన్: 37389

ఫైనాన్స్ కంపెనీలలో అగ్రగామి

దయచేసి వివిధ పథకముల వివరాలను ఈ క్రింది చిరునామాకు [illegible]
పేరు ______
చిరునామా ______
ఫోన్ ______

శాఖలు: విజయవాడ: వెంకటేశ్వరా కాంప్లెక్స్, కాంధారి హోటల్ వద్ద, బందరు రోడ్, లబ్బీపేట. ఫోన్: 475440; విశాఖపట్నం: [illegible], ద్వారకానగర్. [illegible] 1994 55573
కాకినాడ: 7-4-19, రామారావు పేట, కాకినాడ-533 004. ఫోన్: 74167 76804.

డిపాజిట్లు అంగీకరించబడును: హైదరాబాదు: జెఎమ్ఎఫ్ఐసిఎస్ లి. 242877 242878 ★ సిఐఎఫ్‌సిఒ 234612 ★ ఇంటిగ్రేటెడ్ ఎంటర్ ప్రైజెస్ 242[illegible] కన్సల్టెంట్స్ 387, 3వ అంతస్తు, షినాయ్ ట్రేడ్ సెంటర్, సికింద్రాబాద్. 824458 240891 ★ ఆల్ఫా ఫైనాన్షియల్ కన్సల్టెన్సీ సర్వీసెస్ 236580 ★ రాట ఇన్వెస్ట్‌మెంట్స్ 553837 [illegible]903.

Imageads/NFL/89

సీరియల్

ద్రౌపది

ప్రయాగ రామకృష్ణ



(గత సంచిక తరువాయి)

అన్ని దిక్కులా తానే అయి విజృంభించాడు భీష్ముడు.

క్రౌంచ వ్యూహాన్ని సమీపించి రెక్కలు చీల్చాడు.

కంఠపు రేకులు ఖండించాడు.

శిరస్సు బ్రద్దలు కొట్టాడు.

అదంతా చూసేసరికి అర్జునుడికి కోపం వచ్చింది. శౌర్యంతో జేవురించాయి కిరీటి కళ్ళు.

శర వర్షం కురిపించాడు.

అంతటా గందరగోళం చెలరేగింది.

అర్జునుడు వేసిన బాణానికి భీష్ముడి సారథి నేలకూలాడు!

సారథి చావడంతో నే రధాశ్వాలు భయపడిపోయి యుద్ధ భూమి నుంచి పారిపోయాయి.

<u>ఇంతవరకూ సాగిన కథ-27:</u> రాజసూయయాగం సందర్భంగా మయసభలో తనకు జరిగిన పరాభవానికి ప్రతీకారంగా పాండవులను జూదంలో ఓడించి దుర్యోధనుడు వారిని అడవుల పాలుచేస్తాడు. పన్నెండేళ్లు అరణ్యవాసము, ఒక యేడు అజ్ఞాతవాసము పూర్తి చేసిన పాండవులు తమకు అర్ధరాజ్యం యివ్వవలసిందిగా కృష్ణుడిని ధృతరాష్ట్రుడి వద్దకు రాయబారం పంపిస్తారు. కృష్ణుని సంధియత్నం విఫలమై యుద్ధం అనివార్యమవుతుంది. కర్ణుని జన్మ రహస్యాన్ని కృష్ణుడు, కుంతి చెప్పి మనసు మార్చాలని చేసిన ప్రయత్నం కూడా విఫలమవుతుంది. యుద్ధరంగంలో కౌరవ, పాండవులు పోరుకు తలపడతారు.

ఆ వెంటనే అర్జునుడు చేతి ఖడ్గంతో ఏనుగుల తొండాలు నరికాడు. కుంభస్థలాలు పగలగొట్టాడు.

అందిన వాళ్ళను అందినట్టు కౌరవ సైన్యంలో సమర్థులైన రాజులందర్నీ చంపేశాడర్జునుడు.

యుద్ధం ఘోరంగా పరిణమించేసరికి భీష్ముడి సేనలన్నీ భయపడి పారిపోయాయి.

అప్పటికి వెలుగును మింగే చీకటి సన్నగా వచ్చేసింది.

ఆ రోజుకు యుద్ధం ఆగిపోయింది.

ఎవరి శిబిరాలకు వాళ్ళు వెళ్ళిపోయారు.

పాండవ సైనికుల్ని విజయ గర్వంతో చేస్తున్న సింహనాదాలు దుర్యోధనుడి గుండెల్లో చిచ్చు రేపుతున్నాయి.

కృష్ణార్జునులు ఒకటయ్యారు. అర్జునుడు కృష్ణ సారథ్యంలో శక్తికి రూపంలా చెలరేగుతున్నాడు. తను యుద్ధం చేస్తున్నంతసేపూ కర్ణుడు తన దరిదాపులకు కూడా రాకూడదని ఆంక్ష విధించాడు భీష్ముడు.

ఇప్పుడేం చేయడం?

అతని మనసు మొద్దుబారినట్టయింది.

శిబిరంలోంచి బయటకొచ్చి నిలబడ్డాడు.

అంతా చీకటి. అంతా అడివి. దూరంగా ఎత్తయిన మద్ది, వేగిస వృక్షాలు.

గాలి విసురికి చెట్లు భయంకరంగా కదులుతున్నాయి.

రాత్రి ఎంతసేపయిందో తెలీదు.

లేచి లోపలికి వెళ్లాడు. అప్పటికప్పుడు భీష్ముడి దగ్గరకు వెళ్లి 'విజయం రేపు మనది కావాలి.

పాండవ సేనను పశువుల్ని చంపినట్లు తనవితీరా రేపు నువ్వు చిత్రవధ చేస్తే కాని ఈవేళ్ళి నా కడుపుమంట చల్లారదు' అని ప్రార్థిద్దా మనుకున్నాడు.

అంతలో ఎవరో వచ్చిన అలికిడై చూశాడు కర్ణుడు!

'మహారాజా! ఇంతమాత్రానికే జరగకూడనిదేదో జరిగిపోయినట్టు ఎందుకు బాధ పడుతున్నావు? భీష్ముడివల్ల కాకపోతే నేనున్నాను... ఓటమి చివరి అంచున ఎవరుండేదీ తరువాత నువ్వే చూస్తావుగా... అన్నాడు.

కర్ణుడి మాటలతో దుర్యోధనుడికి ధైర్యం వచ్చింది.

అప్పటివరకూ అతడిని ఆవరించిన నైరాశ్యం, నిస్పృహ క్షణంలో మాయమైనాయి.

ఇంకో రెండు మూడు గంటల్లో తెల్లవారుతుందనగా అలసటతో దుర్యోధనుడి కనురెప్పలు మూతపడ్డాయి. కర్ణు డొక్కడే సాల వృక్షంలా నిలబడి మిత్రుడికి కాపలా కాస్తున్నాడు.

అతని ఎడమ భుజాన విల్లు వేలాడుతోంది.

మొలలో అలవిమాలిన కత్తి వుంది.

చీకట్లో కూడా అతని వొంటిమీది కవచం ధగధగలాడుతోంది.

* * * * * *

తెల్లవారింది.

యుద్ధం మొదలై అప్పుడే మూడు రోజులైంది.

భీష్ముడు గరుడ వ్యూహం తీర్చాడు.

ధృష్టద్యుమ్నుడు అర్ధ చంద్ర వ్యూహం తీర్చాడు.

రణభేరి మ్రోగింది.

కురు పాండవ సైన్యాలు పోరాడుతుంటే రేగిన ధూళి భూమినీ ఆకాశాన్నీ కప్పేసింది.

దుమ్ము తెర అడ్డు పడ్డా అర్జునుడు లెక్కచెయ్యలేదు. కొదమ సింహంలా గర్జించి కౌరవ సేనపైకి దూకాడు.

అతని చేతుల్లో కౌరవ రథాలు విరిగి పడ్డాయి.

రౌతులతో సహా గుర్రాలూ, యోధులతో సహా ఏనుగులూ దొర్లి దొర్లి పడ్డాయి.

ధర్మరాజు భీష్ముడ్ని ఎదిరిస్తే శకునిని సాత్యకి ఎదిరించాడు. దుర్యోధనుడితో భీముడు తలపడ్డాడు. భీముడు వేసిన ఒకే ఒక్క బాణంతో మూర్ఛపోయి రథంమీద అడ్డంబడ్డాడు దుర్యోధనుడు. అది చూసి అతని సారథి రథాన్ని అక్కడనుంచి తీసుకుపోయాడు.

మహారాజు ఎప్పుడయితే మాటా పలుకూ లేకుండా పడిపోయాడో కౌరవ సేనంతా బెదిరిపోయింది.

కాసేపటికి దుర్యోధనుడికి తెలివి వచ్చింది.

రథం తీసుకు వచ్చేసినందుకు సారథిని నాలుగు తిట్టి మళ్ళీ వెళ్ళాడు యుద్ధ రంగం లోనికి.

దుర్యోధనుడు భీష్ముడి మొహంలోకి సాలోచనగా చూసి...

'...ముల్లోకాలూ కలిసి ఒక్కసారిగా తలపడినా నువ్వు అవలీలగా జయించ గలవు. అలాంటి వీరుడివి నాకూ, నా సైన్యానికీ రక్షగా వుండి కూడా మనకెలాంటి దురవస్థ పట్టిందో చూడు. 'నాకు పాండవులంటే ఇష్టం. నేను వాళ్ళని ఏమీ చెయ్యను' అని నాకు నువ్వు మొదటే చెబితే బాగుండేది. నేనూ, కర్ణుడూ కలిసి మా పాట్లేవో మేం పడే వాళ్ళం. నీ మీద మేము పెట్టుకున్న ఆశలన్నీ నేల పాలై ఈ రోజు ఇలా భంగపడే వాళ్ళం కాదు' అన్నాడు నిష్ఠూరంగా.

భీష్ముడికి కోపం వచ్చింది. 'నీకు ఎన్నో సార్లు చెప్పాను. మనలో వున్న వాళ్ళు చాలా మంది వృద్ధులు! అన్యాయాలూ, అక్రమాలూ చేసి చేజేతులా ఆయువు తగ్గించుకున్న వాళ్ళు! వీళ్ళ చేతుల్లో శస్త్రాస్త్ర సమృద్ధీ, బాహు గర్వ సంపదా గల పాండవులు అంత తేలికగా ఎలా ఓడి పోతారనుకుంటున్నావ్?' అని అడిగాడు.


దుర్యోధనుడేం మాట్లాడలేదు.

మళ్ళీ భీష్ముడే అన్నాడు 'నీకు మళ్ళీ చెబుతున్నాను. నాకు నువ్వూ పాండవులూ ఇద్దరూ ఒకటే. అయితే ఇన్నాళ్ళూ నీ నీడన వున్నందుకు నిన్ను అందల మెక్కించాలనే చూస్తున్నాను. తొందర పడకు' అంటూ విస విస వెళ్ళిపోయాడు.

సూర్యుడు సభా మధ్యానికి వచ్చాడప్పటికి.

ప్రళయకాల మార్తాండ మూర్తిలా విజృంభించాడు భీష్ముడు. తిన్నగా వచ్చి అర్జునుణ్ణి ఢీ కొన్నాడు. దుర్యోధనాది కురు వీరులంతా భీష్ముడితో పాటే పాండవ మధ్యముడి మీద ఒక్కసారిగా దాడి చేశారు. అది చూసి భీమ ఘటోత్కచులు కౌరవ యోధుల మీద విరుచుకు పడ్డారు. వారి వెనుక ద్రౌపది కొడుకులూ అభిమన్యుడూ, నకుల సహదేవులూ, ధృష్టద్యుమ్నుడూ వెళ్ళారు.

అదలింపులు.. బెదరింపులు... హుంకారాలు.



ధిక్కారాలు, వీరోక్తులు, వక్రోక్తులు, వీటికి తోడు వాద్యాల ధ్వాంకృతులు భూమ్యాకాశాలు దద్దరిల్లిపోయాయి.

యుద్ధభూమి అంతటా రక్తపు నదులు ప్రవహించాయి. చెల్లా చెదురుగా విరిగి పడిన రథాలూ, అడ్డదిడ్డంగా పడిన అశ్వాలూ, తల తెగిరిపోయిన ఏనుగులూ, నయం తెగి పడిన రథికులతో ఆ ప్రాంతమంతా భీకరంగా వుంది.

చిమ్మి కొట్టిన నెత్తుటితో పూర్తిగా తడిసిపోయి మండుతున్న సూర్యుడిలా వున్నాడు భీష్ముడు.

రథాన్ని అన్ని వైపులా పరుగెత్తిస్తూ అడ్డం వచ్చినతలలన్నీ బంతుల్లా ఎగర గొట్టేస్తున్నాడు.

కార్చిచ్చులా చెలరేగి కాల్చి పారేస్తున్నాడందర్నీ. అతన్ని చూసి పాండవ బలాలన్నీ తలో దిక్కుకూ పారిపోయాయి.

కృష్ణుడికి ఏం చేయాలో పాలుపోలేదు. అర్జునుడి వైపు తిరిగి 'అర్జునా! భీష్మ ద్రోణ కృపులతో సహా కౌరవ బలాన్నంతటినీ నీ బాహుబలంతో గెలవాల్సిన సమయం వచ్చింది. భీష్ముడి బారి నుంచి ఇప్పుడు నువ్వు నీ సేనల్ని రక్షించుకుంటే గాని కౌరవులకు నువ్వేమిటో తెలిసిరాదు. వెనుకాడకు. పాంచాల యాదవాది యోధులందర్నీ ఉత్సాహపరచు. నువ్వు వెంటనే విల్లందుకో' అన్నాడు.

అర్జునుడు కృష్ణుడు చెప్పినట్లే చేశాడు.

జగన్నాథుడు రథాన్ని భీష్ముడి కెదురుగా పోనిచ్చాడు. భీష్మార్జునులు ఒకరికొకరు తీసిపోకుండా చాలాసేపు ద్వంద్వ యుద్ధం చేశారు.

రాను రాను అర్జునుడు అలిసి పోవడం, గాంగేయుడి హస్త లాఘవం కొంచెమైనా తగ్గకపోవడం గమనించాడు కృష్ణుడు. 'ఇంక నేనూరుకుంటే లాభంలేదు. ఈ దేవవ్రతుణ్ణి ఎలాగైనా చంపి పాండవుల్ని గెలిపించాలి' అనుకున్నాడు.

సుదర్శన చక్రాన్ని తలుచుకున్నాడు.

ద్రౌపది

పైవారమే ద్రౌపది క్విజ్!

వెంటనే అది ఆయనకు ప్రత్యక్షమయింది. దాన్ని కుడి చేత్తో అందుకుని రథం నుంచి కిందకు దూకాడు కృష్ణుడు.

ఆ ఉరికిన బరువుకు భూమి కంపించింది. పరుగులాంటి నడకకు ఆయన ఒంటిన వున్న లలితమైన పీతాంబరపు చెరగు చెదిరింది. కీల మేఘ శ్యాముని దివ్య మంగళ రూపంతో యుద్ధభూమి వెలిగింది.

ఏనుగు మీదకు దూకే సింహంలా భీష్ముడి వైపు పరుగెత్తాడు కృష్ణుడు.

జగత్సంహారం చేసే రుద్రుడులా వున్నాడాయన.

కృష్ణుణ్ణి చూడగానే భీష్ముడికి ఆనందమయింది. 'ఏ జన్మలో చేసుకున్న పుణ్యమో నీ చేతుల్లో చావడం కూడా అదృష్టమే ప్రభూ! నేను కలలు కన్నదానికీ, నేను కాంక్షించిన దానికీ మించి నా ఆశలు ఫలించబోతున్నాయి. నన్ను నువ్వే చంపెయ్. నువ్వే నా ప్రాణాలు తీసేయ్. తండ్రీ! కృష్ణా! నన్ను నీ ఇష్టం వచ్చినట్టు సంహరించు' అన్నాడు.

ఇంతలో అర్జునుడు గబ గబా పరుగెత్తుకు వెళ్ళి 'కృష్ణా! ఏమిటింత కోపం? పాండవులకు యుద్ధంలో సహాయం చేస్తాను గాని కయ్యం చెయ్యనన్నావు నువ్వు. ఇప్పుడు నువ్వే ఇలా అధైర్యపడి ప్రతిజ్ఞ తప్పడం, ధర్మరాజు శౌర్యం, ధైర్యం, బాహుబలం పనికి రావని చెప్పడమే కదా! నీకిది భావ్యమా?' అని అడిగాడు.

కృష్ణుడు మాట్లాడలేదు.

మౌనంగా వెళ్ళి మళ్ళీ రథమెక్కాడు.

రథాన్ని కురుసైన్యం మీదికి పరుగెత్తించాడు. కిరీటి భీష్ముడితో పోరాడుతుంటే భీముడు ద్రోణుడితో తలపడ్డాడు. ఆ రోజున రెండు పక్షాల వాళ్ళూ చాలామంది హతులయ్యారు.

ఇంతలో సాయంకాలమయింది.

నెత్తురుతో తడిసిన యుద్ధరంగం కుంకుమ పూసుకున్న ముత్తయిదువులా ప్రకాశించింది.

క్రమంగా చీకటి పడటంతో కౌరవ పాండవులు ఆ వేళకు యుద్ధం చాలించారు.

కృష్ణార్జునులు ఇద్దరూ రథమెక్కి తమ శిబిరం వైపు వెళ్ళారు.

దూరాన కౌరవ శిబిరాలలో నవ్వులూ, కేరింతలూ వినబడుతున్నాయి.

అర్జునుడి మనస్సు విచారంతో అటూ ఇటూ వూగడం మొదలుపెట్టింది. యుద్ధం మొదలై అప్పుడే తొమ్మిది రోజులైంది. ఏ రోజుకారోజు తనకున్న బలమంతా చూపిస్తూ పాండవ సేనను నాశనం చేస్తున్నాడు భీష్ముడు. తాతగారి మీద గట్టిగా చెయ్యి చేసుకోడానికా మనసొప్పడంలేదు తనకు. నిరుత్సాహంతో ఉసూరుమన్నాడు అర్జునుడు. శిబిరం చేరేసరికి బాగా ప్రొద్దుపోయింది.

ధర్మరాజు, ముఖం చింతాకంత చేసుకుని ఆరుబయలు పచ్చికలో కూర్చునున్నాడు. ఆయనకు దగ్గరలోనే ద్రౌపదీ, భీమ నకుల సహదేవులూ సముద్రపు హోరులాంటి ఆలోచనలతో సతమతమవుతూ దిగాలుగా కనిపించారు. రథ చక్రాల చప్పుడు విని అంతా ఒకేసారి తలెత్తి చూశారు.

ఎదురుగా కృష్ణార్జునులు.



ప్రయాగ రామకృష్ణ సీరియల్

1. జూద మందిరంలో 'ద్రౌపది'కి జరిగిన అవమానానికి ముఖ్య కారకులు ఎవరు?- ఎందుచేత?
2. ద్రౌపది- కుంతి- ఈ సీరియల్ చదివి యీ "యిద్దర్ని" పోల్చి చూడండి!

నిబంధనలు:

* మీరు పంపే వ్యాసం అరఠావు నుంచి అర ఠావున్నరకి మించకూడదు. పంక్తులు దూరంగా అక్షరాలు విడి విడిగా వుండాలి-
* ఈ ప్రశ్నలు కూపన్‌సహా మీవద్ద వుంచుకోండి! త్వర లోనే మరో రెండు ప్రశ్నలు మరో కూపన్ ప్రకటి స్తాము-
* ఆ కూపన్ (2)తో పాటు మరి రెండు ప్రశ్నలు కూడా వుంటాయి. మొత్తం నాలుగు ప్రశ్నలలో ఏ రెండైనా మీరు తీసుకొని వ్యాసాలు రాయొచ్చును. కూపన్‌లు రెండూ పెట్టడం మరిచిపోకండి!
* వ్యాసాలలో ఉత్తమమయిన వాటికి 1) బ్రీఫ్‌కేసు, 2) చిన్న కామిరా, 3) గోడగడి యారం, 4) ట్రాన్సిస్టర్ రేడియో- యింకా మరి

ధర్మరాజు ఎదురేగి కృష్ణుణ్ణి తన మందిరంలోకి తీసుకు వెళ్ళాడు. భీమ నకుల సహదేవులు కూడా వాళ్ళ వెనకే లోపలికి వెళ్ళారు.

ద్రౌపది, అర్జునుడు ఇద్దరూ బయటే ఆగిపోయారు. అర్జునుడు ఏదో చెప్పబోతే మధ్యలోనే ద్రౌపది అందుకుని 'యుద్ధం దాకా వచ్చాక స్నేహాలూ బంధుత్వాలూ ఏమిటి? యుద్ధంలో ఎవర్నీ నొప్పించకుండా అసలు గెలుపెలా సాధ్యం? వాళ్ళందరి మీదా అంత భయభక్తులూ, ప్రేమానురాగాలూ వున్నప్పుడు చంపుతాం, పొడుస్తాం అని మీ అన్నదమ్ములంతా ఎలా ప్రతిజ్ఞలు చేశారు?' అంది.

అర్జునుడు చప్పున తలెత్తి ద్రౌపది కళ్ళలోకి చూశాడు. కౌరవులతో వరుసగా రెండుసార్లు జూదమాడటం- రెండుసార్లూ ఓడి పోవడం- అవమానాల పాలుకావడం- అరణ్య అజ్ఞాతవాసాలు చెయ్యడం- చివరికి సేవకులుగా బ్రతకాల్సి రావడం అన్నీ గుర్తొచ్చాయి. '... భీష్మ ద్రోణులు, దుర్యోధనుడి దుర్మార్గాల్ని మొదట్లోనే ఖండించి వుంటే తమ బ్రతుకులిలా అయ్యుండేవి కావు ఈనాడు' అనుకున్నాడు. వెంటనే అర్జునుడు ఒక నిర్ణయానికి వచ్చాడు.

'రేపు యుద్ధం చూసి మాట్లాడు' అన్నాడు.

ద్రౌపది అర్జునుడి చెయ్యి మీద చెయ్యి వేసి అతని అరచేతిని సుతారంగా చెక్కిట చేర్చుకుంది.

ఇద్దరూ లోపలికి వెళ్ళారు.

ధర్మరాజు కృష్ణుడితో అంటున్నాడు 'మాధవా! కార్చిచ్చు మృగాల్ని కాల్చినట్టు భీష్ముడు మన సైన్యాల్ని తన బాణాగ్నితో కాల్చి పారేస్తున్నాడు. నువ్వు కళ్ళారా చూశావుగా! మన వాళ్ళెవరూ భీష్ముడికి చాలడంలేదు. అందరం చచ్చాక మనకు సామ్రాజ్యం వచ్చి మాత్రం ప్రయోజన మేమిటి? నాకీ యుద్ధం అక్కర్లేదు. రాజ్యం అంతకంటే అక్కర్లేదు, హాయిగా అరణ్యాలకు పోయి తపస్సు చేసుకుంటాను. ఇన్నాళ్ళూ నా మూలంగా నా తమ్ములంతా ఎన్నో కష్టాలు పడ్డారు. కనీసం వాళ్ళని ప్రాణాలతోనైనా బ్రతకనివ్వకుండా భీష్ముడికి బలివ్వలేను. నీకు నా మీద దయవుంటే ఈ యుద్ధం మానేసి, ధర్మవిరుద్ధం కాని పద్ధతి మరేదైనా వుంటే చెప్పు'

'ధర్మరాజా! ఎందుకింతగా అధైర్య పడుతున్నావు? ఒకవేళ అర్జునుడు సాహసించక పోతే భీష్ముణ్ణి నేను చంపి పగ తీరుస్తాను. సరేనా!?' అన్నాడు కృష్ణుడు.

ధర్మరాజు, దుఃఖపడ్డాడు. తన స్థితి తనకే అర్థం గాకుండా వుంది. ఏం చెయ్యాలో తోచడంలేదు. భీష్ముడి వృద్ధ మహనీయమూర్తి అతని కళ్ళలో కదిలింది. 'కృష్ణా! నువ్వు చంపితేనేం, మేం చంపితేనేం! మా తండ్రి పోయినప్పటి నుంచి మమ్మల్ని పెంచి రక్షించిన తాతను కూడా చంపాలనుకోవడం క్రూర కర్మం కదూ' అన్నాడు. తాను చెయ్యబోతున్న దారుణాన్ని తలుచుకుని కుమిలిపోతూ గుండె చేత్తో పట్టుకుని బాధగా మౌనంగా అలాగే నిలబడిపోయాడు. ఆయన ఆలోచనల్లో వుండగానే కృష్ణుడు ఒకింత దగ్గరకు జరిగి 'యుధిష్ఠిరా! నువ్వు చెప్పినట్టు భీష్ముడు అలిగి నిలిచి పోరాడితే ఆయనకు ఎదురెవరు? కౌరవుల పక్షాన తప్పనిసరై యుద్ధం చేస్తున్నాడు కాని భీష్ముడు మీ హితం కోరకుండా వుంటాడా? నువ్వడిగావంటే తనను చంపే ఉపాయం కూడా ఆయనే చెపుతాడు. వెళ్దామంటే చెప్పండి. ఇప్పుడే రహస్యంగా వెళదాం' అన్నాడు.

కృష్ణుడి ఆలోచన ధర్మరాజుకు నచ్చింది. కృష్ణుణ్ణీ తమ్ముళ్ళనీ వెంట పెట్టుకుని భీష్ముడి మందిరానికి వెళ్ళాడు. తాతగారి పాదాలకు సాష్టాంగ దండ ప్రణామం చేశాడు.

భీ ష్ముడు కదిలిపోయాడు.

ధర్మరాజును ఆదరంగా లేవనెత్తి 'నాయనా! మీరందరూ ఇంత అర్ధరాత్రి వేళ వచ్చిన పనేమిటి? మీకేం కావాలి?' అని అడిగాడు.

ధర్మరాజు తెలివిగా 'మహాత్మా! యుద్ధంలో మా సేనలు నాశనం కాకుండా మాకు రాజ్యం లభించే విధానమేమిటో చెప్పు' అని అడిగాడు.

భీష్ముడు నవ్వి 'నేను యుద్ధం చేసినన్నాళ్ళూ మీ సైన్యం చావక తప్పదు. నేనుండగా మీకు రాజ్యం రాదు' అన్నాడు.

అన్నదమ్ములయిదుగురూ ఒకరి ముఖాలొకరు

ఇంకా ఎదిగి పోతున్న హిమవంతుడు

మనదేశానికి ఉత్తరాన వున్న హిమాలయ పర్వతాలు యిప్పటికీ ఎత్తు పెరిగి పోతున్నాయట.

ఈ పర్వతాలు ప్రతి ఏడాది ఏడు మిల్లీ మీటర్ల చొప్పున పెరిగి పోతున్నాయని బ్రిటిష్ భూగోళ శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారు.

'న్యూ సైంటిస్టు' వార పత్రికలో దీన్ని గురించి ఒక వ్యాసం కూడా ప్రచురింప బడింది.

ఈ పర్వతాల పెరుగుదల రేటు గత 10 మిలియన్ సంవత్సరాలలోను రెండింతలయినాయని ఆ వ్యాసంలో వివరించారు.

ఇప్పుడు ఈ హిమాలయాల ఎత్తు 10 కిలో మీటర్లు అంటున్నారు. శివ! శివా!

"ద్రౌపది"-వ్యాసరచనపోటీ(1)



కొన్ని చిన్న బహుమతులు వుంటాయి!

* వీటి వివరాలు కూడా మీకు "సీరియల్" పేజీల్లోనే త్వరలో దొరుకుతాయి!
ఈలోగా మీరు కూపన్ (1) కత్తిరించి దాచుకొని ప్రశ్నలు కూడా తీసుకొని సీరియల్ చదువుతూ సంసిద్ధులు కండి!
* బహుమతుల పోటీ! కూపన్ 2 పడ్డ దాకా- మీ వ్యాసాలు పంపకండి! కూపన్! కత్తిరించి దాచండి!
బహుమతుల సమర్పణ: నాగేశ్వరీ పబ్లికేషన్స్, విజయవాడ-2, కూపన్ 2కై ఎదురుచూడండి.

-ఎడిటర్

ద్రౌపది కూపన్ నెం. 1

మీ పేరు . . . .

చిరునామా . . . .

. . . .

చూసుకున్నారు. తెల్లగా పాలిపోయిన ధర్మరాజు మొహం ఆముదం దీపం వెలుతురులో మరింత దీనంగా వుంది. ఇక ఓడిపోవడమన్నది నిర్వివాదాంశం అనుకుంటున్నట్టున్నాడు. చివరిసారిగా చేతులు జోడించి 'తాతా! నీచేత ధనువుండగా అనిమిషులు కూడా గెలవలేరు నిన్ను. ఆ సంగతి నాకు తెలుసు. అందుకే మమ్మల్ని దయచూడమని నిన్ను ఆశ్రయించడానికి వచ్చాం. నిన్నెలా గెలవాలో నువ్వే చెప్పాలి మాకు' అన్నాడు.

'నాయనా! మీరంతా సత్యవ్రతులు. మిమ్మల్ని నడిపించేవాడు జగదేకవంద్యుడు కృష్ణుడు. మీకు సాయం చెయ్యడం కంటె సుకృతం ఏముంది నాకు. అయినా నన్ను గెలిచే ఆయుధం మీ దగ్గరే వుంది....' అన్నాడు నవ్వుతూ. ధర్మరాజు అర్థం కానట్టు 'మా దగ్గరా' అన్నాడు

'అవును నాయనా! ఆయుధం లేని వాళ్ళనూ, జెండా దించేసిన వాళ్ళనూ ఆడవాళ్ళనూ, ఆడపేరు గలవాళ్ళనూ, అంగనాపూర్వులనూ, తలవాగా పడిపోయిన వాళ్ళనూ, సోదరులు లేని వాళ్ళనూ, కొడుకులు లేని వాళ్ళనూ చూశానంటే నేను ఆయుధం ఎత్తను. ఆడదై పుట్టి విధి వశం వల్ల పురుషత్వం పొందిన వాళ్ళతో కూడా యుద్ధం చెయ్యను. అందుకని నీకో ఉపాయం చెబుతాను విను' అని ఒక క్షణం ఆగాడు భీష్ముడు.

అన్నదమ్ములయిదుగురూ భీష్ముడేం చెబుతాడా అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

ద్రౌపది



కృష్ణుడికి అర్థమైంది- భీష్ముడేం చెప్పబోతున్నాడో భువనైక మోహనంగా నవ్వాడు.

'తండ్రీ! నీకు తెలియందేముంది? దివికీ భువికీ వరంగా పుట్టిన వాడివి. ఆయుధం పట్టకుండా పరుష వాక్యం పలకకుండా కురుక్షేత్రంలో ధర్మక్షేత్రాధిపతిగా నిలిచినవాడివి....' అని భీష్ముడు కృష్ణుడి పాదాలకు నమస్కరించాడు.

కృష్ణుడు మందహాసం చేశాడు.

భీష్ముడు ధర్మరాజు వైపు తిరిగి 'శిఖండితో యుద్ధం చెయ్యను నేను. వాడు పూర్వజన్మలో ఆడపిల్ల. అర్జునుడు వాణ్ణి ముందర పెట్టుకుని యుద్ధానికి వస్తే నేను యుద్ధం చేయడం మానేస్తాను. అప్పుడు నన్ను అవలీలగా పడగొట్టొచ్చు' అన్నాడు. ఆ మాట విని అర్జునుడు బాధపడ్డాడు. గుడ్ల నీళ్ళు కుక్కుకుంటూ బయటికి వచ్చాడు. 'బావా! భీష్ముడు గురుడు మాకు. ధర్మరతుడు. వయోవృద్ధుడు. ఆయనను వంచన చేసి చంపలేను నేను. తండ్రిలేని బిడ్డలమని మమ్మల్ని గారంగా పెంచినందుకు ఇదా మేం చూపించాల్సిన కృతజ్ఞత. ఆయన మా సైన్యాన్ని నాశనం చేస్తున్నా చూస్తూ వూరుకుంటాను గాని ఆయనను మాత్రం అధర్మంగా చంపలేను నేను' అన్నాడు.

'వంచన చేస్తున్నానని ఎందుకనుకుంటున్నావ్? భీష్ముణ్ణి చంపడానికి విధి నిన్నే నిర్ణయించింది. సరేనా?'

'పోనీ ఒక పని చేస్తాను'

'ఏమిటది'

'శిఖండిని నా ముందుంచుకుంటాను. వాడు ఎలాంటి బాణాలు వేసినా భీష్ముడు వాడితో యుద్ధం చెయ్యడు. నేను కూడా భీష్ముడితో పోరాడుతున్నట్టు నటిస్తూ మిగిలిన కౌరవ యోధులను సంహరిస్తాను. చివరికి శిఖండి చేతుల్లోనే భీష్ముడు మరణిస్తాడు. ఏమంటావ్?' అని అర్జునుడు బావ ముఖంలోకి చూశాడు. కృష్ణుడు నవ్వాడు. 'శిఖండి చేతిలో చావడానికి గాంగేయుడేం చేతగానివాడనుకున్నావా? బాణాలు వేసి వేసి నీ శిఖండికి అలుపు రావల్సిందే! నువ్వు లేకుండా భీష్ముడ్నేం చెయ్యలేడు వాడు' అన్నాడు.

అర్జునుడు వూపిరి బిగపట్టి అయిష్టంగానే 'సరే' అన్నాడు.

అప్పటికి తెల్లవారవచ్చింది.

(ఇంకా వుంది)

పనిచేస్తే గుండెనొప్పి...ఏంచేయాలి?



సరి "కొత్త" శీర్షిక

హల్లో డాక్టర్! నేనేం చెయ్యాలి?

డా. కొత్త రవీంద్రబాబు

పి.వి.ఎస్. నందంపూడి:
నాకు వివాహమయింది. పరస్త్రీతో కలిసాను. అంగంలో పోటు, దురదగా వుంది.

నారిలెట్ 400 మిల్లీ గ్రాముల బిళ్ళలు రెండు వొకేసారి వేసుకోండి. తగ్గకపోతే ఎవరయినా అలోపతి డాక్టరువద్ద దంపతులిద్దరూ వెళ్ళి సలహా తీసుకోండి.

కె. సురేష్‌కుమార్, గురజాల :
నాకు 19 సంవత్సరములు. షార్ట్ సైట్ వుంది.

కాంటాక్ట్ లెన్స్ స్పెషలిస్ట్‌ను సంప్రదించండి. గుంటూరులో వుంటారు.

జి.కె. శ్రీనివాసరావు, నెహ్రూనగర్, కంభం
నేను అయిదడుగుల ఎత్తు వున్నాను. పొడుగు పెరగాలంటే ఏం చేయాలి.

తల్లి తండ్రులు పొట్టి అన్నారు. అందువలన మందుల వలన ప్రయోజనం వుండక పోవచ్చు. కాని రాక్సిన్ బిళ్ళలు ఉదయం సాయంత్రం రెండు మూడేళ్ళ పాటు వాడండి.

పి. శ్రీనివాస్, కాకినాడ :
నాకు 19 సంవత్సరములు. అంగముపై చిన్న పొక్కులు దురదవుండి స్వయం తృప్తి కలవాటుపడ్డాను.

ఏంట్రిమా బిళ్ళలు ఉదయం వొకటి సాయంత్రం వొకటి పది రోజులపాటు వేసుకోండి.

బి. పాపారావు-మాధవధార, విశాఖపట్నం.
వయసు 20 సంవత్సరములు. పని చేస్తే గుండెనొప్పిగా వుంది.

వెంటనే డాక్టరుకు చూపించుకోండి.

సి. అప్పలరాజు-గుడివాడ, కృష్ణాజిల్లా
అరు నెలల నుండి తలనొప్పివస్తున్నది.

పరీక్షించకుండా సలహా యివ్వలేను.

కృష్ణారెడ్డి-కొత్తగూడెం, ఖమ్మం.
వయసు 18 సంవత్సరాలు. వేశ్యా సంపర్కం వుంది. వివాహం చేసుకోవచ్చా? మీరు మందిస్తానంటే వచ్చి చూపించుకుంటాను.

తప్పకుండా రండి - పరీక్షించిన తర్వాత మీ అనుమాన నివృత్తి చేయగలను.

కె. వెంకట్రామ్-చాగలమర్రి, కర్నూలు
కుడిమోకాలు నడిస్తే నొప్పిపుడుతుంది. దిగులుగావుంది.

దిగులు పడవద్దు. పరీక్ష రిపోర్టులు తీసుకొని రండి. చూచి తగు సలహా యివ్వగలను.

కె. కుమార్-
నేను ప్రేమించిన అమ్మాయితో మాట్లాడాలంటే భయం.

మాట్లాడటానికే భయపడితే మీ ప్రేమ ఎలా ఫలిస్తుంది? పోనీ మాట్లాడకుండా ఆమె సన్నిధిలో కొంతకాలం గడుపుతుండండి-క్రమేపీ సన్నిహితత్వం పెంచుకోండి.

టి. వి. సీరియల్‌గా శంకరపిళ్ళై నవల

హిందూ- శిక్కు సమైక్యతను ప్రతిబింబించే విధంగా 'చో లీదామన్' సీరియల్‌ను టి. వి. ప్రేక్షకులకు అందచేసిన ఎం. ఎస్. సత్యు యిప్పుడు 'కాయర్' అనే సీరియల్ తీయటంలో నిమగ్నమయ్యారు.

జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత శ్రీ టి. శివశంకరపిళ్ళై కేరళ గ్రామీణ ఫ్యూడల్ వ్యవస్థపై వ్రాసిన నవల ఈ సీరియల్‌కు ఆధారమట. తన గత సీరియల్ మాదిరే ఈ సీరియల్‌ను ప్రేక్షకులు ఆదరించగలరన్న విశ్వాసంతో 26 భాగాలు తీస్తున్నారు సత్యు. సుధీర్‌పాండే, అంజన్ శ్రీవాత్సవ, మసూద్ అక్తర్ మొదలైన వారున్నారట.

రాజు-వికారాబాద్
నాలుక పగులుతుంది. కారం ఎక్కువగా తింటాను.

కాఫీ, టీ, సిగరెట్, మద్యం అలవాట్లుంటే మానుకోవాలి. ఆహారంలో కారం మసాలా తగ్గించాలి. జెబెక్స్ రోజుకో బిళ్ల భోజనం తర్వాత రెండు నెలల పాటువాడండి. పాలు పండ్లు తీసుకుంటూ పగుళ్లమీద నెయ్యిగాని వెన్నగాని తరచు రాసి చూడండి.

టి. శంకర్- కర్నూలు
మా పిల్లవాడు పొట్టిగా వుంటాడు. 9 సంవత్సరములు.

వంశపారం పర్యంగా కొన్ని కుటుంబాలలోని వ్యక్తులు పొట్టిగా వుంటారు. వారికి వైద్య విషయకంగా చేయగల్గిందేమీలేదు. వినాళ గ్రంథులు పనిచేయనందువలన పొట్టిగా వుంటే వైద్య ప్రయత్నం చేయవచ్చు. పిల్లవాడిని చూస్తేగాని చెప్పలేను.

సి.హెచ్. నారాయణ-సికింద్రాబాద్
లావుగా వుండే ఆడవాళ్లలో రతి సామర్ధ్యం ఎక్కువగా వుంటుందా? స్త్రీ మర్మాంగం లోతు మగవాళ్లలో లాగే ఎక్కువ తక్కువగా వుంటుందా?

(1) లావుకు రతి సామర్ధ్యానికి సంబంధంలేదు. (2) లోతు రతి సమయంలో ఎక్కువవుతుంది, పురుషాంగ పరిమాణాన్నిబట్టి.

టి. బాలరాజు-పెనుగొండ
శరీరం మీద తెల్లమచ్చలున్నాయి.

తెల్లమచ్చలు బొల్లివలన కావచ్చు. డాక్టరుకు చూపించుకోండి. వాడమన్ని రోజులు వైద్యం చేయించుకోవడం మంచిది.

సాయికుమార్-అనంతపూర్
ఆహారం తీసుకోగానే విరోచనమవుతుంది.

మ్యుకెయిన మందు భోజనానికి ముందు నీళ్లు కలుపకుండా పెద్దగరిటె చొప్పున వాడాలి. మెబెక్స్ బిళ్లలు ఉదయం సాయంత్రం రోజుకు రెండు చొప్పున మూడు రోజులు వాడాలి. మెట్రోక్విన్ బిళ్లలు రోజుకు మూడు చొప్పున వారం వాడండి.

ఇంత దూరం పోస్టింగ్‌కి ఎందుకు ఒప్పుకున్నారండీ ! జీతం ఎక్కువ వస్తుంది గానీ మీరు ఊరువెళ్లాలంటే ఎంత ప్రయాణం? హాయిగా ఎలాగో ప్రయత్నించుకుని అక్కడే ఉండక, ఇక్కడ మీకు లైఫ్ ఏం ఉంది? శంభుముఖర్జీ అంటున్నాడు వేడి వేడి టీ చప్పరిస్తూ. అతను కలకత్తా నుంచి కొత్తగా వచ్చాడు షిల్లాంగ్‌కి. చుట్టూ ప్రకృతి సౌందర్యం ఆహ్లాదకరంగా ఉంది. కానీ ఎక్కడ షిల్లాంగ్ ఎక్కడ తెలుగుదేశం!

'మూడేళ్లు అయిపోతే వెళ్లిపోవచ్చులెండి. ఇంక జీవితంలో మళ్లీ ఎప్పుడూ ఇక్కడికి రానక్కరలేదు' జోక్ వేశానని అతను నవ్వాడు గానీ, ఉషకి గానీ, మోహన్‌కిగానీ నవ్వు రాలేదు. ఒకళ్ల మొహం ఒకళ్లు చూసుకున్నారు. మోహన్ తనకి తోచిన సమాధానం ఏదో చెప్తుంటే ఉష తలవంచుకుని లోపలికి వెళ్లిపోయింది.

'వచ్చే నెలలో మా డైరెక్టరు వస్తున్నారు. ఏమిటి ఇంకొక రెండేళ్లు ఉండి పోదామంటావా?' మోహన్ మాటలకి ఆలోచనల్లో ఉన్న ఉష ఉలిక్కిపడింది.'

'బాగానే ఉంది కదా ఇక్కడ. అలవాటయిపోయింది.' తిరిగి వెళ్లాలంటే భయంగానే ఉంది.

'చంటిపిల్లల్తో మరి చేసుకోగలవా?'

'అందరూ ఉండటం లేదూ? అలాగే మనమూ.' నసిగేసింది.



'ఏం చేస్తాం మరి. వీలయినన్ని రోజులు దూరంగా ఉండక తప్పేట్టు లేదు. వెళితే మళ్లీ గోల మొదలు నావల్ల కాదు. అయినా భార్గవ దగ్గర ఉంది కదా వాడూ పరాయివాడేం కాదు. లేకపోయినా వూళ్లో ఇల్లు ఉండనే ఉంది.!'

ఉష నిట్టూర్చింది. జరిగినదంతా తలచుకోవాలన్నా ఏదోలా ఉంటుంది. అలాంటి పరిస్థితులు కూడా వస్తాయని ఎప్పుడూ అనుకోలేదు. ఎవరితోనూ చెప్పుకోడానికి లేదు.

* * * * *

కామాక్షి, మోహన్‌కి మూడో అన్న. మిగతా ఇద్దరు ఆడపిల్లల్లాగే తనకీ మంచి సంబంధం చేశారు. కుర్రాడు ఇంకా ఇంజనీరింగ్ చదువుతున్న సంబంధం తప్పిపోతుందేమోనని తొందరగా చేసేశారు. అత్తవారింట పెద్ద కుటుంబం. కామాక్షికి నలుగురిలో సందడిగా అక్కడే బాగుండేది. తీరా చదువు పూర్తయి తిరిగి వస్తాడనుకున్న భర్త గంగలో స్నానం చేస్తూ జారి మునిగిపోయాడు. మూడు రాత్రుల ముచ్చట తప్ప కామాక్షికి వేరే ఏ అనుభవమూ మిగలలేదు. కూతురు కష్టానికి కుమిలిపోతున్న సమయంలో కామాక్షి తల్లి గర్భవతి. మోహన్‌ని కన్నది. దానికోసం విచారించాలో, దీనికోసం ఆనందించాలో అర్థం కాలేదు. తమ్ముడ్ని చూసి మురిసిపోయింది కామాక్షి అంత దుఃఖంలోనూ వాడు కాస్త మనుషుల్ని గుర్తుపట్టే సమయానికి తల్లినీ, దండ్రినీ చూసి నవ్వులు ఒలకబోయడం, వాళ్లిద్దరూ మురిసిపోవడం - తనేదో పరాయిగా, ఒంటరిగా బాధపడింది కామాక్షి. అత్తవారింట్లోనే బాగుండేది నలుగురిలోనూ సందడిగా అని అక్కడికే వెళ్లిపోతానంది. అత్తగారు, మామగారు మంచివాళ్లే. 'ఇక్కడ ఉంటే ఆస్తిలో భాగం ఇస్తారో, లేదో దానికి ఏదో ఆధారం కావాలి కదా' అని తండ్రి కూడా ఆలోచించి పంపించేశాడు.

నలుగురున్న ఆ ఇంట్లో కామాక్షి అవసరం ఎంతన్నా ఉండేది. పనికీ మనిషి కావాలి. రేప్రొద్దున ఆస్తులు పంచుకుంటే

ఎవళ్ల పిల్లనో ఒకర్ని అంటకట్టి ఆ ఆస్తి కలుపుకోవచ్చు. లేకపోతే ఏం చేసేస్తుందో అన్న ఆలోచన కూడా మరుదులు, బావ గార్లకి ఉంది. మొత్తానికి ఎలాగయితేనేం పురుళ్లూ, పుణ్యాలు, పెళ్లిళ్లూ - అన్నింటికీ చాకిరీ చేసే అలవాటు అయిపోయింది. ఇంతా చేస్తే, సమయానికి 'కామాక్షీ నువ్వు కాస్త పక్కకి తప్పుకోమ్మా!' 'కామాక్షీ నువ్వు ఎదురుపడకమ్మా !' 'ఆ పళ్లెం నువ్వు ముట్టుకోకు' 'ఈ రోజు కాస్త చంటిదాన్ని నువ్వు ముట్టుకోకు.' అంటూ అంటరానిదానిలా దూరం నెట్టేసేవారు. కామాక్షికి ముళ్లకర్రతో పొడిచినట్టుండేది. తనకి జీవితంలో ముత్తయిదువుగా జరిగిన అనుభవాలెన్నని ? అసలా జీవితమే గుర్తులేదు. బొట్టు పెట్టుకున్న మొహం అసలు జ్ఞాపకమే లేదు. 'ఎవరూ తన వాళ్లు కాదు. తనకి ఎవరూ లేరు' అన్న నిర్లిప్తతతో, అసహనంగా రోజులు గడుపుతోంది.

మోహన్ పెద్దవాడయ్యాడు. తండ్రి పోతూ కామాక్షి బాధ్యత నీదే లంటూ చేతిలో చెయ్యి వేయించుకున్నాడు. కామాక్షి బావగారి కొడుకు భార్గవ, మోహన్ ఇద్దరూ ఇంజనీరింగ్ చదువుకున్నారు. వాళ్లకి వండిపెడుతూ, దగ్గర ఉందామని అనుకున్న కామాక్షికి హాస్టల్లో చేరిపోయేసరికి ఆ ఆశ కూడా పోయింది. మోహన్ చదువు పూర్తయి ఉద్యోగంలో చేరాడు. క్యాంపులు తిరిగే ఉద్యోగం కావడంతో ఒక గది తీసుకుని కాలక్షేపం చేశాడు. అక్కని తెచ్చుకుని ఇంక తన దగ్గర ఉంచేసుకోవాలని ఆశ. ఈ లోపల కామాక్షి మామగారు ఊళ్లో ఉన్న ఇల్లు, కొంత రొఖ్ఖం, ఆవిడ బంగారం అంతా ఇచ్చేశారు. అందరూ వేర్లు అయిపోయి చెల్లాచెదురయి పోవడంతో కామాక్షి ఊళ్లో ఉన్న తన ఇంటికి చేరుకుంది. కానీ అందరి కళ్లూ ఆవిడ డబ్బు మీదే ఉన్నాయి. కామాక్షి మాత్రం ఎవర్నీ పెంచుకోడానికి ఒప్పుకోలేదు. 'ఎవరో కన్న పిల్లల్ని తనెందుకు పెంచుకోవాలి? తన కేమిటి రక్తసంబంధం? డబ్బు కోసమే తప్ప వీళ్లకి తనమీద అభిమానం ఉందా?' అనుకుంది.

మోహన్ ఉద్యోగం మార్చుకుని అక్కని తీసుకొచ్చి సెటిల్ అయ్యాడు. ఇన్నాళ్లకి ఆవిడకి తనదంటూ ఒక స్థానం దొరికింది. అంతా ఆవిడ ఇష్టం. తన తమ్ముడు, తను.

'ఎందుకలా హైరానపడి పని చేస్తావు? రెస్టు తీసుకోకూడదా? ఇన్నాళ్లూ చేసి చేసి ఉన్నావు. ఇద్దరు మనుష్యులకి ఊర్కేనే తాపత్రయపడిపోతావు?' అని మోహన్ అంటే ,

'నా సొంతానికి అంటూ ఇప్పుడే కదా చేసుకుంటున్నాను. ఇన్నాళ్లూ వాళ్లకీ, వీళ్లకీ చెయ్యడమే. నాకేం తృప్తి మిగిలింది? ఇంక నీకు నేను, నాకు నువ్వు' అని నచ్చచెప్పేది.

పెళ్లి చేసుకోమంటూ కొన్నిరోజుల తర్వాత మొదలుపెట్టింది. సంబంధాలూ వస్తున్నాయి. రెండు, మూడు చూశాక ఉష సంబంధం నచ్చింది మోహన్‌కి. మధ్య తరగతి కుటుంబం, కష్టం, సుఖం తెలుసు. పెళ్లి చూపులయ్యాక, ఒంటరిగా తనతో మాట్లాడతానంటే సిగ్గుతో ముడుచుకుపోయింది ఉష.

'అక్కయ్య ఎపుడూ నాతోటే ఉంటుంది. ఆవిడ జీవితం అంతా ఒక ట్రాజడీ.

యూదు పురాణ కథ

పూర్వం ఒకానొక దేశంలో రాజుని ఎన్నుకోవడం దైవ నిర్ణయంగా భావించడం ఒక సాంప్రదాయంగా వస్తోంది. ఆనంద విహంగమనే ఒక అరుదైన విహంగాన్ని రాజు మరణించిన వెంటనే వదిలేవారు. ఆ పక్షి ఎవరి తలపైనైతే వాలుతుందో వారే ఆ దేశ రాజు.

నౌకరు రాజయిన వేళ!



ఒకసారి పరి పాలిస్తున్న ఆ దేశ రాజు మరణించగా సాంప్రదాయ ప్రకారం వారు ఆనంద విహంగాన్ని వదిలారు. అది వెళ్లి ఒక బానిస తలపై వాలింది. ఆ బానిస ఈకల టోపి, గొర్రెపిల్ల వూలుతో తయారు చేసిన బెల్టు ధరించి వివాహ సందర్భాలలో నృత్యం చేస్తూ డోలు వాయించి పొట్ట పోసుకునేవాడు.

ఆ బానిస రాజు కాగానే రాజ గృహానికి సమీపంలో నే ఒక గుడిసెను నిర్మించమని ఆజ్ఞ జారీ చేసి, అందులో తన పూర్వ ఆస్తి అయిన ఈకల టోపి, గొర్రెపిల్ల వూలు బెల్టు, డోలు, ఒక అద్దం ఆ గుడిసెలో పెట్టించి భద్రపరిచాడు. అతని వింత ప్రవర్తనకు అతని మంత్రివర్గం విస్తుపోయి దీనికి అర్థం చెప్పమని అడిగి, ఒంటరిగా వున్నా సరే రాజరికపు మర్యాదని పాటించడం అతని విధి అని చివాట్లు వనాయి.

అప్పుడు రాజు "నేను రాజుని కాకమునుపు కేవలం ఒక బానిసని. అది నేను మరువకూడదు. అలా నేను మరువకుండా గుర్తుంచుకుంటేనే నేను మీకన్నా గొప్పవాడిననే భావం నాలో రాదు. ఆ భావం లేనప్పుడే నా మనసులో గర్వం ప్రవేశించదు" అని జవాబు ఇచ్చాడు.

ముందుగా మీతో చెప్తే మంచిదని' అంటూ కామాక్షి గురించి వివరాలు చెప్తుంటే తెల్లబోయి చూసింది ఉష సిగ్గు సంగతి మర్చిపోయి.

'ఇదా తను ఏకాంతంలో కోరుకుంది?' అనుకుని, మళ్లీ సర్దుకుని 'మీకెంతో నాకూ అంతే ఆవిడ. అంత ప్రత్యేకం చెప్పాలా నాకు' అంది.

కాపురానికి వచ్చాక గానీ ఉషకి తెలియలేదు ఆరోజు అంత సులభంగా అనేసింది గానీ ఆచరణలో అంత తేలిక కాదని, ముందునుంచీ ఉషని దేన్లోనూ ఎక్కువగా దొరబడకుండా కట్టుదిట్టం చేసుకుంది కామాక్షి. అన్ని పనులూ ఆవిడే చేసుకునేది. ఉషకి ఏవో పై పనులు చెప్పడం తప్ప. లోకరీతి కోసం తమ్ముడ్ని పెళ్లి చేసుకోమంది గానీ ఉష తమ మధ్యకి అడ్డంగా వచ్చినట్టు ఉండేది ఆవిడకి.

ఉదయం మోహన్‌కి భోజనం ఆవిడే పెడుతుంది. రాత్రి ఆవిడ ఫలహారం చేస్తుంది. అది కూడా వీళ్లు ఎపుడు తింటారో అప్పటి దాకా తినేది కాదు. కలిసి సరదాగా భోజనం చేద్దామన్న కోరిక తీరనే లేదు ఉషకి. ఎప్పుడో ఒక్కసారి సినిమాకు వెళ్లి హోటల్‌లో భోజనం చేస్తేనే ఆ సరదా. అది కూడా చాలా తక్కువ. ఇంటి దగ్గర ఆవిడ ఒక్కర్తీ ఉంటుందని. ఇంటికివచ్చాక హోటల్ భోజనాలు తింటే ఏం రోగాలు వస్తాయో, వాళ్లెంత అసహ్యంగా వండుతారో వర్ణించేది కడుపులో దంతా బయటికి వచ్చేటట్లుగా, ఎలాగో ధైర్యంచేసి ఉష కాఫీ మాత్రం గదిలోకి తీసుకుపోయి భర్తతో కబుర్లు చెపుతూ తాగేది. అక్కయ్య ఏమనుకుంటుందో అని మోహన్‌కి అనిపించినా, భార్య చిన్న కోరిక తీర్చడం తన బాధ్యత అన్నట్టుగా ఊర్కొనేవాడు. వేరే ఏమీ పని లేక ఉష పనిమనిషిని కూడా పెట్టుకోకుండా ఆ పనులన్నీ చేసుకొనేది. మధ్యాహ్నం మాత్రం తను చిన్నప్పట్నించీ ఎంత నిష్టగా, నిగ్రహంగా గడుపుతుందో చిలవలు, పలవలు, కల్పించి చెప్పేది. తనలాటి మొగుళ్లుపోయిన వాళ్లందరి కథలు కూడా ఉన్నవీ, లేనివీ, చెప్పేది. ఏడుపు మొహం వేసుకుని తప్పదన్నట్లు వినేది ఉష. రోజంతా పని చేసి మధ్యాహ్నం నిద్ర కూడా పోయేది కాదు ఆవిడ.



ఏదో విధంగా రోజులు గడుపుకొస్తున్న ఉషకి చెప్పుకోలేని బెడద ఒకటి వచ్చిపడింది. ఆరోజు రాత్రి 'ఒరేయ్! మోహనా, నిన్న రాత్రంతా గుండె దడ, నీరసం నిద్రరాలేదు. ఏమిటో భయం వేసింది. నిన్ను పిలిచానుగానీ పలకనేలేదు ఎవరూ' అంటూ ఒక నిష్ఠూరం వేసింది ఆవిడ. అంత ప్రమాదం ఏదీ జరిగి ఉండదనీ, ఆవిడ తనను పిలిచి ఉండదనీ అతనికి తెలుసు. అయినా ఆవిడ తృప్తి కోసం.

'ఇవాళ్టికి పోనీ ఇక్కడే పడుకుంటానులే' అంటూ ఏవో మాత్రలు తెచ్చి ఇచ్చి అక్కడే పడుకున్నాడు. ఉష కూడా,

పాపం రోజంతా పని చేస్తారు, వద్దంటుంటే వినకుండా. నేను కాస్త సాయం చేస్తానన్నా వినరు అందుకే ఆ నీరసం అదీ అంది.నాలుగురోజులు అలాగే గడిచింది. ఆ మర్నాడు ఇంక మామూలుగా మోహన్ తన గదిలో పడుకున్నాడు.

'మీరా తలుపులు మూసుకుని పడుకుంటారు. పిలిచినా పలకరు' అని అంటే, లేదులేతిసే ఉంచుతాను. అని సర్ది చెప్పాడు మోహన్. కాస్సేపయ్యాక తలుపులు దగ్గరగా వేసేసరికి 'తలుపులు వేసేశావేమిటిరా మోహనా' అంటూ అరిచేది అయిదు నిమిషాలు కాకుండానే. ఆవిడ పడుకోలేదన్నమాట.

ఉషకి సిగ్గుతో ప్రాణం పోయినట్టయింది. 'ఇదేం బెడదండీ బాబూ!' ఊరుకోమన్నట్లు సైగ చేసి 'గాలికి పడిపోయినట్టుంది' అంటూ తీశాడు మళ్లీ. రోజు ఇదే తంతు. ఉషకి సంగతి అర్థమయింది. ఆవిడకి తామిద్దరు అలా కలిసి ఉండటం ఇష్టం లేదు. పగలంతా అంత అలసిపోతుంది, అయినా, రాత్రి నిద్రరాదా ఈవిడకి, వీళ్లేంచేస్తున్నారో అని గమనిస్తూనే ఉంటుంది.

'ఏమిటండి! మరి అసహ్యంగా ఉంది. దొంగతనం చేస్తున్న వాళ్లలాగ తప్పు చేస్తున్న వాళ్ళలాగ ఈ కాపురం ఏమిటి? దేనికైనా సర్దుకుపోవచ్చుగాని యిదెలాగ? తలుపు తీసుకుని ఈ పడుకోడం ఆవిడ ఎక్కడ్నుంచో చూస్తుంటారంటే నాకు సిగ్గుగా ఉంది' అంది.

'ఆవిడ గురించి చెప్పాను గదా ఉషా! జీవితంలో ఆవిడ ఏమి అనుభవించలేదుగదా అవతలి వాళ్ళని చూస్తే అలా ఉంటుంది కాబోలు. ఆవిడకి ఉన్నది నేనొక్కడ్నికదా నాతోపాటు నీకూ తప్పదు మరి భర్త మాటలకి ఉషకి ఏడుపొచ్చింది.

'అదెలాగండీ రోజల్లా ఆవిడ్ని నేనే విషయంలోనన్నా ఏమన్నా అంటున్నానా? నాకూ ఆవిడ మీద జాలి వుంది. కాని రాత్రి పూట కూడా బతకనివ్వకపోతే ఎలాగ? అసలు అలాంటప్పుడు పెళ్ళెందుకు' చేసుకున్నారు? హాయిగా ఇద్దరూ ఉండాల్సింది, భార్య మాటలకి మోహన్‌కి కోపంరాలేదు. ఉష మనః స్థితి అతనికి అర్థమవుతోంది. అందుకే అలా మాట్లాడుతుంది.

'కొన్నాళ్ళు ఓపికపట్టు ఉషా! అలవాటయితే ఆవిడే మారుతుంది. ఏ తెల్లవారుఝామునో ఆవిడకి నిద్రపడుతుంది. అప్పుడు చక్కగా తలుపులు వేసేసుకుందాంలే!' అన్నాడు నవ్వుతూ సరదాగా. ఉషకి నవ్వురాలేదు. సరిగదా ఇంకా ఏడుపు వచ్చింది. పరిష్కారంలేని సమస్యలా ఉంది.

'నన్ను ముట్టుకోకండి. రేపట్నుంచి మీరు కూడా ఆవిడ దగ్గరే పడుకోండి. నేను ఒక్కదాన్నీ ఈ గదిలో పడుకుంటాను. అంతేకాని తలుపులు బార్లా తీసుకొని...ఛీ! నాకు తల కొట్టేసినట్టుంటోంది. ఇంకెన్నాళ్ళో ఓపిక పట్టడం? నేను ముసలిదాన్నయిపోతాను. ఆ తరువాత ఇంకెక్కడ పడుకున్నా గొడవలేదు'

ఉష బిగుసుకుపోయింది.

తలుపులు తీసి ఉంటే ఉష క్రిందన అమడ దూరంలో పడుకునేది. మోహన్‌తో సరిగ్గా మాట కూడా మానేసింది. మోహన్‌కి కూడా అదోరకం నిర్లిప్తత, నిరుత్సాహం వచ్చేశాయి.

ఒకరోజు ఇద్దరూ కలిసి మోహన్ పై ఆఫీసర్ ఇంటి కెళ్ళారు. ఉషకి వాళ్ళతో ఏదో దూరపు చుట్టరికం కూడా కలిసింది. మోహన్ అంటే అతనికి ఆఫీసులో మంచి అభిప్రాయం ఉంది. ఆవిడ చనువు కొద్దీ ఉషని చూసి 'ఏమమ్మా క్రిందటిసారికన్నా బాగా చిక్కిపోయావు ఏమన్నా విశేషమా ఏమిటి?' అంది నవ్వుతూ.

విశేషం లాగే ఉంది బతుకు. మునుపు ఎవరో అత్తగారు కొడుకు, కోడలు మధ్య మంచం వేసుకుని పడుకునేది అని అంటే పడిపడి నవ్వింది. ఇప్పుడు అంతకన్నా అందంగాలేదు తన బతుకు. ఎవరితోటి మనసులో మాట చెప్పుకునే వీలులేకపోయింది ఇన్నాళ్లు. ఆవిడ అడిగిందే తడవుగా అన్ని ఏకరువు పెట్టేసింది. ఆఖర్న దుఃఖంతో గొంతుపూడుకుపోయింది.

అంతా విని ఆవిడ నిట్టూర్చి 'మోహన్ మాత్రం ఏం చేస్తాడు పాపం! ఉన్నదల్లా అతనొక్కడేకదా ఆవిడకి. అలాగని ఎన్నాళ్లు భరిస్తారు మీరు మాత్రం' అని భర్తవైపు తిరిగి 'పోనీ ఏదన్నా నీళ్లు నిప్పులు పుట్టని చోటికి వీళ్ళని బదిలీ చెయించయ్యకూడదూ. ఆవిడ అంత దూరం ఎలాగూ వెళ్లరు. ఎలాగో తంటాలు పడతారు' అంది హాస్యంగా.

మోహన్‌కి మాత్రం ఇంటి గుట్టంతా ఇలా బయటపెట్టుకోవడం చిన్నతనంగా వుంది. అయన కాస్సేపు ఆలోచించి షిల్లాంగులో ఒక పోస్టింగ్ ఖాళీ వుంది. నీవు వెళతానంటే వెళ్ళిపోవచ్చు. మరీ ఈవిడ చెప్పినంత అధ్వాన్నమైన స్థలం కాదు. గానీ దూరంకదా వర్షాలవి ఎక్కువ అంతే. కొంచెం ఇబ్బంది ఉంటుంది అంటుంటే.

'ఫరవాలేదండీ అందరూ ఉంటున్నారు కదా అక్కడ మాత్రం వెళ్ళిపోతాం' అంది కంగారుగా ఉష.

భార్య తొందర చూసి మోహన్‌కి జాలివేసింది. ఏమిటంటావోయ్ నువ్వు ? అని ఆఫీసర్‌గారు అడుగుతుంటే 'ఇంకా అనేదేమిటి వెళ్ళిపోతారండీ. ఆవిడ ఇంకా ఆరోగ్యంగానే ఉన్నారు గదా వండుకొని తినగలరు. వూళ్లో ఇల్లు ఉంది. కొన్నాళ్లు గడవనియ్యండి ఇలాగ చూద్దాం" అంటూ అయన భార్యే మోహన్ తరవున సమాధానం చెప్పింది. మోహన్ మౌనంగా తలవూపాడు. అక్కయ్యని వదిలించుకుని అలా వెళ్ళిపోవడం అతనికి బాధగా ఉంది కానీ వేరే దారి లేదు. కొన్నాళ్లు దూరంగా ఉంటే మనుషులు-మనసులు పరిస్థితులు కూడా మారతాయేమో అని అతనికి ఆశ.

'అదేమిట్రా! హాయిగా పడి ఉంటున్న వాళ్లని తరిమెయ్యడానికి అంతకన్నా వేరే ఊరే దొరకలేదా? దేశం అంతా గొడ్డు పోయిందట్రా!' గోలపెట్టింది కామాక్షి.

'అలాకాదు అక్కయ్యా! ప్రతీ వాళ్లు అలాంటి చోటికి ఎప్పుడో ఒకప్పుడు వెళ్లవలసిందే. అయితే నాకింత తొందరగా అవుతుందని అనుకోలేదు. వెళ్లక తప్పదు. ఎవర్నయినా పట్టుకుని తొందరగా రావటానికి ప్రయత్నిస్తాను. మళ్లీ ఇటువైపుకి' అని నచ్చచెప్పాడు బాధపడుతూనే.



కాశ్యప్ దర్శకత్వంలో
రాకేష్ - సుధ

పి.ఆర్.ఒ. నుంచి చిత్ర దర్శకుడిగా మారిన కేవల్ పి. కాశ్యప్ 11 సంవత్సరాల తర్వాత మళ్లీ 'హీరోకే ఘర్ చోర్' అనే టి.వి. సీరియల్ ద్వారా వెలుగులోకి వస్తున్నారు.

కామెడీ నటుడు రాకేష్ బేడీ - 'మయూరి' ఫేం సుధాచంద్రన్ ఈ సీరియల్‌లో నటిస్తున్నారు. దూరదర్శన్ ఈ సీరియల్ ప్రసారం చేసేందుకు పరిశీలిస్తోందట. కాశ్యప్‌కథ, స్క్రీన్ ప్లేలో తయారవుతున్న ఈ ధారావాహికం ఆయన దర్శకత్వ ప్రతిభకు మరో గీటురాయిగా చెప్పుకుంటున్నారు.

1978లో 'చోరీ చోరీ' అనే చిత్రాన్ని నిర్మించిన కాశ్యప్ 'మేరే దేశ్‌కీ ధర్తీ' చిత్రాన్ని సంకల్పించాడు కాని ఆ సంకల్పం నెరవేరలేదు.

సతీష్‌కౌల్, రాకేష్‌పాండే మొదలైనవారుకూడా ఈ సీరియల్‌లో నటిస్తున్నారట.

సణుక్కుంటూనే ఊళ్లో ఉన్న అన్న ఇంటికి వెళ్లిపోయింది. ఆ వెళ్లడం మళ్లీ ఏడాదిన్నర తరువాత గాని ఇటువైపు రాలేదు ఇద్దరూ. అప్పుడే మోహన్‌కి భార్గవ కనిపించాడు.

అంతదూరం వెళ్లిపోయావేమిట్రా! ఆఫీసర్ తెలిసినవాడే కదా ఆ మాత్రం పలుకుబడి ఉపయోగించుకుని ఇక్కడే ఉండ లేకపోయావా? పిన్ని మరీ ఒంటరిది అయిపోయింది. నీ దగ్గర వుండాలని ఎంత ఆశపడింది? ఆ వూళ్లో ఒంటరిగా వుండాల్సి వస్తోంది అంటూ నిష్ఠూరంగా మాట్లాడాడు.

అతనికి ఏం సమాధానం చెప్పలేక పోయాడు. ఏదో అర్థమైనట్టు నవ్వాడు భార్గవ. మామూలు గొడవలే భార్యకీ అక్కకి సరిపడి ఉండదు. వీడు భార్య మాటకి ఎదురు చెప్పలేకపోయాడు.

నువ్వా అంతేనా? ఆ మాత్రం మీ ఆవిడ్ని కంట్రోల్ చేయలేకపోయావా? పిన్నిని అలా వదిలేసి కావాలని అంత దూరం వెళ్లిపోయవన్నమాట.

భార్గవ మాటలకి కొంచెం కోపం వచ్చింది మోహన్‌కి. నువ్వుమాత్రం పరాయివాడివా కాస్త చూడకూడదూ? అని అందామనుకున్నాడు కాని మాట మాట, పెరుగుతుందని వూరుకున్నాడు.

షిల్లాంగు తిరిగి వచ్చిన కొన్నాళ్లకి భార్గవ దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది. మొన్న ఆ మధ్య ఊరికి వెళ్లి పిన్నిని చూశాను ఒంటరిగా ఉంది పాపం, జాలేసి తీసుకువచ్చాను. మా ఆవిడ కూడా మళ్లీ ఎక్స్‌పెక్ట్ చేస్తుంది. మొదట రెండు సార్లు అబార్షన్ అయి వీక్‌గా ఉంది. భయపడు తోంది. బెడ్‌రెస్ట్ కావాలి. వంట మనిషి పెడతానన్నా అంతా పిన్నే చేస్తోంది విన కుండా తనని మంచం దిగనివ్వడం లేదు. ఆవిడకి పాపం కాలక్షేపంగా ఉంది. ఈ వయస్సులో ఆవిడకి మాత్రం ఏం కావాలి? కాస్త అభిమానం తప్ప. కాస్త చూసి చూడనట్టు మనమే అలవాటు చేసుకో వాలి అంటూ.

తమ్ముడివి నువ్వు వదిలించేసుకున్నా నేను తెచ్చి దగ్గరగా పెట్టుకున్నాను అన్న శ్లేష ఉంది ఆ మాటల్లో. ఉత్తరం చదివిన ఉష

'అన్నేసి రోజులు ఎవరు వచ్చి ఉంటారు? అందుకని ఆవిడని తెచ్చుకుని దగ్గర పెట్టుకుని ఏవో కబుర్లు వ్రాశారు' అన్నది కొంచెం కినుకగా. మోహన్‌కి అదే అనిపించింది. చాకిరీ ఆవిడకేమి కొత్త కాదు ఎంతన్నా చేస్తుంది భార్గవ్ మాత్రం పరాయివాడేమిటి? అనుకుని సర్ది చెప్పుకున్నాడు. కామాక్షికి ఎవరికీ ఉత్తరాలు వ్రాసే అలవాటు లేదు. మోహన్ ఎప్పుడన్న రాసిపడేస్తుంటాడు.

*** **** *** ****

చూస్తుండగానే రెండున్నర ఏళ్లు అయిపోయింది అక్కడికి వచ్చి. ఉష ఇప్పుడు ఐదవనెల గర్భవతి. దూరాభారమని ఇప్పుడే పురిటికి వెళ్లిపోతోంది.


'ఇలా వచ్చేసాం కాబట్టి సరిపోయింది గాని లేకపోతే ఎవరో ఒకరం పిచ్చాస్పత్రిలో చేరాల్సి వచ్చేది.' అనుకుంటూ ఉంటాడు మోహన్. మామూలు బదిలీ అయితే ఆ వూరు చూసి విసుక్కునేవారేమో కాని అవసరం కొద్దీ రావడంతో అసలా ప్రసక్తే రాలేదు.

ఆరోజు ఆఫీసు నుంచి వస్తూ ఉష చేతిలో ఒక ఉత్తరం పెట్టాడు. కాఫీ కప్పు అందించి ఉత్తరం విప్పింది. భార్గవ రాశాడు. చదువుకున్న కొద్దీ మొహంలో రంగులు మారాయి.

పిన్ని విషయంలో నిన్ను ఏవో మాటలు అన్నాను సారీ. అప్పటి నీ పరిస్థితి ఏమిటో అనుభవిస్తేనేగాని తెలియలేదు. అందుకనే తనదాకా వస్తేనే గాని తెలియదంటారు. అనవసరంగా ఎవర్నీ ఏమీ అనకూడదు. ప్రమీలకి డెలివరీ ఇక్కడే చేశాను. కదపడం ఇష్టం లేక. ఏమాట కామాట చెప్పుకోవాలి. పిన్ని పాపం చాలా చేసింది. తర్వాతే మొదలయింది అసలు గొడవ. కొన్నాళ్లు పిల్లవాడిని అసలు ఎవరికి ఇవ్వకుండా కదిలేదికాదు. మొత్తానికి ఎలాగయితేనేవాడ్ని లాక్కునేసరికి కొన్నాళ్లు పట్టింది. ఆ తర్వాత మమ్మల్నిద్దర్నీ కలిసి భోంచెయ్యనివ్వదు, మాట్లాడుకోనివ్వదు. ఇంకెందుకులే అన్నీ రాయడం నీకు తెలిసినవే. ఒంటరిగా వుండడం తప్ప ఇంకా ఆవిడ్ని ఎవరం భరించలేం. ఆ పల్లెటూళ్లో పడి ఉండవలసిందే. కాలో, చెయ్యో స్వాధీనం తప్పి ఎవరి మీదన్న ఆధారపడిపోయే పరిస్థితి వస్తే తప్ప ఆవిడ్ని అలాగ వదిలెయ్యవలసిందే. ఎలా ఆవిడ్ని వదిలించుకున్నామో ఆ భగవంతుడికే తెలియాలి. మళ్లీ పల్లెటూరు వెళ్లిపోయింది, అలా సాగింది ఉత్తరం.

మనమేదో ఈ రెండు మూడేళ్లలో కాస్త మారుతుందేమో అనుకున్నాం ఇంకెందుకులే ఆలోచన. మా డైరెక్టర్‌తో చెప్పి ఇంకో రెండు మూడేళ్లు ఇక్కడే ఉండిపోదాం అన్నాడు మోహన్. కాఫీ కప్పు బల్లమీద పెడుతూ.

'వద్దండీ మనం వెళ్లిపోదాం. ఏదన్నా మంచి వూరు వేయించుకోండి మీ అక్కయ్యని మన దగ్గరికి తెచ్చేసుకుందాం' ఉష మాటలకి చురుక్కుమన్నట్టుగా తల ఎత్తాడు మోహన్. ఉష కళ్లనిండా నీళ్లు.



ఏమైంది ఉషా? ఏమిటి మాట్లాడుతున్నావు? ఆ కన్నీళ్లు ఏమిటి.

'కళ్ళు తుడుచుకుని మీరీ ఉత్తరం చదివితే ఏమి అనిపించడంలేదా' అంది.

'ఎందుకనిపించడంలేదు? అందరిచేత తను అలా మాటలు పడుతుంటే అనిపించకుండా ఎలాగుంటుంది?' బాధగా అన్నాడు మోహన్.

అందుకే. మనం వెళ్లిపోదామండి! ఇంకా ఆవిడకి ఆ అవసరం రాదు. మన దగ్గరే ఉంటారు ఏమైనాసరే.

'ఆలోచించే మాట్లాడుతున్నావా ఉషా. ఇప్పుడిలాగ దూరంగా ఉన్నాం కాబట్టి ఫరవాలేదు.

సర్దుకు పోవచ్చు అనిపిస్తుంది కానీ అక్కడికి వెళ్లాక మళ్లీ మొదలే. చదివావు గదా వుత్తరం. మళ్లీ మళ్లీ ఇలాంటి వూళ్లు వెయ్యమంటే ఎక్కువజీతం వస్తుందని కక్కుర్తిపడుతున్నాం అనుకుంటారు. నా వల్లకాదు' అన్నాడు విసుగ్గా.

'ఏం ఫరవాలేదు నేను చూసుకుంటాను అంటున్నాను కదా అప్పుడు మరీ చిన్నతనం, తెలియనితనం, ఈ రెండు మూడేళ్లలో మానసికంగాకూడా కొంచెం ఎదిగానేమో. అవన్నీ తలుచుకుంటే ఏమిటో సిగ్గుగా వుంటుంది. తప్పుచేసినట్టుగా వుంటుంది.'

'ఇప్పుడు అలాగే అంటావు రేపొద్దున పిల్లనో, పిల్లాడినో రోజంతా ఆవిడే పట్టుకుని వదలదు. నాకు పిల్లనసలు ఇవ్వడంలేదు అంటూ గోలపెడ్తావు. పిల్లతోపాటు నిన్నూ ఆవిడదగ్గరే పడుకోమంటుంది. ఇదేం గోలండీ రాత్రిపూట కూడా ఇలా ప్రాణంతీస్తే ఎలాగని నన్ను నువ్వు ప్రాణంతీస్తావు. అన్ని అనుభవాలు అయ్యాయిగదా.'

తనేదో అన్నీ కావాలని చేసినట్టు భర్త అలా అంటుంటే ఉషకి కొంచెం చివుక్కుమంది గానీ, సంభాళించుకుని 'నేను మాట ఇస్తున్నాను కదా దేనిమీదా కంప్లెయింట్ చెయ్యను. సరేనా!' అంది నమ్మకంగా

'ఇంక ముందు ఏం జరుగుతుందిరా భగవంతుడా?' అనుకున్నాడు మోహన్. ఉషకి మాత్రం నిజంగానే ఆ ఉత్తరం చూసిన దగ్గరనుంచీ బాధగా వుంది. ఎందుకు ఆవిడ అలా ప్రవర్తిస్తుందో? ఎందరి చేతా మాటలు పడుతుందో? అటువంటి మనిషికోసం కాస్త త్యాగం చెయ్యవలసి వచ్చినా ఫరవాలేదు. జీవితంలో ఏమిటి అనుభవించింది కనుక. అనుకుంది.

** ** ** **

'ఒరే మోహనా! పెద్దది అచ్చు అమ్మ పోలికరా? అమ్మపేరు పెట్టాల్సిందే'. హడావిడి అంతా కామాక్షిదే.

ఐదోనెలనే ఉషకి డాక్టరు కవలలు ఉన్నారని చెప్పింది. అలాగే ఇద్దరు ఆడపిల్లలు పుట్టారు, మోహన్‌కి. ముద్దలాగా వున్న ఆ రోజుల పిల్లలలో పోలికలు ఏం తెలియడంలేదు. అసలే ఒక్కసారే ఇద్దరు ఆడపిల్లలంటే నీరసం వచ్చేసింది. కానీ కామాక్షికి ఇవేవీ పట్టినట్టులేదు. ఆవిడ హడావిడి ఆవిడదే! బారసాలకని ఇద్దరూ వచ్చారు. వచ్చిన దగ్గరనుంచీ ఇద్దర్నీ ఒళ్లో వేసుకుని ఒకటే మురిసిపోతోంది.

ఆవిడ మాటలో కూడా ఎంతో మార్పు కనిపిస్తోంది. ఉషని చూస్తేనే అదోలా మారిపోయే ఆవిడ ఎంతో ఆప్యాయంగా, 'నువ్వలా తిరగెయ్యకమ్మా. ఎన్నాళ్లైందని? పచ్చిఒళ్లు, ఇద్దరు పిల్లల్ని కనడం మాటలేంటి? నువ్వలా కూర్చో నేను చూసుకుంటాను.' అంటూ వున్న నాలుగురోజులూ ఇంట్లో ఎవర్నీకూడా పిల్లలమీద చెయ్యి వెయ్యనివ్వలేదు.

'ఇదేమిటే. ఒక్కనిమిషం కూడా పిల్లల్ని వదలదు నీ దగ్గరికి కూడా రానివ్వదు.' తన తల్లి మాటలకి ఉష వూరుకోమని మందలించింది. ఆడపడుచుని గమనిస్తున్న ఉషకి ఏవో ఆలోచనలు వస్తున్నాయి.

'మూడోనెల్లోనే పంపించెయ్యండమ్మా. ఏం ఫరవాలేదు నేనున్నాను కదా. చూసుకుంటాను మీ అమ్మాయికి ఏమీ ఇబ్బంది వుండదు.' అని ఖచ్చితంగా చెప్పేసింది.

వెళ్తూ, వెళ్తూ, 'ఐదోనెలదాకా ఉండిపొమ్మంటే ఉండిపోకు. వచ్చేసెయ్యమ్మా. వెళ్తున్నానేకాని నా మనసంతా వీళ్లమీదే వుంటుంది.' అని మరీ మరీ చెప్పి వెళ్లింది ఉష.

అలాగే తల్లికి నచ్చచెప్పి పిల్లల్ని తీసుకుని తల్లితో మూడో నెలనే వచ్చేసింది. ఇంక చూడాలి కామాక్షి హడావుడి. పొద్దునే లేచి పూజా, వంట ఎలాగ కానిస్తుందో గానీ ఇట్టే అయిపోతాయి. అప్పటి దాక ఉష పిల్లల్ని చూసుకుంటుంది. ఇంక అంతే! ఆ తర్వాత రోజంతా ఆవిడే. నీళ్లు, పాలూ, బట్టలు మార్చడం అన్నీను. పిల్లలు పాడు చేసిన గుడ్డలు కూడా ఆవిడే ఉతికేది.

'అదేమిటండీ! అవన్నీ మీకెందుకు? పనిమనిషిని పెట్టుకుందాం.' అని ఉష అంటే,

'ఇంకా నయం. వాళ్లు విసుక్కుంటారు ఒక రెండు గుడ్డలు ఎక్కువ పడితే. పిల్లల కడుపు పాడవుతుంది. అలా విసుక్కుంటే,' అని తీసిపారేసేది.

'ఎంతయినా ఇద్దరు పిల్లలవి ఉతకడం అంటే....'

టి. వి.లో థెరెసా బైబిల్ కథలు




ఫిబ్రవరిలో టి. వి. ప్రేక్షకులకు నవోదయ ప్రొడక్షన్స్ వాళ్ళు అందచేస్తున్న 'బైబిల్ స్టోరీస్'లో మదర్ థెరెసా మనకు కనిపిస్తారట.

అనారోగ్యంగా వున్నప్పటికీ ఆమె ఈ సీరియల్ నిర్మాణానికి సహకరిస్తున్నారట. డాక్టర్ల సలహాలను కూడా ఈమె పట్టించుకోవటం లేదట. టెన్ కమాండెమెంట్స్‌నుంచి కూడా ఈమె కొన్ని కథలను ఉదహరిస్తారట.

అనారోగ్య పరిస్థితుల్లో కూడా యింత మంచి కార్యానికి పూనుకుంటున్న థెరెసా భక్తి ప్రపత్తులు కొనియాడదగినవి. ఈ కార్యక్రమం విజయవంత మవ్వాలని ఆశిద్దాం!

'అస్తమానం అలా ఇద్దరు, ఇద్దరూ అనకు ఊర్కినే, దిష్టి తగులుతుంది. జంట లక్ష్మలు వాళ్ళిద్దరూ. అలాగే చూసుకోవాలి. వాడయితే మరీను ఒకసారే ఇద్దరు ఆడపిల్లలు అంటూ, ఈసారలా అనద్దని గట్టిగా చెప్పు, ఇంకా ఆవిడ ధోరణికి అడ్డులేదు.

తల్లి నాలుగురోజులు ఉండి వెళ్లిపోయింది. ఉషకి నెమ్మదిగా కామాక్షి మనస్తత్వం అర్థం అవుతోంది కొంచెం కొంచెంగా. మోహన్ వరండాలో పచార్లు చేస్తున్నాడు. పిల్లలు గదిలో నిద్రపోతున్నారు. ఉష ఫ్లాస్కుల్లో నీళ్లు పోసుకుంటోంది. రాత్రి కావలసి వస్తాయని



పిల్లల గుడ్డలు మడత బెడుతోంది కామాక్షి పూర్తిగా ఆరిపోయాయో లేదో ఒకటికి రెండు మూడుసార్లు చూసి.

షిల్లాంగ్ నుంచి రావడం అయితే వచ్చేశాడు గానీ మోహన్‌కి మనసులో భయంగానే ఉంది, రోజులు ఎలా మారతాయో అని. పిల్లలకోసమో, పడకల కోసమో దెబ్బలాటలు తప్పవని. 'ఎందుకయినా మంచిది తనివాళ ముందు గదిలోనే పడుకుంటాడు. వాళ్లిద్దరూ ఏం చేసుకుంటారో?' అనుకున్నాడు.

లోపలికి వచ్చి కామాక్షి గుర్రుపెడుతూ నిద్రపోవడం చూసి ఆశ్చర్యపోయాడు. 'అదేమిటి? అక్కయ్య తన గదిలోకి వెళ్ళి ఎపుడు పడుకుంది? అప్పుడే నిద్రపోయిందా?' అన్నాడు.

'ఆ అన్ని పనులూ అయిపోయాయి. కాస్సేపు పోయి పడుకుంటాను. పిల్లలు గానీ లేస్తే లేపించు. నిద్రపట్టదులే నాకు, నేనే వస్తాను అంటూ వెళ్లిపోయారు. నిద్రపట్టేసిందన్నమాట. 'అంది ఉష.

రాత్రంతా దొర్లుతూ, తమిద్దర్నీ గమనిస్తూ ఉండే అక్కయ్య అంతలా ఎలా పడుకుండిపోయిందో అర్థం కాలేదు మోహన్‌కి.

'ఏం మంత్రం వేశావోయ్? అక్కయ్య అలా మారిపోయింది. ఇవాళేనా లేకపోతే......'

మోహన్ మాటల్ని మధ్యలోనే ఆపేస్తూ 'మంత్రం లేదు, తంత్రం లేదు, చిన్న సైకలాజికల్ ట్రీట్‌మెంట్ అంతే' అంది నవ్వుతూ.

'నువ్వు సైకాలజీ ఎప్పుడు నేర్చుకున్నావు' అన్నాడు హాస్యంగా.

'నేర్చుకోనక్కర్లేదు. అనుభవం నేర్పిస్తుంది. ప్రతీ మనిషికీ 'తనది' 'తనవాళ్లు' అన్న భావన ఉంటేనే రోజు ఆనందంగా గడుస్తుంది. ముఖ్యంగా ఆడవాళ్లకి మరీను. భర్త, పిల్లలు ఉంటే వాళ్లమీద తన ప్రేమ, ఆప్యాయత అంతా ఒలకబోస్తేనే తృప్తిగా ఉంటుంది. పిల్లలు లేకపోయినా పోనీ, భర్తన్నా ఉంటే ఒకళ్లకి ఒకళ్లూ ఉంటారు. ఆవిడ కి పాపం ఏదీ లేదు. మరింక అలా తయారవక ఎలా అవుతారు చెప్పండి. ఆవిడలో అసంతృప్తి పేరుకుపోయింది. అందరూ చాకిరీకి ఉపయోగించుకున్నారు. ఆస్తికోసం పిల్లల్ని ఇస్తామన్నారే గానీ ఆప్యాయంగా ఎవరూ చేరదీయలేదు. వాళ్లకేం పట్టింది? పోనీ మీరన్నా ఆవిడకి దగ్గరవుతున్నారనుకుంటే నేనొచ్చి లాక్కున్నాను. ఇంక ఆవిడకి తృప్తి ఏది? సొంత వాళ్లం మనం కాకపోతే ఇంక ఎవరు ఆదుకుంటారు? అందుకనే ఆవిడని బాగా గమనించి, నేను పిల్లల్నిద్దర్నీ ఆవిడ మీద వదిలేశాను పూర్తిగా. పగలంతా వాళ్లతో తృప్తిగా మనసుదీరా గడుపుతారు. అంతే. రాత్రి హాయిగా కళ్లనిండా నిద్రపోతారు. ఇప్పుడింక ఏ బెంగా ఉండదు ఆవిడకి. ఎవరెక్కడ పడుకుంటున్నారో కూడా ఆవిడకి అక్కర్లేదు. మీరే చూస్తారుగా ఇంక ముందు. ఎంతసేపూ ఈ మనిషి ఎందుకిలా ప్రవర్తిస్తుంది అని గోల పెట్టుకున్నామే తప్ప ఆవిడ మనసులోకి తొంగి చూసేందుకు ప్రయత్నించనే లేదు. ఇదిగో వీళ్ల మూలంగానే అది కుదిరింది. ఒకళ్లకి ఇద్దర్ని ఇచ్చి భగవంతుడు కూడా మనకి సాయపడ్డాడు, అని గొంతు తగ్గించి, "ఇంకొక మాట చెప్పవా? పొద్దున నాతో వాడు ఆడపిల్లలో, ఆడపిల్లలో అని గోలపెట్టేస్తున్నాడు, వాడికొక మగపిల్లాడిని కనిపారెయ్యమ్మా మళ్లీ ఏడాదికి, పెంచుకుంటాడు. అన్నారు" అంది కొంచెం సిగ్గుపడుతూ, మురిపెంగా.


ఎంతో అనుభవం ఉన్నదానిలా, అరిందాలా ఉన్న భార్యని చూసి ముచ్చటగా దగ్గరకి తీసుకోబోయాడు, 'అయితే మనకి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేసిందన్నమాట' అంటూ.

కీచుమంటూ లేచింది ఒక పిల్ల. నేనూ ఉన్నానంటూ రెండోది లేచింది. 'చూస్తూ ఉండండి ఇద్దర్నీ. పాలు కలిపి తెస్తాను.' అంటూ లేస్తున్న ఉషని చూసి, 'బాగుంది ఇంక వీళ్లు సెన్సారింగ్ మొదలేమిటి మనకి... సరసం మాట దేవుడెరుగు. నిద్ర కూడా పోనిచ్చేటట్టు లేరు వీళ్లు, రాత్రంతా. పొండమ్మా నేను మా అక్కయ్య దగ్గరపోయి పడుకుంటాను. మీరు ముగ్గురు ఇక్కడే ఉండండి, రాత్రంతా జాగారం చేస్తూ' అన్నాడు పిల్లల్ని దగ్గరకి తీసుకుంటూ.

'నీకింతే కావాలిలే' అన్నట్టు ఇద్దరూ నవ్వారు ఏదో అర్థమయినట్టు ఒక్కసారే.

●

ప్రేమ కాన్వాస్ మీద విధి గీసిన వింత చిత్రం.....



సీరియల్

లవ్ గేమ్

చల్లా సుబ్రహ్మణ్యం

బొంబే 'ఒబెరాయ్ టవర్స్'

రెస్టారెంట్‌లో కూర్చుని కాఫీ తాగుతున్నాడు భాగ్యరాజ్. నలభై ఐదేళ్ళ భాగ్యరాజ్- ఎత్తుగా-తగినంత లావుగా- గుబురు మీసాలతో-హుందాగా మిలటరీ ఆఫీసర్‌లా వున్నాడు.

అయితే అతని చూపులు-సరిగ్గా అతని టేబుల్‌కు రెండు టేబుల్స్ అవతల-కెదురుగా కూర్చున్న ముప్పై ఐదేళ్ళ స్త్రీ మీదున్నాయ్. ఆమె అందంగా-ఆకర్షణీయంగా ఉంది.

కాఫీ తాగి కప్పు టేబుల్ మీద పెట్టాడు భాగ్యరాజ్.

సరిగ్గా అప్పుడే ఆమె అతని వేపు చూసింది.

ఆ అవకాశం కోసమే చూస్తున్నట్టుగా అతను చిన్నగా నవ్వాడు.

ఆమె ముఖం చిట్లించింది.

సరిగ్గా అదే సమయంలో-

భాగ్యరాజ్‌ని గమనిస్తున్న ఓ వ్యక్తి కూడా ముఖం చిట్లించాడు.

అతను దాదాపు గంట నుంచి భాగ్యరాజ్‌ని గమనిస్తున్నాడు-

'వయసుకి తగ్గ బుద్ధులేం కనిపించడం లేదు....అమ్మాయిని చూడగానే కాలేజీ కుర్రాడిలా వెకిలి వేషాలు వేస్తున్నాడు......' అనుకున్న ఆ వ్యక్తి దవడ కండరం బిగుసుకుంది.

భాగ్యరాజ్ తదేకంగా ఆమెనే చూస్తున్నాడు. ఆమె మరో కాఫీకి ఆర్డరిచ్చింది.

భాగ్యరాజ్ కూడా కాఫీకి ఆర్డరిచ్చాడు.

(గత సంచిక తరువాయి)

అది చూసి ఆ వ్యక్తి కూడా కాఫీకి ఆర్డరిచ్చాడు.

భాగ్యరాజ్ పైప్ వెలిగించేసరికి-ఆ వ్యక్తి సిగరెట్ వెలిగించాడు.

ఆమె భాగ్యరాజ్‌ని చూసింది-భాగ్యరాజ్ కుడి చేతి బొటనవేలు పైకెత్తి మిగిలిన వేళ్ళు ముడిచి చూపాడు.

ఆమె చిరాగ్గా తల తిప్పుకుంది.

వ్యక్తి కూడా చిరాగ్గా చూశాడు.

అతని దవడ కండరం మళ్ళీ బిగుసుకుంది.

మెల్లగా కాఫీ సిప్ చేయసాగాడు భాగ్యరాజ్-

అతన్ని చూస్తూ తానూ సిప్ చేయసాగాడు ఆ వ్యక్తి.

ఇవాళ తాను అతని అంతు చూడనిదే కదలడు-దృఢనిర్ణయం తీసుకున్నాడతను.

భాగ్యరాజ్ మెల్లగా జేబులోంచి ఓ కాగితం తీసి ఆమెకు చూపించాడు.

ఆమె పర్స్‌లోంచి ఓ కవర్ తీసి అతనికి కనిపించేలా టేబిల్ మీద పెట్టింది.

ఇద్దర్నీ గమనిస్తున్న వ్యక్తి భృకుటి ముడిపడింది.

అతనిలో పడ్డ అనుమాన బీజం క్షణాల్లో వృక్షంగా మారిపోసాగింది.

భాగ్యరాజ్ కాగితాన్ని టేబిల్ మీద పెట్టి గుండ్రంగా తిప్పుతున్నాడు.

ఆమె తన కాగితాన్ని టేబిల్ మీద పెట్టి తానూ గుండ్రంగా తిప్పసాగింది. వ్యక్తి అయోమయంగా తాను ఓ కాగితాన్ని తీసుకుని తిప్పసాగాడు.

అవును-

బొంబేలో మాఫియా కలాపాలు పెచ్చు మీరి పోతున్నాయ్.

'సిటీబస్‌లో మీ పక్కన కూర్చున్న వ్యక్తి మాఫియాకింగ్ కావొచ్చు'

తన అభిమాన రచయిత రాసిన నవల్లోని వాక్యం గుర్తొచ్చి దవడ కండరం మరింత బిగించి ఆ ఇద్దర్నీ చూస్తున్నాడు.

భాగ్యరాజ్ పెన్ తీసి పేపర్ మీద ఏదో రాశాడు.

ఆ తర్వాత బేరర్‌ని పిలిచి ఆ కాగితాన్ని ఆమెకిచ్చి రమ్మని-చెప్పాడు.

వ్యక్తి ఊపిరి పీల్చడం మర్చిపోయి చూస్తున్నాడు.

బేరర్ వెళ్ళి ఆ కాగితాన్ని ఆమెకిచ్చాడు. ఆమె చదివి తన టేబిల్ మీదున్న కాగితం మీద ఏదో రాసి అతనికిచ్చింది. బేరర్ ఆ కాగితాన్ని భాగ్యరాజ్‌కిచ్చాడు.

కళ్ళు బైర్లు కమ్ముతుండగా అప్పుడు గుర్తొచ్చిందా వ్యక్తికి తాను ఊపిరి పీల్చడం మర్చిపోయానని-

హడావుడిగా ఊపిరి తీస్తూ మరింత ఆసక్తిగా ఇద్దర్నీ చూడసాగాడు.

అయితే-ఈ రాత్రికి ఈ హోటల్లో కొన్ని కోట్ల విలువ గల స్మగ్లింగ్ జరగబోతోందన్నమాట.

ఆవేశంతో అతని పిడికిళ్ళు బిగుసుకున్నాయి.

తన ఊహ కరెక్ట్-

వాడి పర్సనాలిటీ-వాడి చూపులు-అచ్చు మాఫియా చక్రవర్తిలా ఉన్నాయి.

వాడి కళ్ళు-క్షణంలో వెయ్యోవంతులో నిర్ణయం తీసుకునేవిగా ఉన్నాయి.

యస్-వాడి చేతులు-క్షణంలో లక్షోవంతులో వెయ్యిమందిని చంపగలిగే మాస్టర్ షూటర్ చేతుల్లా ఉన్నాయి. అంతేకాదు అరచేతిని కత్తిలా మార్చి-ప్రత్యర్థి మెడ మీద

<u>ఇంతవరకూ సాగిన కథ-3:</u> పెళ్లయిన భార్యాభర్తలు ఆనందలోకాల్లో విహరించే మధురాతి మధురమైన తొలిరోజు అనుభవాలను ఊహించుకుంటూ తన నవ్యతో వాటిని చవిచూడాలని లండన్ నుంచి వస్తాడు స్వాగత్. జీవితంలో కొత్త రహస్యాలు తెలుసుకొనే తొలి రోజున భార్య నవ్య నుంచి ఊహించని వ్యతిరేకత స్వాగత్‌కు ఎదురవుతుంది. పెద్ద వాళ్ల బలవంతం మీద జరిగిన ఈ పెళ్లి తనకు ఇష్టంలేదని సంవత్సరం తర్వాత విడాకులు తీసుకోవాలన్న నిర్ణయానికి బద్ధుడై కొత్తకాపురం పెట్టేందుకు నవ్యను తీసుకువెళ్తాడు స్వాగత్. నవ్య వెంట అక్క మీనాక్షి కూడా వస్తుంది. భార్య నవ్య నుంచి స్వాగత్‌కు ఈసడింపులే ఎదురవుతుంటాయి.

కొట్టే క్షణాల్లో స్పృహ తెప్పించేవిగా కూడా ఉన్నాయి-

ఆవేశంతో మరో సిగరెట్ వెలిగించి-కన్నార్పకుండా వారినే గమనిస్తున్నాడు.

భాగ్యరాజ్ ఆమె పంపిన కాగితాన్ని చదివి-సీరియస్‌గా ఆమె వేపు చూసి కుడి చేతి చూపుడు వేలును 'ఓకే' అన్నట్టుగా చూపించాడు.

'అంటే డీల్ ఒక కోటి అన్నమాట'

కన్నార్పనందువల్ల కళ్ళవెంట నీళ్ళు కారుతుండగా అనుకున్నాడా వ్యక్తి.

ఆమె మూడు వేళ్ళు చూపించింది.

"మైగాడ్-ఆమె డీల్ మూడు కోట్లు-హారిబుల్"

టప టప కళ్ళార్పి అనుకున్నాడా వ్యక్తి-హాజీమస్తాన్-గఫూర్-దావూద్ మొదలైన వ్యక్తులందరూ అతని స్మృతి పథంలో మెదిలారు.

అసలు వీడి నిజస్వరూపం ఇదేనా-మారువేషంలో ఉన్నాడా? అతను ఆలోచిస్తున్నాడు.

'మాఫియా రాజులు మారువేషాలేస్తే-సొంత పెళ్ళాం కూడా గుర్తుపట్టలేదు!'



అతని అభిమాన రచయిత రాసిన వాక్యం మళ్ళీ గుర్తొచ్చిందతనికి.

అవును-

సగం నెరిసి-ఉంగరాలు తిరిగిన వాడి జుట్టు-గుబురు మీసాలు-ఇవన్నీ వేషంలో భాగమే.

లేకపోతే-ముప్పై ఏళ్ళకే బట్టతల వస్తున్న ఈ రోజుల్లో-అంత ఉంగరాల జుట్టు ఆ వయస్సులో ఎలా ఉంటుంది?

నున్నటి తన బట్టతల నిమురుకుంటూ అనుకున్నాడా వ్యక్తి.

భాగ్యరాజ్ పెన్‌ను నోటి దగ్గరపెట్టుకుని చూస్తున్నాడామెను.

ఆమె తన చెవిరింగును పట్టుకుంది.

వ్యక్తి గుండె చప్పుడు అతనికే వినిపిస్తోంది.

తల మీదున్న నాలుగు వెంట్రుకలూ ఉద్విగ్నత భరించలేక నిక్కబొడుచుకున్నాయి.

"నో డౌట్-వీడు పెన్‌లో అమర్చిన మైక్ ద్వారా-ఆమె చెవిరింగులో అమర్చిన స్పీకర్‌కు ఏదో మెసేజ్ అందజేస్తున్నాడు. భగవంతుడా ఇప్పుడేది దారి-ఏం చేయాలి?"

ఏం చేయాలో తోచక-దవడ కండరం బిగించాడా వ్యక్తి.

పోలీస్‌లకు ఫోన్ చేస్తే-

విసురుగా తల విదిలించాడా వ్యక్తి.

నో-పోలీసులకు మాఫియా ముఠాలకూ సంబంధాలున్నాయని తన అభిమాన రచయిత చెప్పాడు.

అంచేత తానే ఈ ముఠా ఆట కట్టించి-వీళ్ళిద్దర్నీ రెడ్‌హేండెడ్‌గా పట్టించి-దేశవ్యాప్తంగా అన్ని పత్రికల్లో తన ఫొటోతో సహా తన సాహసం ప్రచురింపబడి-

రాబోయే స్వతంత్ర్యదినోత్సవం నాడు ఉత్తమ సాహసవేత్తగా రాష్ట్రపతి చేత అవార్డు పొంది.....

లవ్ గేమ్

అతను క్షణంలో ఎలర్ట్ అయ్యాడు.

భాగ్యరాజ్ లేచి నిల్చున్నాడు.

టెన్నిస్ ప్రేక్షకుడిలా వెంటనే ఆమె వేపు తలతిప్పాడు-ఆమె లేచింది. తానూ లేచి నిల్చున్నాడు.

తన దగ్గర సమయానికి రివాల్వర్ కూడా లేనందుకు బాధగా తలవిదిలించాడు.

భాగ్యరాజ్ కుడి వేపు ప్యాంట్ జేబులో చేయి పెట్టుకుని ఆమెనే చూస్తున్నాడు.

యస్....వాడి జేబులో .35 ఆటోమేటిక్ రివాల్వర్ ఉండి ఉంటుంది. అది ఖచ్చితంగా ఫ్రాన్స్‌లో తయారు చేయబడి ఉంటుంది.

ఆమెను చూశాడా వ్యక్తి.

ఆమె బ్యాగ్ తీసి-ఓ సారి చూసుకుని-తిరిగి బ్యాగ్ మూసేసింది.

అంటే ఆమె బ్యాగ్‌లో .45 ఆటోమేటిక్ ఉందన్నమాట.

అది ఖచ్చితంగా జర్మనీలో తయారు చేయబడి ఉంటుంది.

అంటే తానిప్పుడు నిరాయుధుడిగా-

ఓ మాఫియా ముఠాతో తలపడబోతున్నాడన్నమాట!

ఎందుకో ఒక్క క్షణం-భయం అతని వెన్నులో జెర్రిలా పాకింది.

ఒకే ఒక్క క్షణం-

ఆ తర్వాత అతను స్థిరంగా వాళ్ళిద్దర్నీ చూశాడు.

ఆమె విసురుగా బయటి కెళ్తోంది.

అతను ఆమెను అనుసరిస్తున్నాడు.

అతని కుడి చేయి అతని జేబులో ఉండడం గమనించాడా వ్యక్తి.

ఏం చేయాలి-

క్షణంలో వెయ్యోవంతులో ఓ నిర్ణయానికొచ్చాడా వ్యక్తి.

విసురుగా వెళ్ళి తన అరచేతిని కత్తిలా మార్చి భాగ్యరాజ్ మెడ మీద తన సర్వ శక్తులూ కేంద్రీకరించి-బలంగా కొట్టాడు.

ఏదో 'నల్లచీమ' మెడ మీద పాకినట్లనిపించి-చేత్తో నిమురుకున్నాడు-భాగ్యరాజ్.

అప్రతిభుడయ్యాడా వ్యక్తి.

అంటే జేమ్స్‌బాండ్ సినిమాల్లో ఐరన్ మాన్‌లాంటి వాడన్నమాట.

శారీరక బలంతో ప్రత్యర్థిని జయించలేనప్పుడు మానసికంగా అతన్ని దెబ్బతీయడం తెలివైనవాడు చేసేపని-తన అభిమాన రచయిత వాక్యం గుర్తొచ్చి-

"ఎక్స్‌క్యూజ్‌మీ-" అన్నాడావ్యక్తి.

భాగ్యరాజ్ ఆగి-ఏమిటన్నట్టు చూశాడు.

"ఆమె మీకేమవుతుంది?"

ఎదుటి వ్యక్తి తల మీద పిడుగుపడ్డట్టు అదిరిపోయే ప్రశ్న వేసిన తృప్తితో సిగరెట్ వెలిగించాడా వ్యక్తి.

"ఆమె నా భార్య!" చెప్పాడు భాగ్యరాజ్.

తలమీద ఒక్కసారే డజను పిడుగులుపడ్డట్టు అదిరి పడ్డాడా వ్యక్తి.

"అంటే యు మీన్?" ఆశ్చర్యంగా అడిగాడు.

"యస్ ఐ మీనిట్-ఆమె నాభార్య-సినిమా కెళదామన్నాను-ఆమె ఒప్పుకోలేదు. మూడు రోజుల తర్వాత వెళ్దామంది. నేను కనీసం ఒక్కరోజు-అంటే రేపయినా వెళ్దామన్నాను. ఆమె ఒప్పుకోలేదు. నా పరిస్థితంతా వివరంగా పేపర్ మీద రాశాను. ఆమె కూడా ఆమె ఫీలింగ్స్ రాసింది. సో.....ఒకరి నొకరం అర్థం చేసుకున్నాం గనుక ఆమె అలకతీరింది-ఇంటికెళ్తున్నాం-" చిన్నగా నవ్వుతూ చెప్పాడు భాగ్యరాజ్-

అంతలో బేరర్ వచ్చాడక్కడికి-

"ఏవిటిసార్.....ఎనీథింగ్ రాంగ్...." అన్నాడు వినయంగా.

భాగ్యరాజ్ అతని భుజం మీద తట్టి-

"ఆమె నా భార్య అని చెబితే ఈ జంటిల్మన్ నమ్మడం లేదు....." అన్నాడు.

బేరర్ నవ్వి-


"అవున్సార్! మేడంగారు ఈయనగారి భార్యే. కనీసం వారానికోసారయినా ఈ హోటల్‌కొచ్చి ఇలా ఎంజాయ్ చేసి పోతుంటారు" అన్నాడు. ఆ వ్యక్తికి మతిపోయింది.

బాధగా చెంపలు నిమురుకున్నాడు.

"ఏమైంది మిస్టర్-చెంపలెందుకలా రాసుకుంటున్నారు?"

జాలిగా అడిగాడు భాగ్యరాజ్.

"ఏంలేదాసార్-మీ ఇద్దర్నీ చూసి అపార్థం చేసుకుని-నాశక్తికొలదీ నా దవడకండరాన్ని బిగించాను. పట్టేసింది-" అన్నాడతను.



"దవడకండరం బిగించడం ఎందుకు?" ఆశ్చర్యంగా అడిగాడు భాగ్యరాజ్.

"ఆవేశమొచ్చినపుడు అలా బిగించాలని మా అభిమాన రచయిత చెప్పారు సార్" అన్నాడతను.

ఫక్కున నవ్వి-

అతను చూస్తుండగానే-భార్య భార్గవితో కలిసి కారెక్కి వెళ్ళిపోయాడు భాగ్యరాజ్-

*** **** **** ****

"ఎందుకతనితో అంత ముభావంగా ఉంటావ్? అతనన్నదాంట్లో తప్పేముంది? అసలు నీ గురించి నువ్వేమనుకుంటున్నావ్?" ఆవేశంగా అడిగింది మీనాక్షి నవ్యను.

నవ్య మాట్లాడలేదు.

గ్లాస్ విండోలోంచి దూరంగా కనిపిస్తున్న భవనాల్లోని లైట్స్‌ని చూస్తోంది.

స్వాగత్‌కి ఏం చేయాలో అర్థం కాలేదు.

ఆ విధంగా ఆమెను రెచ్చగొడితే- ఆవేశంలో అసలు విషయం చెప్పి- తానిక్కడ ఉండననీ- తన ఊరెళ్ళి పోతానని పట్టుపడితే.....

"మాట్లాడవేం? పాపం.... అతను మంచివాడు గనుక ఇందాక నీ ప్రవర్తనను క్షమించాడు. అదే మీ బావయితే- అక్కడో కురుక్షేత్రం జరిగుండేది. ఏ జన్మలోనో నువ్వు చేసుకున్న పుణ్యమే ఆ అబ్బాయి నీకు భర్తగా రావడం....."

"అక్కా......" చిరాగ్గా తల తిప్పింది నవ్య.

"ఏం- ఎందుకంత చిరాకు? ఇప్పుడు నేనేమన్నానని? చూడు నవ్యా అదృష్టం మన ముందున్నంతకాలం మనం దాన్ని గుర్తించం. చేయి దాటిపోయాక- అప్పుడు బాధపడతాం. వద్దు నవ్యా- నీ ప్రవర్తన మార్చుకో-" ఆమె భుజం మీద చేయివేసి అంది మీనాక్షి.

"అయిందా నీ గీతోపదేశం?" విసురుగా అంది నవ్య.

"వద్దక్కా! నా విషయం నువ్వేం పట్టించుకోకు. ఎవరికెలా రాసుంటే అలా జరుగుతుంది- నా జీవితం....."

"తల నొప్పిగా ఉందా నవ్యా? టాబ్లెట్ వేసుకుంటావా?"


అప్పుడే ఆ గదిలోకి వచ్చినట్టు అడిగాడు స్వాగత్.

"వద్దు-"ముక్తసరిగా అంది నవ్య.

"ఏం లేదు లెండి..... ప్రయాణం చేసిందిగదా? అలసిపోయి అలా అనిపిస్తుంది- అంతే-"

బలవంతంగా నవ్వు పులుముకుని అంది మీనాక్షి.

"కరెక్టేనుమండీ? మనిషి విపరీతంగా రెండుసార్లు అలసిపోతాడు. ఎప్పుడు



అనుపమానమైన అనుపమ్ ఖేర్

వెనుకటికి ఓ మరదలు నేనూ మా బావగారు కలిసి 21 లంఖణాలు చేశామందట. అందులో తను చేసిన లంఖణం ఒకటి, బావగారు చేసింది ఇరవై. అట్లాగా పోయిన సంవత్సరం తన క్రెడిట్‌కు బ్రహ్మాండమైన నాలుగు హిట్ చిత్రాలున్నాయంటున్నాడు అనుపమ్‌ఖేర్. పైగా ఒక నటుడికి యింత కన్నా ఏం కావాలంటున్నాడు. ఆ చిత్రాల పేర్లివి-'రామ్‌లఖన్', 'తేజాబ్', 'పరిందా', 'చాందనీ', అయితే ఈ చిత్రాల్లో దేనిలోనూ అనుపమ్ హీరో కాదు. అదీ సంగతి!

చెప్పండి-" అన్నాడు నవ్వుతూ-

బరువైన వాతావరణాన్ని తేలికచేయాలన్న అతని ప్రయత్నాన్ని గ్రహించింది మీనాక్షి.

హాయిగా నవ్వి-

"ఏమో నాకు తెలీదు. మీరే చెప్పండి-" అంది.

"మీ చెల్లెలికి తెలుసేమో అడగండి-" అన్నాడతను.

నవ్య తలతిప్పకుండానే- "నాకు తెలీదు-" అంది.

"అంటే ఓడిపోయినట్టేగా?" అడిగాడతను.

"అంటే ఇది పందెమా?"

తలతిప్పి అతన్ని చూస్తూ అంది.

"పందెమే- ఓడిపోయినవాళ్ళు గెలిచిన వాళ్ళకి ఈ రోజు రాత్రి అన్నం తినిపించాలి-" నవ్వుతూ అన్నాడు.

ఒంటి మీద తేళ్ళూ జెర్రులూ పాకినట్లనిపించింది నవ్యకు-

"చచ్చాం..... అయితే ఆ పందెమేదో మీ ఇద్దరే వేసుకోండి- నన్ను వదిలేయండి-" అంది మీనాక్షి.

"ఆల్‌రైట్ మీ కోరిక మన్నిస్తున్నాం. చెప్పు నవ్యా" అన్నాడు స్వాగత్-

ఆమె అతని కళ్ళలోకి సూటిగా చూస్తూ అంది.

"ఎప్పుడంటే విపరీతంగా నటించినప్పుడు- ఎక్కువగా అబద్ధాలు ఆడినప్పుడు-"

అతని ముఖం క్షణం మ్లానమై అంతలోనే సర్దుకుని నవ్వాడు.

"వెరీగుడ్! నువ్వే గెలిచావ్. వదినగారూ మీరే సాక్ష్యం! ఈ రోజు మీ చెల్లెలికి నేను అన్నం తినిపించాలి-" అన్నాడు.

"నో" అని గట్టిగా అరవాలనిపించింది నవ్యకు.

అక్క ముఖం చూసి ఆగిపోయింది.

ఆ రాత్రి-

పనిమనిషి దుర్గ డైనింగ్ టేబుల్ మీద అన్నీ అమర్చి భోజనాలకు పిల్చింది.

తన గదిలో ఏదో పుస్తకం చదువుకుంటూ కూర్చున్న స్వాగత్- లేచి డైనింగ్ హాల్లో కొచ్చాడు.

మీనాక్షి ఒక్కతే కూర్చుని ఉంది.

"నవ్య రాలేదేం-" అడిగాడు స్వాగత్.

"దానికాకలిగా లేదట. మజ్జిగ తాగి పడుకుంటుందట!"

తల దించుకుని చెప్పింది మీనాక్షి.

ఆమె ముఖం చూస్తే అర్థమైపోయిందతనికి

-ఆమె ఎంతగా నవ్యను బ్రతిమాలిందో- ఎంత భంగపడిందో-

"అరె......అలాగా....నేను పిలుస్తానుండండి....." అన్నాడు స్వాగత్.

"పోనీండి.... ఒక్క రాత్రి భోజనం లేకపోతే చిక్కిపోరు-" అంది మీనాక్షి.

"భలేవారే- నా విషయం తీసుకోండి- ఒక్క పూట భోజనం చేయకపోతే పది లంఖణాలు చేసిన వాడిలా ఉంటాను. ఉండండి పిలుస్తాను...."

అంటూ నవ్యగదిలోకి వచ్చాడతను.

అక్కడ-

బెడ్‌మీద బోర్లా పడుకుని కళ్ళు మూసుకుని ఉంది నవ్య.

తిరుగుతున్న సీలింగ్‌ఫ్యాన్‌గాలికి ఆమె కురులు అల్లరిగా కదుల్తున్నాయి.

ఒక్క క్షణం ఆమె అందాన్ని చూసి చలించాడతను.

ఆ తర్వాత నెమ్మదిగా వంగి-

'నవ్యా' అని పిలిచాడు.

ఆమె ఉలిక్కిపడి లేచి కూర్చుంది.

జారిన పైటను కప్పుకుంటూ అతనివేపు తీవ్రంగా చూసింది.

"పందెం విషయం మర్చిపో- భోజనానికిరా-" అన్నాడతను.

"ఆకలిలేదు-" అంది నవ్య.

"ఎందుకని- నా మీద కోపంతో కడుపునిండిపోయిందా?"

"అంటే నాకు కోపం వచ్చిందని తెలీకే అలా ప్రవర్తించావా?"

"కోపంలో నువ్వు చాలా అందంగా ఉంటావు నవ్యా! అందుకే నీకు కోపం తెప్పించడం నాకు సరదా-" అన్నాడు.

"షటప్!" ఆవేశంతో అంది-

"సారీ- భోంచేయబోతున్నాం గదా? నోరు మూసుకుని అన్నం తినడం ఎలాగో చెబితే- నువ్వన్నట్టు షటప్ అయిపోతాను-" అన్నాడు నవ్వుతూ.

ఛీ- ఏం మనిషి?

ఎంత కసిరినా- విసిరినా-కోపంరాదే- చీమూ నెత్తురుంటేగా?

అసహ్యంగా చూసిందతన్ని.

"ఇది పురాణ యుగం కాదునవ్యా! చూపులతో ఎదుటివార్ని భస్మం చేయడానికి- ప్లీజ్- రా భోం చేద్దువుగాని-" అన్నాను.

"నా కక్కర్లేదని ఇందాకే చెప్పాను".

"ప్లీజ్- మనిద్దరి గొడవ మీ అక్కకు తెలిస్తే ఏం బావుంటుంది చెప్పు- ఈ విషయం మీ అమ్మానాన్నలకు తెలిస్తే- వాళ్ళకు మనశ్శాంతి ఏముంటుంది?"

"నటించడం నా వల్ల కాదు-"

"ఎలిజబెత్ టేలర్ కూడా కెమెరా ముందుకు రాబోయే ముందు ఇలాగే అందట...." అన్నాడు నవ్వుతూ.

చిరాగ్గా చూసిందతన్ని.

లవ్ గేమ్



"ప్లీజ్- నా కోసం కాదు- మీ అక్కకోసమైనా వచ్చి రెండు ముద్దలు తిను. ప్లీజ్-"

విసురుగా లేచి- అతన్ని రాసుకుంటూ డైనింగ్ హాల్లోకి వచ్చిందామె. చిన్నగా నవ్వుకుంటూ వచ్చాడు స్వాగత్.

చెల్లెల్ని చూడగానే మీనాక్షి ముఖం వికసించింది.

లేచి ఇద్దరికీ వడ్డించబోతుండగా- స్వాగత్-

"మీరు కూర్చోండి దుర్గ వడ్డిస్తుంది-"

"భలేవారే- కొత్త దంపతులకు వడ్డిస్తే బోలెంత పుణ్యం అట- తెలుసా?" అందామె నవ్వుతూ-

"అలాగా! అయితే ఆ పుణ్యమంతా మీరే కొట్టేస్తున్నారే-మరి నా సంగతేమిటి?" అన్నాడు.

"సింపుల్- అర్జంటుగా ఓ అబ్బాయిని కని పెళ్ళిచేసి వడ్డించండి. అప్పుడు మీ ఛాన్స్-" అంది మీనాక్షి.

గొంతులో ముద్ద- గొంతులోనే ఉండి- మింగుడు పడక దగ్గుతో ఉక్కిరిబిక్కిరయింది నవ్య.

దెయ్యం పీనుగా...

వంతంరావు పెళ్లాన్ని పిలుస్తున్నాడు...

"కుమారీ!"....జవాబు లేదు.

"భార్యారత్నమా...!" జవాబులేదు.

"అర్ధాంగీ!"....జవాబులేదు.

"ఏమే....ఒసే"......

"నా ఆరో ప్రాణమా"......

"ఒసే! దెయ్యం పీనుగా" అరిచాడు ఆఖర్న.

"పిలిచారా!" అంది వెంటనే.

-ఎస్.ఎస్. ప్రసాద్

స్వాగత్ నీళ్ళ గ్లాసు తీసుకుని- ఆమెకు తాగించాలని చూశాడు. తానే అందుకుని నీళ్ళు తాగింది.

"మొగుడి మీద ప్రేమెక్కువైతే ఇలాగే అవుతుందట-" అంది మీనాక్షి.

"అక్కా ప్లీజ్- ఇలాంటి మాటలని నన్ను చిత్రవధ చేయకు నీకు నమస్కారం చేస్తాను-" మనస్సులోనే గొణుక్కుంది నవ్య.

భోజనాలు అయిపోయిన తర్వాత-

ఓ ఐదు నిముషాలు హాల్లో కూర్చున్నారంతా.

మీనాక్షికి నిద్రరాక పోయినా- ఆవులించి చిటికవేసి-

"నాకు నిద్రొస్తోంది.... వెళ్ళి పడుకుంటాను....." అంటూ లేచింది.

"హాయిగా పడుకోండి. పాపం అలసిపోయారు-" అన్నాడు స్వాగత్.

మీనాక్షి వెళ్తూ నవ్యను కూడా తీసుకెళ్ళింది.

స్వాగత్ ఒక్కడే సిగరెట్ కాలుస్తూ కూర్చున్నాడు.

ఓ అరగంట తర్వాత లేచి- బెడ్‌రూంలోకెళ్ళాడు.

నవ్య ఇంకా రాలేదు-

అంటే-

ఈ రాత్రి వాళ్ళ అక్క దగ్గరే పడుకుంటుందా? అందుకే ఆమెను తీసుకొచ్చిందా?

"నవ్యా"

అది బాధో- ఆవేశమో అతనికే తెలీదు.

గాఢంగా నిట్టూర్చి- బెడ్‌మీద వాలిపోయాడు. ఓ ఐదునిముషాల్లో మగతగా కళ్ళు మూతలుపడ్డాయి.

హఠాత్తుగా మెలుకువ వచ్చిందతనికి-

కళ్లు తెరిచి చూసి- తన కళ్ళను తానే నమ్మలేక. అది కలో నిజమో అర్థం కాక- అలాగే చూస్తుండిపోయాడు.

ఎదురుగా- నీలిరంగు షిఫాన్ చీరెలో-

జడనిండా మల్లెపూలతో- చేతిలో పాల గ్లాసుతో ముగ్ధమనోహరంగా క్షీరసాగర మథనంలో అమృతం పంచడానికి వచ్చిన మోహినిలా నిలబడి-

తననే చూస్తున్న నవ్యను చూసి- అతని హృదయం ఆనందసాగరమైంది.

ఆమె పెదవులమీద మెరుస్తున్న చిరునవ్వు అతనికి వెయ్యి ఏనుగుల బలాన్నిచ్చింది.

ఆమె కళ్ళలో కనిపిస్తున్న కాంతి తరంగాలకు అతనిలోని అణువణువూ పులకించిపోయింది.

సిగ్గుతో- అతన్ని ఓరగా చూసి-

తలదించుకుని నేలమీద బొటనవేలితో రాస్తున్న భార్యను చూడగానే-

పట్టరాని ఉత్సాహంతో ఉరకలు వేస్తూ ఆమె దగ్గరకొచ్చాడతను.

ఆనందంగా ఆమె భుజాలు పట్టుకుని-

"నవ్యా!" అన్నాడు.

సిగ్గుపడుతూ అతన్ని చూసి తలదించుకుని-

"ఊ" అంది.

"ఇది కలా నిజమా?" ఆశ్చర్యం ఆనందం ఒకేసారి పురివిప్పగా- తమకంగా అడిగాడు.

"కలలాంటి నిజం...."

"నవ్యా- మై డార్లింగ్! ఆమె భుజాల మీద అతని చేతులు బిగుసుకున్నాయి."

అంతే- అతనికేమయిందో తెలీదు-

ముఖం కాలిపోతున్న ఫీలింగ్.

కళ్లు మండుతుంటే బాధగా నులుముకుని ఆమెను చూశాడు.

చేతిలో పాల గ్లాసు ఖాళీగా ఉంది.

"ఇడియట్- అమాయకురాలైన మా అక్కను నీ మాటలతో ప్రలోభపెట్టి- నా ప్రవర్తన మార్చుకోకపోతే ఇక్కడే ఉరేసుకుని ఛస్తానంటావ్. ఇలా తయారై కేవలం ఆమె కోసం ఇలా వచ్చాను. నేనీ గదిలోకి వచ్చినప్పుడు- కిటికీ చాటు నుంచి ఆమె నన్ను గమనిస్తోందని చూసి నీతో అలా మాట్లాడాను. ఆమె తృప్తిగా వెళ్లిపోయింది. నన్ను చనువుగా పట్టుకున్న నేరానికి ఈ శిక్ష విధించాను. నీతో ఆ విధంగా మాట్లాడిన పాపానికి నాకు నేను శిక్ష విధించుకుంటాను-"

ఆవేశంతో విసురుగా బయటికెళ్ళిపోయిందామె.

జరిగిన హఠాత్పరిణామాన్నుంచి తేరుకున్నాడు స్వాగత్.

ఆమె అన్న చివరి మాటలు గుర్తొచ్చాయి.

హడావుడిగా బయటికొచ్చాడు.

సరిగ్గా అప్పుడే-

వంటగది తలుపులు మూస్తూ కనిపించింది నవ్య.

వేగంగా వెళ్ళి తలుపులు తట్టాడు.

మీనాక్షి వింటుందేమోనన్న భయంతో మెల్లగా అరుస్తున్నాడు.

"నవ్యా తలుపుతీయ్... ప్లీజ్.....నన్ను క్షమించు.....తలుపుతీయ్...."

తలుపులు తెరుచుకోలేదు.

అతను భయంతో వణికిపోతున్నాడు.

ఉన్మాదంతో పిలుస్తున్నాడు.

"నవ్యా.....నవ్యా......నవ్యా....."

మీనాక్షి వస్తుందన్న వాస్తవం అతని భయంతో కరిగిపోయి పెద్దగా అరుస్తున్నాడు.

ఆ అరుపులకి భయపడి అక్కడికొచ్చిన మీనాక్షి కంగారుగా-

"ఏమైంది?" అనడిగింది.

"నా మీద కోపంతో మీ చెల్లాయ్- లోపలికెళ్ళి తలుపులేసుకుంది-"

అంటున్నంతలో దుర్గ కూడా వచ్చిందక్కడికి.

మీనాక్షి తలుపుల్ని గట్టిగా కొడుతూ-

"నవ్యా....తలుపుతీయ్.....ఏమిటా మొండితనం.....నవ్యా...." అంది.

ఆమెతోపాటు స్వాగత్- దుర్గ కూడా తలుపులు బాదుతున్నారు.

స్వాగత్ భయంతో వణికిపోతున్నాడు.

ఆమె ఎంత మొండిదో- అతనీ కొద్ది రోజుల్లోనే గ్రహించాడు.

ఇక లాభం లేదనుకుని తన భుజంతో బలంగా తలుపుని ఢీకొట్టాడు.

ఓకుతో చేసిన ఆ తలుపు కొంచెం కూడా చలించలేదు.

అతను పిచ్చిగా భుజంతో కొడుతూనే ఉన్నాడు.

రెండు.....మూడు.....తొమ్మిది......పది

అతని భుజంగాయమై తెల్లటి షర్ట్ రక్తంతో తడిసిపోయింది.

మీనాక్షి- దుర్గ ఆశ్చర్యంగా చూస్తున్నారు.

పదకొండోసారి ఢీకొట్టినప్పుడు పెద్దగా శబ్దం చేస్తూ తలుపులు విరిగి పడిపోయాయి.

ఒక్క అంగలో లోపలికి పరుగెత్తాడు.

అతని వెనకే మీనాక్షి-దుర్గలు-

అక్కడ లోపల-

వెల్లికిలా పడిపోయి-

గుండెల్లో పూర్తిగా దిగబడిన ఆరంగుళాల కత్తికి- పిడిమాత్రమే కనిపిస్తూ-

నీలిరంగు ఆమె షిఫాన్ చీరె రక్తంలో తడిసి నల్లగా మారిపోయి- చుట్టూ రక్తపు మడుగులో అచేతనంగా-

పడి ఉంది నవ్య.

"నవ్యా!"

ఒక్క ఉదుటున చెల్లెలి మీద పడి భోరుమంది మీనాక్షి.

స్వాగత్ ఆమెనే చూస్తున్నాడు.

ఆమె జడలోని మల్లెలు- రక్తంలో తడిసి ఎర్రగా మారిపోయాయి. జరిగిన సంఘటనని రిసీవ్ చేసుకోవడానికి కొన్ని క్షణాలు పట్టింది. కొన్ని నిముషాల క్రితం తనతో మాట్లాడిన ఈ నవ్య- తన భార్య- లేనిపోని పంతంతో కేవలం తాను ఆమెను స్పృశించిన నేరానికి నిర్జీవంగా మారి- రక్తపు మడుగులో తేలుతోంది.

ఒక్కసారి అతని హృదయం బద్దలయింది- పిచ్చిగా- పెద్దగా అరిచాడు.

"నవ్యా!-"

"నవ్యా!!"

(ఇంకావుంది)



ఫరాకు అల్లా ఆశీస్సులు

ఫరాకు ఏ విషయంలోను రాజీపడే అలవాటులేదట. హీరోకు ప్రాముఖ్యం యిచ్చే చిత్రాలకంటే హీరో, హీరోయిన్లకి ప్రాముఖ్యం యిచ్చే చిత్రాలంటేనే యిష్టమట. హీరోయిన్ల వల్లే కొన్ని చిత్రాలు విజయవంతం అవుతున్నా హీరోలను పట్టుకొని కొందరు నిర్మాతలు ప్రాకులాడుతున్నారని రుసరుస లాడుతోంది. సినిమాల్లో పాత్రలకోసం వెంపర్లాడి పోనని అవకాశం వచ్చినప్పుడే వినియోగించు కుంటానంటున్న ఫరా తన విజయానికి కారణం అల్లా ఆశీస్సులేనంటోంది. తనకు చిత్రరంగంలో అండ ఎవ్వరూ లేరని తనకు వ్యతిరేకంగా వ్రాసే పత్రికలే తన విజయానికి పరోక్షంగా సహకరిస్తున్నాయంటోంది తార. నిజమేనేమో!

"మహాభారత్"

వ్యాపారం కోసం కాదు... సందేశం కోసమే!

అది ఆదివారం...

ఉదయం 9 గంటల సమయం....!

రోడ్లన్నీ నిర్మానుష్యమై ఎడారిలా కనిపిస్తున్నాయి. పక్షుల కిలాకిలారావాలు తప్ప యింకేమి వినిపించటంలేదు. అందరి యిండ్లలోనూ ప్రశాంత వాతావరణం చోటు చేసుకుంది. దీనంతటికీ అసలు కారణమేమిటా... అని ఆరాతీస్తే అది టి. వి. మహాభారత్ ప్రసార సమయమట. చిన్నా, పెద్దా ఎంతో ఆసక్తిగా దాన్ని తిలకిస్తున్నారు. పండితులు, పామరులు అన్న తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకున్న ఈ సీరియల్ వెనుక ఎంతటి కృషి వుందో ఊహించుకోవచ్చు కదూ! ఎంతో వ్యయప్రయాసలకోర్చి ఈ పురాణేతిహాసాన్ని ప్రజలకు నచ్చే, మెచ్చే విధంగా నిర్మించిన ఆ తెర వెనుక వ్యక్తి ఎవరో కాదు... అనేక చిత్రాలను నిర్మించి పేరు గడించిన బి. ఆర్. ఛోప్రానే!

'రామాయణ్' సీరియల్ కంటే కూడా ఎక్కువ ప్రజాదరణ పొందిన 'మహాభారత్' ను యింత జనరంజకంగా తీర్చి దిద్దటం గురించి అడిగిన కొన్ని ప్రశ్నలకు శ్రీ ఛోప్రా యిచ్చిన సమాధానాలను ఈ క్రింద యిస్తున్నాము-

ప్రశ్న : ఈ సీరియల్ నిర్మించాలన్న ఆసక్తి ఏ విధంగా కలిగింది?


ఛోప్రా జవాబు : ప్రభుత్వమే నాకీ అవకాశం కల్పించింది. ఈ పురాణ గాథ ప్రస్తుత సమాజానికి ఒక సందేశంగా నేను భావించి దీని రూపకల్పనకు పూనుకున్నాను.

ప్ర : ఈ సీరియల్‌ను వాణిజ్య దృక్పథంతో నిర్మించారా? లేక మతపరమైన ఇతిహాసం అని భావించి నిర్మించారా?

ఛో. జ. : పూర్తిగా వాణిజ్య దృక్పథంతో నిర్మించలేదు. ఒక బలీయమైన సందేశాన్ని అందివ్వగలదన్న ఆలోచనే నన్ను ముందుకు నడిపించింది.


ప్ర : సీరియల్ భాగాలను పొడిగించే అవకాశం ఉందా?

ఛో. జ. : 52 భాగాల్లోనే పూర్తి చేయవలసి వుంది. కాని మరో 39 భాగాలు పొడిగించేందుకు అవకాశం యిచ్చారు.



ప్ర : సకాలంలో ఈ సీరియల్ ప్రసారం పూర్తి కాకపోతే దీని పాప్యులారిటీకేమైనా దెబ్బ తగులుతుందని భావిస్తున్నారా?

ఛో. జ. : ముందు అనుకున్నట్లుగానే వారు దీనిని ప్రసారం చేయవచ్చు. అలా కాని పక్షంలో దాన్ని గురించి అడిగే అధికారం నాకు లేదు. పాప్యులారిటీ విషయానికి వస్తే.... అది యిప్పుడు చెప్పటం తొందరపాటు అవుతుందేమో!



యుద్ధానికి వెళ్తున్న పాండవులు

ప్ర : సెట్స్‌లోకి పాదరక్షలు వేసుకు రారాదన్న అంక్ష మతపరమైన మూఢనమ్మకమా?

ఛో. జ. : కాదు. సెట్టింగ్ కోసం రంగులతో అలంకరించిన ప్రదేశం పాడవుతుందనే!

ప్ర : రామాయణ్, మహాభారత్‌లలో ఏది పాప్యులర్?

ఛో. జ. : రెండూ సమానమైన పాప్యులారిటీ సంపాదించాయి. ఏమైనప్పటికీ... అది నిర్ణయించవలసింది ప్రేక్షకులే!

ప్ర : మహాభారత్‌లో చోటు చేసుకున్న రాజకీయాలు, పెళ్ళిళ్ళు... ప్రేక్షకులపై ఎటువంటి ప్రభావం చూపుతాయి?

ఛో. జ. : టి. వి. లోనే కదా అవి ప్రేక్షకులు చూస్తోంది. అంతమాత్రాన వారు ఐదుసార్లు పెళ్ళి చేసుకోవాలని అర్థమా? ఆ కాలంలో పురుషుల కంటే స్త్రీలు ఎక్కువ ఉండే వారట. ఆ కాలాన్ని దృష్టిలో పెట్టుకొనే ప్రేక్షకులు ఈ సీరియల్‌ను ఆదరించాలి.

ప్ర : రుక్మిణిగా నటించిన చన్నారూపారెల్ ఆ పాత్రకు న్యాయం చేయలేదన్న ఆరోపణపై మీ అభిప్రాయం?

ఛో. జ. : ఆమెతో ఎటువంటి సమస్య ఎదురు కాలేదు. ఆమె మంచి నటి. నేను 'యిష్ట'పడే వాళ్ళలో ఒకరు. ఆమె గురించి వచ్చిన ఆరోపణ నిరాధారం.

ప్ర : మీరూహించినట్లు ఈ సీరియల్ వుంటుందంటారా?

ఛో. జ. : ఈ సీరియల్ మాకెంతో ఆనందాన్నివ్వటమే కాదు. దానికి వచ్చిన పాప్యులారిటీ మమ్మల్ని చకితుల్ని చేస్తోంది.

తాను నిర్మించిన సీరియల్‌ను ప్రజలు ఆదరించటం పట్ల శ్రీ ఛోప్రా ఆనందాన్ని వ్యక్తపరచటమే కాకుండా తన కృషికి ప్రజలు యిచ్చే నీరాజనాలు- తానొక గొప్ప కార్యాన్ని సాధించానన్న తృప్తిని మిగిల్చిందన్నారు. టి. వి. ప్రేక్షకులకు వారం వారం కనువిందు చేస్తూ వారి ప్రశంసలందుకుంటున్న శ్రీ ఛోప్రా ఎంతైనా అభినందనీయులే!

- తిలక్








ఆ నొప్పికి స్ట్రాంగ్ చికిత్స అత్యంతావశ్యం

విపరీతమైన తలనొప్పులు, వొళ్ళునొప్పులు, భరించలేని నరముల తీపులు మరియు బెణుకులు—వీటన్నిటికీ అమృతాంజన్ స్ట్రాంగ్ పెయిన్‌బామ్ వుపశమనము చేకూర్చగలదు.

మీకు సుపరిచితమైన అమృతాంజన్‌లో యిమిడివున్న మూలపదార్థాములే మరింత శక్తివంతంగా సమ్మిళితం చేయబడినాయి అమృతాంజన్ స్ట్రాంగ్‌లో. విపరీతమైన నొప్పులను, బాధలను త్వరితంగా వుపశమింప చేయగలందులకే స్ట్రాంగ్‌గా తయారుచేయబడింది అమృతాంజన్ స్ట్రాంగ్.

అమృతాంజన్ స్ట్రాంగ్



మిక్కిలి బాధాకరమైన నొప్పులకు

అమృతాంజన్ లిమిటెడ్

OBM 831 TG

న్యాయచట్టం ప్రశ్నలు-జవాబులు

అడ్వొకేట్: బి.భాస్కరరావు ఎం.ఎ., ఎల్.ఎల్.బి.



ఎస్. రామచంద్రరావు, హైదరాబాదు-16

ప్రశ్న : మా తాతకు సంతానం లేకపోవుటతో, మా తల్లిని చిన్నప్పటినుంచి పెంచి పెద్ద చేసి వివాహం జరిపించారు. మా తల్లికి మేము ముగ్గురు సంతానం. మా తాత పిత్రార్జితపు స్థిరాస్థిని 1974 లో మా అమ్మమ్మకు ఉచితంగా ఇచ్చివేసినట్లు సెటిల్‌మెంట్ దస్తావేజు వ్రాయించి రిజిస్ట్రేషన్ చెయ్యించారు. షెడ్యూలు ఆస్థియందు మా తాత అనంతరము మా అమ్మమ్మకు మా అమ్మకు సంక్రమింపచేస్తున్నట్లుగా దస్తావేజులో వ్రాసియున్నది. ఆ దస్తావేజు ప్రకారం మా తాత అనంతరము మా అమ్మమ్మ స్వాధీనము పొంది ఆమె జీవితకాలం వరకు షెడ్యూలు ఆస్థిలో ఫలసాయం మాత్రం అనుభవించుచున్నా, మా తాతయొక్క, మా అమ్మమ్మ యొక్క అనంతరము షెడ్యూలు ఆస్థిని మా అమ్మ స్వాధీనము పొంది సంపూర్ణ హక్కుదారులై దాన విక్రయ సమస్త అధికారాలతో ఆమె పుత్ర పౌత్రులతో అనుభవించాలని వ్రాశారు. కాని మా అమ్మగారు 1977 లో మరణించారు. ఇప్పుడు మా తాత 1974 లో రిజిస్ట్రేషన్ చేసిన సెటిల్‌మెంట్ దస్తావేజు రద్దు పరచి స్థిరాస్థిని వేరే వాళ్ళకు ఇచ్చే వుద్దేశంతో వున్నారు. మా అమ్మకు లీగల్ వారసులమైన మేము ఏమి చెయ్యాలో తెలియజేయగోరుతున్నాను.

జవాబు : మీ తాతకు, మీ తల్లికి ఎటువంటి సంబంధమో వివరించలేదు. మీ తాతకు, మీ అమ్మమ్మకు ఉన్న సంబంధం కూడా తెలియ పర్చలేదు. మీ తాత మరియు మీ అమ్మమ్మ అనంతరమున షెడ్యూల్ ఆస్థిని మీ అమ్మ స్వాధీనము పొంది సంపూర్ణ హక్కుదారులై దాన విక్రయ సమస్త అధికారాలతో ఆమె పుత్ర పౌత్రులు అనుభవించాలని రాశారు. మీ అమ్మ 1977లో మరణించారు. మీ అమ్మ మీకు ఆస్థిపై హక్కు కలిగిస్తూ ఏ విధమైన పత్రము వ్రాయలేదు. మీ అమ్మమ్మ బ్రతికి ఉన్నది గనుక మీ అమ్మమ్మ నుండి ఆమె ఆస్థి మీకు రాసి యిస్తున్నట్లు ఒక వీలునామా వ్రాయించుకొనండి. దానిమీద మీరు కోర్టుకు వెళ్ళవచ్చును. మీ తాత సెటిల్‌మెంట్ దస్తావేజు రద్దు చేసినప్పటికి మీ అమ్మకు దాన విక్రయ సమస్త అధికారాలతో ఆమె పుత్ర పౌత్రులు అనుభవించాలని రాశారు గనుక మీరు కోర్టులో దావా వెయ్యవచ్చును.

వి. రాజేశ్వరి, నెల్లూరు

ప్రశ్న :- ఒక స్త్రీ ఉన్నది. ఆవిడ పుట్టు మూగ. వినలేదు. మాట్లాడలేదు. సౌజ్ఞలతో సంభాషిస్తుంది. కొంతవరకు వ్యవహారం అర్థం చేసుకోగలదు. చదువు లేకపోయినా అభ్యాసంతో చేవ్రాలు చేయగలదు. ఆమె తన పిత్రార్జితమైన స్థిరాస్థిని తన కిష్టమైన వారసునికి వీలునామా వ్రాయించి చేవ్రాలు చేస్తే చెల్లుతుందా? కానిపక్షంలో దాన్ని ఏవిధంగా తన ఇష్టాలకు వెండించాలి?

జవాబు :- పిత్రార్జితమైన ఆస్తి హిందూ వారసత్వపు చట్టము ప్రకారం వారసులకు చెందుతుంది. ఆమెకు భర్తగాని, పిల్లలుగాని లేనట్లున్నది. వారసులు ఎవ్వరో మీరు తెలియపర్చలేదు. వివరాలు పూర్తిగా తెలియపర్చండి. భారత వారసత్వపు చట్టము ప్రకారం మూగ, చెవుడు, గుడ్డివారు అయినప్పటికీ వారు వ్యవహారం తెలుసుకోగలిగితే వీలునామా వ్రాయవచ్చును.

(పేరు రాయలేదు), హైదరాబాదు

ప్రశ్న :- మా అమ్మగారు నా చిన్నతనంలో ఆత్మహత్య చేసుకున్నారు. మా నాన్నగారికి ముగ్గురు సంతానం. అక్క, నేను, చెల్లెలు. మా నాన్నగారు రెండో పెళ్ళి చేసుకున్నారు. ఆమె ద్వారా 3 ఎకరాలు వచ్చాయి. ఆమె జబ్బులకు ఆ పొలం అమ్మి వేశారు. ఆమెకు పిల్లలు లేరు. మాకు ఉన్న పొలంలో వాటా కావాలని ఆమె గొడవ చేస్తోంది. పొలం మా తాత ద్వారా వచ్చిన ఆస్థి. నేను ఒక్కడినే కొడుకును. నేను హైదరాబాదులో వుంటున్నాను. ఆయన ఏలూరులో వుంటున్నారు. మా నాన్నగారి పొలం తప్పనిసరిగా రాయించుకోవాలా? వ్రాయించుకోకపోయినా ఫర్వాలేదా?

జవాబు :- మీ పేరు, ఎడ్రస్ రాయలేదు. మీది పిత్రార్జితం అని రాశారు. మీకు హిందూ వారసత్వపు చట్టము (1956) ప్రకారం వాటా వస్తుంది. మీ తండ్రి వాటాలో మీ పిన్నికి కూడా వాటా వస్తుంది. మీ తండ్రి తదనంతరం కూడా ఆమెకు వాటా వస్తుంది. కృష్ణారావు కేసులో భర్త తదనంతరం భర్త పిత్రార్జితంలో భార్యకు కూడా వాటా వస్తుందని 1987 లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు చెప్పింది.

శ్రీకొండ నవీన్, గూడూరు

ప్రశ్న :- నాటి రాచరికపు కాలంలో న్యాయం కోరే వారికి ఎటువంటి మూల్యము చెల్లించవలెనని లేదు. నేటి ప్రజా స్వామ్యంలో ఇటువంటి పద్ధతి ఎందుకు వచ్చింది? చట్టం ముందు అందరూ సమానమే. కాని మన దేశంలో న్యాయం కోరుట ధనవంతులకే పరిమితమా?

జవాబు :- నాటి రాచరికపు కాలంలో రాజు ఆజ్ఞకు ఎదురు లేదు. చట్టములు అసలే లేవు. కాని నేటి ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధులు ఆమోదించిన చట్టములు ప్రకారం మాత్రమే న్యాయపీఠాలు తీర్పులు ప్రకటిస్తున్నవి. న్యాయం కోరుట ధనవంతులకు పరిమితము అన్న మీ అభిప్రాయం సరియైనదికాదు. 12-1-1990 తేదీ గల ఆంధ్ర సచిత్ర వార పత్రికలో నేను ఇచ్చిన సమాధానం కూడా చదవండి.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

న్యాయ చట్టం ప్రశ్నలు జవాబులు

ప్రశ్న: ....

పేరు: ....

పూర్తి చిరునామా: ....

....

మీ పాపాయికి అందించండి సెరిలాక్ లాభం



తొలిసారిగా ఘన పదార్థాలను ఇస్తూ

4 నెలల నుంచీ మీ పాపాయికి, పాలతో బాటు ఘన పదార్థాలు కావాలి. సెరిలాక్ లాభాన్ని అందించండి.
పోషకాహార లాభం : సెరిలాక్ ప్రతి మోతాదులోనూ మీ పాపాయికి కావలసిన పోషక పదార్థాలు, ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, కొవ్వు పదార్థాలు, విటమిన్లు, ఖనిజాలూ అన్నీ వున్నాయి. అన్నీ సమ పాళల్లో వున్నాయి.
రుచి లాభం : పాపాయికు సెరిలాక్ రుచి ఇష్టం.
సమయం ఆదా లాభం : సెరిలాక్ ముందుగా వండినది. దానిలో పాలూ పంచదార వున్నాయి. దానిని వెచ్చటి నీటితో కలిపితే చాలు.
ఎంపిక లాభం : ఎంచుకునేందుకు మూడు రకాల సెరిలాక్ వుంది.
మీ పాపాయికి సమతూకంలో పోషకాహారాన్ని అందించేందుకూ, తయారుచేయటంలో పరిశుభ్రతను పాటించేందుకూ డబ్బా మీద సూచనలను జాగ్రత్తగా పాటించండి.



6 మాసాలు నుంచీ

4 మాసాలు నుంచీ

6 మాసాలు నుంచీ

ఉచితం
సెరిలాక్ బేబీ కేర్ బుక్
వ్రాయండి. సెరిలాక్
పోస్ట్ బాక్స్ నెం 3
న్యూ ఢిల్లీ 110008

Nestlé

సెరిలాక్ రక్షణ: పోషకాహారంతో పరిపూర్ణం-ఎంతో రుచికరం



ఉషారెక్కించే పాటల 'ఉ



'ఉషా ఉథుప్' పాట వినగానే 'డాన్సు' చేద్దామన్న భావన కాస్తోకూస్తో పాప్ పరిజ్ఞానం వున్న ప్రతి భారతీయునికి అనిపిస్తుంది. ఆ పాట హిందీ పాట అయిన, పంజాబీ పాటయినా, ఇంగ్లీషు పాటయిన మరే భాషలోనైనా సరే! భాషాభేధం, వయోభేధం లేకుండా ఉల్లాసంగా, ఉత్సాహం కలిగించి ఉర్రూతలూగించే 'ఉష' పాట విన్న తరువాత ఆ మనిషిని చూస్తే 'ఈ పాట ఆ గొంతులో నుంచి వచ్చిందేనా!' అన్న అనుమానం కలుగుతుంది. సనాతన భారత నారి లాగా చీర కట్టుకొని, రూపాయి బిళ్ళంత బొట్టు పెట్టుకొని చేతినిండా గాజులు వేసుకొని, బ్రేక్‌లు, షేక్‌లు చేయకుండా కేవలం చేతులు వూపుతూ, ముఖ కవళికలు మారుస్తూ నవ్వుతూ, నవ్విస్తూ పాటలు పాడుతూ, పాడించే 'ఉషా'ను చూస్తే ఆశ్చర్యం కలగడం సహజమే. చూడటానికి తెలుగు అమ్మాయిలాగా కనిపిస్తుంది. కానీ నిజానికి యీమె మన పొరుగు రాష్ట్రమైన తమిళనాడు 'పొన్ను'. (అమ్మాయి అనకూడదేమో!) ఎందుకంటే ఉషా వయస్సు స్వతంత్ర భారతావని వయస్సు కన్నా కొన్ని నెలలు మాత్రమే తక్కువ.

1947వ సంవత్సరం నవంబర్ 8వ తేదీ 'ఉష' జన్మదినం. ఆరుగురి సంతానంలో 'ఉష' అయిదవది. ఉష తండ్రి తన ఉద్యోగరీత్యా (పోలీసు ఉద్యోగి) 'బొంబాయి'లో ఉండటంతో ఉష బొంబాయిలోనే పెరిగింది. బొంబాయిలోని 'జీసస్ అండ్ మేరీ' కాన్వెంట్ లోను అటు తర్వాత జె. జె. స్కూల్ ఆఫ్ ఆర్ట్స్'లో చదువుకొంది. ఇంగ్లీషు, హిందీ, మరాఠీ భాషలతో పాటు 'ఫ్రెంచి' భాషకూడా నేర్చుకొంది. 'లాంగ్వేజ్' లలో ఎక్కువ మార్కులు



'ప్లేబాక్ పాడటంకన్నా, ప్రేక్షకుల ముందు పాడటమే యిష్టం".


పుడు కాన్వెంట్ స్కూల్లో చదవటం వలన, ఎక్కువగా రేడియో వినటం వలన 'పాప్' గీతాలంటే తనకు ఇష్టం ఏర్పడింది అంటుంది. సంగీత పాఠాలు

అంటూ ప్రత్యేకంగా ఎప్పుడూ ఏవీ నేర్చుకోలేదు. కేవలం పాడాలన్న కోరికతోనే యింత పేరు సంపాదించ గలిగింది. తను ఇంత పేరు పొందటానికి తన తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటు తన అక్కలు మాయ. ఇందిర, రమలు వస్తుండేవి. దీనివలనే ఇతరులకు తన భావాలను 'కమ్యూనికేట్' చేయాలని అంటే తెలియ చేయాలన్న భావన కలిగిందని, దీనివలనే పాటలు పాడడం అలవాటయిందని చెప్తుంది. చిన్న కూడా కారణం అంటుంది 'ఉషా ఉథుప్'.



''నైట్ క్లబ్స్''

1969వ సంవత్సరంలో బొంబాయిలో 'నైట్ క్లబ్స్'లో పాటలు పాడుతూ తన 'కెరీర్' ప్రారంభించింది. అప్పట్లో ఎక్కువగా ఆంగ్లో - ఇండియన్స్ అమ్మాయిలు యీ పాటలు పాడుతూ వుండేవారు. అయితే తలలో పూలు



పెట్టుకొని చీరకట్టుకొని మైకు పట్టుకునే సరికి, ఆదృశ్యం వారికి కొత్తగా అనిపించింది. అప్పట్లో ప్రజలు మార్పు కోరుకున్నారని. యిది తన పేరు, ప్రతిష్ఠలకు కొంత వరకు



హలో.... (

...షా'కి ఎవరంటే ఇష్టం?





ద్రోహదం చేసిందంటుంది 'ఉష'. కానీ తరువాత కొన్నాళ్ళు 'ఉష' పాడటం మానేసింది. దానితో అనేక 'పుకార్లు' వచ్చాయి. ఆ తరువాత తన భర్త 'అయ్యర్' నుండి విడాకులు తీసుకుంది. తరువాత బొంబాయి నుంచి 'కలకత్తా' వచ్చి అక్కడ నుండి తిరిగి పాటలు పాడుతూ 'ఇండియన్ పాప్' సంగీతంలో ప్రథమస్థానం అందుకొంది. అయితే తన పాత జీవితాన్ని గురించిగానీ, తన



కుటుంబ విషయాలని గానీ చెప్పడానికి ఉష యిష్టపడదు. "నా అభిమానులకి నా పాటలు, సంగీతం గురించి తెలుసుకోవలసిన అవసరం ఉంది గానీ, నా వ్యక్తిగత విషయాలు తెలుసుకోవలసిన అవసరం లేదు" అని ఖండితంగా చెప్పేస్తుంది.

తనను ఎవరితో పోల్చిన, ఎవరినైనా తనతో పోల్చిన యిష్టపడదు. ఎవ్వరూ 'సంగీతం' మీద పూర్తి 'అథార్టీ' ఉన్న



"మా ప్రైవేట్ విషయాలు మా సొంతం, మీ కెందుకు?"

వాళ్ళు కాదనీ, ఒకరినొకరు విమర్శించుకోకూడదు అనీ ఆమె అభిప్రాయం!

అయితే వ్యక్తిగత అభిప్రాయాలు ఉండవచ్చని, కానీ అందరి ముందూ అవి వెల్లడించ కూడదని అంటుంది.

ఉషాఉథుప్ సినిమాల్లో అనేక పాటలు పాడింది. సినిమా పాటలు పాడే తన సీనియర్స్ లతామంగేష్కర్, ఆషాభోంస్లే, గీతాదత్‌లంటే చాలా గౌరవం. 'లతామంగేష్కర్ అంత గొప్ప గాయని ఈ ప్రపంచంలో నే ఉండదేమో' అంటుంది. ఆషాభోంస్లే, గీతాదత్‌లు తరువాత ఆవిధమైన పాటలు పాడే వాళ్ళు వచ్చారని.' కానీ వారిలాగా మాత్రం ఎవ్వరూ పాడలేరంటుంది.

'కిషోర్‌కుమార్' పాటలంటే కూడా చాలా యిష్టం. 'చల్తీకానామ్ గాడీలో' కిషోర్ పాడిన 'హాల్‌కైసాహై జనాబ్‌కా' పాటను తన గాన కచేరీలలో పాడుతుంటుంది. అలాగే శరన్ ప్రభాకర్, అలిషా చినాయిలను కూడా ఎంతో మెచ్చుకొంటుంది. ప్రస్తుతం 'హిందీ పాప్'కి లేదా 'ఇండిపాప్'కి ఈమాత్రం పేరు రావడానికి తను కొంత కారణమని ఎవ్వరైనా చెప్తే కొద్దిగా 'గొప్ప'గా ఫీలవుతుంది. తనకి 'ప్లేబాక్' పాడటం కన్నా, స్టేజీ మీద పాడటమే ఎక్కువ ఇష్టం అంటుంది. 'చెయ్యదలుచుకున్నది ధైర్యంతో చేసి చూపించు' అన్నది తన సిద్ధాంతం" అంటుంది.

"సంతానం!"

ఉషాఉథుప్‌కి ఇద్దరు పిల్లలు. ఒకరు 17 యేళ్ళ అమ్మాయి, యింకొకరు 16 యేళ్ళ అబ్బాయి. వంట చేయడం, బట్టలు కుట్టడం యితర సరదాలు. 'కలకత్తా' అన్నా కలకత్తా జనాలన్నా ఎనలేని ప్రేమ. వారు లేనిదే యీ ప్రపంచమే లేదు అంటుంది. కలకత్తా మీద అనేక పాటలు పాడింది.

"జై జై కాళీ, కలకత్తా కాళీ", "ఐ బిలీవ్ ఇన్ మ్యూజిక్", "దిస్ యీస్ ఇండియా", "సూపర్‌స్టార్" లాంటి గీతాలు పాడినా రంభాహోహో.... అంటూ సినిమా గీతాలు పాడినా "లాల్ తేరీ గుట్టుతిప్ప".... (పంజాబి) థోడాథోడా హసన జరూర్ చావాయే" అంటూ భాంగ్రా గీతాలు పాడినా 'ఉషా ఉషాయే'. ఉషాఉథుప్‌కి సాటి ఉషాఉథుప్పే! పాప్‌కి యిండియాలో ఆమె ఆద్యురాలు. —వీరజై కిరణ్

రంభాహో....

ఎస్. రావు, కె. విశ్వనాథ్, రేలంగి నరసింహారావు ప్రభృత దర్శకుల వద్ద అసోసియేట్‌గా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా ఎంతో సామర్థ్యాన్ని గడించారు. ఈయన స్వీయ దర్శకత్వంలో నిర్మించే గురుజ్యోతి ప్రొడక్షన్స్ తొలి చిత్రంలో కృష్ణ సంచలన-యథార్థ 'అతిథి' పాత్రలో నటించడం ముఖ్య విశేషం. షణ్ముఖ శ్రీనివాస్ ఒక ప్రముఖ భూమికలో నటించబోతున్నాడు. కొండముది స్క్రిప్టు రాస్తున్నారు. రాజ్-కోటి సంగీతం, ఎం. సుధాకర్ ఛాయ, జి. జి. కృష్ణారావు కూర్పు తెర వెనుక హంగులు.



నాగార్జున- గౌతమి జంటతో రెండు చిత్రాలు

ఎ. కోదండరామిరెడ్డి దర్శకత్వంలో వి. ఎం. సి. ప్రొడక్షన్స్ దొరస్వామిరాజు నిర్మించే చిత్రానికి మల్లాది వెంకటకృష్ణమూర్తి కథకుడు.

సింగీతం శ్రీనివాసరావు సంభాషణలతో ప్రతాప్‌పోతన్ దర్శకత్వంలో శ్రీ తిరుమలేశ్వర పిక్చర్స్ నిర్మించే చిత్రానికి ఇళయరాజా సంగీత దర్శకుడు. పి. సి. శ్రీరాం ఛాయాగ్రాహకుడు.

పై రెండు చిత్రాలలో నాగార్జున, గౌతమి నాయకా నాయికలు.

గోపీకృష్ణా క్రియేషన్స్ "కల్కి"

"కుంటి కాలి మీద నడుస్తున్న ధర్మాన్ని నాలుగు పాదాల మీద నడిపించి, లోక కల్యాణం చేయడానికి కల్కి అవతారం తప్పని సరి. లోకానికి మేలు చేయడానికి ఒక అమాయకుడు వస్తాడు. అతను స్వతహాగా నాస్తికుడు. అతనెలా ఆస్తికుడుగా మారుతాడో చెప్పే కథ. మా చిన్నాన్న రచయిత రాజశ్రీ వద్ద సహాయకుడుగా పని చేశాక, రాఘవేంద్రరావుగారి వద్ద పాతిక చిత్రాలకు శిష్యరికం చేశాను. నన్ను దర్శకునిగా పరిచయం చేస్తున్న కృష్ణంరాజు గారికి ఎంతైనా కృతజ్ఞుడ్ని." అన్నారు ఐ. సునీల్‌వర్మ. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో పెన్మెత్స గాంధిరాజు నిర్మిస్తున్న గోపీకృష్ణా క్రియేషన్స్ "కల్కి" సినిమా స్కోప్ చిత్రానికి ముళ్ళపూడి వెంకటరమణ సంభాషణలకర్త. వేటూరి గీతాలకు కీరవాణి స్వరకర్త. ఎం. వి. రఘు ఛాయ, సత్య రవీంద్రబాబు సంయుక్త దర్శకత్వం, విజయన్ సాహసాలు, డి. వెంకటరత్నం కూర్పు. యు. వి. సూర్యనారాయణరాజు నిర్మాణ సారథ్యంలో కృష్ణంరాజు సమర్పణ.



సుమంత్ ప్రొడక్షన్స్ చిత్రంలో విజయశాంతి, వెంకటేశ్.

"ఆయుధం"

"తనపై ఎక్కుపెట్టిన ఆయుధాన్ని తిరిగి శత్రువులపై వే ప్రయోగించగలిగే సిన్సియారిటీ గల పవర్‌ఫుల్ కలెక్టర్ పాత్రలో కృష్ణ జీవించారు" అన్నారు కె. మురళీమోహనరావు. ఈయన దర్శకత్వం వహించే శ్రీ బాలాజీ ఫిలిమ్స్ "ఆయుధం" చిత్రంలో రమేష్‌బాబు, రాధ, వాణీ విశ్వనాథ్, శివకృష్ణ, సత్యనారాయణ, మాడా, సంజీవి, వినోద్, సాయికుమార్, యువశ్రీ తదితరులు నటవర్గం. సెల్వరాజ్ కథా సంవిధానం, పరుచూరి సోదరులు మాటలు, కె.ఎస్. హరి ఛాయ, శివయ్య నిర్వహణ, వనప్రసాద్ సహకార దర్శకత్వంలో చిరంజీవి రాజు ప్రొడక్షన్ -ఎగ్జిక్యూటివ్.


"నవ యుగం"

"ఒక సిన్సియర్ లాయర్ కథ. ఎన్ని ఇక్కట్లొచ్చినా అసత్యమాడని హరిశ్చంద్రుడ్ని ఆదర్శంగా తీసుకుంటాడు. లాయర్ ఇలా ఉండాలి అని చెప్పడమే మా ధ్యేయం. రాజేంద్రప్రసాద్ సరసన బాల నటిగా 60 సినిమాలలో నటించిన మీనాను హీరోయిన్‌గా పరిచయం చేస్తున్నాం" అన్నారు.ఎం. నాగేశ్వరరావు, ఈయన టి. కృష్ణ మెమోరియల్స్ పతాకంలో నిర్మిస్తున్న "నవయుగం" చిత్రంలో వినోద్‌కుమార్, వేలు, చలపతిరావు, నర్రా, 'మహర్షి' రాఘవ, సంజీవి, తాతినేని రాజేశ్వరి, జయశీల, రేణుక, గౌరి, ఆదిగాగలవారు పాల్గొంటున్నారు. ఎం.వి.ఎస్. హరనాథరావు సంభాషణలకర్త. శ్రీశ్రీ, అదృష్టదీపక్, నార్ల చిరంజీవి, గుండవరపు సుబ్బారావు గీతాలను కృష్ణ - చక్ర స్వరపరిచారు. ఆర్.రామారావు ఛాయ, సత్తిబాబు కూర్పుతో కె. ఆదిత్య స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహిస్తున్నారు.

(4?వ పేజీ చూడండి)

అన్యాయమా! జిందాబాద్!

కందుకూరి వెంకట మహాలక్ష్మి



స్ట్రెచ్చర్ మీద శవం
ఆ శవం చుట్టూ ఫస్టియర్ విద్యార్థినీవిద్యార్థులు.
వారి మొహాలు కందగడ్డల్లా వున్నాయి. ఆవేశాలతో వారి గుండెలు ఎగిసెగిసి పడుతున్నాయి.

వారందరినీ చలింపజేసిన విషయం ఒక్కటే- పట్టలేని కోపం, బాధతో బిగపట్టుకుని నిలబడ్డ వారు ఒకరితో ఒకరు మాట్లాడుకోవటంలేదు. వారి కళ్ళు ప్రిన్సి-పాల్ రాకకై ఎదురుచూస్తున్నాయి. వారి కోపావేశాలు చెమటబిందువుల రూపంలో వారి ముఖాలనుంచి కారి వారి గుండెల్లో రగులుకున్న మంటని తెలియజేస్తున్నాయి.

బూట్ల సవ్వడికి అంతా ఒక్కసారి మెట్ల-వైపు చూసారు. ప్రిన్సిపాల్ శాంతారాం హుందాగా నడుస్తూ వచ్చి గదిముందు నిలబ-డ్డ స్టూడెంట్లవైపు ప్రశ్నార్థకంగా, ఆశ్చర్యంగా చూస్తూ, జేబులోని రుమాలుతో కళ్ళజోడు తీసి ముఖానికి పట్టిన చమట తుడుచుకుం-టూ"ఏమిటిలా వచ్చారు?"అన్నాడు ఆఖరి-మెట్టుదగ్గరే ఆగి.పనిమీద పొరుగూరు వెళ్ళి-న ఆయన అంతకు గంటక్రితమే ఊర్నించి వచ్చారు.

నిశ్శబ్దంగా అందరూ శవం వున్న స్ట్రెచ్చర్ ఆయనముందుకుతోసారు.

"ఇదేమిటి?" అన్నారు తొట్రుపాటుగా శాంతారాం.

"ఇది భువనేశ్వరి శవం సార్!"అన్నాడు అందులో ఒక విద్యార్థి శవంపై కప్పివున్న గుడ్డతీసి.

"ఆ-"అన్నాడు శాంతారాం షాక్ తిన్న-వాడిలా.


"సార్! భువనేశ్వరి చనిపోయింది" అన్నాడు మరో విద్యార్థి.

"కాదుసార్! ఆత్మహత్య చేసుకుం-ది"మరో విద్యార్థిని.

"రాత్రి మూడుగంటలవేళ హాస్టల్ మూడో అంతస్థునుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది సార్!"ఇంకో విద్యార్థిని.

"హత్య చేయబడింది, ఆత్మహత్య అనరు దీన్నిసార్!" ఇంకో విద్యార్థి.

వారి మాటలు వింటూనే స్థాణువులా నిలబడిపోయిన ప్రిన్సిపాల్ నోట మాటరా-



సినిమా....

సుమన్ "20వ శతాబ్దం"లో

"జనానికి ఎంత దూరంలో 20వ శతాబ్దం ఉంది, అవినీతికి ఎంత దగ్గరలో ఉంది అన్న దానికి విశ్లేషణ ఈ చిత్రం" అన్నారు కోడి రామకృష్ణ. ఈయన స్క్రీన్ ప్లే, దర్శకత్వంలో ఆర్.వి. విజయకుమార్ నిర్మించే సాయిరాం ఫిలిమ్స్ "20వ శతాబ్దం" చిత్రంలో సుమన్, విజి, సుమా రంగనాథ్, దేవరాజ్, కోకా రాఘవరావు ప్రభృతులు నటిస్తున్నారు. గణేష్పాత్రో మాటలు, కోడి లక్ష్మణరావు ఛాయ, రాజు శిల్పం, జె.వి.రాఘవులు సంగీతం, రావుశ్రీ సంయుక్త దర్శకత్వం, డి. రామాచారి నిర్వహణ బాధ్యతలు వహిస్తున్నారు.

"దగాకోరు దొంగలు"

"ఏడుగురు ప్రొఫెషనల్స్ చేసే సాహసం ప్రధాన ఇతివృత్తం. ఓ అమ్మాయి కిడ్నాప్ సమస్యను పరిష్కరించడానికి వీరెంతో తెగువను ప్రదర్శిస్తారు" అన్నారు సత్యారెడ్డి. ఈయన కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వంలో జి.ఆర్.కె. రాజు నిర్మించే విశ్వ చిత్రవారి "దగాకోరు దొంగలు" చిత్రంలో అర్జున్, నాగేంద్రబాబు, 'ఆహుతి' ప్రసాద్, సుధాకర్, 'మహర్షి' రాఘవ, సాయికిరణ్, వాణీ విశ్వనాథ్, సంధ్య వగైరా నటవర్గం. గణేష్పాత్రో మాటలు, వెన్నెలకంటి పాటలు, చక్రవర్తి - సంగీతం తెరవెనుక హంగులు.

-జి.వి.జి.

క పిచ్చివాడిలా వారివైపు చూసి గబగబా తన గదిలోకి వెళ్లి కుర్చీలో కూలబడిపోయి ముఖానికి రుమాలు అడ్డు పెట్టుకుని బల్లమీదికి ఒరిగిపోయాడు. ఆ వెనకే స్టూడెంట్లంతా లోపలికెళ్ళారు.

నిశ్శబ్దం ఆ గదిని భూతంలా భయపెడుతోంది.ఎంతో గొడవ చెయ్యాలని, అల్లరిపెట్టాలని వచ్చినవాళ్ళంతా శాంతారాంగార్ని చూడగానే కొయ్యబొమ్మల్లా నిలబడిపోయారు.

"ఎందుకిలా ఆత్మహత్య చేసుకుంది? కారణం ఏమిటి?"అని ప్రిన్సిపాల్ నెమ్మదిగా అడిగిన ప్రశ్నకి, ఫస్టియర్ బి.కాం.లో చేరిన రేవతి ముందుకొచ్చి "ఎందుకేమిటి సార్!

అన్యాయమా! జిందాబాద్!

నిరుడు వినోద్ అన్న థర్డ్ యియర్ స్టూడెంట్ ఆత్మహత్య ఎందుకు చేసుకున్నాడో అదేకారణంగా- భువనేశ్వరి కూడా ఆత్మహత్య చేసుకుంది"

"మీవంటి పెద్దలు, లెక్చరర్లు వుండి కూడా సీనియర్సుని కంట్రోల్ చెయ్యలేనందుకు ఫలితంగా వారిద్దరూ మీ కాలేజీకి బలైపోయారు."

"నిరుడు వినోద్ ఆత్మహత్య చేసుకున్నాడని తెలిసినప్పుడు మీరంతా కాస్తంత సీనియర్సుని హెచ్చరించివుంటే, ఈనాడు మరో హత్య జరిగేదికాదు"

"కొత్తగా కాలేజీలో చేరిన విద్యార్థినీ, విద్యార్థుల్ని రేగింగ్ చేయడానికి కొన్ని హద్దులుంటాయిసార్!"

"మితిమీరి, హద్దులుదాటి రేగింగ్ చేసినప్పుడు ఆ అవమానాన్ని భరించలేక నిండు ప్రాణాలు బలైపోతుంటే అరికట్టవలసిన బాధ్యత ఎవరిదిసార్?"

"రాండీ లక్షాధికారి కొడుకే కానివ్వండి, కోటీశ్వరుడే కానివ్వండి, రెండేసేళ్ళు ఒకే క్లాసులో చదవనివ్వండి-మాకేం నిమిత్తంలేదు. కానీ అతను, అతని అనుచరులు జూనియర్లపట్ల ప్రవర్తించే ప్రవర్తనని అరికట్టలేకపోవడం విడం-

గా ఈ కాలేజీకే అవమానం, జీడిమచ్చసార్!"

"కాలేజీ సిబ్బందికి పెద్దవాడి కొడుకన్న భయం వుంటే వుండుగాక- దానికి ఫలితంగా అమాయకుల్ని బలిచెయ్యడం అన్యాయం సార్! "

"అసలేం జరిగిందో ఎలా జరిగిందో నే చెప్తా వినండి:

నిరుడు వినోద్‌ని రాగింగ్ పేరిట రాంజీ గేంగు విద్యార్థినీ విద్యార్థులమధ్య ప్యాంటూ, డ్రాయరూ విప్పించి పరిగెత్తించినదానికి ఫలితంగా అవమానంతో అతను రైలుక్రింద తలెట్టేశాడుట కదా? నిన్న అదే రాంజీ, గేంగ్ కలిసి క్లాస్‌రూం తలుపులేసి భువనేశ్వరిని "మమ్మల్ని అందర్నీ నీ భర్తలనుకుని ముద్దివ్వాలి"అని ఒకరి తర్వాత ఒకరికి ముద్దులెట్టేవరకూ గొడవచేసి ఆమెచేత ఆ పని చేయించినదానికి ఫలితంగా తెల్లవారగట్ల మేడపైనుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. రాత్రల్లా అవమానంతో ఏడుస్తూనేవుందని ఆమె రూంమేట్ చెప్పింది.ఆమె చాలా సెన్సిటివ్‌ట సార్!"

"సార్! రాగింగ్ అనేది సరదాగా ఒక హద్దుల్లో వుండాలి. సీనియర్సు జూనియర్సుని వేళాకోళాలుచేసి, జోక్సువేసి పరిచయం చేసుకుని స్నేహితులవ్వాలి. కానీ యింత మితిమీరిన చేష్టలతో, అధికార, అహంకార దర్పాలతో ఏడిపించి, అల్లరిపెట్టి,అవమాన పర్చడం రాగింగ్ అవదుసార్! అది దౌర్జన్యం, రాక్షసత్వం, రౌడీజం అవుతుంది.అలాంటి దుండగ చర్యలవల్ల అవమానాన్ని భరించలేని సున్నిత హృదయాలు ఆత్మహత్యలకి గురవుతున్నాయి."

"కొందరు తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లల్ని చదివించుకుంటున్నారు.ఇలా దురాగతాలకి వారు బలైపోతుంటే వారి కడుపులో రగిలే చిచ్చుని ఎవరు అర్థం చేసుకుంటున్నారు సార్!"

"తల్లిదండ్రుల గుండెల్లో అలాంటి చిచ్చు పెట్టకుండా చూడవలసిన బాధ్యత ఎవరిది సార్!"

"మీ కాలేజీ విద్యార్థులు మీవద్ద అణుకువగా వుండి చదువుకోవాలేగానీ, కాలేజీ వాళ్ళకి అణగిమణగివుంటే ఫలితమిదే సార్!"

అంటూ ఒకరితరువాత ఒకరు నిలబెట్టి అడుగుతున్న ప్రశ్నలకి జవాబు చెప్పలేక కళ్లు మూసుకుని కుర్చీ వెనక్కి వాలిపోయి వింటున్న శాంతారాంని చూసి స్టూడెంట్లకి ఏంచెయ్యాలో తోచక "సారీ సార్! ఈసారయినా వారిపై తగిన చర్య తీసుకుని యికముందు అలాంటివి జరక్కుండా చేస్తారన్న ఆశతో మీవద్దకి వచ్చాంసార్! వస్తాం"అంటూ వెళ్ళిపోతున్న విద్యార్థులవైపు వెర్రివాడిలా చూస్తూ వుండిపోయాడు శాంతారాం.

ఏదో తప్పుచేసినట్లు మనసు బాధపడుతోంది. స్టూడెంట్లు తన అసమర్థతని ఎత్తిచూపిస్తున్నప్పుడు అవమానంకన్నా బాధ ఎక్కువ కలిగింది శాంతారాంకి.

"నిజమే". తన కాలేజీలో యిది రెండో చావు. స్టూడెంట్లు చెప్పినట్లు వినోద్ ఆత్మహత్య చేసుకోగానే సరైనవిధంగా రాంజీకి బుద్ధిచెప్పివుంటే మరో హత్య జరిగివుండేదికాదు. తనుమాత్రం ఏంచేస్తాడు? రాంజీ పలుకుబడివున్న కోటీశ్వరుడి కొడుకు. పెద్దపెద్ద నాయకుల పలుకుబడి వుంది. అతని సీటుకూడా ఆ విధంగా వచ్చిందే! అలాంటి విద్యార్థి లెక్చరర్లకి, ప్రిన్సిపాల్ కి పక్కలో బల్లెం వంటివాడే. అలాంటివాడికి కాలేజీ స్టాఫ్అంతా గడగడలాడుతూ ఒగ్గి, ఒదిగి వుండవలసిందే! వాడినేవిధంగానూ మందలించే హక్కుమాకు వుండదు. కాలేజీకి, స్టాఫ్‌కి యిలాంటి సంఘటనలవల్ల చెడ్డపేరొచ్చినా పరవాలేదు. పెద్దవాళ్ళ పిల్లల్ని మాత్రం మందలించే హక్కు ఎవరికీ లేదు. దుర్మార్గత్వం రాజ్యాలేలుతున్నంతకాలం రాంజీలాంటి రౌడీల చేతుల్లో పావుల్లా విద్యాసంస్థలు ఆడవలసిందే!

"ఇన్నాళ్ళూ జరిగిందేదో జరిగింది. ఇకముందు యిలా జరక్కూడదు" అంటూ పిడి-

ఓహో! వివాహం!

ఆకాశమంత పందిరిలో సీతారాముల కళ్యాణం ముత్యాల తలంబ్రాలతో జరిగిన విషయం మనకు పురాణాల ద్వారా తెలుసును. కాని ఈ యుగంలో...అదీ ఈ 'కలి'యుగంలో 20 కోట్లరూపాయలు ఖర్చుపెట్టి వివాహం జరిపించడమంటే మాటలా? మాటలేమిటి... చేతల్లో చూపించారు బొంబాయిలోని వజ్రవ్యాపారులు.

వజ్రాల వ్యాపారి భరత్‌షా కుమార్తె రేష్మాకు, కిశోర్ మెహతా కుమారుడు రాజీవ్‌కు యిటీవల బొంబాయిలో భారీ యెత్తున వివాహం జరిగింది.

వీరి కళ్యాణానికి ముద్రించిన ఒక్కొక్క శుభలేఖ ఖరీదే 500 రూపాయలట. అతిథులకు శుభలేఖతోపాటు విలువైన బహుమతులు కూడా పంపించబడ్డాయట. ఈ శుభలేఖ ఆహ్వానం పది పేజీలుందట. మరి పది పేజీల్లో ఏం వ్రాశారో?



బొంబాయిలో తరచూ క్రికెట్ పోటీలు జరుగుతుండే వాంఖేడ్ స్టేడియంలో భారీ యెత్తున సినిమా సెట్టింగు మాదిరి కళ్యాణ మండపాన్ని నిర్మించారు, కండ్లు మిరుమిట్లుగొలిపేట్లు. ఈ పెళ్ళి తంతుకోసం స్టేడియంకు లక్షరూపాయల అద్దె చెల్లించారట.

ఇదంతా బాగానే వుంది గాని పెళ్ళి భోజనం విషయం... ఒక్కొక్క భోజనం ఖరీదు 300 రూపాయలట. ఇంత తిని జనాలు ఎలా హరాయించుకున్నారో!

దేశ విదేశాల నుంచి 15 వేల మంది హాజరైన ఈ వివాహానికి 60 కోట్ల రూపాయలు ఖర్చయిందంటున్నారు కుటుంబ వర్గాలు.

ఈ వివాహానికి హాజరైన విదేశీ అతిథులకు బస సౌకర్యాలే కాకుండా కొంతకాలం విహార యాత్ర చేయటానికి సౌకర్యాలు కూడా కల్పించారట, వచ్చిన అతిథులకు విందువినోదాలు సమకూర్చారట.

దక్షిణాఫ్రికా, యూరప్, జపాన్, అమెరికా దేశాల నుంచి వజ్రాల డీలర్లు ఈ వివాహానికి హాజరై నోరెళ్లబెట్టారట అక్కడి ఆడంబరాలు చూసి.

వజ్రాల పరిశ్రమలో పనిచేసే కార్మికులకుకనీస వేతనం చెల్లించలేని ఈ వజ్రాల వ్యాపారులు తమ పిల్లల పెళ్లిళ్లకు యిన్ని కోట్లు వ్యయం చేయటాన్ని ఆ కార్మికులు నిరసించారట. ఈ వ్యాపారులు పెట్టిన ఖర్చుతో మనం ఎన్ని పెళ్లిళ్లయినా చెయ్యొచ్చు కదూ!

ఆగర్భ శ్రీమంతుల పిల్లల పెళ్లిళ్లు యిలాగే జరుగుతాయి కాబోలు! ○

కిలి దిగించి బల్లమీద గుద్ది తనలో తను అనుకున్నాడు శాంతారాం.

భువనేశ్వరి తల్లికి ఒక్కగానొక్క బిడ్డ. పుట్టిన కొంతకాలానికే తండ్రిని పోగొట్టుకున్న భువనేశ్వరిని తల్లి కళ్ళల్లో పెట్టుకుని పెంచి పెద్దచేసింది. ఉన్న ఊళ్ళో ఇంటర్ దాకా చదివించి పైచదువుకి పట్నం పంపించింది. ఆ వూళ్ళోనే అన్నా, వదినా వున్నప్పటికీ వదినతో తనకి సత్సంబంధాలు లేనికారణంగా హాస్టల్‌లో పెట్టి అన్నగారితో కూతుర్ని చూస్తూవుండమని అప్పగించి, కూతురికి ఎన్నో జాగ్రత్తలు చెప్పి వెళ్ళింది భువనేశ్వరి తల్లి.

శోకసముద్రంలో మునిగి వున్న భువనేశ్వరి తల్లిని కూర్చోమని రాంజీని పిలిపించాడు శాంతారాం.

చేతిలో సిగరెట్‌తో ప్రిన్సిపాల్ గదిలోకి ప్రవేశించిన రాంజీని చూసి శాంతారాం కళ్ళు చింతనిప్పులే అయ్యాయి. కోపంతో నరాలన్నీ బిగుసుకుపోతున్నాయి. ఆవేశాన్ని అదుపులో పెట్టుకోలేక పరిసరాల్ని మరచి ఒక్క ఉదుటున లేచి రాంజీ కాలర్ పట్టుకుని చెంప ఛెళ్ళుమనిపించాడు.

అన్యాయమా! జిందాబాద్!

ఊహించని ఈ హఠాత్ పరిణామానికి రాంజీ కంగారుపడి, ఏంజరుగుతోందో తెలుసుకుని ఆయన పట్టు విడిపించుకోడానికి గింజుకోబోయి వెనుకనున్న బల్లమీదికి పడి, తలకి తగిలిన గాయం నుండి కారుతున్న రక్తాన్ని చేతితో అదిమిపట్టి లేవబోయేసరికి శాంతారాం మళ్ళీ కాలర్ పట్టి లేవనెత్తి ఈదవడా,ఆదవడా వాయగొట్టి,ఛీ-తుచ్ఛుడా! పెద్దవాడి కొడుకునన్న అహంకారంతో యిద్దరి ప్రాణాల్ని బలిగొన్నావు. ఇదిగో భువనేశ్వరి తల్లి- ఆ పిల్లని హత్య చేసినందుకు ఏం సమాధానంచెప్తావో చెప్పు! ఇడియెట్-నీ పొగరు, అహంకారంతో స్టూడెంట్లని యిష్టమొచ్చినట్లు హింసించి, వారి జీవితాలతో ఆటలాడి వారి తల్లితండ్రుల గుండెల్లో చిచ్చుపెడతావుట్రా రాస్కెల్ -నీ అంతు చూస్తా!" అంటూ ఆవేశంతో అరుస్తున్న ప్రిన్సిపాల్‌ని ఓ చీడపురుగుని చూసినట్లు చూసి వెటకారంగా నవ్వుతూ ఆ గదిలోంచి వెళ్ళిపోయాడు రాంజీ.

డబ్బు, పలుకుబడి వున్న పెద్దవాళ్ళు తిమ్మిని బొమ్మిని,బొమ్మిని -తిమ్మిని చెయ్యగలరన్న నిజాన్ని నిరూపిస్తూమరో నెలరోజుల్లో శాంతారాంమీద ఏవేవో నేరాల్ని మోపి,లంచాలుచ్చుకుని కాలేజీలో స్టూడెంట్లని చేర్చుకున్నాడని ఆరోపించి ఉద్యోగం పీకేసారు. తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోడానికి పైవాళ్ల దగ్గరికి వెళ్ళినా పెద్దవాళ్ళతో పేచీలుపాముతో చెలగాటమన్న భయం వల్ల శాంతారాం నిర్దోషి తెలిసినా కలుగజేసుకోకుండా తప్పించుకున్నారంతా.

"వినోద్ పోయినప్పుడూరుకున్నట్టే యిప్పుడూ వూరుకుంటే ఈ ఉద్యోగం వూడేదికాదు. వినోద్ పరాయివాడుగనుక వూరుకున్నారు. భువనేశ్వరి చెల్లెలి కూతురు గనుక ప్రేమ పుట్టుకొచ్చి వాడిమీద ఎగిరారు. పెద్దవాళ్ళ జోలికెళ్ళడం ఎందుకు? ఇలా ఉద్యోగం పీక్కోడం ఎందుకు?? అడగంటియిప్పుడు మీచెల్లెల్ని పిల్చి-మనల్నీ,పిల్లల్నీ పోషిస్తుందేమో?! దానికీ, నాకూ పడదని తెలిసీ దాని కూతుర్ని మీ కాలేజీలో చేర్పించి నాకు తెలీనివ్వకుండా దాన్ని హాస్టల్‌లో పెడితే విషయం దాగుతుందనుకున్నారా? మీ చెల్లెలికి కూతురే పోయింది. పోయిందెలాగా తిరిగిరాదు, నా పిల్లలికో?? నూరేళ్ళ భవిష్యత్ నాశనం అయింది!! అంటూ ఎగురుతున్న భార్యకి జవాబుచెప్పలేని శాంతారాం 'అన్యాయమా! జిందాబాద్!! లోకమంటే ఇదే బాబూ!' -అన్నాడు గట్టిగా నిట్టూరుస్తూ. ○

చదువులు

నాడు గురువులు
భవ్య మూర్తులు,
నేడు గురువులు
చూడ లఘువులు.

నాడు రెండే
పుస్తకాలు,
నేడు బండెడు
మోత బరువులు.

చదువు 'కుంటే'
ఏమి ఫలమోయ్!
చదువు 'కొంటే'
లాభమోయ్.

—పోలోజు వెంకటాచారి

(అ) నాగరికులు

చీర కట్టుకున్న చెల్లిని
ఆదరించే శ్రీకృష్ణులు
నేటి భారతంలో అరుదయ్యారు!
వలువలులేని వనితలకు
విలువల నిచ్చే అపర దుశ్శాసనులు
నేడు అధికమయ్యారు!!

—పి. పద్మకుమారి

శాస్త్రం

ఏది మంచి? ఏది చెడు?
జీవితమే చెడుగుడు
మోసపు కూతతో ఆడు!
ఏది ధర్మం? ఏది అధర్మం?
అనుక్షణం అంతా మర్మం
అనుసరించాలి ఆపద్ధర్మం!
ఏది నీతి? ఏది అవినీతి?
అడుగడుగునా స్వార్థం ప్రీతి
ఎవరికి వారిదే స్వాహా రీతి!
ఏది న్యాయం? ఏది అన్యాయం?
అనుకూలంగా పాడు గేయం
అవసరం తీరుట ఖాయం!
ఏది సత్యం? ఏది అసత్యం?
ఉపన్యాసాలకే ఆ వైత్యం
సొంత విషయాలలో పత్యం!
ఇది కలియుగ శాస్త్రం
ఎదురు లేనిదీ శస్త్రం!

—బొగ్గరపు రాధాకృష్ణమూర్తి

మానవారణ్యంలో

ఈ మానవారణ్యంలో....
కులాలు—
కల్లు త్రాగిన కోతులు!
మతాలు—
మదించిన మత్తేభాలు!
జాతులు—
భయంకర విష సర్పాలు!
పిచ్చి' ముదిరితే—
ప్రగతి విధ్వంస కారకాలూ!!
పురోభివృద్ధి నిరోధకాలు!!!

—భూస



కాటు

పాలుబోసి
పోషించిన వాణ్ణి
కాటు వేయటం
పన్నగ లక్షణం!

ఓటేసి
సీటెక్కించిన వాణ్ణి
కాటు వేయటం
రాజకీయ నాయకుడి లక్షణం!

—పాటిబండ్ల శ్రీమన్నారాయణ

డు–నేషనాలిటీ!

ఒమిషన్... కమిషన్
రిలేషన్... నామినేషన్
రికమండేషన్... ప్రమోషన్
ఎక్స్‌పాన్షన్... ఇమ్మెర్షన్
ఎనీక్వొశ్చన్... సొల్యూషన్
డొనేషన్... డు–నేషన్
మెరిటెందుకు?
రెమిటెన్స్ చాలు!
(డొనేషనాలిటీకి ప్రతిస్పందనగా...)

—సరళా జోగారావ్

దారుణం

పెళ్ళి కాని ఆడపిల్ల
తండ్రికి
గుండెల మీద కుంపటి!
పెళ్ళి కాగానే ఆ పిల్లే
అగ్నిదేవుడి
గుండంలో ఆహుతి!!

—గురుప్రసాదరావు గోలి

బలి

అత్తగారు... అబ్బో...
హిస్టరీ క్రియేటరు!
మరి మామగారేమో
హిజ్ మాస్టర్సు వాయిస్సు!
ఆయనగారు సరేసరి
'మైకు'ముందు కుక్కపిల్లే!
అందుకే-
కట్నాల వేటలో
ఇంటింటా
ఒకటే పాతపాట!
నవ వధువుల
జీవితాలతో
ఇన్‌లాల చెర్లాట!!

—'సింహం'

ఓటు

మనిషికి ఓటు ఒకవరం
అదే నీకు ఉన్న బలం
చేయకు దాన్ని స్వార్థపరునిపరం
అలో చించి వేయటమే తరుణం!

— కె. సత్యవల్లి

సీరియల్

వజ్రసంకల్పం

సాతేవాహన

11

(గత సంచిక తరువాయి)

గుమ్మం దాటి లోపలికొచ్చిన ఆ వ్యక్తికి నలభై అయిదేళ్ల వయసుండవచ్చు.ఎత్తుగా భారీగావున్నాడు. బట్టతల. ఎర్రటి మొహం.కనుబొమలుగుబురుగా వున్నాయి. కళ్లు చురుగ్గా చూస్తున్నాయి. నోట్లో సిగరెట్ ఎర్రగా వెలుగుతోంది. సాధారణమైన దుస్తులు ధరించినప్పటికీ అతన్లో యేదో ప్రత్యేకత కనిపిస్తూంది.

అతని వెనకే మరో వ్యక్తి కూడా ఆ గదిలో అడుగుపెట్టాడు.

చూడ్డానికి తమాషాగా వున్నాడతను. పొట్టిగా లావుగా గుమ్మటంలా వున్నాడు. తలకు మంకీ కేప్ పెట్టుకున్నాడు.

పింకీ వాళ్లవైపు చిత్రంగా చూస్తూనే వుంది.

"ఎవరు మీరు?" తన ప్రశ్న రెట్టించిందామె.

"మైనేమీజ్ జూడా!" ఉల్లాసంగా అన్నాడా వ్యక్తి. "ఇతను డేవిడ్!" తన పక్కనున్నతన్ని వేలుపెట్టి చూపించాడు. "చెప్పాపెట్టకుండా మేమిలా వూడిపడ్డం మీకు చికాకు కలిగించి నట్టుంది" ఆ మాటలో ఏ మాత్రం సిన్సియారిటీ లేదు.

పింకీ అతన్ని చుంచురా చూసింది.

"ఇతరుల్ని చాటుగా వుండి గమనించే వాళ్లనుచూస్తే ఎవరికైనా చికాకు కలుగుతుంది" మొహమాటంలేకుండా సూటిగా అందామె.

ఏదో కాంప్లిమెంటు విన్నవాడిలా నవ్వాడతను.

నెమ్మదిగా అడుగులు వేస్తూ వెళ్లి ఆమె

> శ్రమదేవతలంతా శిలలైపోతే,
> అడుగడుగున దోపిడి సర్పం
> పడగవిప్పితే,
> అణ్వాయుధమౌతుంది మానవహస్తం!
> ప్రత్యక్షమౌతుందివజ్రసంకల్పం!!

ఎదురుగా నిలబడ్డాడు.

'మిమ్మల్ని చాటుగా గమనించడం ఇప్పుడు మేము కొత్తగా చేసిందేమీ కాదు. కొద్ది రోజులుగా మిమ్మల్ని చాటుగా అనుసరిస్తూనే వున్నాం. బైదిబై- కూర్చోవచ్చా? "

ఆమె అనుమతి కోసం ఎదురు చూడకుండానే సోఫాలో ఆమె ఎదురుగా కూర్చున్నాడు.

పొట్టి డేవిడ్ అతని పక్కనే కూర్చున్నాడు.

"ఎవరు మీరు?" అప్పటికి మూడోసారి ప్రశ్నించింది పింకీ.

జూడా భుజాలెగరేశాడు.

"నేనెవర్నో ప్రస్తుతం అనవసరం. మీరెవరో చెప్తాను. దాన్ని బట్టి మిమ్మల్ని ఎంతగా స్టడీ చేసివుంటానో మీరే అర్థం చేసుకోవచ్చు" విలాసంగా పొగవొదిలి సిగరెట్ బట్‌ని పక్కనే టీపాయ్ మీదున్న యాష్‌ట్రేలో నొక్కేశాడు.

పింకీ మాట్లాడలేదు.

మౌనంగా అతన్ని అనుమానం నిండిన ఛూపుల్తో గమనిస్తోంది.

ప్రభు ఇంకా ఆశ్చర్యంలోంచి తేరుకోలేదు.

కళ్లప్పగించి అతన్ని చూస్తున్నాడు.

జూడా తాపీగా జేబులోంచి సిగరెట్ బాక్స్ బయటికి లాగాడు.

"వాంటె సిగరెట్ మిస్టర్ ప్రభూ?"

ప్రభు తల అడ్డంగా వూపాడు.

జూడా ఓ సిగరెట్ తీసి పెదవుల మధ్య ఇరికించుకుని సిగరెట్ బాక్స్ జేబులో పెట్టుకున్నాడు. సిగరెట్ మాత్రం వెలిగించలేదు.

"యువర్ నేమీజ్ ప్రభు!" ప్రభునుద్దేశించి అన్నాడతను. "చిన్నప్పుడే మీరు ఇంట్లోంచి పారిపోయారు. కొన్నాళ్లు ఓసర్కస్ కంపెనీలో స్వీపర్‌గా పనిచేసి యజమాని పర్సు దొంగిలించి అక్కడ్నించి పారిపోయారు. పోలీసులు మిమ్మల్ని పట్టుకున్నారు. ఆర్నెల్లు చిల్డ్రన్స్ రిమాండ్ హోమ్‌లో గడిపి కరీంఖాన్ అనే వ్యక్తి సాయంతో బైటికొచ్చారు. కరీంఖాన్ సాహచర్యంలో ఎదుటివాళ్లని మోసం చేసే విద్యలో ఆరితేరారు. కరీంఖాన్ ముఠాలోనే పెరిగారు. చివరికి కరీంఖాన్‌తో సరిపడక ముఠాలోంచి బైటికొచ్చారు. పిల్లలు నేరం చేసి పట్టుబడితే అది పోలీస్ కేసు కాదు గనక ఆనాడు పోలీస్ రికార్డుల్లో పేరెక్కకపోవడం మీ అదృష్టం. ఆ తర్వాత ఈనాటి వరకూ పోలీస్ రికార్డ్సులో మీపేరు లేకపోవడం కేవలం మీ గొప్పతనం- యూవై కరెక్ట్ మిస్టర్ ప్రభూ!"

ప్రభు మాట్లాడలేదు.

కనుబొమలు ముడివేసి అతన్నే పరిశీలనగా గమనిస్తున్నాడు.

జూడా నవ్వుతూ పింకీ వైపు చూశాడు.

"మీపేరు పింకీ! అఫ్‌కోర్స్ - అది మీ అసలు పేరు కాదు-ముద్దుపేరు! మీ అసలు పేరు జ్యోతిర్మయి! మీ నాన్నగారి పేరు సత్యనారాయణ-జైలర్ సత్యనారాయణ! మీ అమ్మగారి పేరు రుక్మిణీదేవి! మీకు మూడేళ్లప్పుడు మీ అమ్మగారు విషజ్వరంతో చనిపోయారు. అప్పట్నుంచీ మీరు కౌసల్య అనే ఆవిడ సంరక్షణలో పెరిగారు. ఈ కౌసల్య

ఇంతవరకూ సాగిన కథ-22 : విశ్వధరవర్మకు తండ్రి అనంతరం మిగిలిన బీడు భూమిలో బావి త్రవ్వుతుండగా దొరికిన అపురూప వజ్రాన్ని అతని దాయాది అయిన వజ్రపాణి చేజిక్కించుకుంటాడు. నగ్నదేవత మైలమ్మ చేతిలో కీలుబొమ్మ అయిన వజ్రపాణి తన హవేలీలో బందీ అయిన మల్లిని అనుభవించి చంపేస్తాడు. వజ్రపు ఉంగరం తాకట్టు పెట్టేందుకు వచ్చిన ప్రభు అరెస్టయి తర్వాత విడుదలవుతాడు. వజ్రాల వ్యాపారి సుందరదాసుపై పరువు నష్టం దావా వేస్తానని బెదిరించి ప్రభు అతని దగ్గర డబ్బు గుంజుతాడు. తనను వదిలివెళ్లిపోయి మోసాలు చేయటానికి అలవాటుపడిన కూతురు పింకీని చంపాలనుకుంటాడు జైలర్ సత్యం.

అనే ఆవిడ మీకేమౌతుందో మీకుతెలీదు. మీ నాన్నగారిని ఆవిడ అన్నయ్యా అని సంబోధిస్తుంది. చిన్నప్పట్నుంచీ స్వేచ్ఛాజీవితం మీద మీకు మమకారం యెక్కువ. కొన్నేళ్లక్రితం మీ నాన్నగార్ని జైల్లో వున్న ఖైదీ ఒకతను తప్పించుకొని పారిపోతుండగా అతన్ని పట్టుకొనే ప్రయత్నంలో బుల్లెట్ గాయం తగిలి మీ నాన్నగారి కాలు తీసెయ్యడం జరిగింది. ఆ తర్వాత కొన్నాళ్లకే మీరు ఇంట్లో వుండలేక బైటికొచ్చేశారు. డబ్బు సంపాదించడమే మీ ధ్యేయం. ఎదుటివాడికి అనుమానమైనా రాకుండా మోసం చెయ్యగలగడం మీ ప్రత్యేకత. ప్రభుతో మీ పరిచయం ఓ సినిమా థియేటర్లో యాదృచ్ఛికంగా జరిగింది. అప్పట్నుంచీ మీరిద్దరూ బిజినెస్‌లో పార్ట్‌నర్స్. ప్లాను ఎవరిదైనా వచ్చిందాంట్లో పోట్లాడుకోకుండా ఫిఫ్టీ ఫిఫ్టీ పంచుకోవడం మీ నియమం. ఏమంటారు మిస్ జ్యోతిర్మయీ?"

పింకీ అతన్ని ఆసక్తిగా చూస్తూ సోఫాలో తాపీగా వెనక్కి వాలింది.

"ఇవన్నీ మీకెలా తెలుసు?"

"తెలుసుకోవడం మా వృత్తి మిస్ జ్యోతిర్మయీ! ఏమిటా వృత్తి అనడక్కండి. మిమ్మల్ని మేము చాలా జాగ్రత్తగా గమనిస్తూ వస్తున్నాం. మీరెప్పుడెప్పుడు ఏమేం చేశారో మాకు క్షుణ్ణంగా తెలుసు.

"ఉదాహరణకు మూడురోజుల క్రితం మీరిద్దరూ సుందర్‌దాస్ జ్యూయెలరీ షాపుకెళ్లి యాభై ఆరువేల రూపాయలకు చెక్కురూపేణా పేమెంటిచ్చి వజ్రపుటుంగరం" కొనుక్కున్నారు. ఆ వుంగరం మీ కమ్మిన నేరానికి సుందర్‌దాసు ఈ సాయంత్రం స్వయంగా వచ్చి మీకు రెండున్నర లక్షల రూపాయలు సమర్పించుకొని వెళ్లబోతున్నాడు. అమెరికాలో ఒకానొకప్పుడు జ్యూయెలరీ బంకోగేమ్‌గా ప్రసిద్ధిచెందిన ఓ ప్రత్యేకమైన పద్ధతిలో మీచేతుల్లో తాను మోసం చెయ్యబడ్డాడని పాపం సుందర్‌దాసుకు తెలీదు.

"ఓ అందమైన అమ్మాయిని వెంటబెట్టుకొని ఓ యువకుడు జ్యూయెలరీ షాపుకెళ్తాడు. కొద్ది రోజుల్లో ఆ అమ్మాయిని తాను పెళ్లి చేసుకోబోతున్నానని ఖరీదైన పెళ్లి ఉంగరం కొని పేమెంటు రూపంలో చెక్కురాసిస్తాడు. ఆ మరుసటి రోజు తప్పని సరిగా బ్యాంక్ హాలిడే అయివుంటుంది. ఆ రోజే అతనా వుంగరాన్ని -పాన్‌బ్రోకర్ దగ్గరికి పట్టుకెళ్లి అతి తక్కువ డబ్బుకు కుదువ పెట్టేస్తాడు.





మొట్టమొదటి దక్షిణాఫ్రికా వజ్రం 'యురేకా'

10.73 కారెట్ల యురేకా ఏ విధంగా చూసినా గొప్ప వజ్రం కాదు. అయితే దీని విశిష్టత దక్షిణాఫ్రికాలో దొరికిన మొట్టమొదటి వజ్రం కావడంలోనే వుంది. అంతేకాక దీని వెనక ఆసక్తికరమైన చరిత్ర కూడా వుంది.

1866లో ఎరాస్మస్ జాకబ్స్ అనే పిల్లవాడు ఆరెంజీనది ఒడ్డున ఆడుకుంటూ వుండగా అతనికి అందమైన 'గులకరాయి' ఒకటి దొరికింది. జాకబ్స్ ఆ గులకరాయిని చూసి ముచ్చటపడి ఇంటికి తీసికెళ్ళి దాచుకున్నాడు. ఓ నెల తర్వాత పొరుగువాడైన షాల్క్ వాన్ నీకెర్క్ అనే వ్యక్తి ఆ 'గులకరాయి'ని చూసి మెచ్చుకుంటూ వుంటే జాకబ్స్ వాళ్ళమ్మ దాన్ని అతనికిచ్చేసింది.

నీకెర్క్ దాన్ని జాన్ ఓ రీలీ అనే యాత్రికుడికి చూపిస్తే దానతను 21 కేరెట్ల వజ్రంగా గుర్తించడం జరిగింది. నీకెర్క్ గారి రొట్టె విరిగి నేతిలో పడింది. అతను ఆ వజ్రాన్ని సర్ ఫిలిప్ వోడ్‌హౌస్ అనే వ్యక్తికి 2500 డాలర్లకు అమ్మేశాడు. 1867లో యురేకాని పారిస్‌లో ప్రదర్శించారు. ఆ తర్వాత దాన్ని ప్రస్తుతం వున్న సైజుకి కట్ చేయడం జరిగింది.

వజ్రసంకల్పం నేపథ్యంలో...

పాపం జాకబ్స్‌బాబుకి మళ్ళీ యురేకా లాంటి గులకరాయి ఎప్పుడూ దొరకలేదు. అయితే నీకెర్క్ మరో వజ్రం సంపాయించ గలగడం మాత్రం విశేషం. అతను ఓ గొర్రెల కాపరి దగ్గర 'స్టార్ ఆఫ్ సౌతాఫ్రికా' అనే వజ్రాన్ని అయిదు వందల గొర్రెలూ, పది దున్నపోతులూ, ఒక గుర్రమూ ఇచ్చి కొన్నాడు. అలా కొన్న ఆ వజ్రాన్ని 55000 డాలర్లకు అమ్మేశాడు. అదృష్టమంటే అదేమరి!

వజ్రసంకల్పం

"పాన్ బ్రోకర్‌కి అది దొంగసొమ్మేమోనని అనుమానం వస్తుంది. ఆ వుంగరం పూర్వాపరాలను గురించి విచారిస్తాడు. ఆ యువకుడు జేబులోంచి వుంగరం కొన్న రసీదు రెడీగా తీసి చూపిస్తాడు. దాంతో పాన్‌బ్రోకర్‌కి ఇంకా అనుమానం వస్తుంది. రసీదులో వున్న జ్యూయెలరీ షాపు పేరు చూసి టెలిఫోన్ చేస్తాడు. పాన్‌బ్రోకర్ చెప్పింది విని జ్యూయెలరీ షాపు యజమాని ఆ యువకుడిచ్చిన చెక్కు చెల్లదేమోనని అనుమానం వచ్చి తీరుతుంది. అనుమానం రావడం కాదు-చెక్కు చెల్లనిదే అన్న నిర్ణయానికొచ్చేస్తాడు. నిజానిజాలు తెలుసుకోవడానికి ఆ రోజు బ్యాంకుండదు. దాంతో ఆ యువకుడ్ని పోలీసులకు పట్టిస్తాడు.

"విచారణలో తాను పెళ్ళాడదల్చుకున్న అమ్మాయి తనని మోసంచేసిందనీ ఆమె కోసం కొన్న ఆ వుంగరం తన దగ్గరుండడం తాను భరించలేక ఎంతో కొంతకు దాన్ని వదిలించుకోవడానికి కుదువబెట్టాలనుకున్నాననీ ఆ యువకుడు పోలీసులకు చెబుతాడు. నిజం తెలిసేంతవరకు పోలీసులు ఆ యువకుడ్ని లాకప్‌లో వుంచుతారు.

"బ్యాంకు తెరిచిన తర్వాత జ్యూయెలరీ షాపు యజమాని చెక్కు మారుతుందో లేదోనని పరీక్షిస్తాడు. అఫ్‌కోర్స్, చెక్కు బంగారంలా మారుతుంది. దాంతో యువకుడు అబద్ధం చెప్పడం లేదనీ, మోసం చెయ్యలేదనీ తెలుస్తుంది. పోలీసులతన్ని వదిలేస్తారు.

"ఆ మర్నాడు జ్యూయెలరీ షాపు యజమానికి లీగల్ నోటీసొకటి అందుతుంది. అన్యాయంగా తనని లాకప్‌లో పెట్టించినందుకు కొన్ని వేల డాలర్లు నష్టపరిహారం కోరుతూ ఆ యువకుడు తన లాయర్‌ద్వారా ఇచ్చిన నోటీసది. డామేజీ కేసుల్లో అమెరికన్ కోర్టులు చాలా భారీగా నష్టపరిహారం వడ్డిస్తాయి. దాంతో షాపు యజమాని సెటిల్‌మెంట్ రూపంలో ఆ యువకుడికి కోరినంతా సమర్పించుకుంటాడు.

"జ్యూయెలరీ బంకో గేమ్‌గా ఈ పద్ధతి అమెరికాలో పేరు తెచ్చుకుంది. ఏ కోణంలోంచి చూసినా ఇది చట్టవ్యతిరేకం కాదు. అదే జ్యూయెలరీ బంకో గేమ్ ప్రత్యేకత. పైకి ఏమాత్రం మోసంగా కనిపించని అతి తెలివైన మోసం అది. జ్యూయెలరీ బంకో గేమ్ మూలంగా అమెరికాలో చాలా మంది జ్యూయెలర్స్ లక్షల డాలర్లు నష్టపోయారు. కొంతమంది దివాలా తీశారు. తర్వాత కొన్నాళ్ళకి మోసం తెలుసుకొని జ్యూయెలర్స్ జాగ్రత్తపడడంతో జ్యూయెలర్స్ బంకో గేమ్ చరిత్ర అంతటితో ముగిసింది.

"మీరు సుందర్‌దాసు షాపులో వజ్రపుటుంగరం కొన్నప్పుడు అదీ చెక్కురాసిచ్చి కొన్నప్పుడు - రెండు రోజుల బ్యాంక్ హాలిడే మూలంగా సోమవారానిగ్గానీ ఆ చెక్కు మారే అవకాశం లేదని తెలుసుకున్నప్పుడు-ఇందులో ఏదో మతలబు వుందని ముందే నాకు అనుమానం కలిగింది. మీరు చేయబోతున్నదేమిటో ఎంత ఆలోచించినా అర్థంకాలేదు. ప్రభుని లాకప్‌లో వుంచాక ఏదో తట్టినట్టుగా అనిపించింది. ఎక్కడో ఎప్పుడో ఈ పద్ధతి గురించి విన్నట్టనిపించింది. వెంటనే లైబ్రరీకి వెళ్లి చాలా పుస్తకాలు తిరగేశాను. ఓ పుస్తకంలో ఈ జ్యూయెలరీ బంకో గేమ్ గురించి విపులంగా రాయబడివుంది.

"హేట్సాఫ్ టు యూ పింకీ!"

జూడా చెబుతున్నదంతా వింటున్న పింకీ పెదవుల మీద సన్నని చిరునవ్వు మెరిసింది.

అయితే ఆమె కళ్లు మాత్రం అతన్ని అనుమానంగా చూడ్డం మానలేదు.

"బ్లాక్‌మెయిల్?" ప్రశ్నించింది.

జూడా అదోలా నవ్వేడు.

"ఛాఛాఛా! బ్లాక్‌మెయిల్ అన్న పదం వింటేనే నా కసహ్యం మిస్ పింకీ! అయినా ఏం రుజువుచెయ్యగలనని మిమ్మల్ని బ్లాక్‌మెయిల్ చెయ్యాలి? ఆ అనుమానం మీవంటి తెలివైన అమ్మాయికి రావడమే నాకు ఆశ్చర్యంగా వుంది."

"ఆల్‌రైట్!" సూటిగా అంది పింకీ. "మీకేం కావాలి?"

"నాకు తెలివైన వాళ్లంటే చాలా ఇష్టం మిస్ పింకీ! ఐ ఎడోర్ ఇంటలిజెన్స్! ఎటొచ్చీ ఆ తెలివి తేటలకు తగిన ప్రతిపలం అందకపోతేనే చాలా బాధ!"

"మీరేం చెప్పదల్చుకున్నారు మిష్టర్ జూడా?"

"మీకు అందంతో పాటు చాలా తెలివితేటలున్నాయి. కానీ, ఆ తెలివి ఉపయోగించడం వల్ల మీకందుతున్న ప్రతిఫలం ఏమిటి? కొన్ని వేలు, లేదా కొన్ని లక్షల రూపాయలు. అంతేగా! కానీ, మిస్ పింకీ! మీ తెలివితేటలు కొన్ని కోట్ల రూపాయలు విలువ చేస్తాయని మీకు అయిడియాకూడా లేదనుకుంటాను."

"అంటే?"

"చెప్తాను! ముందు మీరు రిలాక్స్ కండి!"

తొందర పడాల్సిన అవసరం ఏమాత్రం లేదన్నట్లుగా అతను పై జేబులోంచి లైటర్ తీసి తాపీగా ఇందాకట్నుంచీ పెదవుల మధ్య ఇరికించుకుని వున్న సిగరెట్ వెలిగించుకున్నాడు.

పింకీ ప్రభువైపు చూసింది.

అతనికి జరుగుతున్నదేమిటో ఏమాత్రం అర్థం అవుతున్నట్టుగా లేదు.

జూడా వైపు విస్మయంగా చూస్తున్నాడు.

జూడా గుండె నిండా పొగపీల్చి ముక్కులోంచి వదుల్తూ పింకీ వైపు చూశాడు.

"మిస్ పింకీ మీరు జెమ్మాలజీ చదివారా?"

"లేదు!"

"పోనీ జెమ్మాలజీ అంటే యేమిటో

మీకు తెలుసా?"

"తెలుసు. వజ్రాలూ వైఢూర్యాల వంటి విలువైన వస్తువుల గురించి చెప్పే శాస్త్రం!"

"గుడ్! జెమ్మాలజీ క్షుణ్ణంగా అధ్యయనం చేసినవాళ్లు తక్కువగానే వుంటారు. అయినా మిమ్మల్ని ఒక ప్రశ్న అడుగుతాను- మీకు వజ్రాలగురించి తెలుసా?"

"చాలా ఇంట్రెస్టింగ్ సబ్జెక్ట్ గురించి మాట్లాడుతున్నారు. వజ్రాల గురించి నేను చాలా చదివాను. కానీ, అదొక శాస్త్రంగా మాత్రం అధ్యయనం చెయ్యలేదు."

"వెరీవెల్! నేను మీకు చెప్పబోతున్న విషయాలు అర్థం చేసుకోవడానికి ఆ మాత్రం నాలెడ్జి చాలు."

"ముందు మీరు చెప్పదల్చుకున్నదేదో సూటిగా చెప్పండి."

"చెప్తాను మిస్ పింకీ! చెప్పడానికేగా ఇంత కష్టపడి మీవివరాలు సేకరించి మీకోసం వచ్చాను. నేను చెప్పదల్చుకున్న విషయానికి కొంత ఉపోద్ఘాతం తప్పదు. దయచేసి మీరు ఓపికపట్టాలి."

పింకీ మొహం చిట్లించింది.

పైకి ఆమె అలా కనిపిస్తున్నా జూడా చెబుతున్న మాటలు మనసులో ఆమెకు విపరీతమైన ఆసక్తి రేకెత్తించాయి.

అతనేం చెప్పబోతున్నాడో వినడానికి చెవులు రిక్కించింది.

జూడా మరోసారి గాఢంగా సిగరెట్టు పీల్చి గుప్పున పొగవదిలాడు.

కొద్దిక్షణాలు ఆ గదిలో నిశ్శబ్దం వ్యాపించింది.

ప్రభు సోఫాలో ఇబ్బందిగా కదిలి పింకీ వైపు చూచాడు.

పింకీ అతనివైపు చూడ్డం లేదు.

జూడా చెప్పబోతున్న విషయం వినడానికి సిద్ధంగా కూర్చుంది.

పెదవుల మధ్యనుంచి సిగరెట్టు తీసి జూడా గొంతు సవరించుకున్నాడు.

12

"జీవితంలో చిత్రవిచిత్రమైన విషయాల గురించి వింటాం. కొన్ని వింటాం, కొన్ని స్వయంగా కళ్ళతో చూస్తాం. విన్నవన్నీ నమ్మలేం. కొన్ని కళ్ళతో చూసినా నమ్మలేం. ఏమంటారు మిస్ పింకీ?"

పింకీ ప్రశ్నార్థకంగా చూసింది.

ఈ వుపోద్ఘాతమేమిటో ఆమెకు అర్థం కాలేదు.

జూడా చిన్నగా నవ్వేడు.

"ప్రస్తుతం అలాంటి నమ్మశక్యంగాని చిత్రాతి చిత్రమైన విషయం గురించి చెప్పబోతున్నాను మిస్ పింకీ!" తన వుపోద్ఘాతం పొడిగించాడు.

పింకీ ప్రభూ ఒకళ్ళవైపు మరొకరు చూసుకున్నారు.

జూడా చెప్పడం ఆపలేదు.

"మీరూ జెమ్మాలజీ చదవలేదన్నారు. అయితే వజ్రాల గురించి మీకేమీ తెలీదనుకోవచ్చునా మిస్ పింకీ?"

పింకీ మొదటిసారిగా నవ్వింది.

"జెమ్మాలజీని శాస్త్రంగా అధ్యయనం చేయనంతమాత్రాన వజ్రాల గురించి నాకేం తెలియదనుకోనక్కర్లేదు," అంది.

"గుడ్! వెరీ గుడ్! అయితే ఓ ప్రశ్న అడుగుతాను. జవాబు చెప్పగలరేమో చూద్దాం."

పింకీ తల అడ్డంగా వూపింది.

"చెప్పను. మొదట మీరెవరో, ఎందుకు పిలవని పేరంటంలా వూడిపడి ఈ ప్రశ్నలన్నీ అడుగుతున్నారో చెబితేగానీ మీ ప్రశ్నలకు సమాధానం చెప్పను," అంది.

జూడా ఇబ్బందిగా కదిలాడు.

"నేనెవర్నో తెలుసుకోవలసిన అవసరం మీకిప్పుడే లేదు మిస్ పింకీ! సమయం వచ్చినప్పుడు నేనే చెబుతాను. కానీ, ఒక్కటి మాత్రం నిజం. మీకు లాభం కలిగించడం కోసమే మేమిక్కడికొచ్చాం- కొన్ని కోట్ల రూపాయల లాభం!"

పింకీ ఒక్క క్షణం ఆలోచించింది.

"ఆల్ రైట్! అడగండి!"

"ప్రపంచంలోనే గొప్ప వజ్రాలు ఎన్ని వుండ వచ్చు?" అడిగాడు జూడా.

"ఖచ్చితంగా అడిగితే చెప్పలేను. కోహినూర్, హోప్‌డైమండ్, జూబ్లీ డైమండ్, కల్లినాన్, దర్యాయినూర్, ఆర్లాఫ్- ఇలాంటివి పదీ పన్నెండు వజ్రాలకంటే ఎక్కువుండవనుకుంటాను," అంది పింకీ.

జూడా తలూపేడు.


"యువార్ రైట్! వజ్రం ప్రకృతిలో అరుదుగా లభించే విలువైన వస్తువు. ప్రపంచంలోనే గొప్ప వజ్రాలనదగినవి డజనుకు మించి వుండకపోవచ్చు. ఖచ్చితంగా అడిగితే మీరే కాదు- అదే పనిగా వాటి గురించి స్టడీచేసిన వాళ్ళు తప్ప మరెవరూ చెప్పలేరు."

ఒక్క క్షణం ఆగి అతను మరో ప్రశ్న అడిగాడు.

"ప్రపంచంలో అన్నింటికంటే పెద్ద వజ్రం యేది మిస్ పింకీ?"

"కల్లినాన్!" తడుముకోకుండా చెప్పింది పింకీ.

"దక్షిణాఫ్రికాలో దొరికింది. 1905లో మొదటిసారిగా అది దొరికినప్పుడు 3,106 కేరెట్లుండేది. ఫ్రెడెరిక్ వెల్స్ అనే ఆయన ప్రీమియర్ మైన్ సూపరింటెండెంటుగా వున్నప్పుడు వర్కింగ్ డే అయిపోయాక గనిలోంచి బయటికి వెళ్తుండగా ఓ వైపు పెద్ద గాజు ముక్కలాంటి వస్తువేదో కనిపించింది. అంత పెద్ద వజ్రం వుంటుందన్నది ఫ్రెడెరిక్ వెల్స్ కల్లోకూడా వూహించని సంగతి. ఎవడో ప్రాక్టికల్ జోకర్ అధికారుల్ని ఫూల్స్ చేయడానికి ఆ గాజుముక్కని అక్కడ ఇరికించి పెట్టి వుంటాడని వెల్స్ అనుకున్నాడు. తీరా తీసి చూస్తే అది మానవజాతి కనీవినీ ఎరగనంత పెద్ద వజ్రం! దాన్ని కనుక్కున్నందుకు వెల్స్‌కు పదివేల డాలర్లు బహుమతిగా లభించాయి. ఆ వజ్రాల గని అక్కడుందని మొదటిసారిగా కనిపెట్టిన సర్ థామస్ కల్లి






"అపూర్వ శిలాతోరణం"

తిరుమల గిరిపై ప్రకృతి సిద్ధంగానే నెలకొనియున్న ఈ అపూర్వ శిలాతోరణం, ప్రపంచంలో గల మూడు తోరణాలలో ఒకటి.

శ్రీ వేంకటేశ్వరస్వామి స్వయంభవుడై తిరుమలలో వెలయునప్పుడు, ప్రకృతి మాత పులకించి, స్వామికి స్వాగత తోరణ మేర్పరిచి పునీతమయిందని పురాణగాథ. స్వామి ఈ తోరణం గుండా పాదాచారియై వెడలి, 1 కి.మీ. దూరమున గల ప్రస్తుత తావులో ఆవాస మేర్పరచుకున్నాడని ఆస్తికుల నమ్మకం.

ఆస్తిక, నాస్తిక భేదం లేకుండా ప్రతీవారు వీక్షించవలసిన సుందర "ప్రకృతి సహజ భౌగోళిక అంశం" ఈ తోరణం. 25 అడుగుల పొడవు, 10 అడుగుల ఎత్తునఉన్న ఈ తోరణం 150 కోట్ల సంవత్సరాల క్రితం ఏర్పడిందని భూగర్భ శాస్త్రజ్ఞుల అంచనా.

-నిడమర్తి ఆదిలక్ష్మీప్రసాద్



వజ్రసంకల్పం

నాన్ అనే ఆయన జ్ఞాపకార్థం దానికి కల్లినాన్ డైమండ్ అని పేరు పెట్టారు."

"ట్రాన్స్‌వాల్ గవర్నమెంటు ఆ ముడి వజ్రాన్ని ఎనిమిది లక్షల డాలర్లకు కొని ఏడో ఎడ్వర్డ్‌రాజుగారికి అరవై ఆరో జన్మదిన కానుకగా బహూకరించింది. ఆ ముడి వజ్రాన్ని కోసి సానబెట్టడానికి ఆమ్స్టర్‌డామ్‌లోని యాషర్ బ్రదర్స్‌కు పంపించారు."

"కొన్ని నెలలపాటు సుదీర్ఘమైన పరిశిలన జరిపింతర్వాత ఫిబ్రవరి 10,1908వ తేదీన మిస్టర్ యాషర్ ఆ వజ్రాన్ని కోయడానికి ప్రయత్నించాడు. మొదటి ప్రయత్నంలోనే స్టీల్ క్లీవర్ బ్లేడు విరిగి ముక్కలైంది. చివరికి రెండో ప్రయత్నంలో గాని అనుకున్న ప్రకారం దాన్ని ఖచ్చితంగా కట్ చేయడం సాధ్యపడలేదు. అనుకున్న పని ఖచ్చితంగా పూర్తి చేశాక యాషర్ ఆనందం పట్టలేక మూర్ఛపోయాడంటారు."

"కట్ చేశాక ఆ ముడి వజ్రం తొమ్మిది పెద్ద వజ్రాలు గానూ, తొంభై ఆరు చిన్న చిన్న రవ్వలు గానూ, 9.5 కేరట్ల పాలిష్ చెయ్యని ముక్కలుగానూ విడిపోయింది. వాటిలో అన్నింటి కంటే పెద్ద వజ్రం 530.2 కేరెట్లుంటుంది. ఇదే ప్రస్తుతం ప్రపంచంలో అన్నిటికంటే పెద్ద వజ్రం. దాన్ని 'గ్రేట్ స్టార్ ఆఫ్ సౌతాఫ్రికా" అని కూడా పిలుస్తారు. ప్రపంచంలో రెండో పెద్ద వజ్రం కూడా కల్లినాన్‌లోంచి కోసిందే. 317.4 కేరెట్లుంటుంది. రెండో కల్లినాన్ అంటారు దాన్ని. రాజకిరీటంలో అది పొదగబడింది.

"రెండో ప్రపంచ యుద్ధంలో ఈ వజ్రాలన్నింటినీ జాడీల్లో పెట్టి విండ్సర్ కోట దగ్గర బంగాళాదుంపల పొలంలో పాతేశారు. కిరీటాన్ని పాత టోపీ పెట్టెల్లో పెట్టి రహస్యంగా దాచేశారు. ప్రపంచ యుద్ధం ముగిశాక గానీ వీటిని బయటికి తీయడానికి ఎవరికీ ధైర్యం చాల్లేదు. ప్రస్తుతం అవి టవరాఫ్ లండన్‌లో వున్నాయి."

గుక్క తిప్పుకోకుండా పింకీ చెప్పిన చరిత్రంతా విని జూడా ఒక్కడే కాదు, ప్రభు కూడా ఒక్కసారిగా నోరు తెరిచేశాడు. పింకీకి వజ్రాల గురించి అంత వివరంగా తెలుసునని ప్రభూకి కూడా తెలీదు.

పింకీ చెప్పడం ఆపగానే అక్కడ కొద్ది క్షణాలు నిశ్శబ్దం వ్యాపించింది.

(ఇంకా వుంది)

జననం
లేక
మరణం

ఇది మీ కుటుంబంలో సంభవించినప్పుడు మీ స్థానిక రిజిస్ట్రారుతో తప్పక రిజిస్టరు చేయండి

ఇది మీకు చాలా సహాయకారి కాగలదు

జనన ప్రమాణపత్రం
వయస్సుకు నిదర్శనం

- స్కూలులో ప్రవేశానికి
- ఉద్యోగం సంపాదించుకోవటానికి
- ఓటు హక్కును వినియోగించుకోవటానికి
- డ్రైవింగు లైసెన్సును పొందటానికి
- పాస్‌పోర్టును పొందటానికి
- జీవిత భీమా పాలిసీని తీసుకోవటానికి

మరణ ప్రమాణపత్రం
వీటికి అవసరం

- ఆస్తిని వారసత్వంగా పొందటానికి
- జీవిత భీమా ధనాన్ని పొందటానికి
- ఆస్తి సంబంధిత సమస్యల పరిష్కారానికి

సకాలంలో రిజిస్టరు చేసి ప్రమాణపత్రాన్ని ఉచితంగా పొందండి

చట్ట ప్రకారం జనన, మరణాలను రిజిస్టరు చేయటం తప్పనిసరి.
ఆలస్యంగా రిజిస్టరు చేయటానికి కూడా అనుమతి లభిస్తుంది.

రిజిస్ట్రారు జనరల్, ఇండియా

davp 89/490

1990 వరల్డ్ కప్ ఫుట్‌బాల్

'ఫుట్‌బాల్' ఆటను అభిమానించని వారు అరుదు అందరిని ఆకర్షించే ఆట. అందుకే 141 దేశాలలో 16 మిలియన్ యువతచే ఆడబడుచున్నది. నేడు 6,00,000లకు పైగా గుర్తింపు పొందిన క్లబ్బులు ప్రపంచమంత యున్నవి. శ్రామికులు, మధ్యతరగతి వారికియిది ఒక ఆనందం. కళలు, సంగీతం, గేయంలకన్న ఎంతో ఆదరణ పొందుచున్నది. ఫుట్‌బాల్ - ఇంతి తన్నుడు ప్రతి వ్యక్తి ఎప్పుడో ఒకప్పుడు చేసే పని. ప్రపంచములో ఏ యితర క్రీడకు యింత ఆదరణ లభించుట లేదు. ఫుట్‌బాల్ క్రీడాంగణం ఒక చిన్న యుద్ధభూమి. ఉత్తేజము, ఉత్సాహము కలిగిస్తుంది అక్కడ. అందుకే 1990 వరల్డ్ కప్ పోటీల గురించి ఆతృతగా యావత్తు ప్రపంచం ఎదురు చూచుచున్నది. 1986 ప్రపంచ కప్ పోటీలు కలిగించిన మత్తు యిప్పటికి అందరికి గుర్తు యున్నది.

మనదేశం లేదు

ఈ సారి ప్రపంచ కప్ ప్రాథమిక పోటీలలో పాల్గొను అర్హత 112 దేశాలకు లభించింది. మనదేశం, మన ప్రక్క దేశాల స్థాయి తక్కువగుటచే అవకాశము యివ్వబడలేదు. ప్రాథమిక పోటీలు 1988 ఏప్రిల్ 17న ట్రినిడాడ్ - గయాన మధ్య పోటీతో ప్రారంభమయి గత ఏడు నవంబరు 21న పూర్తి అయినవి. మొత్తం 313 పోటీలు వివిధ సభ్య దేశాలలో జరిగాయి. ప్రాథమిక పోటీల నుండి 22 దేశజట్లను ఫైనలు పోటీలలో పాల్గొనుటకు ఎంపిక జరిగింది. ఇవిగాక అతిథిదేశంఇటలీ, క్రిందటి వరల్డ్ కప్ విజేత అర్జంటీనా ఫైనలు పోటీలో పాల్గొను అర్హత నిబంధనము ప్రకారం లభించినది. ఐరోపా నుండి 14, దక్షిణ అమెరికా నుండి 4, ఆఫ్రికా, ఆసియా, మధ్య - ఉత్తర అమెరికాల నుండి రెండు చొప్పున ఫైనలు పోటీలలో ఆడుట జరుగును.

ఫైనలు పోటీలు ఇటలీలోని వివిధ క్రీడాంగణములలో జూన్ 8 నుండి జూలై 8 వరకు జరుగుతాయి. మొత్తం 24 టీములను నాలుగు గ్రూపులుగా విభజించి పోటీలు జరుపుతారు. ఒకొక్క గ్రూపు నుండి మొదటి రెండు జట్లు, నాలుగు తృతీయ స్థానము పొందిన స్థాయిననుసరించి రెండవ రౌండు పోటీలలో పాల్గొనును. ఇక్కడి నుండి పోటీలు 'నాక్ - అవుట్' పద్ధతిలో జరుగును. 'ఎక్‌స్ట్రా టైము' తర్వాత కూడా ఫలితము యుండనిచో 'పెనాల్టీ షూట్ - అవుట్'తో విజేతనినిర్ణయిస్తారు. అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య జూలై 8న రోమ్‌లో జరిగే ఫైనలు పోటీలో 'డ్రా' అయితే ఏమి చేయాలి అనే నిర్ణయం యింకా చేయలేదు.

1986 వరల్డ్‌కప్ పోటీలలో, ఫైనలు రౌండులో పాల్గొన్న 22 జట్లలో యీసారి (1990) పోటీలకు 9 దేశజట్లు ప్రవేశించ కలిగినవి. 13 దేశజట్లు ప్రాథమిక రౌండులో ఓటమి పొందాయి. విజయం పొందిన తొమ్మిదిజట్లు ఇంగ్లాండు, సోవియట్ యూనియన్, పశ్చిమ జర్మనీ, స్కాట్‌లాండ్, స్పెయిన్, బెల్జియం, యురుగ్వే, బ్రెజిల్, దక్షిణ కొరియా క్రిందటి పోటీ ఫైనల్సులో అర్జంటీనా, పశ్చిమ జర్మనీ పై 3-2 విజయం పొందినది. రెండు జట్లు తిరిగి యీసారి ఫైనలు పోటీలో పాల్గొంటాయి. తృతీయ స్థానము మైఖల్ ప్లాటినీ సారథ్యమున పాల్గొని గెల్చిన ఫ్రాన్స్ యీ సారి ప్రాథమిక పోటీల్లో ఓటమి పొందని, మేటి ఆటగాడు ప్లాటినీ జట్టులో లేనిలోటు కనిపించినది. ప్లాటినీ సంవత్సరం క్రితం జట్టు మేనేజరు బాధ్యత స్వీకరించిన ఫలితము సాధించలేక పోయింది. మెక్సికోలో సంచలనం సృష్టించిన ఇటలీ, 1974, 1984 లలో తృతీయ స్థానము పొందిన పోలండ్, హంగేరి, బల్గేరియా, ఉత్తర ఐర్లాండ్, పోర్చుగల్‌లు ప్రాథమిక పోటీల్లో ఓటమి పొందాయి. క్రిందటి మెక్సికో పోటీల్లో ఫుట్‌బాల్ మేధావులను ఆశ్చర్య పరిచిన పెరుగ్వే, కెనడాలు ఓటమిలు పొందాయి.

ఇరాక్ చిన్న దేశం ఖాతార్‌చే ఓడించబడినది. మొరక్కో, అల్జీరియాలు ఆఫ్రికా విభాగములో ఓటమి చెందాయి.



ఫైనలు పోటీలలో పాల్గొను 24 దేశ జట్లు

ఐరోపా విభాగం :-

రుమేనియా : గ్రూపు 1 లో విజేత 1970 తర్వాత తిరిగి ఫైనలు పోటీలో పాల్గొంటుంది. డెన్మార్కు యీ గ్రూపులో ఓటమి పొందింది.

స్వీడన్ : గ్రూపు 2 లో పోలెండు, అల్బేనియాలను ఓడించి విజేత అయింది.

ఇంగ్లాండు : గ్రూపు 2 లో ద్వితీయ స్థానము పొందినది. ఒక్క గోలు కూడా యీ జట్టుకు చేయబడలేదు.

సోవియట్ రష్యా : ఆట స్థాయి తక్కువ అయినను సరియైన పోటీ లేదు. గ్రూపు 3 లో గెల్చింది.

ఆస్ట్రియా : 1982 తర్వాత ఫైనలు పోటీలో పాల్గొంటుంది. గ్రూపు 3 లో రన్నర్స్-అప్ టో నిపోల్ష్కర్ ఆస్ట్రియా విజయానికి కారణం.

ది నెదర్లాండ్స్ : గ్రూపు 4 విజేత. ఐరోపా విభాగములో ఆసక్తికరమైన పోటీలు యీ గ్రూపులో జరిగాయి.

పశ్చిమ జర్మని : 1984 నుండి ఫైనలు పోటీలలో ఆడుచున్నది. గ్రూపు 4 లో ద్వితీయ స్థానము పొందింది.

యుగస్లోవియా : అద్భుత నైపుణ్యము చూపి గ్రూపు 5 లో గెలుపొందింది. స్కాట్లాండ్, ఫ్రాన్స్, నార్వేలపై గెల్పు సాధించింది.

స్కాట్లాండ్ : గ్రూపు 5 లో రెండవ స్థానము పొందినది.

స్పెయి న్ : హంగేరిపై విజయం పొంది గ్రూపు 6 లో ప్రథమస్థానము పొందినది.

ఐర్లాండ్ : మొదటిసారిగాఫైనలు పోటీలో పాల్గొను అర్హత పొందినది. గ్రూపు 6 లో రెండవ స్థానం.

బెల్జియం : 1986 మెక్సికో వరల్డ్ కప్‌లో నాల్గవ స్థానము పొందినది. గ్రూపు 7 లో ప్రథమ స్థానము సాధించింది.

చెకస్లొవేకియా : 1932, 1962 వరల్డ్ కప్‌లో రన్నర్స్ అప్ అయిన యీ దేశం గ్రూపు 7 లో రెండవస్థానం పొందినది.

దక్షిణ అమెరికా విభాగం :-

బ్రెజిల్ : ప్రపంచ ఫుట్‌బాల్ రంగంలో అగ్ర తాంబూలం పొందిన దేశం. యిప్పుడు తన స్థానం కొరకు కష్టపడవలసి వచ్చినది.

యురుగ్వే : 1930 లో ప్రథమ, 1950 లో నాల్గవ ప్రపంచ కప్ విజేతలు. యిప్పుడు ఆట స్థాయి తగ్గినది. అంతేగాక ఆటలో ఎదుటి జట్టుపై ఫౌల్ ఆడుట కనిపిస్తుంది.

కొలంబియా : ఇజ్రాయిల్‌పై గెల్చి అర్హత పొందినది.

ఆసియా విభాగం :-

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ : మొదటిసారిగా ఫైనలు పోటీలో ప్రవేశించినది. గట్టి పోటీలను ఎదుర్కొన్నది.

దక్షిణ కొరియా : చైనాను ఓడించి ఫైనల్ పోటీలో పాల్గొంటున్నది.



యునైటెడ్ స్టేట్స్ : 40 ఏళ్ళ తర్వాత తిరిగి ఫైనల్ పోటీలో పాల్గొంటుంది.

ఆఫ్రికా విభాగం :

ఈజిప్టు : మొదటిసారిగా 56 ఏళ్ళ వరల్డ్ కప్ చరిత్రలో పాల్గొంటున్నది.

కామెరూన్ : అతి చిన్న దేశం. ఫైనల్స్‌లో పాల్గొంటున్నది.

పై 22 జట్లు గాక అతిధి దేశముగా ఇటలీ, 1986 వరల్డ్ కప్ విజేతలుగా అర్జంటీనా యీసారి ఫైనలు పోటీలో ఆడతాయి.

వరల్డ్ కప్ విజేతలు

ప్రపంచ క్రీడారంగంలో జరపబడిన ప్రథమ విశ్వ కప్ పోటీ బంగారంతో చేయబడిన, 100,000 జర్మన్ మార్క్సు అనగా షుమారు 40,000 అమెరికన్ డాలర్ల విలువైన రిమటీ కప్ విజేతలకు లభిస్తుంది. ఈ కప్ సాధించుట కొరకు అనేక దేశాలు ఎన్నో ప్రయత్నాలు చేసాయి.

వరల్డ్ కప్ పోటీలలో బ్రెజిల్ 1958,62,70 లలో గెల్చినది. ఇటలీ కూడా మూడు సార్లు గెల్చింది. యురుగ్వే, పశ్చిమ జర్మని, అర్జెంటీనాలు రెండుసార్లు యీ కప్ గెల్చాయి. 1986 ఫైనలు పోటీ ప్రపంచ జనాభాలో నాల్గవ వంతు తిలకించినట్లు అంచనా.

పోటీ సంవత్సరం	నిర్వహించిన నగరం	విజేతలు	రన్నర్స్-అప్
1930	మాంటివిడియో (యురుగ్వే)	యురుగ్వే	అర్జంటీనా
1934	రోమ్, ఇటలీ	ఇటలీ	చెకొస్లొవేకియా
1938	పారిస్, ఫ్రాన్స్	ఇటలీ	హంగేరి
1942 } 1946 }	రెండవ ప్రపంచయుద్ధము వలన జరగలేదు		
1950	రియోడి జెనీరో, బ్రెజిల్	యురుగ్వే	బ్రెజిల్
1954	బెర్నె, స్విట్జర్లాండ్	పశ్చిమజర్మని	హంగేరి
1958	స్టాక్‌హోం, స్వీడన్	బ్రెజిల్	స్వీడన్
1962	సాంటియాగో, చిలీ	బ్రెజిల్	చెకొస్లొవేకియా
1966	లండన్	ఇంగ్లాండ్	పశ్చిమజర్మని
1970	మెక్సికో	బ్రెజిల్	ఇటలీ
1974	మ్యూనిచ్	పశ్చిమ జర్మని	నెదర్లాండ్స్
1978	బ్యూనస్‌ఏయి ర్స్	అర్జంటీనా	నెదర్లాండ్స్
1982	మాడ్రిడ్	ఇటలీ	ప. జర్మనీ
1986	మెక్సికో	అర్జంటీనా	పశ్చిమ జర్మని

ఉత్తర - మధ్య అమెరికా విభాగం :

కోస్టారికా : ఫుట్‌బాల్ ఆటను అభిమానించే దేశం చిన్న దేశం అయినా ఆటలో ప్రతిభ చూపినది.

1994 వరల్డ్ కప్ పోటీలు యునైటెడ్ స్టేట్స్‌లో జరుగుతాయి. పిలే, బాకన్‌బవర్, మెరడొనా, ప్లాటినీ లాంటి అగ్రగామి ఆటగాళ్ళు వరల్డ్ కప్ పోటీలలో గుర్తించబడ్డారు.

— ముకరమ్

సీరియల్

సూపర్ హీరో

మన్నెం శారద

(గత సంచిక తరువాయి)

ఇంతవరకూ సాగిన కథ-4: అనతికాలంలోనే బిజీ హీరో అయిన విజయేంద్ర కాల్ షీట్ల కోసం నిర్మాతలు పడిగాపులు కాస్తుంటారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు అయిన తల్లి నిఖిలేశ్వరి తన కొడుకు విజయాలు చూసి మురిసిపోతుంటుంది. పోలీస్ కమీషనర్ కూతురు పీయూషను ప్రేమిస్తున్నట్లు విజయేంద్ర తల్లికి చెప్తాడు. కాని తన కూతుర్ని మర్చిపోవలసిందిగా ఆయన హెచ్చరిస్తాడు. నిఖిలకు కాంట్రాక్టరు గోపాలరావుతో వివాహమవుతుంది. భర్త భావాలతో నిఖిల రాజీపడలేకపోతుంది.

అంతే!

చిన్న స్పర్థ వారిద్దర్నీ దూరం చేసింది.

దానికి తోడు నిఖిలని క్వాలిటీ కంట్రోలు ఎ. ఇగా అతను వర్కు చేస్తున్న ఏరియా జ్యూరిస్‌డిక్షన్‌కే వేశారు.

భర్త వర్కు చేస్తున్న స్పాట్‌లో ఆమె సరైన ఇన్‌స్పెక్షన్ చేస్తుందా అన్న చర్చ వచ్చినప్పుడు ఛీఫ్ ఇంజనీరు నిఖిలనే సపోర్టు చేసేడు.

"షి ఈజే సిన్సియర్ ఎండ్ ఆనెస్టు ఆఫీసర్ ఎబియాండ్ రిలేషన్స్. ఆమె అయితేనే గోపాల్రావు వర్క్సు సరిగ్గా ఇన్స్‌పెక్ట్ చెయ్యగలదు" అని ఆయన నవ్వుతూ చెప్పేరు.

* * * * *

నిఖిల ఆ రోజు జీప్‌లో గోపాల్రావు కన్‌స్ట్రక్ట్ చేస్తున్న బ్రిడ్జిస్పాట్‌కి వెళ్ళింది. వర్కు జరుగుతోంది. స్పాట్‌లో గోపాల్రావు లేడు. నిఖిల జీప్ దిగి "టెక్నికల్ అసిస్టెంట్ ఏడి?" అనడిగింది.

"సారే ఇంజనీరు కదా, ఆయనే టెక్నికల్ అసిస్టెంట్ వర్క్‌కి" అని చెప్పేడు మేస్త్రీ.

"మరి అయన లేకుండా పనెలా జరుగుతున్నది?"

"ఇ.ఇ. గారు వస్తే ఆయనతో వెళ్లేరు"

నిఖిల మౌనంగా మెటీరియల్ సేంపుల్స్ తీసుకొని జీప్ ఎక్కి వచ్చేసింది.

లేబ్‌లో పరీక్షిస్తే మెటీరియల్స్ ఎస్టిమేషన్ స్పెసిఫికేషన్ ప్రకారం ఏవీలేవు. నిఖిల ఆ విషయాలన్నీ కూలంకషంగా చర్చిస్తూ ఇ. ఇ.కి, ఎస్. ఇ. కి, సి. ఇ. కి లెటర్స్ రాసింది.

ఇ. ఇ. వెంటనే నిఖిలని పిలిచి ఆ లెటర్స్‌ని విత్‌డ్రా చేసుకోమని చెప్పేడు.

"సారీసర్! కాపీలు అందరికీ వెళ్ళిపోయేయి" అంది నిఖిల.

అప్పటికే ఛీఫ్ ఇంజనీరు అకస్మాత్తుగా గోపాల్రావు పని చేసే వర్క్‌స్పాట్‌కి వచ్చి తనిఖీ చేయడంతో గోపాల్రావు పట్టుబడిపోయేడు. గోపాల్రావుని కాంట్రాక్ట్సు నుండి శాశ్వతంగా బ్లాక్‌లిస్ట్ చేయడంతో నిఖిల- గోపాల్రావుల సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి.

గోపాల్రావు నిఖిల నుండి విడాకులు కోరడం, నిఖిల సమ్మతించడంతో వారిద్దరూ శాశ్వతంగా విడిపోయేరు.

కాంట్రాక్ట్సు వదిలేసేక గోపాల్రావు ఏవేవో బిజినెస్‌లు చేయసాగేడు. ఎంతో డబ్బు సంపాదించేడు. స్టేట్‌లో వున్న డబ్బున్న వారిలో అతనొకడుగా చెలామణీ అవుతున్నాడు. అయినా అతనికి ఏదో వెలితిగానే వుంటోంది. రాత్రులు నిద్రపట్టదు. నిఖిల లొంగుబాటుతనం చూపి ఆమె తిరిగి తన దగ్గరకి 'దేహి' అని రావాలన్నదే అతని ఆశ! దాని కోసమే అతను బ్రతుకుతున్నాడు. నిఖిలని ప్రతి క్షణం గమనిస్తున్నాడు.

8

విజయేంద్ర కారు దమయంతి ఇంటి ముందాగింది.

దమయంతి ముందు కారు దిగి "ఆ ఆకాశంలో దే మా ఇల్లు రండి" అంటూ పైకి చూపించింది.

విజయేంద్ర కారు దిగి ఆ బిల్డింగ్‌పై భాగం వైపు చూసి "ఎన్నో ఫ్లోరు?" అన్నాడు.

"సిక్స్త్ ఫ్లోర్" అంది దమయంతి.

"లిఫ్ట్ వుందా?" అనడిగేడు విజయేంద్ర.

"ఉంది. కాని రోజులో పదిగంటలు పని చేయదు. కాస్సేపు కరెంటుకోత! కాస్సేపు లిఫ్ట్ ఆపరేటర్ వుండడు. రెండు వుంటే లిఫ్ట్ రిపేర్‌లో వుంటుంది. ఎక్కలేరా?" అంది.

ఫర్వాలేదు అన్నాడు విజయేంద్ర ఆమెని అనుసరిస్తూ.

పైకి ఎక్కేసరికి నిజంగానే విజయేంద్రకి ఆయాసం వచ్చింది.

దమయంతి అతనివైపు నొచ్చుకుంటూ చూసి "సారీ హీరోగారూ! చాల అవస్థ పెట్టినట్లున్నాను కదూ! అయినా మార్షల్ ఆర్ట్సులో ధీటైన హీరోగారు అలిసిపోవడమేంటి?" అంది.

విజయేంద్ర చిన్నగా నవ్వేడు.

ఇద్దరూ లోనికెళ్ళగానే ఒక అరడజను మంది పిల్లలు సైజువారిగా ఆమెను చుట్టబెట్టి "భలే! భలే! అక్క విజయేంద్రని తీసుకొచ్చింది!" అంటూ ఎగరసాగేరు.

"ఉష్! మీరిలా అల్లరి చేస్తే ఆయన వచ్చిన దారినే వెళ్ళిపోతారు. మీరాయనకి నమస్కారం పెట్టేరా? కూర్చోమన్నారా?" అంది దమయంతి.

"ఆ మాట మీరనొచ్చుగా!" అన్నాడు విజయేంద్ర. అన్ని మెట్లెక్కి రావడం వలన వచ్చిన అలుపుతో నీరసంగా అన్నాడు.

"భలే కొట్టేరు దెబ్బ!" అంటూ కుర్చీ తెచ్చి వేసిందతనికి దమయంతి.

"ఇది స్వంత ఇల్లా!" చుట్టూ చూస్తూ అడిగేడు విజయేంద్ర.

"ఇలాంటి సిటీలో సొంత కొంప కట్టడానికి నేనేం మీలా హీరోని కాదు" అంది దమయంతి నవ్వుతూ.

"ఏం, ధనాధన్ అంటే కూడ మంచి పేరుంది కదా!"

"పేరు వేరు. డబ్బు గడించడం వేరు. కొందరికి అందం లేకపోయినా గ్లామరున్న నటి అని పేరొస్తుంది. ఆకాశానికి ఎత్తేస్తారు. కొందరు దొరికిన చిన్న పాత్రని అద్భుతంగా చేసినా చూడలేం గ్లామర్ లేదు అంటారు. ఆ రెండో కోవకి చెందిన దాన్ని నేను!

ఎన్ని సినిమాలు చేసేనని కాక ఎంతమంది కరెక్టుగా డబ్బిచ్చేరని అడగండి. ఇది మాయాలోకం. పేరొచ్చాక మన కుక్కకి కూడ ఖర్చుపెడతారు. వాళ్ల చుట్టూ మనం పాత్రల కోసం తిరిగినంత కాలం

పంగనామం పెడతారు. ఈ ఫీల్డు గురించి మీకంత బాగా తెలియకపోవచ్చు. ఎందుకంటే మీరు ఎకాయెకి హీరోగా వచ్చి మొదటి పిక్చర్‌తో నే మొదటి నెంబరు సాధించేసేరు!'' అంది దమయంతి.

''నాకు నిజంగానే మీరు చెప్పిన చాల సంగతులు తెలియవు దమయంతిగారూ! నాకు ఇచ్చినట్లే నిర్మాతలు అందరికీ ఒప్పుకున్న రీతిగా డబ్బు పే చేస్తారని భావించేను'' అన్నాడు విజయేంద్ర.

''మంచి నీళ్ళన్నా ఇవ్వకుండా మెట్లెక్కించి బోర్ కొట్టించేస్తున్నాను. వస్తానుండండి'' అంటూ విజయేంద్ర వారిస్తున్నా వినకుండా వంట గదిలోకి పరిగెత్తినట్లు వెళ్ళింది దమయంతి.

అక్కగారు లోనికెళ్ళగానే అదను చూసుకొని పిల్లలంతా అతని చుట్టూ మూగేరు.

''అంకుల్!'' అన్నాడు అందరిలోకి చిన్నవాడు దగ్గరగా వచ్చి చేతి మీద కొడుతూ.

''నన్నేనా?'' విజయేంద్ర తమాషాగా కళ్ళెగరేసి నవ్వుతూ అడిగేడు.

''నిన్నే! నీ నెత్తి మీద దెబ్బేమయ్యింది?''

''నా నెత్తి మీద దెబ్బా?'' ఆశ్చర్యపోయేడు విజయేంద్ర.

''అవునంకుల్! నిన్న టి. వి. లో కట్టు కట్టుకొని ఉన్నావుగా! అప్పుడే మానిపోయిందా?''

దమయంతి ట్రేలో మంచినీళ్ళు, కాఫీ పట్టుకొని వచ్చి ''నిన్న టి. వి. లో మీ పిక్చర్ వచ్చింది. అందులో విలన్‌తో ఫైటింగ్‌లో మీకు చిన్న దెబ్బ తగిలినట్లు చూపించేరు. అదీ సంగతి!'' అంది నవ్వుతూ.

''అదా! ఛంపేసేరు!'' అంటూ నవ్వేడు విజయేంద్ర.

''కాఫీ తీసుకోండి''.

''ఇప్పుడిదంతా ఎందుకండీ శ్రమ! మీ అమ్మగారిని చూసి వెళ్ళిపోతాను'' అన్నాడు మొగమాటంగా.

''అలాగే చూద్దురుగాని. ముందు కాఫీ తీసుకోండి!'' అంది దమయంతి.

విజయేంద్ర కాఫీ తాగుతుంటే మౌనంగా కూర్చుంది దమయంతి.

అతను కాఫీ తాగడం పూర్తి చేసేక పిల్లల్ని లోనికి వెళ్ళమని హెచ్చరించి ''రండి, మా అమ్మగారిని చూపిస్తాను'' అంటూ పైకి లేచి ముందుకి నడిచింది దమయంతి.

ఆమెను అనుసరించాడు విజయేంద్ర.

గది మూల వున్న పూజా మందిరం దగ్గరకి తీసుకెళ్ళి ''కొంచెం వంగి చూస్తే మా అమ్మగారు కనిపిస్తారు'' అంది దమయంతి.

విజయేంద్ర విస్తుపోయి దమయంతి వైపు చూశా డు.

''మా అమ్మగారు పోయి నాలుగు సంవత్సరాలయింది'' అంది దమయంతి



సూపర్ హీరో

తలవంచుకొని.

"సారీ! అలా చెప్పేరేంటి మరి?" అన్నాడు పూజామందిరంలోని దమయంతి తల్లి ఫోటో చూస్తూ.

"అలా చెప్పకపోతే మీరు మా ఇంటికి రారు" అంది దమయంతి.

విజయేంద్ర మాట్లాడలేదు.

ఇద్దరూ తిరిగి హాల్లోకి వచ్చేరు.

"క్షమించండి, అబద్ధమాడినందుకు. మీతో ఆ స్టుడియోలో ఏం మాట్లాడినా దానికి కల్పనలు జోడయి పత్రికలకి ఎక్కుతాయి. మీరు మీ తల్లిగారిని ఎంతగానో గౌరవించి ప్రేమిస్తారని విన్నాను. తల్లిని ప్రేమించే వ్యక్తులు ఇతర స్త్రీలని కూడ గౌరవంగా చూడగలరనే నమ్మకంతో ఆ విధంగా చెప్పేను" అంది.

"ఎందుకు?" అన్నాడు విజయేంద్ర ఆశ్చర్యంగా.

"నా పక్కన మీరెందుకు నటించనని గణేశన్ గారికి చెప్పించేరు? నేనేం పాపం చేసేనని?" అనడిగింది దమయంతి బాధగా.

"నేను నటించనని అన్నానా?"

"అవును. నా బదులు జయలతని బుక్ చేయమని చెప్పేరట! గణేశన్ గారు చాల మంచి మనిషి. ఆయన మా నాన్నగారికి స్నేహితుడు. ఇప్పుడు గొప్పలు చెప్పాలని కాదు గాని మేమెలా బ్రతికేమో ఆయనకి బాగా తెలుసు. నేనసలు సినిమా నటిని అవుతాననిగాని, అవ్వాలని గాని మా కుటుంబ సభ్యులెవరూ అనుకోలేదు. సినిమా ప్రపంచం గురించి గణేశన్ గారు ఎప్పుడయినా చెబుతోంటే బాలనాగమ్మ కథలా వినేవాళ్ళం. మా నాన్నగారికి వ్యాపారంలో తీవ్ర నష్టం వాటిల్లింది. దాంతో తట్టుకోలేక పోయారాయన. పది మందికి పెట్టడమే కాని యాచించటం తెలీని ఆయన తల్లడిల్లిపోయేరు. ఆ టెన్షన్‌లో ఆయన హార్ట్‌టాక్ వచ్చి చనిపోయేరు. ఇంటికి పెద్ద పిల్లను నేనే! అమ్మ ప్రపంచం ఎరుగని మనిషి! చుట్టాలు పలుకరిస్తే ఎవరి నెత్తికి జిడ్డు అంటుతుందోనని తప్పుకు తిరిగేరు. ఆ సమయంలో మాకు అండగా నిలబడింది గణేశన్ గారే! ఆయన సహాయం చేస్తుంటే ఎంతకాలం తింటాం! చివరికి నేను బాగా యోచించి వేషం ఇమ్మని అడిగేను. మొదట ఆయన విస్తుపోయినా నా నిర్ణయాన్ని అభినందించేరు. వెంటనే తన పిక్చర్లో అల్లరి అమ్మాయి పోర్షను ఒకటి ఇచ్చేరు. నేను బాగా నటించేనని అన్నారు అందరూ! అయితే పేరొచ్చినంతగా వేషాలు రాలేదు. ఇదొక మాయా ప్రపంచం. ఇష్టమైతే డైలాగులు చెప్పలేక పోయినా మరొకరి చేత చెప్పించి నెత్తిన పెట్టుకొంటారు. కాళ్ళు చేతులూ పుల్లల్లా వున్నా సెక్స్ సింబల్ అని ఆకాశానికి ఎగరేస్తారు. ముక్కు లేకపోతే అంటించు కుంటారు. నేను నా డైలాగులు నేనే చెప్పుకుంటాను. విగ్ పెట్టను. హీరోయిన్ వేషమే వెయ్యాలన్న ఆశలేదు. నాలుగు రూకలు రాలే ఏ వేషమైనా నా కిష్టమే! వేదిక లెక్కి లెక్చర్లు దంచి, న్యాయా న్యాయాలు వివరించే చాల మంది ప్రముఖులు తమ క్రింద పని చేసేవారికి డబ్బులు ఎగ్గొట్టే వాళ్ళే!

చెప్పండి, నేను వెనుక ఈ నల్గురి పిల్లల్ని పోషించాలి. కనీసం అండగా వుండే అమ్మకూడ చనిపోయింది. నాకు కార్లు, బంగళాలు, ఏ. సి. గదులు, అద్దాల పడక గదులు అవసరం లేదు. నా బిడ్డల్లాంటి తోబుట్టువులకి అన్నం పెట్టడానికే ఇలా అర్థిస్తున్నాను. నాకు మరో పని చేతనయితే ఈ రంగానికి గుడ్‌బై చెప్పేదాన్ని. సముద్రంలో తిమింగలాలతో పాటు చిదుకు చేపలు కూడ బతుకుతున్నాయి. అలాగే మేము ఈరంగంలో ఎలాగోలా బ్రతకాలని ఆశపడటం తప్పా!"

ఆమె సుదీర్ఘంగా మాట్లాడి అపు చేసి "క్షమించండి పొరబాటుగా మాట్లాడి వుంటే!" అంది.

విజయేంద్ర ఆమె వైపు విస్ఫారిత నేత్రాలతో చూసి, "నేనసలు మీ గురించి ఎవరితో అనలేదు. గణేశన్ గారు డేట్స్ గురించి వచ్చేరు. నేను పి. ఏ. ని సర్దమని మాత్రమే చెప్పేను. నటీనటుల ఎంపికలో నేనెన్నడూ తలదూర్చను. ఇదంతా ఎవరో ఆడిన నాటకం!" అన్నాడు బాధగా.

"నాటకం కాదు. గణేశన్ గారే స్వయంగా నాకొచ్చి చెప్పేరు. నిజాని కిందులో నా పాత్ర ముఖ్యమైనదే కాని హీరోయిన్ కాదు. నాలుగు పాటల్లో, నాలుగు చిరిగిన గుడ్డలు కట్టుకొని, ఎముకల్లేనట్టు ఆడే డాన్సులు నా కిష్టం లేదు. ఏదో నిర్మాత ఇచ్చిన డబ్బులకి మేర కాస్త నటించడానికి అవకాశమున్న పాత్రలు చెయ్యాలన్నదే నా ఆశ! మీ పి. ఏ. స్వయంగా మీరు నన్ను తీసివేసి, జయలతని బుక్ చేయమని చెప్పినట్టు చెప్పి వత్తిడి చేసేడట! అలా అయితేనే మీరు డేట్స్ ఇస్తామన్నా రని అన్నాడట!"

ఆ మాట వినగానే విజయేంద్ర భ్రుకుటి ముడిపడింది.

"ఇందులో నిజానిజాలు నేను తెలుసుకొని మీకు ఫోను చేస్తాను. మీరేం వర్రీ అవ్వకండి. మీరన్నట్టుగా ఈ రంగంలో అందరూ బ్రతకాల్సిందే! వీలయితే ఎవరికయినా బ్రతుకు చూపిస్తాను కాని, ఎవరి బ్రతుకూ తీసేవాడు కాదు ఈ విజయేంద్ర. నన్ను నమ్మండి!" అన్నాడు.

దమయంతి కళ్ళు మెరిసేయి.

"ఒక్క క్షణం!" అంటూ ఆమె లోనికెళ్ళి రాఖీ ఒకటి పట్టుకొచ్చింది.

"ఏంటిది?" అన్నాడు ఆశ్చర్యంగా.

"రాఖీ. నా దగ్గర చాల రోజుల్నుండి పదిలంగా దాచుకొన్నాను. ఇది ఎవరికి బడితే వాళ్ళకి కట్టడం నా అభిమతం కాదు. మిమ్మల్ని చూస్తే ఇన్నాళ్ళకు నాకు సదభిప్రాయం కల్గింది. మీలాంటి తమ్ముడో, అన్నో వుంటే ఎంత బాగుండుననే ఊహ వచ్చింది. ఆ అనుభూతిని మీతో పంచుకోవడానికే ఈ పని చేస్తున్నాను." అంది రాఖీ అతని చేతికి కడుతూ.

తోబుట్టువులు లేని విజయేంద్రకి కూడ ఆ చర్య ఒక వింత అనుభూతికి గురి చేసింది.

అతను పర్సు తియ్యబోతుంటే "వద్దు. మీ మనసులో ఆ స్థానం వుంటే చాలు" అంటూ వారించింది దమయంతి.

అతనెళ్ళి పోతుంటే బాల్కనీలో నిలబడి అలానే చూస్తుండి పోయింది చాలసేపు.

9

"పి. ఏ గారూ!"

"పిలిచేరా సర్!" ఏదో ఫిల్మ్ తాలూకు స్క్రిప్టు చూస్తూ వెనుతిరిగి అడిగేడు ప్రసాద్ విజయేంద్ర వైపు చూస్తూ.


టేప్ రికార్డర్‌లో మర్నాటి షూటింగ్ తాలూకు పాటొక టి సన్నగా వింటూ 'ఊ' అన్నాడు.

ప్రసాద్ దగ్గరగా వచ్చి నిలబడ్డాడు.

విజయేంద్ర కొద్దిసేపు మాట్లాడలేదు.

ప్రసాద్ అతనివైపు అనుమానంగా చూశాడు.

విజయేంద్ర అలాంటి స్థితిలో వుండటం చాల



అరుదు. మాట్లాడితే గలగలా గబగబా మాట్లాడటం లేదా తన పని తాను చూసుకోవడమే అతనికి అలవాటు.

విజయేంద్ర మౌనంగా వున్నాడంటే సీరియస్‌గా వున్నాడనే అర్థం.

నిన్న దమయంతి ఇంటికి అతనెళ్ళిన దగ్గర్నుండి ప్రసాద్‌కి కొద్దిగా అనుమానంగానూ, భయంగానూ కూడ ఉంది. దమయంతి అంత చొరవగా విజయేంద్రని సెట్‌లో కలిసి ఇంటికి కూడ తీసుకెళ్ళిపోగలదని అతనే మాత్రం ఊహించి వుండలేదు. అంత ఏక్సెస్ దొరకదనే అతని ఉద్దేశ్యం. అయితే దమయంతి ఏమైనా చెప్పిందా లేదన్నదే నిర్ధారణ కావడం లేదు. అసలు గణేశన్‌గారు ఈ విషయం దమయంతికి అందవేస్తారా అన్నది కూడ అనుమానమే! ఏమైనా దమయంతి గుంభనం మనిషి కాదు. అంతా ధన ధన లాడించేస్తుందని ప్రతీతి.

"నేను హీరోగా సెటిలయిన దగ్గర్నుండీ మీరే నా పి. ఏ! అవునా?" అన్నాడు విజయేంద్ర కళ్ళు మూసుకొనే.

ప్రసాద్ విజయేంద్రని గమనిస్తూ "అవున్సార్!" అన్నాడు.

"ఇప్పటికే నాకు వంద పిక్చర్స్ దాటి పోయేయి కదూ!"

"వందేమిటి సార్! రెండొందలకి దగ్గర పడిపోతుంటే!"

"అబ్బ! అంటే మీరు నాకు చాల సేవ చేసి వుంటారన్న మాట!"

"ప్రసాద్ ఆ మాటలకి నీళ్ళు నములుతూ, సేవేమిటి సర్, జీతం తీసుకొంటున్నాను. మీ వలన వచ్చగా బతుకుతున్నాను.' అన్నాడు వినయం ఒలకబోస్తూ.

"అలా అనకండి! మీరు చెప్పిన ప్రకారం ఆ రోజు ఆ సెట్‌లోకి వెళ్ళి నటించడం తప్ప నిజానికి వెనుక జరిగే విషయాలు నాకేం తెలుసు! అవన్నీ నాకే తెలిస్తే మీరంటూ వుండరు కదా!" అన్నాడు విజయేంద్ర అదోలా నవ్వుతూ.

ఆ మాటకి ప్రసాద్ బిత్తరపోయినట్టుగా చూశాడు.

"అయ్‌మీన్... మీరు చూడక పోతే... నేను అవన్నీ చూసుకోలేననే! ఇంత సర్వీసుని, శ్రమని అందించి అలసి పోయిన మీకు కొంత విశ్రాంతి ఇవ్వడం ధర్మంగా అనిపించింది నాకు. అందుకే మీకు రావాల్సిన జీతం కాక ఆరు నెలల జీతం మీకు అధనంగా ఇస్తున్నాను." అతని మాట పూర్తి కాకుండానే "అన్యాయం!" అని అరిచేడు ప్రసాద్ గట్టిగా.

"ఏది, ఆరు నెలల జీతం అదనంగా ఇవ్వడమా! పోనీ మీరు చెప్పండి! ఎంతిస్తే బాగుంటుందో!" అన్నాడు విజయేంద్ర చిన్నగా.

"అది కాదు సర్! నాకిప్పుడు రెస్ట్ ఎందుకు? నిజానికి నేనేం అలిసి పోలేదు! నాకెంత వయసని అలిసి పోతాను!" అన్నాడు ప్రసాద్ ఏడుపు గొంతుతో.

"మీకంత అలిసిపోయినట్టనిపించకపోతే ఇంకెక్కడయినా పనిలో చేరండి! నేను కాదన లేదే!" అన్నాడు విజయేంద్ర అమాయికంగా మొహం పెట్టి.

"ఇంకెక్కడన్నానా? ఎవరిస్తారు సార్! మీరు సడెన్‌గా మీ నుండి తొలగించే రంటే అది నాకు బ్లాక్ మార్కు కాదా! నేనేం చేస్తే తీసేశారోనని అనుకోరా! నా గుడ్‌విల్ దెబ్బతినదా! ఈ లోపున నా కుటుంబం– నేను పస్తులుండి..."

"ఏమన్నారు? మీరు, మీ కుటుంబం పస్తులుంటారా? ఎందుకని? అంత తక్కువ సంపాదించేరా మీరు?"

"ఏంటిసార్, ఎన్నడూ లేంది మీరీ రోజు ఇలా మాట్లాడుతున్నారు! నా మీద మీ కెవరో లేనిపోనివి చెప్పేరు సర్! నాకనుమానమే! ఆ దమయంతి ముండ..."

"మిస్టర్ పి. ఏ.! మాటలు మీరుతున్నారు మీరు! ఆ పద్ధతి మంచిదికాదు!"

"అంటే... సార్... అది... అది ఏం చెప్పినా కరెక్టే అంటారా! ఆ గ్లామరు లేని పేడి మొహంది మీ పక్కనేస్తే మీ గ్లామరు దెబ్బతింటుందని నేను చనువు తీసుకొని మీ నోటీసులో పెట్టకుండా ఆవిణ్ణి రిమూవ్ చేయమని చెబితే మీరు నా మంచితనాన్ని గమనించకుండా అది చెప్పిన మాటలు నమ్మి..."

"మిస్టర్ ప్రసాద్‌గారూ! నోరు పారేసుకోవద్దని మిమ్మల్ని మరోసారి హెచ్చరిస్తున్నాను. ఇందాక మీరన్నారు చూడండి. మిమ్మల్ని పనిలోంచి తీసేస్తే పస్తులుండాల్సి వస్తుందని! అలా మీ వలన ఇతరులకి జరుగుతుందని మీరెందుకు యోచించలేదు? నాకు చెప్పకుండా ఆమెని తీసెయ్యమని చెప్పడం సాహసం కాదూ! హీరోయిన్ గ్లామరు మీద బేస్ అయి బతకడం లేదీ హీరో! నిజానికి దమయంతిలాటి సత్తానున్న నటి పక్కన నటించాలని ఆశకూడా వుంది నాకు! ఏది ఏమైనా

సూపర్ స్టార్

శామ్మీ డేవిస్ జూనియర్



నీగ్రో జాతి నుండి వచ్చిన సూపర్ స్టారయిన తొలి వ్యక్తి శామ్మీడేవిస్ జూనియర్. నైట్ క్లబ్ ఎంటర్‌టైనర్‌గానూ, కమేడియన్‌గాను, డాన్సర్‌గాను, ఏక్టర్‌గానూ- ఇలా రకరకాల స్థాయిల నుండి వచ్చాడు డేవిస్.

డేవిస్ తన మూడవ సంవత్సరంలో తొలి పబ్లిక్ పెర్‌ఫార్మెన్స్ ఇచ్చేడు. ప్రస్తుతం డేవిస్‌కి 60 సంవత్సరాలు. నల్లవారు ఎత గొప్పవారయినా తెల్లతారలు వారితో కలిసి తిరిగేవారు కారు.

అయితే ఫ్రాంక్‌సినాత్రా, డాన్ మార్టిన్, పీటర్‌లా ఫోర్ట్ వంటి ప్రముఖులయిన తెల్లతారలతో 1950-1960 మధ్య కాలంలో కలిసి తిరిగిన ఖ్యాతి డేవిస్‌కి చెందుతుంది.

తెల్లతార, తెల్లజాతి స్త్రీ అయిన 'మేబ్రిట్'ని వివాహం చేసుకుని డేవిస్ తెల్లవారిని, నల్లవారినీ అందర్నీ ఆశ్చర్యపరిచేడు. 1954లో కారు ఏక్సిడెంట్‌లో డేవిస్‌కి కన్నుపోయింది. అయినా ఆయన డిమాండ్ తగ్గలేదు. ఆయన 'వైమి?' అనే పుస్తకం రాసిన సందర్భంగా యునైటెడ్ స్టేట్స్ వీకెండ్ పత్రిక కవర్‌పేజీపై ఆయన బొమ్మను ప్రచురించి ఒక ప్రత్యేకమైన ఇంటర్వ్యూ చేసేరు.

భార్య బ్రిట్‌కి డేవిస్‌కి కొంతకాలమైన తర్వాత పడలేదు. పిల్లలు ముగ్గురితో ఆమె డేవిస్‌ని వదలి వెళ్ళిపోయింది. తరువాత డేవిస్ ఆల్టోవైజ్‌గోర అనే డాన్సర్‌ని పెళ్ళి చేసుకొన్నాడు. ఆమెతో 19 ఏళ్లు కాపురం చేసేడు. 1988లో హిప్‌జాయింట్ ఆపరేషన్ అయిన తర్వాతఅంతా డేవిస్ డాన్స్ చేయలేడనుకొన్నారు. అయితే డేవిస్ మాత్రం అద్భుతంగా డాన్స్ చేసి మరోసారి అందర్నీ ఆశ్చర్యపరచేడు. ఇటీవల ఆయన్న చిత్రం "ద అల్టిమేట్ ఈమెట్" విడుదల సందర్భంగా చిత్రంలోని సాటి నటీనటులు ఫ్రాంక్‌సినాత్రా, లిజామినెల్లి, డాన్‌మార్టిన్‌లతో సహా టూర్ చేసేడు.

సూపర్ హీరో

నేనిచ్చిన స్వేచ్ఛని దుర్వినియోగ పరుచుకొంటున్నారు మీరు!"

"ఏం జరిగింది విజయ్!" అప్పుడే లోనికొచ్చిన నిఖిలేశ్వరి కొడుకు మొహంలోకి చూస్తూ అడిగింది.

"చూడండమ్మా. నేనేది చేసినా ఆయన మేలుకే అని భావించి ఇంత కాలం కాస్త చౌరవగానే కాల్‌షీట్లు సర్దే విషయంలో నిర్ణయాలు తీసుకొంటూ వచ్చేను. మీరు కాని బాబుకాని నన్నెన్నడూ 'ఇలా ఎందుకు చేసేవ్' అని నిలవేయలేదు. ఈ రోజు ఎవర్తో చిన్న చిన్న వేషాలు వేసుకొనే నటి తన పబ్బం గడుపుకోవడానికి నా మీద చాడీలు చెబితే బాబుగారు నమ్మేసి నన్ను పనిలోంచి తీసేయాలని చూస్తున్నారు" అన్నాడు ఉక్రోషంగా.

నిఖిల కొడుకు వైపు నిశితంగా చూసి "అలా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకొని దండించడం అంత మంచి పద్ధతి కాదు బాబూ! నేనెన్నడు నీ ఫీల్డు విషయాల్లో జోక్యం చేసుకొని పెత్తనం చేసి ఎరుగను. నాకసలా విషయాలు తెలియవు కూడ. మొదట్నుండీ ప్రసాద్‌గారే అంతా చూసుకొంటున్నారు కదా! ఆయన్ని తొందరపడి తొలగించడం మంచిది కాదేమో ఆలోచించేవా?" అంది మెల్లిగా.

విజయేంద్ర తల్లి వైపు అసహనంగా చూసి "నేను ఏకపక్షంగా నిర్ణయం తీసుకోలేదు అమ్మా! గణేశన్ ఫోను చేసేకనే ఇలా నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది!" అన్నాడు.

ఆ మాటకి నిఖిలతో పాటు ప్రసాద్ కూడ ఆశ్చర్య పోయాడు.

"గణేశన్ గారు ఫోను చేసేరా? ఏమని?" అనడిగింది నిఖిల.

మొట్ట మొదటి సారి సినీరంగానికి తన కొడుకుని పరిచయం చేసిన గణేశన్ గారంటే నిఖిలేశ్వరికి కూడ తగినంత గౌరవం, సదభిప్రాయం వున్నాయి.

"అవునమ్మా. 'నువ్వంటే నాకు చాల ఇష్టం. ఒక హీరోగా కాక కన్నకొడుకుగా నిన్ను మనసులో అభిమానిస్తుంటాను. నువ్వు కూడ నాకు అలానే సహకరించేవు ఇంత కాలం. నువ్వు ఇంత బిజిలో కూడ నాకు కాల్షీట్లు సర్దడానికి ప్రయత్నించడం, సర్దడం నాకెంతో సంతోషాన్ని కల్గించింది. కాని హీరోయిన్ విషయంలో నువ్వు పట్టుబట్టడం నాకు బాధని కల్గించింది. ఇందులో నీ తప్పేం లేదు. నువ్వు నిర్మాతకి టెర్మ్స్ డిక్టేట్ చేయగల స్థితికి ఎదిగేవు. ఎంతో సంతోషం. కాని నేనే... హీరో చెప్పినట్లే అన్నీ చేసే స్థాయికి దిగలేక పోతున్నాను. క్షమించు. పాత వాణ్ణికదా, కొన్ని చాదస్తాలుంటాయి. నేను ప్రస్తుతానికి సినిమా తీసే నిర్ణయాన్ని మార్చుకుంటాను' అని చెప్పేరు. ఆయన మాటలు విన్నాక నేనెంత కృంగి పోయానో తెలుసా! ఈ రోజు నేనీ స్థితికి రావడానికి కారణమైన వ్యక్తికే టెర్మ్స్ డిక్టేట్ చేయడం సాహసం కాదా! చెప్పమ్మా!" అన్నాడు ఆవేశంగా.

ఆ మాటలు విని నిరుత్తరాలయింది నిఖిలేశ్వరి.

విజయేంద్ర తీసుకున్న నిర్ణయంలో ఏమాత్రం అనౌచిత్యం లేదని పించింది. అయినప్పటికి ప్రసాద్‌ని తీసి వేసి ప్రత్యక్షంగా విరోధిని చేసుకునే కన్నా అతన్నొక సారి క్షమిస్తే ఎలా ఉంటుంది! అని కూడ ఆమె యోచించింది. ఇది వరకయితే ఆమె ఎన్నడూ ఏ విషయం లోనూ రాజీపడేది కాదు. ఎందుకో ఒక్కసారి తనని నాల్గురోజులుగా నీరసం ఆవహిస్తోంది. ఒక పక్క కరంచంద్ గాంధీ బెదరింపుగా మాట్లాడటం, మరో పక్క తన భర్తే తన ఓటమిని చూడాలని ప్రతి క్షణం తమని కనిపెట్టి వుండటం– ఇంకో పక్క నమ్మకంగా తమని కనిపెట్టుకొని వుండి, తమ సొమ్ము తింటూనే అనవసరమైన చనువు తీసుకొంటున్న పి. ఏ. – వీరినందరిని చూస్తుంటే ఈ ప్రపంచంలో ఎవరిని నమ్మాలి, అసలు నమ్మదగ్గ జీవులు ఈ భూమిపైన వున్నారా! అనిపించిందామెకు. అలా యోచించగానే ఆమెను నీరసం ఆవహించేసింది ఒక్కసారిగా.

అయినా నిజాయితీనే మనస్థయిర్యంగా నమ్ముకొని బ్రతుకుతున్న ఆమె చిరునవ్వు కొని తెచ్చు కొని "ఇందులో నువ్వంత సీరియస్ కావాల్సిందేముంది విజయ్! పి. ఏ. గారు పెద్దరికంతో మరో వైపు నుండి ఆలోచించడం వలనే ఈ సమస్య వచ్చి పడింది. ఇప్పుడు ఆయనకి నీ నిర్ణయాలు, అభిప్రాయాలూ ఏంటో తెలిసాయిగా! ఇకనుండి నీకు చెప్పందే ఏం చేయరు. సరేనా?" అంది.

విజయ్ అయిష్టంగా తల్లి వైపు చూశాడు.

ఆమె కళ్ళు మూసి తెరచి ప్రస్తుతానికలా చేయక తప్పదన్నట్లు తల పంకించి "మీరేమంటారు పి. ఏ గారూ!" అంది.

"మీ ఇష్టం తల్లీ! మీ మాట ఎన్నడు కాదన్నాను!" అన్నాడు తలదించుకొని.

"సరే వెళ్ళంతి. గణేశన్ గారితో నేను ఫోను చేసి మాట్లాడుతాను" అన్నాడు విజయ్.

ఆ రకంగా పి. ఏ. తిరిగి తన ఉద్యోగంలో నిలబడటానికి మరో అవకాశం దక్కింది.

(ఇంకా ఉంది)

"మరణం" అంటే ఏమిటి?

మరణం అంటే గుండె, ఊపిరితిత్తుల పని నిలిచిపోవడం అనికాక "మెదడు మృతి చెందడం"గా నిర్వచించాలని ఫ్లొరిడాలోని తంపా జనరల్ హాస్పిటల్ ఛీఫ్ కార్డియాలజిస్టుగా వున్న డాక్టర్ రాఘవేంద్ర విజయనగర్ కోరుతున్నారు.


మానవ హృదయకోశ మార్పిడి శస్త్రచికిత్సలు జరపాలంటే... 'మెదడు మృతి' చెందడంతో మనిషికి మరణం ప్రాప్తించినట్టు అంగీకరించడం అవసరమని, దీనివల్ల హృదయకోశం, కిడ్నీ, లివర్ మొదలైన 'పనిచేస్తున్న అవయవాలను' వాటి అవసరం వున్న రోగులకు అమర్చి పలువురి ప్రాణాలను రక్షించడానికి అవకాశం లభిస్తుందని డాక్టర్ రాఘవేంద్ర చెప్పారు.

అమెరికాలో హృదయకోశ మార్పిడి శస్త్ర చికిత్సలు జరపడంలో బాగా పేరుపొందిన అగ్రశ్రేణి వైద్యనిపుణు లలో ఒకరుగా పేరు పొందిన డాక్టర్ రాఘవేంద్ర 1985 జూన్‌లో ఫ్లొరిడాలో జరిగిన మొట్టమొదటి హృదయకోశ శస్త్ర చికిత్సను నిర్వహించారు. ఆ తర్వాత ఇప్పటికి ఆయన ఫ్లొరిడాలో 65 హృదయకోశ మార్పిడి శస్త్ర చికిత్సలు జరిపారు.

ఇండియాలో వైద్యులకు సాంకేతిక పరిజ్ఞానం, మానవశక్తి, నైపుణ్యం... అన్నీ వున్నాయని, వారు తమ రంగంలోని అత్యాధునిక పరిజ్ఞానాన్ని కూడా ఎప్పటికప్పుడు సంతరించుకుంటూ వుంటే వారు ఈ రంగంలో ప్రపంచంలోనే అగ్రగాములు కాగలరని డాక్టర్ రాఘవేంద్ర అన్నారు.

మరణానికి నిర్వచనాన్ని మార్చితే దాని వల్ల వందలాది మంది ప్రాణాలను కాపాడవచ్చునని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. 'మెదడు మృతి' చెందిన ఒక వ్యక్తి తన శరీరావయవాలను దానం చెయ్యడం వల్ల పలువురి ప్రాణాలను కాపాడడం సాధ్యమవుతుందని, ఆ వ్యక్తి దేహంలోని రెండు 'కిడ్నీ'లతో ఇద్దరు రోగులకు, ఒక హృదయకోశంతో మరొక రోగికి, ఒక కాలేయంతో ఇంకొక రోగికి క్రొత్త జీవితాన్నివ్వవచ్చునని ఆయన వివరించారు.

48 ఏళ్ల వయస్సు గల డాక్టర్ రాఘవేంద్ర కర్నాటకలోని హొస్పేట్‌లో జన్మించారు. ఇండియాలో మానవ హృదయకోశ మార్పిడి కార్యక్రమాన్ని ప్రారంభించడానికి తమ నైపుణ్యాన్ని, అనుభవాన్ని సంతోషంగా అందుబాటులో వుంచగలమని కూడా ఆయన చెప్పారు.



గడియారాల గమ్మత్తులు !

అత్యంత ఖరీదయిన జేబు గడియారం

స్విస్‌కు చెందిన ఆడెమర్స్ పిగెట్ కంపెనీ తయారు చేసిన జేబు గడియారాలు అత్యంత ఖరీదయినవట. మార్చి 1987లో ఈ జేబు గడియారం 2,10,000 పౌన్లకు అమ్ముడయింది. ఇది 416 చిన్న భాగాలతో పనిచేస్తుంది. ఒక్కొక్క గడియారం తయారు చేయడానికి ఎనిమిది నుంచి పన్నెండు నెలలు పట్టిందట. దీనిలో ఖచ్చితమైన కేలండర్ వుంది. గంట గంటకి, ప్రతి పదిహేను నిమిషాలకి శ్రావ్యమైన సంగీతం వినిపిస్తుంది కూడా. అంతే గాక చంద్రుని దశలు కూడా చూపిస్తుందట. ధర ఎక్కువయినప్పటికీ దీని కొనుగోలుకు సంవత్సరం నిరీక్షించాల్సి వస్తోందట మరి! ఈ ప్రత్యేకమైన జేబు గడియారాలు రత్నాలు పొదిగిన పెట్టెల్లో వుంటాయట.

అత్యంత పురాతన గడియారం!

ఇష్ సింగ్, లియాంగ్ లింగ్ స్టాన్‌లు క్రీ.శ. 725లో చైనాలో ఎలాగో తప్పించుకుని నిలిచివున్న అత్యంత పురాతనమైన సాంకేతిక గడియారాన్ని పూర్తి చేశారు. ప్రపంచంలో 1386 నుంచీ లేదా అంతకు ముందు నుంచో పనిచేస్తున్న అత్యంత పురాతనమైన గడియారం విల్ట్‌షైర్‌లోని శాలిస్‌బరీ కేతడ్రల్ చర్చిలో వుంది. దీనిని 1956లో పునరుద్ధరించారు. ఇది ఈ రోజుకీ పనిచేస్తోంది. 1335కి ఇంకా ముందుకు వెళితే సోమర్‌సెట్‌లోని వెల్స్ కేతడ్రల్ చర్చిలోని గడియారం పురాతనమైనది. అయితే ఈ గడియారంలో ఇనుము ఫ్రేము మాత్రమే మొదటి నుండి వున్న అసలయినది. ఏడు ముఖాలుగల ఖగోళ శాస్త్ర సంబంధమైన జియోవన్నిడిడోండి యొక్క మోడల్ గడియారం (1348-64) 1962లో పూర్తి చేయబడింది.

అతి పెద్ద గడియారం!

సెంట్ పీయెర్రిలోని కేతడ్రల్ లోని ఖగోళ శాస్త్ర సంబంధమైన గడియారం ప్రపంచంలోని అత్యంత పెద్ద గడియారం. 1865-1868 మధ్య కాలంలో బ్యూవైస్ ఫ్రాన్స్ దీనిని నిర్మించాడు. దీనిలో 90,000 భాగాలు కలిగి, నలభై అడుగుల ఎత్తు, ఇరవై అడుగుల వెడల్పు, 9 అడుగుల లోతు కలిగి వుంది. చైనాలోని కైఫెంగ్‌లో 1088-92లో నిర్మించిన సుసంగ్ గడియారంలో 20 టన్నుల కంచుతో 1/2 టన్ను నీరుపట్టే వలయాకారపు గోళం వుందట. దీనిని 1125 సం.లో బీజింగ్‌కు తరలించారు. ఆఖరుగా 1136 సంవత్సరంలో నలభై అడుగుల ఎత్తైన టవర్ పై ఇది పనిచేసినట్లు తెలుస్తోంది.

అత్యంత ఖచ్చితమైన, ఖరీదయిన గడియారాలు



1955 డిసెంబర్‌లో కోపెన్ హేగెన్ టౌను వుంచడానికై ప్రపంచంలో అతి ఖచ్చితమైన, క్లిష్టమైన ఓల్సన్ గడియారాన్ని పూర్తి చేసారు. 14,000 మించి యూనిట్లుగల ఈ గడియారం తయారుచేయడానికి పదియేండ్లు పట్టిందట. దీని యాంత్రికమైన పనులు 570,000 రకాలుగా పనిచేస్తాయట. దీని దివ్యమైన గమనానికి (ఒకసారి పూర్తివలయాకారంగా తిరగడానికి)25,753 సంవత్సరాలు పడుతుందట. ప్రపంచంలో కల్లా అతి నెమ్మదిగా తిరిగే విధంగా రూపొందించిన గడియారం యిది. ఇంతకు ముందు వున్న ఖచ్చితమైన కాలాన్ని చూపే గడియారాలన్నిటికన్నా యిది ఖచ్చితమైనదట.

బ్రిటిష్ మ్యూజియంలోని థామస్ టామ్‌పియన్ బ్రాకెట్ గడియారం వెల 5,00,000 పౌన్లు.

అతి దీర్ఘకాలానికి నిలిచిన గడియారం కామన్స్ క్లాక్ టవర్ హౌసులో వుంది. 1859 మే 31వ తారీఖు నుండి పనిచేయడం మొదలు పెట్టిన ఈ గడియారం 1977 ఏప్రిల్ 4 వ తారీఖు మధ్యాహ్నం నుండి ఏప్రిల్ 17 తారీఖు మధ్యాహ్నం వరకు అనగా 13 రోజులు మాత్రమే పనిచేయలేదట. 1945లో ఒక పక్షి దీనిపై వాలడంవల్ల ఈ గడియారంలోని నిమిషాల ముల్లు అయిదు నిమిషాలు స్లో అయ్యిందట.

అత్యంత పొడవైన డోలనం

1983లో టోక్యోలోని షిన్‌జుకు ఎన్ ఎస్ భవనంలో హోటోరి టోకెటెన్ కో వారు ఏర్పాటు చేసిన వాటర్ మిల్ గడియారంలోని డోలనం (పెండ్యులం) అత్యంత పొడవైన డోలనం అట. డోలనం పొడవు 22.5 మీటర్లు.

అత్యంత చిన్న గడియారాలు

స్విట్జర్లాండ్‌లోని కోల్‌ట్రి వారు తయారుచేసిన గడియారాలు ప్రపంచంలో అత్యంత చిన్న గడియారాలు. 15 జ్యూవెల్స్‌తో కూడిన ఈ గడియారాలు కేవలం అరంగుళం పొడవు 3/6 అంగుళాల వెడల్పు వుంటాయి. దీని కేసు బరువు 7 గ్రాములట. O

కథల కాణాచి!

సాగరం

సోమయాజుల వెంకటరామమూర్తి



మాధవరావు రామవరం తాలూకా కచేరీలో హెడ్‌గుమస్తా వుద్యోగంలో వున్నాడు. అతడు పనిపాట్లు శ్రద్ధగా చేసుకుంటూ, ఒక్కనాడైనా కాగితముల విషయంలోగాని, సొమ్ము విషయంలోగాని, తకరారులేకుండా తనకి మాట రాకుండా జాగ్రత్తతో మెలగుతూ కాలక్షేపం చేస్తూ వుండడంచేత తన అధికారులకి విశ్వాసనీయుడుగాను, తనక్రింద గుమస్తాలకి గౌరవపాత్రుడుగాను వుంటూవుండేవాడు. రామవరం వూళ్ళోకూడా మాధవరావు పంతులంటే అందరికీ గౌరవమే.

నెల జీతం ఏభై రూపాయలలోనూ ప్రావిడెంటుఫండు రు.3-2-0 (మూడురూపాయిల రెండణాలు), స్టాంపుఖర్చు 0-1-0 (ఒక అణా) పోగా మిగిలిన రు.46-13-0 (నలభై ఆరు రూపాయిల పదమూడు అణాలు) లోనూ కోమటిదుకాణానికి లెక్క ఫైసలు చేసి, ఇంటి అద్దె రు.4-0-0 (నాలుగురూపాయిలు), యితర ఖర్చులు మరి రు.5-0-0. సీతానగరంలోనున్న తల్లికి రు.10లు పంపగా మిగిలినదాన్ని సేవింగ్సు బేంకులో నెలనెలకీ వేస్తూవచ్చి, ఆ రూపాయిలు ఏడాదికొక్కమారు తీస్తూ తనకీ, భార్యకీ, పిల్లకీ ఏడాదికి కావలసిన ఖద్దరుబట్టలు కొంటూ వుండడం అతనికి అలవాటు.

ఒకనాడు ప్రొద్దున మాధవరావు ఎనిమిది గంటలకు ఆఫీసుకువచ్చి తన కుర్చీలో కూర్చుని అప్పుడే జవాను కరీంసాయిబు పోస్టాఫీసు నుంచి తెచ్చిన టపాలు విప్పి చూస్తున్నాడు. అందు ఒక వుత్తరం తన ప్రైవేటు అడ్రసుకు వచ్చినదాన్ని అటూయిటూ తిరగేసిచూచి చదవడం ఆరంభించాడు. ఉత్తరం సగంమట్టుకి చదివేసరికి అతని ముఖకమలం వికసించి, పెదవులమీద మందహాస చంద్రిక ఉదయించింది.

ఆ ఉత్తరం సీతానగరంలో తన తల్లి అన్నపూర్ణమ్మ వద్దనుంచి వచ్చింది. ఉత్తరం రెండుసార్లు చదువుకొని మడచి, తన కోటు లోపల జేబులోవుంచి మాధవరావు ఆలోచన ఆరంభించాడు. పది నిమిషాలవరకూ అలాగే భావసముద్రంలో మునిగివున్న మాధవరావు, సీతానగరం, తల్లి, ప్రయాణము, రైలుఖర్చు, మనియార్డరు ఈ ఆలోచనలుతప్ప ప్రస్తుతాంశములైన ఆఫీసు, టపాలు, కరీంసాయిబు, కాయితాలు, ఈ విషయాలు యావత్తూ మరచిపోయాడు. 'తనను, భార్యను, పిల్లనీ చూడడానికి చాలా ఆత్రుతగా వున్నదనీ, కళ్ళన్నీ కాయలుకాచిపోయాయనీ, కొద్దిరోజుల్లో ఎలాగైనా చూడకతప్పదనీ' తల్లి వ్రాసిన వాక్యాలు పదేపదే మనసులో తరచుసరికి, అతని హృదయంలో ఆనందామృతం పొడముచుండెను. అయితే తల్లి రైలు ఖర్చులకీ, సీతానగరంలో చిల్లర అప్పులు తీర్చడానికీ, ముప్పది రూపాయలు పంపవలెనన్న భావం మనస్సులో వుదయించేసరికి, అతని హృదయంలో ఆనందామృతం ఆవిరిరూపంగా ఎగసి, ఆ స్థానే హృదయంలో దడదడ ప్రారంభమయినది.

ఇంతలో గడియారం టంగుటంగున తొమ్మిది గంటలు కొట్టుసరికి మాధవరావుకి మొదట మేము చెప్పిన భావాలన్నీ మాయమై, ప్రస్తుతాంశములైన ఆఫీసు కాగితాలు, కచేరీ, ఎదురుగా గోడకి ఆనుకు కూర్చుని, మధ్యమధ్య కునికిపాట్లుపడుతూ కవర్లు అంటించుతూవున్న కరీంసాయిబు జ్ఞాపకం రావడంతోనే, తొందరగా ఆఫీసు కాగితాలన్నీ చూసి, జవాబు వ్రాయవలసిన వాటికి బ్లూ పెన్సిలుతో రెండుముక్కలు గోకి ఎక్కువ వ్రాతపనివున్న కాగితాలు వేరే కట్టకట్టి కుర్చీలోంచి దిగ్గున లేచాడు.

సాధారణంగా ఆఫీసు పదకొండు గంటలకి ప్రారంభం అగుటచేత తక్కిన గుమస్తా లెవరూ ప్రొద్దున్న రాలేదు. కాని ఆఫీసు దగ్గరగావుండడంచేత ప్రొద్దున్నే వచ్చి టపాలు చూసి, కొంతపని ఆఫీసులో చూసుకోవడం, మన మాధవరావు పంతులుకి అలవాటు. అతడు కుర్చీలోనుంచి లేచి తన డ్రాయరులోవున్న ముప్పది రూపాయిలు లెక్కపెట్టి, బల్లమీగ నొకమూలనున్న మనియార్డరు ఫారం వొకటి తల్లిపేర వ్రాసి, ఇవతలికివచ్చి కరీంసాయిబు ఆఫీసుకు తాళంవేసి చెవి తనచేతికిచ్చిన తరువాత తిన్నగా పోస్టాఫీసుకి బయలుదేరాడు. అక్కడ తల్లిపేర మనియార్డరుచేసి, గృహోన్ముఖుడైనాడు.

* * * * *

దాదాపు పది గంటలైంది. మాధవరావుపంతులు భార్య కమలమ్మ వంటచేసుకుని, భర్త రాకకు ఎదురుచూస్తూ చావడిలో రాటం పెట్టుకు కూర్చుని దారం తీస్తూంది. కమలా మాధవరావుల నోములపంట, వారి ప్రేమలతలోని ప్రధమపుష్పం, వారి అన్యోన్య ఆత్మల నేడు శీతలమేఘముల కూడికచే జనించిన అమృతధారావృష్టి వారి పెన్నిధానము వారి మురిపెంపుబిడ్డ, వారి చిట్టితల్లియగు ఇందిర తల్లిప్రక్కన కూర్చుండి తన ఖద్దరు చొక్కా జేబులో తల్లివేసిన కందిపప్పు పైకితీసి, బొమ్మరింట్లో వంటచెయ్యడానికి సిద్ధమవుతున్నది. కందిపప్పు లక్కపిడతలో వేసి కొంచెం నీళ్ళుపోసి దానికి ఒక మూతనుపెట్టి ఉఫ్‌ఉఫ్ అని వూది నిరాశాసూచకములగు దృష్టులతో తల్లివైపు చూచి "అమ్మా, అమ్మ గుడగుడ మనదేమి?" అని ముద్దుమాటలతో అడిగేసరికి, తల్లి కమలమ్మకు పట్టరాని నవ్వు వచ్చి లేచి కుమార్తెను ముద్దుపెట్టుకుంది. సరిగా యిలాంటి సమయంలో మాధవరావుపంతులు ఇంట్లో ప్రవేశించాడు. అతడు గుమ్మంలో వుండడంచూచి, తల్లి ఆలింగనములోంచి బలవంతంగా తప్పించుకొని ఇందిర, "నాన్న! నాన్న! నాన్న ఒచ్చేరు" అంటూ గుమ్మంలోకి పరుగెత్తింది. మాధవరావుపంతులు కూతుర్ని ఎత్తుకుని ముద్దుపెట్టుకుని,

"ఇందూ! అమ్మ తిన్నావమ్మా?" అని ప్రశ్నించేసరికి ఇందిర "అమ్మా? అమ్మింకా వుడకలేదు." అని చెప్తూ క్రిందకు తండ్రి చేయి పట్టుకొని తను చేయిపట్టుకోకపోతే తన తండ్రి మాధవరావు నడవలేకపోతాడేమో అన్నట్టు చూపులు మొగంమీద తోపగా ఇన్దిర తన తండ్రిని సావడిలో కుర్చీదగ్గరికి నడిపించుకు తీసుకొనివచ్చింది. మాధవరావు పంతులు భార్యవైపుచూచి, "ఇంకా వంట కాలేదా?" అని అడిగేను. అప్పుడామె "కాకేమి? వంటయి అరగంట అయినది. ఇందు చెప్పినమాట దాని బొమ్మరింట్లో సంగతి" అన్నది. మాధవరావుపంతులు మడతకుర్చీలో కూర్చుని "యివాళ వేగంచేసినట్టుంది వంట" అనెను. కమలమ్మ - "వేగమేది? పదకొండుగంటలు కావచ్చింది. మీకింకా ఆకలివేయడంలేదూ?"

మాధ- "నిన్ను చూడగానే నా ఆకలి మాయమైంది." అని చిరునగవు వ్యక్తపరిచాడు.

కమల-"నన్ను చూడగానే మీకు, మిమ్మల్ని చూడగానే నాకు ఆకలి మాయమైపోతూంటే, ఇక మనకి బియ్యం ఖర్చే లేదన్నమాట, ఇంక నేనూ రేపట్నుంచి పొయ్యిలో నిప్పవెయ్యను."

ఇంతలో మెల్లన కుర్చీలోంచి లేచి మాధవరావు తన కోటును విప్పి కొయ్యకు తగిలించుచుండెను. అప్పుడు అతని భార్యయగు కమలమ్మ "అదేమిటి చొక్కా జేబులో వుత్తరం? ఇవాళ వచ్చినదేనా యేమిటి? ఎక్కడ్నుంచి? అంతా క్షేమమేనా?" అని వరుసగా ప్రశ్నించెను.

మాధ-"ఔను మరిచాను. అయిదారు రోజుల్లో మా అమ్మ వస్తూంది. ఆమె వ్రాసింది."

కమల-" ఏదీ చదవండి."

మాధ -"నువ్వే చదువుకో!" అని అతడా వుత్తరాన్ని భార్య చేతికందిచ్చి యింటిలో స్నానం చెయ్యడానికి ప్రవేశించాడు.

* * * * * * * *

మాధవరావు పంతులు భోజనం ముగించి సావడిలో కుర్చీలో కూర్చొని తాంబూలం సేవిస్తున్నాడు. ఇందిర వుయ్యాల్లో పడుక్కొని నిద్రబోతూంది. కమలమ్మ క్రింద కూర్చొని వుయ్యాలా ఆగిపోయినప్పుడల్లా వూపుతోంది. అప్పుడు వారిరువురికిని (అనగా కమలా మాధవులకు) ఈ క్రింది సంభాషణము జరిగింది.-

మాధ-"ఉత్తరం ఏది? చదివావా?"

కమల-" లెక్క పంపించారా?"

మాధ (కొంచెము నసిగి) "లేదు-" లెక్క పంపలేదని చెప్పిన అబద్ధమే మాధవరావు నసుగుదలకు కారణం అని పాఠకులిదివరకే గ్రహించి వుంటారు.

కమల-"అయ్యో! ఎందుకు పంపారు కారు? పాపం, ఆవిడ మరీ మరీ చూడాల్నుందని వ్రాస్తున్నారు కదా?"

మాధ-"ఆవిడ మనని చూచి అప్పుడే రెండు సంవత్సరాలు కావచ్చింది."

ఇంతలో ఇందిరకు పూర్తిగా నిద్రవచ్చింది.


మాధ-"లెక్క పంపించాలి మరి!"


కమల-"సరే, తెలిసింది. మొన్ననే సేవింగ్సు బ్యాంకులో రూపాయలు తీసి బట్టలు కొనిశారుగా? మళ్లీ జీతం అందితేగాని లెక్కకు వీలులేదు-"

మాధ-" ఎవ్వరినైనా చేబదులడుగుతాను. మళ్లీ రాగానే యిచ్చేస్తాను."

కమల-"బదులా? ఒకర్ని బదులడగవలసినంత అవుసరమేమొచ్చింది? మొన్న పండుక్కి మావాళ్లు నాకు నాగరం కోసమిచ్చిన మూడు కాసులూ పెట్లోనే వున్నాయి. అవి అమ్మేసేయండి. తరువాత జీతం అందిన-" తరువాత మాట కమలమ్మ పైకి రానీయలేదు. లోపలి మాట లోపలికే మళ్లిపోయింది.

అయితే మాధవరావు "తరువాత జీతం అందిన వెంటనే నీ కాసులు నీకు తిరిగి యిచ్చేయాలని- అంతేనా నీవు చెప్పదలచుకొ





న్నమాట?" అని ఆ వాక్యాన్ని పూర్తి చేశాడు.

కమల సంభాషణము మరల్చునుద్దేశముతో, లజ్జిత వదనమై "ఇచ్చినాసరే, ఇవ్వకపోయినాసరే."

ఈ మాటలు వినినంతనే మాధవరావు తన భావాల్ని ఆపుకోలేకపోయెను. అతని ముఖం అప్రయత్నంగా కమల ముఖం వద్దకు ఆకర్షింపబడింది. వాళ్ల యిద్దరి పెదవులూ కలిశాయి. భార్యాభర్తలిద్దరూ అలాగొక అర నిముషం వరకూ ఆనందసాగరంలో తేలివున్నారు. ఇంతలో వుయ్యాల్లో పండుకొని నిద్రిస్తూ వున్న ఇందిర కదిలింది. భర్త మెడను చుట్టుకొని వున్న కమల హస్తములు అప్రయత్నంగానే వుయ్యాలా ఊపడానికి వెళ్లాయి.

మాధ-"కమలా, నేనిందాకా నీతో అమ్మకి సొమ్ము పంపలేదని చెప్పిన మాట అబద్ధం సుమీ! నీ పెదవుల్లో ఎలాంటి మహిమ వుందోకాని, అబద్ధం ఆడిన నా పెదవులు కూడ పవిత్రమైన నిజం పలుకుతున్నాయి. విను! ఇవుడే ఆఫీసు రూపాయలు ముప్పై అమ్మ పేరిట మనియార్డరు చేసి వస్తున్నాను. ఆ రూపాయి లెలాగైనా యివాళ సాయంత్రం లోపల ట్రెజరీలో కట్టాలి. లేకపోతే మాట వస్తుంది. ఎవ్వరినైనా బదులడగటానికి నాకు మనసొప్పిందికాదు. నాదృష్టి

నాగరం

కూడా మీవాళ్లు నీకిచ్చిన మూడు కాసుల మీదే పడింది. అయితే ఈ భావాలన్నీ నానోట వెలువడకముందే నువ్వు నీ కాసులు నాకిస్తానని నాకు మనస్సంకోచాన్ని తగ్గించిన దానివయినావు!"

కమల-" మీరు వన్నవవసరంగా పొగుడుతున్నారు."

మాధ-"భార్యభర్తల ప్రేమ ఆత్మికము సుమా! అట్లుకాకున్న నీ భావములును, నా భావములును అచ్చుగుద్దినట్లు ఏకమగునా? నా భావములు నీ మానస దర్పణంలో ప్రతిబింబితమైనాయి. మన ఆత్మలు పరస్పరము సంభాషించుకొంటాయి."

ఇందిర-నిద్రలో "ఊ! "


మాధ-త్రుళ్లిపడి, నవ్వి "చిట్టితల్లి నిద్రలో కలవరిస్తూంది!"

* * * * * *

నాడు ద్వాదశి లక్ష్మివారము, కమల ప్రొద్దున్న చీకటితోనే లేచి గృహకృత్యములు చక్కబెట్టుకొనుచుండెను. అత్తగారు అన్నపూర్ణమ్మ ప్రొద్దున్న ఏడుగంటల రైలులో వస్తుందని కమలమ్మ నాలుగు గంటలకే మేలుకొని నీళ్ల పొయ్యిలో నిప్పేసి, అత్తగారు వచ్చిన తోడనే ఆమె స్నానానికి అనుకూలంగా వున్నట్లు వేడినీళ్లు కాచింది. పిమ్మట ఆరు గంటలగుట చూచి భర్త మాధవరావుని మేల్కొల్పింది. మాధవరావు పంతులు కాలోచితకృత్యాలు నిర్వర్తించుకుని, రైలు స్టేషను వద్ద తల్లిని కలుసుకుని యింటికి తీసుకు రావడానికి బయలుదేరాడు. ఇంతలో ఇందిర మేల్కొంది. కమలమ్మ బిడ్డకు ముఖం కడిగి, తలదువ్వి, బొట్టుకాటుక తీర్చి, తెల్లని ఖద్దరు చొక్కాను తొడిగి వీధి అరుగుమీద కూర్చోబెట్టి తానును అరుగుమీద కూర్చుంది. ఇంట్లో గడియారం ఏడుగంటలు కొట్టింది. ఆ శబ్దం కర్ణపుటములలో పడినతోడనే కమలమ్మ మనోవీధిని భావపరంపరలు పరుగెత్తాయి. రైలు స్టేషనులోకి వచ్చి నిలబడడం, మూడవ క్లాసు బండిలోంచి అత్తగారు అన్నపూర్ణమ్మ మెల్లగా దిగడం, తన భర్త తల్లి ఎదుట మందహాసాలంకృతమైన ముఖంతో నిలబడడం వారిద్దరూ సామానుతో కూడా బండి యెక్కడం, బండి మెల్లిగా బయల్దేరడం-అటు పిమ్మట కమల భావతరంగాలు నిలిచిపోయాయి. ఆమె ఇందిర నెత్తుకుని వీధిగుమ్మం చివరను నిలబడి వీధికొక వైపునకే ముఖం తిప్పి చూస్తూ నిలబడింది.

పావుగంటలో వీధి చివరను బండి నడిచిన చప్పుడయ్యెను. బండి వారి యింటి వైపునకే వచ్చుచుండెను. దృష్టి నిగుడించి చూస్తూ వుండిన కమలమ్మ, బండిలో తన భర్త అత్తగారగు అన్నపూర్ణమ్మ వుండడం చూచి, "ఇందిరా, మామ్మగారు వచ్చారు చూడు!" అని బండి వైపు చూపించేసరికి, బండిలో మాధవరావుని చూసి ఇందిర "నాన్నగారే! నీకు మాతలురావు, ఏమీరావు!" అన్నది. అన్నపూర్ణమ్మ ఇందిర కపరిచిత యగుటచేత కమల మాటలా బాలకు అర్థం కాలేదు.

బండి గుమ్మంలో నిలబడింది. బండిలోంచి అన్నపూర్ణమ్మ, మాధవరావు దిగారు. గుమ్మంలో పాదం పెట్టడమే తడవుగ అన్నపూర్ణమ్మ కమల చేత నున్న ఇందిరను ఎత్తుకుని ముద్దాడి, "అమ్మా! కమలా, పిల్ల మెతుకు తింటుందా? మాటలు వస్తాయా?" అను ప్రశ్నలకు కమల జవాబు చెప్పిందో లేదోకూడా తెలిసి కొనకుండానే అన్నపూర్ణమ్మ ఇందిరను ముద్దాడి, మరొకమాటు ముద్దాడి, ఇంకొకసారి కొంగున పదిలంగా ముడివేసి వుంచిన మిఠాయి వుండను ఇందిర చేతిలో పెట్టింది. మాధవరావు బండి వాని డబ్బులు లెక్క బెట్టి అద్దె నిచ్చుచుండెను. అన్నపూర్ణమ్మ, కమల, ఇందిర వీరు ముగ్గురును ఇంటిలోనికి ప్రవేశించారు. చావడిలోకి వచ్చి అన్నపూర్ణమ్మ కోడలి నెగా



ఓడిపోయినా విమానం కావాలంటే ఎట్లాగయ్యా?

ఇది ఓ వాగ్బాణం అనుకోండి దీన్ని మరో వాగ్బాణంతో మీరు ఉపసంహరించాలి- ఆ "రిపార్టీ" గుచ్చుకోవాలే గాని బాధించకూడదు. రసభరితంగా వుండాలే గాని అశ్లీలం కొట్టవచ్చి నట్టుండరాదు. కార్డు మీద మాత్రం రాయాలి. ఈ వాక్యం పైన రాసి మీ ప్రతి వాక్యం దాని క్రింద రాయండి. మీ పూర్తి చిరునామా ముఖ్యం. ప్రచురించిన రెంటికి రు. 25, రు. 15 చొప్పున బహుమతి వుంటుంది!- ఈ విషయంలో సంపాదకునిదేతుది నిర్ణయం.

20-2-'90 లోగా అందేలాగా రిపార్టీలు పంపించాలి!

చాలా మంది వెంటనే "రిపార్టీ"ల వర్షం కురిపించారు. కొన్ని మాత్రం ఎంపిక చేసి వేస్తున్నాం. బహుమతులు పొందిన రెండూకాక- మరికొన్ని యిక్కడ వేశాము. తతిమ్మా వారి "వాగ్బాణాలు" స్థలాభావం చేత వేయలేక పోయాం. లాటరీ తీసి కొందరి పేర్లు మాత్రం వేస్తున్నాం! ఒకసారి బహుమతి రాలేదని నిరుత్సాహపడక మళ్ళీ ప్రయత్నించండి.

– ఎడిటర్

దిగా చూసి, "కమలం! నీళ్లు పోసుకును ఎన్నాళ్ళైంది?" అని రహస్యముగా అడుగుసరికి, కమల ఆశ్చర్యమును, సిగ్గును ముఖమునదోపగా, మందహాసము పెదవులమీద తాండవింపగా, మెల్లన "మూడు నెలలు కావచ్చింది" అన్న మాట యింకను పూర్తిగా నోటరాక పూర్వమే అన్నపూర్ణమ్మ, "తల్లికి ఈసారి కొడుకే, నామాట తప్పదు." అనెను. మాధవరావు యింటిలోనికి వచ్చెను. అతడు తల్లి అనిన మాటలు వినియుండినను విననట్లు నటించి, కోటును విప్పి కొయ్యకు తగిలించెను.

కమలమ్మ - "అత్తా, దూరప్రయాణం, చాలా బడలి వుంటారు. వేడినీళ్ళు పెట్టాను స్నానం చెయ్యండి."

అన్నపూర్ణమ్మ - నవ్వుతూ "అప్పుడే వేడినీళ్ళు పెట్టావూ? తల్లీ, నీ కడుపు చల్లగా! నీ కడుపున కొడుకు పుట్టి! నిన్న ఏకాదశి ఉపవాసం రైలులో అయిపోయింది. ఇవ్వాళ ద్వాదశి. ఏముంది? స్నానం చేసి అరగంటలో వంట చేస్తాను. అబ్బాయీ! మధూ! నీ కచేరీ ఎన్ని గంటలకి?" మాధ - "నా కచేరీకి ఏమీ తొందరలేదు. భోజనం చేశాక నిమ్మళంగా పదకొండు గంటలకి వెళ్తాను. కచేరీ దగ్గరగానే వుంది."

తన సామానంతయు సరిగా బండి వాడు దింపాడో లేదో ఒక్కమారు చూచుకొని అన్నపూర్ణమ్మ చంక నున్న ఇందిరను కమల చేతి కిచ్చి, స్నానం చేయుట కింటిలోనికి పోయెను.

ఇందిర - "అమ్మా! ఎవరే?"

కమల - "మామ్మ".

ఇందిర - "అంటే?"

కమల - "అంటేనా? నాన్నగారికి అమ్మ."

ఇందిర - "నాన్న గారికి అమ్మ అయితే నాన్నగారికి అమ్మ పెడుతుందా?"

కమల - నవ్వుచు "నాన్నగారికి పప్పు అన్నం కలిపి, నెయ్యివేసి మీ మామ్మ తినిపిస్తుందనుకున్నావా?" అని బిగ్గరగా నవ్వింది.

తల్లి ఏల నవ్వ వలయునో ఇందిర కర్థముగాలేదు. తల్లి వంట చేయులోపల ప్రక్క గదిలో రాటం పెట్టుకొని దారం తీయునుద్దేశంతో కూర్చుండియుండిన తండ్రి మాధవరావు వద్దకు పోయి ఇందిర కూర్చుండెను. కమల ఇంటిలోనికి పోయి అత్తగారికి వంటకు కావలసిన పదార్థములన్నియు సిద్ధము చేయు చుండెను.

*** *** ***

మాధవరావు భోజనము ముగించి యావలకు వచ్చికూర్చుండెను. కమల నట్టింట పనిపాట్లు చక్కబెట్టుచుండెను.

అన్నపూర్ణమ్మ కుమారుని ప్రక్కనేలపై కూర్చుండియుండెను. ఇందిర తండ్రినోట తమలపాకు లొకటిగా పెట్టుచు, వానిని నమిలిన కొలది అతని నోరెర్రపడుట చూచి ఆశ్చర్యపడుచుండెను. ఇంతలో అన్నపూర్ణమ్మ మెల్లన ఇందిరను తనవద్దకు దీసికొని యొడిలో కూర్చుండబెట్టుకొని, "నాయనా! మధూ! పిల్లతలమీద నాగరం వేస్తే బాగుండదూ?" అనుసరికి మాధవరావు, "బాగుండకేమి? మరి నాలుగైదు నెలలకి ఎలాగైనా చేయిస్తాను. నాగరం చేయిస్తే పిల్లకీ తనకీ కూడ ఉపయోగపడుతుందని వాళ్ల తల్లి కూడ అంది." ఈ సందర్భములో మాధవరావునకు భార్య తనకిచ్చిన మూడు కాసుల మాటయు జ్ఞప్తికి వచ్చినను అతడు ఆ ప్రసంగము కొంచెమైనను తల్లి యెదట నెత్తలేదు.

అన్నపూర్ణమ్మ- "ఇందిరకి నేనొక నాగరం చేయించి పట్టుకొచ్చాను. మంచి నగిషీ, గోపాలకృష్ణుని విగ్రహం, రెండు తులాలెత్తు, సిస్తు రూపాయిలు ఏభై పెట్టి చేయించాను," అను మాటలను నవ్వు మొగముతో నమచు, అన్నపూర్ణమ్మ తన పెట్టె వద్దకు జని కొంగున ముడి వైచిన తాళపు చెవితో పెట్టెను దెరచి అందులో తన బట్టల మధ్యను, డబ్బీలో మూడు కాగితములలో నాలుగు గుడ్డలలో భద్రముగా దాచిన ఆ నాగరమును దీసి కుమారునికి జూపెను. ఇంతలో కమలమ్మ పనిపాట్లు ముగించుకొని, నాగరమును గూర్చి మాతా పుత్రుల సంభాషణ లోపల నుండి యావరకే వినుచుండిన దగుటచే హసితవదనయై, దృష్టలనాతురత చూ పట్టగ భర్త చేత నుండిన నాగరమును తానును చూచుచుండెను.

అన్న- "ఏమి కమలా! నాగరమెలాగుంది? నీకూ, పిల్లకీ వుపయోగం పడుతుందని చేయించి తెచ్చాను. రెండు తులాలెత్తు."

కమల- "నాగరం ఎంతో బాగుంది. ఇలాంటి నాగరమే చేయిద్దామని మీ కొడుకు యత్నపడుతున్నారు. ఆయన యత్నం అక్కరలేకుండానే నేడు నాగరం సంభవించింది. ఇవాళ చాలా సంతోష మైన దినమత్తా!" అనుచు నాగరమును కుమార్తె తలపై నుంచి అత్తగారికి చూపి, "అత్తా! సరిగా కొలపెట్టి నట్టు సరిపోయింది" అనెను. పిమ్మట భర్త వైపు తిరిగి "నాగరం చాలా బాగుందండీ" అని పలికెను.

మాధవరావున కిదంతయూ ఒక కలవలె గానుపించినది. తనపై యింత అభిమానము, ప్రేముడి, వాత్సల్యముగల తల్లికి, తన బిడ్డ యగు నిందిర కొరకు ప్రత్యేకముగ, అదే పనిగ మూడు నూరుల మైళ్ల దవ్వునుండి అభిమాన పూర్వకముగ తన ఖర్చుల నిమిత్తమేర్పడిన సిస్తు రూపాయిలు పెట్టి నాగరము చేయించి తెచ్చిన తల్లికి, ఖర్చులకుగాను ముప్పది రూపాయిలు పంపినందుల కాతడెంతయో గర్వపడసాగెను. తను భార్యకు నాగరము చేయించమని భార్య పుట్టినింటి వారొసంగిన మూడుకాసులకును తల్లి రైలు ఖర్చులకు పోను అనుకొనిన నాగరము అప్రయత్నముగా యింటికి వచ్చుటయేకాక, పవిత్రమగు మాతృదర్శనమును, అమూల్యము, మధురమునగు వాత్సల్యసుధా స్వాదనమును అతనికి కోరని కోరికగా

సంభవించుటచేత మాధవరావు ఆనందసాగరమున నోలలాడుచుండెనని వేరుగా చెప్పవలయునా? తల్లి ఖర్చుల నిమిత్తము పంపిన ముప్పది రూపాయిలకు నాతడెవ్వరికి ఋణస్థుడయ్యెను? మొట్టమొదట సర్కారునకు, పిమ్మట మధ్యాహ్నము తన కమల మూడుకాసులమ్మి సర్కారు ట్రెజరీలో కట్టి యుండుటచే భార్యకు ఋణస్థుడయ్యెను. తన భార్యకు, అర్ధాంగికి, తన్నే దైవమని నమ్మి తోడునీడవలె చరించుచుండిన తన "కమల"కు బాకీపడినచో నెట్టి నష్టమునులేదు. ఇంతకును అనుకొనిన నాగరమయాచితముగ, అప్రయత్నముగ, వాత్సల్యమయియగు తల్లి (అన్నపూర్ణమ్మ) కోడలికి ప్రసాదించియేయున్నదికదా?

మాధవరావు పరిపరి విధముల నాలోచించెను. ఎంత యాలోచించినను అతనికి తనివి తీరలేదు. సౌఖ్యదాయకములగు భావములు గొల్పు సంతోషమునకు మించిన సంతోష మీ ప్రపంచమున నేమున్నది?

ఈలోపున కమల కుమార్తె ఇందిరకు తలకునూనెరాచి దువ్వుచు జడవేయుచుండెను. ప్రేమపూర్వకముగ నత్తగారు తెచ్చిన నాగరమును ఆమె సాధ్యమైనంత త్వరలో ఉపయోగింపనెంచియుండెను. నీలాకాశమున చంద్రోదయ మగు రీతిని ఇందిర కుంతలములపై నాగరము అందమును గొలుపునోలేదో యను తన యాతురము ఆమె మనంబున పెల్లుబ్బి యుండుటయే ఆమె ఇందిరకు అప్పుడే జడవేయుటకు కారణము. ఎన్ని దినములనుండియో నాగరము చేయించుకొనవలయునను తన యభీష్టమును భగవత్ప్రేరణముచే ప్రేమపూర్వకముగ దీర్చిన అత్తగారికి మనంబున

నాగరం

వేయిసారులు నమస్కరించుచుండెను.

జడ వేయుట పూర్తియైనది. నాగరమిందిర తలపై అందముగ మెరయుచుండుట జూచి కమల సంతోషమునకు మీరలేకుండెను. ఆమె ఇందిరనుద్దేశించి "చిట్టితల్లీ, నాగరం మామ్మకి చూపించి, జేజేపెట్టు" అనినంతనే ఇందిర తన కోమల హస్తముల జోడించి ప్రతి దినమును తన తల్లి దేవునకు పూజగావించునపుడు తానును ప్రక్కను నిలువబడి తల్లివలెనే నమస్కరించుట కలవాటుపడినదగుటచే తన తండ్రి తల్లియుగు అన్నపూర్ణమ్మకు చక్కగా నమస్కరించెను. అది చూచి అన్నపూర్ణమ్మ ఆపుకొనెదమన్నను ఆగక పొరలివచ్చుచుండిన ఆనందభాష్పములతో రెండింటిని మాత్రమిందిర తలపై రాల్చి, తక్కినవాటి నతికష్టముపై మరల్చుకొని మనుమరాలగు ఇందిరను రెండుచేతులనెత్తికొని, "తల్లికి వేయేళ్లాయుస్సు! కన్నతల్లికి తమ్ముడు పుట్టి!" అని దీవించి మనుమరాలినసేకసార్లు ముద్దాడెను.

* * * *

మాధవరావు రాత్రి పదకొండు గంటలపుడు పడకగదిలో మంచముపై కూర్చుండి యుండెను. వేరొక మంచముపై ఇందిర నిదురించుచుండెను. కమలమ్మ ఇందిరను జోకొట్టుచుండెను.

మాధ - నీ ఋణము మా అమ్మ తీర్చినది. నేను నీకు బాకీపడిన మూడుకాసులకును మారుగ నీకు నాగరము వచ్చినది.

కమల - (తలవంచుకొని) ఆత్మలభేదముగుచోట ఋణమెక్కడిది? మీకును నాకును భేదములేదే!

మాధ - (చిరునగవుతో) నిజమేకాని, నీ ఋణము పూర్తిగా తీరలేదుసుమా! ఏలయన మూడు కాసులలో నీకు నాగరము వచ్చుటయేకాక నాకు అమూల్యమును, శీతల వర్షపాతమువలె హృదయసీమను చల్లజేయు జాలినదియును, ఆనందదాయకమునునగు మాతృసందర్శనము లభించినది. దీని వెల భావాతీతము. గణింపరానిది. అందుచే నీ ఋణమీజన్మమున తీర్చజాలనేమో!

కమల - ఈ ఋణము జన్మ జన్మములకును తీరకుండునుగాక! జన్మ జన్మములకు మన మొకరినొకరనుసరించి జీవనమును గడుపుదుము.

మాధ - సాధ్వియన నీయట్టిది!

కమల - పొగడ్తలకు నేనెంతమాత్రము తగను!

ఉద్యోగరీత్యా దూరదేశమున నున కుమారునిగాంచు నుద్దేశముతో మనసెంతయో ఉవ్విళ్లూరుచుండి మనమరాలికి కానుకగా బంగారు నగనొకదానిని జేయించి రైలు ఖర్చులకు సుతునివద్దనుండి ద్రవ్యమును దెప్పించుకొని కన్నుల కరవుదీర కుమారుని కుటుంబము నెప్పుడు కాంచెదనా యని యాతురమున, తాను పయనముగావించిన రైలుబండి కంటె వేయి మడుంగులు శీఘ్రగతిని తన కంటె నెంతయో ముందుగవచ్చిన మనోధృక్కుల మాధవరావుని బలముగను జూచుచు, తన భౌతిక దేహము ప్రయాణమొనర్చుచుండిన రైలుబండి మందగతికి తట్టుకొనుచు వచ్చి ఎట్టకేలకు రామవరములో పడిన అన్నపూర్ణమ్మ యభిమానమును, భర్తకానందదాయకమును, గౌరవనీయమునగు రీతిని తనకు పుట్టినింటి వారొసంగిన మూడు కాసులను నిరాటంకముగ నిర్మలమానసముతో, ప్రతిఫలమపేక్షింపక భర్తకొసంగిన కమల ప్రేమమును, ఈ రెంటిలోనే యది గాఢతరమో పాఠక సోదర సోదరీమణులే యూహింతురుగాక! ఈ రెంటికిని గల భేదమే వాత్సల్యమునకు ప్రేమమునకును గల భేదము. ఒకటి కారుణ్యమయుడగు నీశ్వరుడు భక్తులయెడ జూపునది. యింకొకటి సమానులగు నిరువురి పరస్పరానురాగము. ఒకదానికి అర్హానర్హ విచక్షణము కావలయును. ఇంకొకటి అకారణము, అప్రయత్నము, అయాచితము - ఒకటి కాలానుకూలముగనేతెంచెడి శీతల వర్షధార, మరియొకటి సంతతమును శీతలతనొసంగెడి మందమలయానిలము.


(1927వ సం. ఏప్రిల్ నెల 3వ తేదీ ఆంధ్రపత్రికనుంచి)

చుంకీ లక్కీ



త్రిదేవ్ చిత్రంలో రావలసిన అవకాశం చేజారిపోయిన చుంకీకి లక్కీగా ఆ చిత్ర దర్శకుడు రాజీవ్‌రాయ్ దర్శకత్వంలో తయారవుతున్న మరో చిత్రం 'విశ్వఆత్మ'లో ఛాన్సు చిక్కిందట. త్రిదేవ్‌లో నసీరుద్దీన్‌షా, సన్నీలతో పాటు చుంకీ నటించాల్సి వుండగా చుంకీకి బదులు జాకీష్రాఫ్‌కు అప్పుడా అవకాశం వచ్చింది. ఇప్పుడు జాకీష్రాఫ్ నటించేందుకు ఒప్పుకోక పోవడంతో చుంకీని, ఆ పాత్ర వరించింది.

ఎంతైనా చుంకీ లక్కీఫెలో అంటున్నారుకాని మరి నసీర్, సన్నీలతో పోటీ పడినటించగలడా లేదా అన్నదే సంశయమట. లెట్స్ వెయిట్ అండ్ సీ....!



గుర్ర ర ర ర్ ర్
ఆఫీసుల్లో "గురక" బాబులు
కవిమిత్ర
ఇవాళ జీతాల్రోజు కాదుకదా! స్వీట్లు తెచ్చారు... ఏమిటీ విశేషం?!...
ఇంతకు ముందు... నా "గురక" విని బాసొచ్చి చీవాట్లేసేవాడు....... ఇప్పుడొచ్చిన కొత్త బాసుకి చెవ్వు డుంటు...
FILE
ఏమయ్యా ఆఫీసులో ఏంటా గురక... ఇవతల వాళ్ళేమైనా నిద్రపోవాలా వద్దా?!...
URGENT
అప్పన్నా! ఆ జగన్నాథం టేబుల్ క్లీన్‌గా వుందిం వర్క్ కంప్లీట్ చేసుకున్నాడా?!
కాదండీ... ఆయనగారి గురకకి ఫైల్సన్నీ ఎగిరి కిందపడ్డా యండీ...
ఇక్కడ 'జూ' ఎప్పుడు పెట్టార్రా?
'జూ' నా... పాడా! అది గవర్నమెంట్ ఆఫీసు!
గుర్రర... గుర్రు...ర గుర్రర
గుర్రర గుర్రర
ఏంటండీ మీరు ఆఫీసుకి రాగానే గురకపెట్టి నిద్రపోతారు...?!
నిద్రలో గురకపెడతానని ఇంటి దగ్గర అసలు నిద్రపోనివ్వడం లేదోయ్ మా ఆవిడ...
...గుర్రర
హెడ్ క్లర్క్
జి. గురకారావు
అట్టే కుక్కని పెంచుకోడమా పాడా... మావారే... ఆఫీసులో గురకపెట్టి నిద్రపోతార్లే... ఆ అలవాటే ఇక్కడ కూడా వచ్చింది...
గుర్రర
గుర్రర

సీరియల్

శత్రుసంహారం

లల్లాదేవి

(గత సంచిక తరువాయి)

ఇంతవరకూ సాగిన కథ-23: వైమానికదళ పైలెట్ రాహుల్ తన తల్లి, భార్య కారు ప్రమాదంలో మరణించటానికి సంబంధించిన వివరాలు సేకరించే సందర్భంగా దుండగులను ఎదుర్కోవలసి వస్తుంది. దుండగులచేతి నుంచి కూతురు సుషమ్నను కాపాడుకొని ఒక అనాధాశ్రమంలో చేరుస్తాడు రాహుల్. కారవెల్లీ విమాన ప్రమాదానికి సంబంధించిన క్రూబాక్స్‌లోని ఇండికేటర్‌ను ఎలాగైనా సంపాదించమని అలయన్స్ సంస్థ అధినేత దేవీప్రసాద్-కైలాష్ చద్దాను కోరతాడు. అనాధాశ్రమం నడిపే యశోదమ్మను మచ్చిక చేసుకొన్న ఇబ్రహీం ఉంపుడుకత్తె కనకదుర్గ-సుషమ్నను పెంచుకొనేందుకు తీసుకువెళ్లిన వాళ్లయింట్లో పని మనిషిగా చేరి పాపను ఎత్తుకు వెళ్లేందుకు పథకం వేస్తుంది.

"నేను లేకుండానే మీరు యింత భారీ కార్యక్రమం నిర్వహించాలనుకోవటం చాలా దారుణం. ఇది మిత్రద్రోహం. మీరిద్దరూ కలిసి నన్ను బాధపెట్టారు" అన్నాడు చెన్నుడు.

జుబిలీ హిల్స్‌లో ఛద్దా కట్టించిన యింటికి దూరంగా కూర్చుని ఏ వంకనించి ముందుకు పోవాలని ఆలోచిస్తున్నారు రాహుల్ పీయూష! అయితే వారు యింటినించి బయలు దేరే ముందుగా చెన్నుడుని తమతో రమ్మని ఆహ్వానించ లేదు.

ఎప్పుడు వచ్చాడో ఎలా వచ్చాడో తమతో పాటుగా వచ్చాడు. ఒక ఎత్తయిన రాతి మీద కూర్చుని వారు పథకాన్ని రూపొందిస్తున్నారు. ఆ సమయంలో ఇహ ఉండబట్టలేక వారి ఎదుటకు వచ్చాడు చెన్ను. వారు ఆశ్చర్యంతో తలమునకలయ్యారు.

"నువ్వెలా వచ్చావు?" అని అడిగాడు రాహుల్.

"మనసుంటే మార్గం ఉండకపోదు భాయ్" అంటూ వచ్చివారి ప్రక్కన మరో ఎత్తయిన రాతి వేదిక మీద తిష్టవేశాడు చెన్నుడు.

"చెన్నా! నువ్వు ఈరోజే కదా హాస్పటల్ నించి డిశ్చార్జి అయివచ్చావు. నీకు విశ్రాంతి చాల అవసరం అని చెప్పాడు డాక్టర్! అందుకే నీకు తెలియకుండారావాలనుకున్నాం" అంటూ మిత్రుడికి సంజాయిషీ యిచ్చాడు రాహుల్! చెన్నుడు కోపంగా చూచాడు.

"మిత్రుడు ఆపదలో వుంటే ఇంట్లో కూర్చుని విశ్రాంతి తీసుకోగలననుకున్నావా? రాహుల్! చిన్నతనంలో మన యిద్దరం కలిసి చదువుకున్నాం. ఇప్పుడు నువ్వు గొప్పవాడివి అయినా ఒకరికొకరు ప్రాణంగా ఉంటున్నాం. నువ్వు ఆపదలో ఉంటే నేను ఉన్నట్టు కాదా!"

"ఇంతలో నన్ను వేరు చేసి ఎందుకాలోచించావు. నేను స్వార్థపరుణ్ణి అనుకున్నావా? ఈ ఆపదనించి నువ్వు బయటపడకుండా నాకు నిద్ర పడుతుంది అనుకున్నావా? నువ్వు ఈ ఆపదనించి బయటపడటానికి నా ప్రాణమయినా యిచ్చేందుకు సిద్ధంగా ఉన్నాను భాయ్!

నువ్వేపొరపడుతున్నావు!" అన్నాడు చెన్నుడు.

అతని సిన్సియారిటీ రాహుల్ గుండెల్ని తినేసింది. అతని కళ్ల వెంట నీరు వచ్చినంత పని అయింది.

"సరే! నువ్వు కూడ యిప్పుడు మాతోనే ఉంటున్నావు" అన్నాడు.

"అలారండి దారికి మనమిప్పుడేం చెయ్యాలి"

"ఆ యింటి మీద మనమిప్పుడు దాడి చెయ్యాలి"

"మన పాపాయి ఆ యింటిలో ఉందా?"

"కాదు కెమికల్ వెపన్స్‌ని ధ్వంసం చెయ్యాలి"

"అందువల్ల మనకేమిటి ప్రయోజనం"

"ఒక సైనికుడుగా నువ్వు ఆలోచించగలిగితే నీకు అర్థమవుతుంది. చెన్నా! శత్రువుల బలం ఆయుధాల్లోనే ఉంటుంది. వాటిని ధ్వంసం చేయగలిగితే వారి బలం తగ్గిపోతుంది. మన సత్తా. వాళ్ళకి అర్థమవుతుంది. వారు రెచ్చిపోతారు. ప్రతీకారం కోసం తొందరపడి ఏదో ఒక తప్పు చేస్తారు. ఆ తప్పే వాళ్ళని పట్టియిస్తుంది" అంటూ వివరించాడు రాహుల్.

"సైన్యంలో పని చేస్తున్నావు కదా! ఆలోచనలు వంటపట్టాయి"

"యిప్పుడు మనం కెమికల్ వెపన్స్ తయారవుతున్న ఆ యింటిని ధ్వంసం చెయ్యాలి. అందుకు పథకం ఆలోచించాలి"

"ఈ మాత్రం దానికి ఆలోచనెందుకు పదండిపోదాం" అన్నాడు చెన్నుడు.

"వాళ్ళ బలం నీకు తెలియదు. ఏ మాత్రం పొరపాటు జరిగినా ప్రాణాలు పోతాయి. వాళ్ళు క్రూరులు. నిర్దయగా కాల్చి చంపేస్తారు. సైతాన్ దళం గుండెకాయలాంటి చోటు మీద దాడి అంత సులభం కాదు" అంది పీయూష.

చెన్నుడు మరో వగారు ఆవంకకు పరిశీలనగా చూసాడు.

భవనం చుట్టూ ఎత్తయిన కొండ రాళ్ళ మీద ఆయుధాలు పట్టుకున్న సైతాన్ దళం సభ్యులు యమభటుల్లా కనిపిస్తున్నారు.

అది చూచి గుండెకాలిపోయింది. "నిశవ్" అన్నాడు చెన్నుడు. అంతసేపూ చెప్పినమాటలు ఆ క్షణంలోనే మర్చిపోయాడు. రాహుల్ దూరంగా కనిపించే దృశ్యాన్ని నిశితంగా పరిశీలిస్తున్నాడు.

ఒకరికొకరు పిలుచుకుని సాయం అంది

చుకొనేంత దూరంలో సాయుధులైన గార్డులు నిలబడి వున్నారు. భవనం చుట్టూ కొండలు ఎత్తుగా వున్నాయి. మూడు వంకల నించి మనుషులు రావాలంటే గార్డుల దృష్టిలో పడి పోవడం తప్పనిసరి.

నాలుగవ వైపున రోడ్డు ఉంది. ఆ వైపు వాహనాలు కూడా నడుస్తాయి నిరాఘాటంగా! కాని రోడ్డు పొడవునా గార్డులున్నారు. రోడ్డు మలుపు తిరిగే చోటున ఒక చెక్‌పోస్టు వుంది. దాని ముందు ఒక వ్యాన్ నిలిపి ఉంది. చెక్‌పోస్ట్‌లో నలుగురు గార్డులున్నారు.

ఒక వ్యక్తి వచ్చిపోయే వాహనాలను పరిశీలిస్తున్నాడు. మరో ఇద్దరు వరండాలో కూర్చున్నారు. మరొక వ్యక్తి రోడ్డుకి మరోవైపున నిలబడి చెక్‌పోస్ట్‌లో జరిగే ప్రతి కదలికను పరిశీలించేందుకు వీలుగా నిలబడి ఉన్నాడు.

ఒక వాహనంలో వచ్చి చెక్‌పోస్ట్ దాటగలిగితే భవనంలోకి ప్రవేశించే వరకు ఎవరూ అనుమానించే అవకాశాలు లేవు. కాని అక్కడ చాలా పకడ్బందీ అయిన పద్ధతిలో రక్షణ ఏర్పాటు చేయబడింది. అది దాటి రావడం అసాధ్యమనిపిస్తోంది.

మరో దారి నుంచి రావడం జరిగే పని కాదు. మిగిలి వున్నది ఒకే ఒక దారి! రాహుల్ మరో వంకకు నడవడం ప్రారంభించాడు.

అతని అభిప్రాయమే మిటో అర్థం కాక పోయినా వారిద్దరూ అనుసరించారు. పెద్ద పెద్ద బండ రాళ్ళ మధ్యగా నడిచి రోడ్డు మీదకు చేరుకున్నారు. దూరం నుంచి ఒక వ్యాన్ చెక్‌పోస్ట్ వైపుగా వస్తూ కనిపించింది. అదే మంచి అవకాశం అని భావించాడు రాహుల్!

వ్యాన్ అమిత వేగంగా తమవైపు దూసుకు వస్తోంది.

"సిద్ధంగా ఉండండి" వారిద్దరిని హెచ్చరించాడు! తొక్కిపట్టిన స్ప్రింగ్‌లలా సిద్ధంగా వున్నారు ముగ్గురూ.

క్షణ క్షణం వాహనం దగ్గరవుతోంది!!

*** *** *** *** *** ***

"ఆంటీ! చీకటి పడింది కదా! మనం పపా దగ్గరకు వెళ్లిపోదామా?" అని అమాయకంగా అడిగింది సుషుమ్న.

"ష్! అరవకు. ఇంట్లో అందరూ నిద్రపోవాలి!" అంది దుర్గ!

"ఉష్ష్! అందరూ నిద్రపోవాలి కదా మరి" అంటూ లేతపెదవుల మీద అడ్డుగా చూపుడువేలు ఉంచుకుని అనుకరించింది సుషుమ్న. పాపాయి ప్రతి కదలిక ఒక అద్భుతమయిన అనుభూతిని అందిస్తోంది. ఆ పసిపాప స్పర్శతో, సహచర్యంతో కనకదుర్గ మనస్సుమీద కరుడుకట్టిన పొరలన్నీ తేలిపోతున్నాయి.

"పాపా! ఈమిక్కీమౌస్ ఎప్పుడు



దగ్గరే ఉంచుకుంటావా?"

"అవును ఆంటీ! ఇదంటే నాకు చాలా యిష్టం"

"ఎందుకట అంత ప్రేమ దాని మీద"

"పపా నాకు దీన్ని కొనియిచ్చారు"

"ఇది నాకు యిచ్చేస్తావా?"

"ఇంటికి తీసుకుపొండి ఆంటీ! మీకే యిచ్చేస్తాను"

"తెలిసైనదానివే! షరతుకూడా పెడుతున్నావన్నమాట"

"పపాని చూడాలని ఉంది నాకు"

"మమ్మీని చూడాలని లేదా!"

"మమ్మీగారిని లేరు కదా చనిపోయారు ఆంటీ!" కనకదుర్గ గుండెలో కలుక్కుమంది. ముద్దులొలికే ఆ పసిపాపకు తల్లిలేకపోవటం సృష్టికే ఒక లోపంగా అనిపించింది.

"పపా ఒక్కరే ఉన్నారా?"

"తన్వి ఆంటి కూడా ఉన్నారు. చెన్నుడు అంకుల్ ఉన్నారు. నాతో దోబూచులాట పెట్టుకున్నారు. నేనే గెలిచాను" అంది కిలకిల నవ్వుతూ.

పాప ఒక్క క్షణం బాధని మర్చిపోయి నవ్వింది. అదే మంచి సమయం అనిపించింది!

"యిండికేటర్ ఎక్కడ దాచిపెట్టారమ్మా!?"

శత్రుసంహారం

"అందరూ దాని గురించే అడుగుతున్నారు ఆంటీ! నాకేమి తెలియదు."

"ఆర్ యూ ట్రూ!?"

"గాడ్ ప్రామిస్ ఆంటీ! నన్ను యింటికి తీసుకుపోతారా?" పాప కన్నుల్లో తిరిగి భయం కన్పిస్తోంది.

"తీసుకుపోతానమ్మా! ష్యూర్! ష్ ష్ అరవకు ఎవరో వస్తున్నారు" పాప కన్నులు త్రిప్పి చూసింది.

ఆ వంక నించి ఎవరో వస్తున్నారు. అడుగుల చప్పుడు దగ్గర అయింది.

"చీకటి పడింది. చలిగాలి సోకితే పాపకు జలుబు చేస్తుంది. లోపలకు రండి" అని హెచ్చరించింది యింటావిడ.

పాపను తీసుకుని ఆమె వెంట నడిచింది దుర్గ!

వారిద్దరి సాన్నిహిత్యం చూసి స్థిమిత పడింది. భోజనాల దగ్గర కూడ పాప ఇది వరకటిలా ఉదాశీనంగా కాక ఉత్సాహంగా కనిపించింది. ముణగదీసుకొని కూర్చోవటం పోయింది.

ఏదో నూతనమైన స్ఫూర్తి కన్పిస్తోంది. పసి వాళ్ళు ఒకరికికాకపోతే మరొకరికైనా లొంగిపోతారు. అది చాలా సహజం. అసలు సంగతి ఊహించలేక ఆవిడ చాల సంతోషించింది.

కనకదుర్గ సాయంతో మాట దక్కించుకోగలనని అనుకుంది. యశోదమ్మగారు అంతా మంచికోసమే చేస్తారు.

సంపూర్ణమైన విశ్వాసంతో పెందరాడే నిద్రపోయింది.

"ఆంటీ ఇంకా ఎంతసేపు ఉండాలి"

"ష్ ష్ అరవకు ఎవరైనా వింటారు" పాప అరచేయి నోటికి అడ్డుగా పెట్టుకుంది. పన్నెండు ఎప్పుడు అవుతుందా అని ఇద్దరు ఎదురుచూడడం ప్రారంభించారు. గంట గడిచింది.

గడియారం ముల్లు వంక ఏకాగ్రంగా చూస్తూ టిక్కు టిక్కు శబ్దాన్ని మనసంతా నింపుకోవటంతో పాపకు నిద్రవచ్చేసింది. దుర్గ వొడిలో వాలిపోయింది.

గడియారం వంక చూస్తూ తండ్రిని చేరే మధుర క్షణం గురించి ఆలోచిస్తూ అలాగే నిద్రలోకి జారిపోయింది. ఒడిలో నిద్రపోతున్న పాప ముద్దు ముఖం దుర్గ ఆలోచనల్ని ఛేదిస్తోంది.

ఆమె ఊర్పులు దుర్గ పొట్టమీద నులి వెచ్చగా తగులుతున్నాయి. పదిహేను సంవ

త్సరాల వయసులో విధివంచితురాలై పోయిన ఆమె అంతర్యంలో ఎన్నడూ లేని విచిత్రభావాలు నిద్ర లేచాయి. పాపాయి బుగ్గలు ఆమె పొత్తికడుపు మీద సుతారంగా తాకుతున్నాయి.

అదొక మధురానుభవంలా ఆ విధి వంచితురాలి ఆత్మని నిద్రలేపింది. తన దురదృష్టాన్ని తలుచుకుని దుఃఖాశ్రువులు చెంపల మీదుగా జారుతున్నాయి

పసివాళ్ళకి విశ్వాసం కలిగించగలిగిన ఏకైక ప్రాణి తల్లి! ఆ భావన ఆమె గుండెల్లో దూరి తినేస్తోంది దారుణంగా!

"నాకే ఒక బిడ్డ ఉండి ఇంత ప్రేమగా, విశ్వాసంగా ఒడి చేరితే?" అన్న ఆలోచన ఆమె గుండె గోడల్ని తుఫాన్‌లా తాకింది. ఆ ఆలోచన ఆమె అంతర్యంలో సుళ్లు తిరిగి చెలరేగింది.

"ఇంత విశ్వాసంతో ఒడి చేరి నిద్ర పోయిన ఈ బిడ్డని మోసగించాలి కదా?" అనుకున్నప్పుడు మనసు ఎడారిలా అయింది.

పన్నెండు గంటలు కొట్టటంతో ఉలికి పడి చూచిందామె. పసిదాన్ని భుజాల మీదకి ఎత్తుకుని గది నుంచి వరండాలోకి వచ్చింది. ఇంటిలో అందరూ నిద్రపోతున్నారు. మెట్లు దిగివచ్చి వెనుక పెరటి తలుపు తెరచుకుని తోటలోకి వచ్చింది.

పగలు తయారు చేసుకున్న పథకం ప్రకారం ఆ ఇంటి కాంపౌండ్‌వాల్ మీదుగా రోడ్డు మీదికి చేరుకుంది.

వీధులు నిర్మానుష్యంగా వున్నాయి.

పాపాయి భుజాల మీద తలవాల్చేసింది. మెలకువ రాలేదు. తనకోసం అమ్మలాంటి దుర్గ వచ్చిందన్న విశ్వాసం ఊర్పుల్లో నింపుకుని హాయిగా నిద్రపోయింది. ఇప్పుడాపాపని ఇబ్రహీంకి అప్పగించాలి.

అతనికి యజమాని దగ్గర తగ్గిపోతున్న విలువ పెరగాలంటే అదొక్కటే దారి. కాని అలా చేయటానికి మనస్కరించలేదు. పాపని అతనికి అందించాక యింక తన ఇష్టమంటూ ఏమీ ఉండదు.

ఇబ్రహీంకి కావలసింది ఇండికేటర్! అది ఎక్కడుందో తెలియని పాపని అతని కోసం బలి పెట్టవలసిన అవసరం లేదు. కనకదుర్గ ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చింది.

తనకు ఎన్నడూ అందవనుకున్న అనుభవాలను అందించింది పాప. మాటల ద్వారా, స్పర్శ ద్వారా తనలోని తల్లిని మేల్కొలిపింది.

తనలో విస్తరించి వున్న ఎడారిని మాయామోహితంగా కొద్ది క్షణాలు పూలవనంగా మార్చింది. అందుకు ప్రతిఫలంగా ఈ పాప ప్రాణాలను రక్షించి తీరాలనుకుంది.

ఇబ్రహీంకి ఇచ్చిన వాగ్దానం నెరవేరాలంటే ఇండికేటర్ సంపాదించి అతనికి ఇవ్వాలి! అందుకోసం పాపను బలిపెట్టాల్సిన అవసరం ఏముంది?

ఇబ్రహీం సందువైపు కాకుండా మరో వైపు నడుస్తోంది. దుర్గ! పాపాయి లేత చేతులు ఆమె మెడను కావలించుకున్నాయి.

ఆ స్పర్శ ఆమె మనసుని మంత్రముగ్ధం చేస్తోంది.దుఃఖభాజనమైన జీవితంలో ఓ చిరు దరహాస రేఖని సృష్టిస్తోంది.

*** *** *** **** **** **

కాంతి వంతంగా వెలుగుతున్న దీపాలు మరింత దగ్గర అయినాయి. రోడ్డుకి అడ్డంగా నిలబడి చేతులెత్తి అరుస్తోంది పీయూష! బాగా దగ్గరయ్యాక కీచుమనే శబ్దంతో వ్యాన్ ఆగిపోయింది.

డ్రైవర్ కారులోంచి తల బయటకు పెట్టి చూశాడు.

"ఎవరు నువ్వు!? బ్రతకాలని లేదా?" అని అడిగాడు.

"బ్రతకాలనే వుంది. కాని మా అన్న చంపేస్తున్నాడు"

"ఏం చేస్తున్నాడంటావు?"

"తాగొచ్చి చితకబాదుతున్నాడు"

"ఓహో! ఆకేసా? నిన్ను కొట్టటానికి వాడికి చేతులెట్లా వచ్చాయ్. కుందనం బొమ్మలా వున్నావు?" అంటూ డ్రయివర్ సీటు దిగివచ్చాడు. అతను కాక వ్యాన్‌లో మరో ముగ్గురున్నారు.

వారు కూడా వెనుక డోర్ తీసుకుని దిగివచ్చారు. వ్యాన్ మీద పెద్ద అక్షరాలతో రాసి వుంది. "కెమికల్స్!" దాని మీద ఎర్ర రంగుతో డేంజర్ మార్కింగ్‌లున్నాయి.

చెట్టు చాటునించి అది పరిశీలించాక తన పని మరింత సులభమైపోయిందని గ్రహించాడు రాహుల్! చెమ్మడిని హెచ్చరించాడు. ఇద్దరూ ముందుకి కదిలి వ్యాన్ లోపలకు చేరుకున్నారు. అద్దంలోంచి చూస్తున్నారు.

"అమ్మాయి బొమ్మలా వుంది భాయ్" అన్నాడొకడు. సైతాన్ దళం నలుగురూ ఆమె చుట్టూ చేరారు. శరీరాన్ని తాకి మరీ మాట్లాడుతున్నారు.

"అన్నయ్యతో నీకెందుకు? మాతో వచ్చెయ్యి! పువ్వుల్లో పెట్టి చూచుకుంటాం"

"అవును. పువ్వుల్లో పెట్టి చూచుకుంటాం"

"మీరంతా మగాళ్లు కదా నాకు భయం బాబు!" అమాయకంగా అంది పీయూష.

"మగాళ్లంటే భయమెందుకూ ?" ఒకడు పళ్ళికిలించాడు.

"ఏమైనా చేస్తారేమోనని" మరింత వెర్రి పుచ్చిలా మొహం పెట్టింది.

"చేస్తే చేస్తాం. తప్పేముంది" ఒకడు ఆమె చెయ్యి పట్టుకున్నాడు.

"డ్రయివర్ బాబూ! నన్ను కాపాడవూ?" మిత్రభేదం ప్రారంభించింది.

"చేతులు వదిలిపెట్టండి" డ్రయివర్ అదిలించాడు. "మాతో వస్తావా?" గోముగా అడిగాడు. తల ఊపింది.

"నీతో వస్తాను. వ్యాన్‌లో ఎక్కించుకుంటావా?"

"వ్యాన్‌లో ఏమిటి? నా భుజాల మీద ఎక్కించుకుంటాను. రాపోదాం" అంటూ తన అనుచరులకి సైగ చేశాడు.

వారు ఆమెను వొదిలిపెట్టేశారు. డ్రయివర్‌తో కలసి వస్తోంది పీయూష.

నవ్వితే సక్సెస్!



హిందీ చిత్రసీమలో అదృష్టవంతురాలెవరయ్యా అంటే మాధురీదీక్షిత్‌ట. తన నవ్వుచూసి జనాలు పడిపోతున్నారంటోంది మాధురి. గత ఏడాది నుంచి యిప్పటి వరకు మూడు చిత్రాలు (రెండు సిల్వర్ జూబిలీలు, ఒకటి గోల్డెన్ జూబిలీ) విజయం సాధించాయి. ఈ చిత్ర విజయానికంతటికీ తన నవ్వే కారణమంటోంది దీక్షిత్. అది కూడా నిజమేనని ఒప్పుకుంటున్నారు సినీరంగ ప్రముఖులు. నవ్వితే విజయం పొందిన మాట వాస్తవమే గాని ఏడిస్తే మాత్రం యింతే సంగతులన్నమాట....! మాధురి కాబట్టి తన చిత్ర విజయాలకి వెనుకవున్న రహస్యమేమిటో బయట పెట్టింది కాని మరొకరు బయటపెడతారంటారా? ఏమో.... ప్చ్....!

"గెట్ రెడీ!" చివరి సారిగా హెచ్చరించాడు రాహుల్.

వ్యాన్ లోపల వున్న సల్ఫ్యూరిక్ ఆసిడ్ సీసాని ఒక చేతిలోకి తీసుకున్నాడు. సిట్రిక్ ఆసిడ్ కల సీసా మరో చేతిలోకి తీసుకున్నాడు.

చెన్నుడు మరో ఆసిడ్ సీసా రెండు చేతులతో బిగించి పెట్టుకున్నాడు. సైతాన్‌దళం సభ్యులు ముగ్గురూ డోర్ దగ్గరకి వచ్చారు. వారి దగ్గర ఆయుధాలు సిద్ధంగా వున్నాయి. వాటిని ప్రయోగించే అవకాశం రాలేదు. "మూవ్" అన్నాడు రాహుల్.

మెరుపులా ఇద్దరూ కదిలారు.

ఆసిడ్ బాటిల్స్ వారి తలలమీద భళ్ళున బ్రద్దలయ్యాయి. శరీరాల మీద యాసిడ్ ఆవహించింది. పొగ వస్తోంది. వెర్రి కేక పెట్టి ముగ్గురూ వొరిగిపోయారు రోడ్డుమీదికి. స్పృహ కోల్పోయారు.

ఆ కేకలు విని తల త్రిప్పి చూచాడు డ్రయివర్! అప్పటికే గాలిలోకి డైవ్ చేసింది పీయూష! గుండెలు చెక్కలయ్యేలాతాకింది. డ్రయివర్ ఒరిగిపోయాడు. అతని దగ్గరున్న ఐడెంటిటీ తీసుకుని శరీరాన్ని రోడ్డు ప్రక్కకులాగి తిరిగి వచ్చింది పీయూష!

రాహుల్ డ్రైవింగ్‌లో కూర్చున్నాడు. మిగిలిన యిద్దరూ వెనుక డోర్ దగ్గర సిద్ధంగా కూర్చున్నారు. వ్యాన్ ముందుకు కదిలింది. కొద్ది నిముషాల్లో చెక్‌పోస్ట్ మలుపు దగ్గరకు వచ్చారు.

గార్డు ఎదురు వచ్చాడు. ఐడెంటిటీ చూపగానే గేట్లు తెరచుకున్నాయి. భవనం వైపుగా వ్యాన్ దూసుకు వస్తోంది. దారిపొడవుగా ఉన్న గార్డులు తప్పుకుని దారి ఇచ్చారు. వ్యాన్ భవనం ముందుకు వచ్చి నిల్చిపోయింది. గార్డులు ఎక్కడివారక్కడ నిలిచిపోయి రెప్పవాల్చకుండా చూస్తున్నారు. పీయూష క్రిందికి దిగలేదు.

డ్రయివింగ్ సీట్లోకి వచ్చి కూర్చుంది.

వెనుక తలుపులు తెరుచుకుని రాహుల్ చెన్నుడు క్రిందికి దిగారు. అన్‌లోడ్ చేయటానికి సిద్ధపడుతున్నట్లుగా వారు పాకింగ్‌లు

శత్రుసంహారం

సర్దటం ప్రారంభించారు.

ఒక గార్డు దగ్గరగా వచ్చాడు. "ఏ గది తలుపులు తీయాలి" అన్నాడు.

"కెమికల్స్ తీసుకువచ్చాం" అన్నాడు రాహుల్ తడుముకోకుండా!

"అయితే నెంబర్ టూ తాళాలు తీస్తున్నాను రండి" అన్నాడు సైతాన్ గార్డు.

"నంబర్ త్రీకూడా తియ్యాలి" రాహుల్ హెచ్చరించాడు.

"గ్రెనేడ్స్ కూడా తీసుకువచ్చారా?"

"అవును" అన్నాడు రాహుల్! "హేండ్ త్రో గ్రెనేడ్స్" అన్నాడు మళ్ళీ.

"అయితే నంబర్ త్రీకాదు. నంబర్ సిక్స్! తాళాలు తీస్తున్నాను. నా వెంట రండి " అంటూ ముందుకు సాగాడు. ఆరు నంబర్ గది తాళాలు తీశాడు. తనే ముందుగా లోనికి వెళ్ళాడు.

అదేమిటో తెలియకుండా ఒక పాకింగ్ పట్టుకుని రాహుల్ చెన్నుడు అతన్ని అనుసరించవచ్చారు. ఆ గది నిండా హేండ్ త్రోగ్రెనేడ్స్ పాకింగ్‌లు నింపి ఉన్నాయి. రాహుల్ వాటి ఆచూకి అంత త్వరగా తెలుసుకోగలిగినందుకు లోలోపల చాల సంతోషపడిపోయాడు.

"అవునూ! మీరు యూనిఫాం వేసుకు రాలేదేం?" అని అడిగాడు సైతాన్ గార్డు.

"ఒకసారి నా వంకచూడు" అన్నాడు చెన్నుడు. అతను ఆ వైపు తిరిగాడు.

"యూనిఫాం లేకుండా ఎలా వచ్చారు?" గన్ బారల్ అతని గుండెలకి ఆనించాడు.

"మేము సైతాన్‌దళం కాదు కదా!"

"అయితే ఎవరో చెప్పు. లేకపోతే కాల్చేస్తాను."

"నీ బొంద నువ్వేం కాల్చుతావు? నీ పని అయిపోయింది" అన్నాడు చెన్నుడు. మరుక్షణంలో అతని తల మీద పెద్ద బరువు పడింది. నిశ్శబ్దంగా నేలమీదికి ఒరిగిపోయాడు.

"నాకు యూనిఫాం లేదంటావా ఫూల్! నీ యూనిఫాం నా యూనిఫాం కాదా?"

అంటూ అతని యూనిఫాం తీసి తను వేసుకుని వెలుపలకు వచ్చాడు. అతని ఆయుధం చేతపట్టుకున్నాడు.

అక్కడ అనేక కారణాల వల్ల లొంగిపోయిన శాస్త్రవేత్తలు చాలా మంది పని చేస్తున్నారు. హాలులోకి వచ్చి వారందరికీ విన్పించేలా కేకపెట్టాడు చెన్నుడు. "మరి కొద్ది క్షణాల్లో ఈ భవనం పేలిపోతుంది. అంతా పారిపోండి" అని గొంతు చించుకుని అరిచాడు.

శాస్త్రవేత్తలు అంతా పరుగులు తీశారు. గార్డులు కకావికలు అవుతున్నారు. హాలులో ఉన్న మెయిన్ ఆన్ చేశాడు చెన్నుడు. డేంజర్ అలారం మ్రోగటం ప్రారంభించింది.

దాంతో పరిస్థితి అంతా భయంకరంగా తయారయింది. ఎవరికి వారు ప్రాణాలు ఉగ్గపట్టుకుని పరుగులు తీశారు. సైతానుదళంలో కొందరు పిశాచాల్లాంటి మనుషులున్నారు.

తమ శత్రువు ఎక్కడున్నాడో ప్రమాదం ఎటు వైపు నించి వస్తోందో తెలిస్తే వారు ఎదుర్కొంటారు. కాని ఆ వివరం తెలియక పోవటంతో అందరి పరిస్థితి అయోమయంగా తయారయింది.

కొంత మంది గార్డులు ప్రాణరక్షణ కోసం భవనంలోకి పరుగెత్తుకొచ్చారు. వారందరు హాలులోకి చేరుకున్న తరువాత అన్ని శృంకలా తలుపులు బిగించి వెలుపలకు వచ్చాడు చెన్నుడు.

"భాయ్! అంతా సిద్ధం అయింది. నీదే ఆలస్యం" అన్నాడు.

ఇద్దరూ వ్యాన్‌లోకి చేరుకున్నారు.

ముందుకు సాగుతూ ఉండగా ఒక హేండ్ త్రోగ్రెనేడ్ లివర్ లాగేసి నంబర్ సిక్స్ రూంలోకి విసిరాడు రాహుల్! అది భయంకరమయిన శబ్దంతో బ్లాస్ట్ అయింది.

ఆ గదిలో స్టోరులో ఉన్న ప్రేలుడు వస్తువులు అన్నీ అగ్నికీలల్ని అందుకున్నాయి. జూబిలీ హిల్స్ పగిలిపోతున్నాయా అన్నంతగా భయంకరమయిన శబ్దం విన్పించింది.


చెక్‌పోస్టు దాటి వస్తూ దాని మీదకి ఒక బ్లాస్టరిలీజ్ చేశాడు రాహుల్. క్షణాల్లో అది కూడా ధ్వంసం అయింది.

వ్యాన్‌ని నగరం వైపుగా అమిత వేగంగా నడుపుతోంది పీయూష.

"పోలీస్ కంట్రోల్ రూంకి పోనివ్వు" అన్నాడు రాహుల్.

దేవి ప్రసాద్ స్వర్గం కూలిపోతున్న శబ్దాలను ఎవరో దరిదాపుల్లోని వారు విన్నారు. పోలీసు కేంద్రానికి సమాచారం అందించారు. ఆ వార్త అందుకుని హడావిడిగా బయలుదేరుతున్నాడు కమీషనర్!

నేరుగా ఆయన గదిలోకి వెళ్ళి ఎదురుగా



కూర్చున్నాడు రాహుల్!

"బ్లాస్టింగ్ గురించి సమాచారం వచ్చిందా?"

"అవును వచ్చింది అక్కడికే పోతున్నాను. ఆ సంగతి మీకెలా తెలుసు?"

"మేము చేసిన పని మాకు తెలియకుండా ఉంటుందా?" అన్నాడు చెన్ను.

"ఇతనెవరు?" కమీషనర్ కనుబొమ్మలు ముడిపడ్డాయి.

"నా మిత్రుడు"

"అతను చెప్పేదేమిటి?"

"అవునుసర్!" జరిగిన సంగతి అంతా వివరించాడు రాహుల్.

"మీరెందుకు యింత సాహసం చేశారు?"

"సర్! ఈ నగరంలో ఉన్న సైతాను దళం ఈ దేశానికి శత్రువులు. మన బోర్డర్స్ అవతల వున్న శత్రువులకన్నా వీరు చాల భయంకరమయిన శత్రువులు. ఒక సైనికుడుగానే వారి మీద పోరాడాలనుకుంటున్నాను. అందుకోసమే దాడి చేశాను.

నేను మౌనంగా ఉన్నా వారు నన్ను విడిచిపెట్టరు కదా!"

"యిండికేటర్ ఆచూకి తెలిసిందా?"

"ఇంకా తెలియదు. తెలుస్తుందనే ఆశ కూడా లేదు"

"ఇదంతా ఎవరు చేస్తున్నారు?"

"నిజంగా మీకు తెలియదా?"

"కొందరి మీద అనుమానాలున్నాయి. వారిని పట్టుకునే అవకాశం అంటూ వస్తే నేను ఎవరినీ లెక్కచేయను. ఒత్తిడులకి లొంగను"

"మీకు అంత శక్తి ఉందా?"

"కోరిక తీవ్రతని పట్టి శక్తి కూడా వస్తుంది. అయినా నా వెనుక యింత డిపార్ట్‌మెంట్ ఉండగా మీరెందుకు నన్ను అనుమానించాలి"

"మీ డిపార్టుమెంట్ ఆ రోజు యిబ్రహీంని కటకటాల వెనుక నిలబెట్టగలిగిందాసర్! మీ డిపార్టుమెంట్‌లో అతని కోసం పనిచేసే వారు చాలా మంది ఉన్నారు" అన్నాడు రాహుల్ ఆవేశంగా!

"అతను అంటే ఎవరో .నాకు చెప్పు"

"మహాదేవి అలయెన్స్ ప్రొప్రయిటర్ దేవి ప్రసాద్"

"అతను చాలమంచివాడని చెప్తారు చాల మంది"

"గొర్రెలు కసాయివాణ్ణే నమ్ముతాయి. అతను నరమాంసం రుచి మరిగినపులి"

"ఈ విషయాన్ని నువ్వు ప్రూవ్ చెయ్యగలవా?"

"సాక్ష్యాధారాలతో సహా పట్టి యిస్తాను"

"నీవు అలా చేయగలిగితే నా డిపార్టుమెంట్ నీకు పూర్తి సహకారం అందిస్తుంది. ఇట్స్‌మై ప్రామిస్" అన్నాడు కమీషనర్!!

(ఇంకా వుంది)

బొమ్మల పజిల్



వ్యాఖ్య పోటీ ఫలితాలు

బహుమతి పొందిన వ్యాఖ్య

"ఇదిగో! మీరు రెండర్థాల పాటలు రాయడం మానకపోతే, యీ దండంతో...!"

"అయ్యా! ఆగండి! తమరు ప్రొడ్యూసర్ అయితే అలాగే స్వస్తి చెపుతా!" -కూనల రామకృష్ణ (రాజమండ్రి)

"వేటూరి గారూ! ఈ పచ్చడి బండ మీద ఒక పాట రాయండి. మంచి సంగీతం వాయిస్తా"

"చక్రవర్తి గారూ! నమస్కారం. ఆ పని మాత్రం చేయలేను. మహిళాలోకం నన్ను పచ్చడి చేస్తుంది." -కూచిమంచి రాజశేఖరం (కొత్తపేట)

వేటూరి: చక్రవర్తి గారూ! మీరు ఇంట్లో పచ్చడి నూరుతున్నారని ఎవరితో చెప్పను గానీ, నన్ను వదిలెయ్యండి స్వామీ. -సాయి జ్వాల (నూజివీడు)

రాస్తానండీ బాబూ మీకు నచ్చేబాణీ!

చేస్తాననకండి ఆ బండతో నాకు బోణీ! -కె.సి. బాబు (నెల్లూరు)

రాక్-యన్-రోల్ పాతబడిందని రోలు-రోకలి పాటలు

పాడిస్తారా? చిత్తం అవే వ్రాస్తాను.

-ఆర్.ఎన్.కె. మూర్తి (మచిలీపట్నం)

లక్కీ పేర్లు:

రహమాన్ (శ్రీకాకుళం), ఉజ్వల ప్రసాద్ (రామవరం), పరస రాధాకృష్ణ (తాళ్లపూడి), మరో మహర్షి (కాకినాడ), బి. మోహనరావు (ఏపురుపాళెం), గొడవర్తి సూర్యమోహనరావు (ముగండ), వెలగా ప్రసాదరావు (తెనాలి), టి.వి. కృష్ణమోహన్ (విజయవాడ), గొట్టాపు దుర్గారావు (గోపాలపురం), ఎమ్.స్వయం ప్రభ (రాజమండ్రి).

ఈవారంలో మీయోగం

16-2-1990 శుక్రవారం మొదలు 22-2-1990 గురువారం వరకు

మేషం: ఆదాయమున్నది. వ్యాపారమయితే మేలే, కొందరు ఆశించిన విధంగా 'ట్రాన్స్ఫర్' జరుగవచ్చు. కొందరు గృహ మార్పిడి చేయనున్నారు. కొందరకు ఆరోగ్యం కుదుటబడుతుంది. స్త్రీలకు: అప్రయత్న ధన లబ్ధి, వాహన సౌఖ్యం.


వృషభం: సభా మర్యాదయున్నది. పుష్కలంగా ధన వసతి యున్నది. బంధు మిత్రులు బహుదూరాన్నుండి రాగలరు. కుటుంబ సభ్యులతో గొడవలు రావచ్చు, లేదా వస్తు సామాగ్రి పోవచ్చు. స్త్రీలకు: బంధువుల రాక, మిత్ర సమాగమం, రాజకీయంగా మేలే. అప్పుల బాధ తప్పని వారమే.

మిథునం: శుభసమయం. పదిమందిలో పేరు ప్రతిష్టలు రానున్నవి. కళాసాహితి రంగాన చక్కని అవకాశాలు రానున్నవి. వ్యాపార రీత్యా, అలా యిలా తిరిగే సమయంలో బహు జాగ్రత్తగా ఉండాలి. స్త్రీలకు: ధనలబ్ధి, ఆదాయ వృద్ధి, ఆరోగ్యమందు వృద్ధి, గ్రహించాలి.

కర్కాటకం: సుప్రసిద్ధుల పరిచయం ఏర్పడనున్నది. బంధు మిత్ర సమాగమమున్నది. ఉత్తరాల మూలంగా పలు విషయాలు గ్రహిస్తారు. క్రొత్త వ్యాపారం మొదలెట్టాలనుకొన్నారా మేలుగాదు. వారాంతం కొంచంగా అనుకూలం. స్త్రీలకు: చుట్టపక్కాలను గూర్చిన చర్చలు.

సింహం: మీ యత్నాలు అన్నీ సానుకూలమవుతాయి. మీరు, ఎంతోకాలంగా సాగించే వ్యాపార మందు మేలున్నది. ఇటీవలి 'మీ చిత్రం' సరిగానే లాభదాయకమయిందిగా! స్త్రీలకు: ధనలబ్ధి, ఆదాయవృద్ధి, సర్వవిధాలా అనుకూల సమయం, ఒక వేళ కొందరకు ఉద్యోగమేరావచ్చు.

కన్య: ఇంటా బయటా ప్రసిద్ధి ఏర్పడనున్నది. గౌరవాధిక్యతలో ఏ మాత్రం లోటు రాదు. వ్యాపారమందు యోగ సమయమే. 'చదరంగం' క్యారంసు ఆటలందు నేర్పరులు చక్కని అవకాశాలు పొందనున్నారు. స్త్రీలకు: అధికాదాయం, ప్రజ్ఞావంతుల కలయిక, గ్రహించండి.



తుల: ఎవరేమనుకొన్నా ముఖ్యంగా యింటిలోని వారనుకొన్నా, సినీరంగాన చాకచక్యం ప్రదర్శించాలనుకొన్నా, వారమంతా యోగదాయకమే. కృషి లోపం లేకుంటే సర్వవిధాలా మేలే. స్త్రీలకు: ఆటల్లో ప్రావీణ్యత గల వారికి బహుమతి ప్రదానం!

వృశ్చికం: రాజకీయ రంగాన మీకున్న గౌరవం అధికమవుతుంది. మీరు 'పత్రికాధిపతు'లయిన మరీ మేలు. అప్పులుంటే శ్రమించి, రాబట్టుకోండి. ఎలాగైన శ్రమపడక తప్పదు. స్త్రీలకు: నూతన వాహనానుకూలత, బంధు సమాగమం.

ధనుస్సు: ఉద్యోగించు వారికి, పత్రికా రంగాన శ్రమించు వారికి, ఆట పాటలందు, ప్రావీణ్యత గల వారికి పంపిణీదారులకు, పాత్రికేయ వర్గానికి మేలు. నిర్మాణత యందు చేయి తిరిగిన వారు కొందరు ముందుకుసాగుతారు. స్త్రీలకు: శుభ కార్యాలోచనలు, ఆదాయంలో పెంపు.

మకరం: ఇంకా కొన్ని వారాలు ఆగితేనేగాని 'శని, గురు, రాహు' గ్రహాలు అనుకూలించుట చెప్పవచ్చు. అచ్చుపనిలో శ్రమించు వారికి మెచ్చదగిన సమయం. ఉపాధ్యాయ వృత్తి, దేవాదాయ ధర్మాదాయ శాఖలందున్న వారికి చక్కని అవకాశాలు, స్త్రీలకు: కాని వాళ్ల వలన యిబ్బంది చెప్పక తప్పదు.


కుంభం: కొందరకు గ్రామాంతరాన మేలు జరుగనున్నది. కొందరకు నివాసాన మేలు జరుగనున్నది. రాజకీయంగా మేలున్నది. పదిమందిలో మాట చెలామణి. వృత్తి పెంపు. స్త్రీలకు: దూర ప్రాంతాల నుండి ఉత్తరాల రాక, ధనలబ్ధి.

మీనం: దినమంతా ఆనందదాయకం. 'గురుడు' సర్వ విధాలా అనుకూలుడు. రాజకీయ రంగాన చిక్కిన సదవకాశాలు జారవిడువకండి. అపూర్వ వస్తు సేకరణకు అనుకూలం. వారమంతా యోగదాయకమే. స్త్రీలకు: యత్నకార్యసిద్ధి, ఉద్యోగ యత్నాలు సానుకూలం కావటం మీరే గ్రహిస్తారు.

-విద్వాన్ కోటసత్యరంగయ్య శాస్త్రి

సాహితీ పజిల్

గెల్చుకోండి రు. 200



ఆంధ్రసచిత్రవారపత్రిక

పంపినవారి పేరు..

పూర్తి చిరునామా..

....

గళ్లనుడికట్టు 24

ఆధారాలు

నిలువు

1. కవి తలపులలో నుంచి ఇవి పుడతాయి.
2. శ్రీముఖములో సంవత్సరము
3. ఈ రాత్రి విహారం మనోహరం
4. విష్ణువు కూడ ఒక పడతికి పతే
7. మారాజుదళం
8. పోతన దీన్నిబట్టి ఘనుడయి నాడు
10. అరటిపండ్లలాంటివి ఈ లెక్క నకొంటారు
12. వేయివెలుగులుచిమ్మేవాడినిఇలా అంటారు
14. లుబ్ధత్వంవుంటే బోయవాడన వచ్చు
15. రాముడ్ని నది దాటించాడు
16. చక్రమే, తినేదికూడ

అడ్డం

1. దయాసంపద,కవిపేరు పుస్తకం పేరు ఒకటే.
3. లోపల కాదు
5. మనజెండా వన్నెలు
6. పూలు తిరగబడ్డాయి
9. 4 నిలువులోనే ఈ అడ్డం కూడ వుంది
11. గేదెకు దూడవచ్చింది అయినా పాపం పాలు ఇస్తూనే ఉంది.
12. పండుగను ఇలా అంటారు
13. వజ్రాలు ఇక్కడ దొరుకు తాయి.
17. ఈ ప్రపంచం అంతా హాళక్కి
18. ఆవు చేతికందకుండా పోతు న్నదా అయితే మెడలో ఇది కట్టండి.
19. లంకలో ఈశ్వరుడు

ఆధారాలున్నాయి. నుడికట్టు గళ్లు నింపండి! ఈ కూపన్ కత్తిరించి మీ చిరునామా రాసి పంపండి. ఆల్‌కరెక్టు సొల్యూషన్ పంపిన వారికి రు.200/-లు బహుమతి లభిస్తుంది-ఒకరికన్నా ఎక్కువమంది కరెక్టు అన్సర్లు పంపితే వారికి బహుమతి మొత్తం పంచడం జరుగుతుంది. తుది నిర్ణయం సంపాదకునిదే. -ఎడిటర్

ముగింపు తేదీ: 20-2-'90


—కూర్పు : పింగళి వి. కృష్ణారావు

గళ్లనుడికట్టు 22

ఫలితాలు: బహుమతులు

వందలాది పాఠకులు అత్యంత ఉత్సాహంతో ఈ పోటీలో పాల్గొన్నారు. వారందరికీ మా అభినందనలు. ఐతే సరైన సమాధానాలు ఏ ఒక్కరూ వ్రాయలేకపోయారు. ఆశ్చర్యంగా వుంది. రెండు తప్పులతో వ్రాసిన ఐదుగురికి బహుమతి మొత్తం రు. *200/*-లను పంచుతున్నాము. బహుమతి మొత్తాన్ని ఈ ఐదుగురికి పంచగా ఒక్కొక్కరికి రు. *40/*-లు వచ్చాయి. త్వరలో వీటిని నగదు రూపంలో వారికి పంపే ఏర్పాట్లు జరుగుతున్నాయి. పజిల్ ఒకరు ఎన్ని కూపన్‌లైనా పంపవచ్చు. కాని ఒక్క బహుమతికే అర్హులు. తెల్లకాగితం మీద వ్రాసిన కూపన్‌లు చెల్లవు. పత్రికలో కూపన్‌నే నింపి పంపాలి. మీరు పంపిన జవాబులు మా వద్ద గల సీలు చేసిన జవాబుకు సరిపోవాలి.

-ఎడిటర్



రెండు తప్పులతో వ్రాసిన వారి పేర్లు

పుల్లాపంతుల వేంకట సుబ్బారావు (పాలకొల్లు), వి. ఆనందరావు (భీమడోలు), సి.వి.ఎస్. సూర్య నారాయణ (ఏలూరు), యల్లా రంగస్వామి (గిద్దలూరు), వి.జి. కృష్ణమూర్తి (అనంతపూర్).

పుస్తకాల పేజీ

★ **దేశం మేలుకుంది**

రచయిత డాక్టర్ మిరియాల రామకృష్ణ, పుటలు 128, వెల పన్నెండు రూపాయలు, ప్రతులకు విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్- 1, నవోదయా పబ్లిషర్స్- విజయవాడ, మద్రాస్, గుంటూరు

బాలల విజ్ఞానానికి అద్దం పట్టే విధంగా ఈ పుస్తకాన్ని తీసుకు వచ్చారు డాక్టర్ మిరియాల ఈ పుస్తకంలోని గేయ రచనల్లో దేశం నడిచిన తీరును, కళ్ళకు కట్టినట్లు చూపించారు రచయిత పిల్లలు తమ తప్పులను దిద్దుకోవడానికి, ఒప్పులు పదిలపరచుకోవడానికి దేశం గతి అవగాహన కావాలంటే ఈ గేయ రూపకాలు ప్రయోజనాన్ని చేకూరుస్తాయి

★ **పులిచేరి మ్యూజింగ్స్**

ఆధునిక మినీ వ్యాసలహరి రచన పులిచేరి రామమోహనరావు, పుటలు 106, వెల ఆరు రూపాయలు, ప్రతులకు 159, డి రైల్‌నగర్, సత్యనారాయణపురం, విజయవాడ-520011



బొంబాయి ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో యిటీవల వేణుగాన విద్వాంసుడు పద్మశ్రీ ఏల్చూరి విజయ రాఘవరావును సన్మానిస్తున్న మహారాష్ట్ర మాజీ గవర్నర్ డాక్టర్ కె. బ్రహ్మానందరెడ్డి.

★ **తేజో పరిమళం**

అభ్యుదయ కావ్య సంకలనం రచన పులిచేరి రామమోహనరావు, పుటలు 98, వెల ఆరు రూపాయలు, ప్రతులకు 159, డి రైల్‌నగర్, సత్యనారాయణపురం, విజయవాడ-520011

★ **లేపాక్షి**

జవహర్‌లాల్ నెహ్రూ శతజయంతి స్మారక సంచిక (1989), ప్రతులకు సేలం స్టీల్ టౌన్ షిప్, మోహన్‌నగర్, సేలం-636030

★ **శ్రీనాన్న ఉవాచ**

రచన కె రామారావు, పుటలు 161, ప్రతులకు శ్రీ సాగిరాజు రామచంద్రరాజు, వడ్లవానిపాలెం (పోస్టు), వయా జిన్నూరు-534265 (ప గో జిల్లా)

★ **నాలోని నాదాలు**

రచన చిల్లర భవానీదేవి, పుటలు 66, వెల ఆరు రూపాయలు, ప్రతులకు యస్ 1 బి- 2 సచివాలయనగర్, వనస్థలిపురం హైదరాబాద్-500661

★ **గురి**

కవితా సంకలనం పుటలు 52, వెల ఏడు రూపాయలు, ప్రతులకు మేనేజర్, 'సాంస్కృతిక ప్రగతి', 60/ ఎ, ఓల్డ్ ఎం ఎల్ ఎ క్వార్టర్స్, హైదరాబాద్

★ **నిక్షిప్తవల్లకి**

ఖండకావ్య సంపుటి రచయిత నాదెళ్ల జనార్దనరావు, పుటలు 48, వెల మూడు రూపాయలు, ప్రతులకు నాదెళ్ల జనార 1-10-217/ఆర్-19, ఆర్ ఆర్ గోపాల్ ఓ బేగంపేట, హైదరాబాద్- 500016.

Editorial Adviser *S RADHAKRISHNA*, Editor *VEERAJI*,
Printed and Published by *S NAGESWARARAO* for Nageswara Rao Estates Ltd.,
at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-520003
Phones Editorial 75667, Business 61247, 61248